ISSN : 0091 : 8729

# యోజన

అభివృద్ధి మాసపత్రిక

ఏప్రిల్ 2014

సంపుటి : 42 సంచిక : 6

చీఫ్ ఎడిటర్
**రాజేష్ కె.ఝా**

సీనియర్ ఎడిటర్
**విజయకుమార్ వేదగిరి**

ఎడిటర్
**షఫి మహమ్మద్**

జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్)
**వి.కె. మీనా**

కవర్ డిజైన్
**గజానన్ పి. ధోపే**

**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

| | |
|---|---|
| 1 సంవత్సరానికి | రూ. 100/- |
| 2 సంవత్సరాలకు | రూ. 180/- |
| 3 సంవత్సరాలకు | రూ. 250/- |

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**

**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా**

ఎడిటర్, యోజన (తెలుగు), 10-2-1
ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహవీర్ హాస్పిటల్ ఎదురుగా
ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028
ఫోన్ : 23315288, 23314823
చందా వివరాలకు : 23310162
e-mail : yojana_telugu@yahoo.co.in

## ఈ సంచికలో...

| | | | |
|---|---|---|---|
| 1. | సంపాదకీయం | చీఫ్ ఎడిటర్ | 2 |
| 2. | అంతర్జాల పాలన - స్వేచ్ఛ, దేశీయ భద్రతపై ప్రభావం | సునీల్ అబ్రహాం | 3 |
| 3. | భారత్‌లో ఆర్థికాభివృద్ధి - నిర్వహణ మరియు భవిష్యత్ అవకాశాలు | రవీంద్ర హెచ్. ధోలాకియా | 6 |
| 4. | భారతదేశపు మూడు అస్త్రాలు | అలోక్‌షీల్ | 10 |
| 5. | గాడితప్పిన ఆర్థికం - సంస్కరణలతో సమూల మార్పులు | కునాల్‌సేన్ | 13 |
| 6. | ఆంధ్రప్రదేశ్ విభజన | ములుగు రాజేశ్వరరావు | 16 |
| 7. | గిట్టుబాటైన ఉపాధి మరియు విద్యా సాధికారత యువతరానికి ఎజెండా | రాఘుబేంద్ర ఝా | 21 |
| 8. | నేను సైతం | యోజన సంపాదకవర్గం | 24 |
| 9. | మళ్లీ 'హిందూ వృద్ధిరేటు'దిశగా భారత్? | నళిన్‌భారతి, కుమార్ గౌరవ్, ప్రియాంకాసిన్హా | 25 |
| 10. | సింగరేణి బొగ్గు గనుల అభివృద్ధి | దోరెడ్ల శ్రీదేవి | 28 |
| 11. | మహాత్మాపూలే, అంబేద్కర్‌ల ఆర్థికతత్వం : అవలోకన | జి.కె.డి. ప్రసాద్ | 31 |
| 12. | విజ్ఞాన విపంచి | ప్రాతూరి పోతయ్యశర్మ | 34 |
| 13. | ఆశయాలు - అవకాశాలు - వ్యూహరచనలు | సి.వి. సర్వేశ్వర శర్మ | 37 |
| 14. | ప్రపంచీకరణ - వినియోగదారుల హక్కులు భారత్ ముందున్న అవకాశాలు, సవాళ్ళు | ప్రొ. ఎం.సి. పాల్ | 39 |
| 15. | నివారణ, చికిత్స కంటే మేలు - వ్యాధులపట్ల అవగాహన | సుసర్ల మాధవి | 43 |
| 16. | సాంకేతిక స్వావలంబనతో ఆర్థికవృద్ధి - ఈ పరిణామం దేనికి సంకేతం? | సునీల్ మణి | 45 |
| 17. | ప్రపంచీకరణ యుగంలో పాలనాయంత్రాంగం | ఉమా మేదూరి | 49 |
| 18. | గాంధేయవాది వావిలాల గోపాలకృష్ణయ్య | డా. ఐ.సత్యసుందరం | 53 |
| 19. | అమ్మకపు పన్ను : భవిష్యత్ సంస్కరణలు, సవాళ్లు | మహేష్ సి. పురోహిత్ | 55 |
| 20 | విత్త నియంత్రణలో కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ పాత్ర - ఒక పరిశీలన | డా. కె. రాజేందర్ రెడ్డి & డా. ఇండ్ల నాగేశ్వర్ రావు | 59 |
| 21. | పర్యావరణ పరిరక్షణతో ప్రజారోగ్యం | డి. చంద్రమౌళి | 62 |
| 22. | బడ్జెట్‌కు మూలం - పన్నుల స్వభావం | డా. జె. సనత్‌కుమార్ | 65 |
| 23. | భారతదేశంలో భూ సంస్కరణలపై ఒక పరిశీలన | డా.కె.రవీందర్‌రెడ్డి &శివరామ్‌సురేష్‌గౌడ్ | 67 |
| 24. | ఆర్థికాభివృద్ధి దిశగా భారత్ విజయాలు - సవాళ్ళు | శ్రీమతి కె. విజయభాను | 69 |
| 25. | తెలుగు సామెతలు - ఒక పరిశీలన | సలేంద్ర వినోద్ | 71 |

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

సంపాదకీయం

# భ్రష్మాజముడుల నుండి వైభవోజ్వలయుగానికి

భారతదేశంలో వలస పాలన మొదలైనప్పటి నుండీ, ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైనంత వరకు మధ్యకాలంలో మన దేశం ఆర్థిక చరిత్ర అనేక దశలను చవి చూసింది. ప్లాసీ యుద్ధం 1757 తర్వాత బ్రిటీషు వలస పాలన ప్రారంభం వరకు మన దేశం ప్రపంచంలోనే సంపన్న దేశంగా ఉండేది. కొన్ని విశ్వసనీయ అంచనాల ప్రకారం మొఘలుల పాలనాకాలంలో మన దేశం ప్రపంచంలోనే రెండవ పెద్ద ధనిక దేశం. ప్రపంచ సంపదలో 25 శాతానికి పైగా మన దేశంలోనే ఉండేది. రెండు శతాబ్దాల బ్రిటీషు వలస పాలన తర్వాత ఈ సంపద అంతా పోవటమే కాక బ్రిటీషు వారు అనుసరించిన పారిశ్రామిక వ్యతిరేక విధానాలు మన ప్రజలపాలిట యమపాశంగా మారాయి. మొదటిసారిగా మహనీయుడు దాదాభాయి నౌరోజీ ఈ అంశాన్ని ఎత్తిచూపారు. ఆయన చేసిన విశ్లేషణ మన స్వాతంత్ర్య సమరానికి పునాది అయింది.

స్వాతంత్ర్యం వచ్చినప్పటికి మనకు స్తబ్దమైన ఆర్థిక వ్యవస్థ వారసత్వంగా వచ్చింది. అంతేగాక 1900 – 1950 సంవత్సరాల మధ్యకాలంలోనే మన ఆర్థిక వ్యవస్థ పెరుగుదల దాదాపు శూన్యంగా రికార్డు అయింది. ప్రణాళికబద్ధమైన అభివృద్ధి గమనం మహలనోబిస్ – ఫెల్డ్‌మానేలు మూలధన నిర్మాణాల ప్రధానంగా రూపొందించిన నమూనలో ప్రారంభమైంది. అయితే 1980వ దశకంలో ప్రపంచీకరణ రూపంలో అంతర్జాతీయ ఆర్థిక సమైక్యతా గాలులతో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి వ్యూహాలలో సమూలమైన మార్పులు వచ్చాయి. అప్పటి వరకు కేవలం మూడుశాతంగానే ఉంటున్న వ్యంగ్యంగా "హిందూ వృద్ధిరేటు" అని పిలుచుకుంటున్న అభివృద్ధి రేటు పెరుగుతున్న ప్రజల అవసరాలకు ఏ మాత్రమూ సరిపోదని అర్థమయింది. అప్పటి వరకూ రాజ్యమేలిన లైసెన్స్ పర్మిట్ రాజ్ విధానం కేవలం ఉన్నతాధికారులకు పారిశ్రామిక వేత్తలకు లాభం చేకూర్చింది కానీ! సామాన్య పేదలకు ఎటువంటి ప్రయోజనము కలిగించలేదు. ఈ నేపథ్యంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయి. దీనివలన మన విత్త సామర్థ్యం ఎంతో విస్తృతమైంది. కాలక్రమేణా మరో దశాబ్దానికి, అనగా 1990ల నాటికి సంస్కరణల ఫలాలు చేతికందటం మొదలైంది. అప్పటికి విదేశీ చెల్లింపులలో నెలకొన్న స్తబ్దతను తొలగించడానికి మన ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు చేయవలసి వచ్చింది. ప్రభుత్వరంగం రాజ్యామేలే విధానం నుండి మార్కెట్ ఆధార స్వేచ్ఛా విపణికి మారే మార్గంలో అనేక దశలను దాటాం. ఈ పరిణామం వలన 1991-92 నుండి 2003-04 వరకు కేవలం ఐదు శాతంగా ఉన్న వృద్ధిరేటు 2003-04 నుండి 2011-12 మధ్య కాలానికి ఆరు శాతానికి పెరిగింది. పేదరిక స్థాయి తగ్గటం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఇబ్బడి ముబ్బడిగా పెరగడంతో పాటు విదేశీ మారక ద్రవ్య నిల్వలు భారీగా పెరగడం ఈ కాలంలో మనకు స్పష్టంగా కన్పించిన విజయం.

అయితే ఇదే కాలంలో దేశంలో ఆర్థిక అసమానతలు కూడా బాగా పెరిగాయి. ఒక అంచనా ప్రకారం 1990వ దశకం ప్రారంభం నుండి నూతన సహస్రాబ్ది ప్రారంభం వరకు కూడా దేశంలో 10శాతంగా ఉన్న సంపన్న వర్గం దేశ సంపదలో 50శాతాన్ని తమ అధీనంలోనే ఉంచుకుంది. అతి పేద స్థాయిలో ఉన్న 10శాతం మాత్రం కేవలం 0.4శాతం సంపదనే నియంత్రించగలిగింది. భూమికూడా సంపదలాగానే ఎక్కువ భాగం ధనికుల నియంత్రణలో ఉంది. ఇక ఆర్థిక సంపద విషయానికి వస్తే మరీ ఇబ్బందికరంగా మొత్తం సంపద కేవలం ఒక శాతం ప్రజల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. సమ్మిళిత అభివృద్ధి పంథాకు ఇది ఏ మాత్రం వాంచనీయం కాదు. ఈ ఆర్థిక సంస్కరణల కాలంలో కూడా ఉపాధి అవకాశాల కల్పన ఒక ప్రధాన సమస్యగానే ఉంది. ఆశావహంగా పెరిగిన వృద్ధిరేటు ఉపాధి అవకాశాలను మాత్రం పెంచలేక పోయింది. అదేవిధంగా స్థూలదేశీయోత్పత్తిలో ఉత్పత్తి రంగం వాటా స్థబ్దంగా 16శాతంగా మాత్రమే ఉంది.

నిజానికి హక్కుల ఆధార సమ్మిళిత అభివృద్ధి వీలైనంత ఎక్కువ మందిని మూలధన ఆవృత్తిలోనికి తెచ్చినపుడే విజయవంతమవుతుంది. జాతీయ సంపద సృష్టిలో వ్యక్తుల కృషి ఇక్కడ ప్రధానం. ఎందుచేతనంటే ప్రముఖ ఆర్థిక వేత్త జాన్ రాబిన్సన్ చెప్పినట్లు 'అసలు ఉపయోగపడక పోవడంకంటే చెడుగానైనా ఉపయోగపడటం' మేలు కదా!

**చీఫ్ ఎడిటర్**

ప్రత్యేక వ్యాసం

# అంతర్జాల పాలన - స్వేచ్ఛ, దేశీయ భద్రతపై ప్రభావం

గత ఏడాది ద్వితీయార్థం ఇంటర్నెట్ పాలనకు అతికీలకంగా మారింది. ఇందుకు ఎడ్వర్డ్ స్నోడెన్ కారణం. జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, బ్రెజిల్ అధ్యక్షులు దిల్మారూసెఫ్ తాము అమెరికా లక్ష్యాలుగా ఉన్నామని గుర్తించారు. ఇది భద్రతా కారణాలవల్లకాదని, ఆర్థిక పర్యవేక్షణ కింద అమెరికా తమను లక్ష్యంగా చేసుకుందని తెలిసిన మరుక్షణం వారు గట్టిగా తమ నిరసన గళం వినిపించారు. అంతర్జాల సామ్రాజ్యానికి అమెరికాను పెద్దదిక్కుగా, ఉదారంగా వ్యవహరించే సర్వాధికారిగా, ప్రాథమిక తనిఖీదారుగా కొందరు భావిస్తారు. ఆ దేశానికి గల చరిత్ర, సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్యం తదితర అంశాల కారణంగా ఈ విధంగా భావిస్తుంటారు. సాంకేతిక కమ్యూనిటీగా పేరుగాంచిన అగ్రనక్షత్ర సంస్థలైన అసైన్డ్ పేర్లు - సంఖ్యల ఇంటర్నెట్ సంస్థ (ఐకాన్) ఆఫ్రికా, అమెరికా, ఆసియా - పసిఫిక్, ఐరోపా, లాటిన్ అమెరికాలకు చెందిన ఐదు ప్రాంతీయ ఇంటర్నెట్ నమోదుదారులు (ఆర్ఐఆర్), ప్రపంచవ్యాప్త వెబ్ కాన్సర్టియమ్ (డబ్ల్యు3సి), ఇంటర్నెట్ ఇంజనీరింగు టాస్కుఫోర్సు (ఐఇటిఎఫ్)తో కూడిన రెండు ప్రమాణ సంస్థలు, ఇంటర్నెట్ వాస్తుశిల్ప మండలి (ఐఎబి), ఇంటర్నెట్ సొసైటీ (ఐఎస్ఓసి) సంయుక్తంగా అక్టోబరు 7వ తేదీన మాంట్ వీడియో ప్రకటన జారీచేశాయి. "ప్రపంచవ్యాప్తంగా వున్న అంతర్జాల వాడకందారుల నమ్మకాన్ని విశ్వాసాన్ని తక్కువ అంచనావేస్తూ జరుగుతున్న 'పర్యవేక్షణ, రహస్యతనిఖీ' పట్ల ప్రకటన తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఐకాన్, ఐఎఎన్ఎ విధుల ప్రపంచీకరణను వేగవంతం చేయాలని పిలుపునిచ్చింది. అంటే అంతర్జాల పాలనలో అమెరికాకు గల ప్రత్యేక పాత్రకు స్వస్తి పలికేందుకు తుదకు అవి ఒప్పుకున్నాయని అర్థమా? పరిస్థితిలో ఈనాటకీయ పరిణామం కింద అన్ని ప్రభుత్వాలతో సహా అందరు భాగస్వాములకు సమాన ప్రాతిపదికపై భాగస్వామ్యానికి తగిన వాతావరణం కల్పించాలని ముక్తాయింపు నిచ్చాయి. దీంతో బహుళ భాగస్వామ్యత్వంపై బేరసారాలకు తావులేదని నక్షత్ర సంస్థలు స్పష్టమైన సూచన చేశాయి. 'ప్రభుత్వాలు, పరిశ్రమ, పౌర సమాజం, విద్యావేత్తలతో ఒక అంతర్జాతీయ శిఖరాగ్ర సభను బ్రెజిల్ నిర్వహిస్తుందని దాని సారాంశం. ఏప్రిల్ 23-24 తేదీలలో సావ్‌పోలో లో జరిగే ఈ సభలో అంతర్జాల పరిపాలన వ్యవస్థ రూపకల్పనపై చర్చకోసం సిద్ధాంతాలు, రోడ్‌మ్యాపులతో కూడిన 188 ప్రతిపాదనలు అందాయి. అంతర్జాల పాలనావ్యవస్థలో బహుముఖ, బహుళ భాగస్వామ్య విధాన యంత్రాంగాలకు ఈ సమావేశం ఒక ప్రధానమైన మైలురాయిగా నిలుస్తుందనడంలో సందేహంలేదు.

సునీల్ అబ్రహాం
సెంటర్ ఫర్ ఇంటర్నెట్ & సొసైటీ, బెంగుళూరు

బహుముఖ విధానం, బహుళ భాగస్వామ్యవిధానానికీ మధ్య ఈ వివాదం ప్రారంభమై దశాబ్దానికి పైగా గడిచింది. బహుళ భాగస్వామ్యం విధాన రూపకల్పన ప్రక్రియలో ఏదో ఒక దశలో ప్రతిభాగస్వామికి ప్రమేయం కల్పించాలని కోరుతుంది. 2003-05 ప్రపంచ సమాచార సమాజ ప్రక్రియ శిఖరాగ్రసభ (డబ్ల్యుఎస్ఐఎస్) తుది ఫలితంగా వెలవడిన ట్యూనిస్ అజెండా కింద బహుళ భాగస్వామ్య విధానానికి మద్దతు లభించింది. ఆ సమయంలో యథాతథ స్థితిని కోరుకునేవారు ఈ శిఖరాగ్ర సభ ప్రక్రియను అంతర్జాల స్వాధీనానికి ఐక్యరాజ్యసమితి సంస్థల తొలి అడుగుగా లేదా బహుముఖ సంస్థల తొలియత్నంగా పరిగణించారు. అయితే అంతర్జాల పాలనలో బహుముఖ పాలనాయంత్రాంగాలను కీలకమైన అంశాలుగా అంగీకరిస్తూనే బహుళభాగస్వామ్యమే తగిన విధానమని ట్యూనిస్ అజెండా స్పష్టం చేసింది, పునరుద్ఘాటించింది. ప్రభుత్వాలు, ప్రైవేట్‌రంగం, పౌరసమాజం, అంతర ప్రభుత్వ సంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాల సంస్థలు భాగస్వాముల జాబితాలో వున్నాయి. పైన చెప్పిన భాగస్వామ్య గ్రూపులలోని విద్యామిషన్, సాంకేతిక వర్గాలు కూడా జాబితా కిందకు వస్తాయి. అంతేకాకుండా అంతర్జాల పాలనా వేదిక (ఐజిఎఫ్)ను, మరింత సహకారానికి ఒక ప్రక్రియను కూడా ట్యూనిస్ అజెండా ఏర్పాటు చేసింది. కొత్తగా వచ్చే సమస్యలను గుర్తించడం, వాటిని సంబంధిత సంస్థలు - సాధారణ ప్రజల దృష్టికి తేవటం, అవసరమైతే సిఫార్సులు చేయటం వంటి మొత్తం 12 అంశాలను వేదికకు అప్పగించారు. స్థూలంగా చెప్పాలంటే అది ఒక అభ్యసన వేదిక, చర్చావేదిక, అంతర్జాతీయ ఒప్పందాలు కాక, సున్నితమైన చట్టాలు చేసే వేదిక. ఇక పెంపొందిన సహకారం అంటే ' అంతర్జాలానికి చెందిన అంతర్జాతీయ ప్రభుత్వ విధాన అంశాలలో అన్ని ప్రభుత్వాలకు తమ పాత్రలు, బాధ్యతల నిర్వహణలో సమాన ప్రాతిపదికపై చోటు

కల్పించటంగా నిర్వచించారు. అంతర్జాతీయ అంశాలపై ప్రభావం చూపని రోజువారీ సాంకేతిక, కార్యకలాపాలలో కాదని పేర్కొన్నారు. అయితే దీనిపై మరింత స్పష్టత ఇచ్చేందుకు ఈరోజు వరకు యత్నాలు సాగుతూనే ఉన్నాయి.

ఏడేళ్ల అనంతరం దుబాయిలో టెలికమ్యూనికేషన్‌పై జరిగిన ప్రపంచ మహాసభలో ఇంటర్నెట్ పగ్గాలు చేపట్టేందుకు ఇది ఐక్యరాజ్యసమితి ఆడుతున్న నాటకంగా యథాతథస్థితి వాదులు ధ్వజమెత్తారు. అమెరికా పెత్తనాన్ని సహించలేని అమెరికాయేతర పౌరసంస్థలు కూడా యథాతస్థితినే కోరుకున్నాయి. ఆన్‌లైను ద్వారా మానవ హక్కులను అమెరికా న్యాయస్థానం ఇతర దేశాలకంటే మరింత ధృడంగా కాపాడుతుందని అవి నమ్మటమే ఇందుకు కారణం. నిజానికి అంతర్జాతీయ పాలన కావాలన్న ఐక్యరాజ్య సమితినీ, ఇతర దేశ ప్రభుత్వాలను దుష్టులుగా చిత్రీకరించటానికి అమెరికా పాలనాయంత్రాంగం మంచి పునాది వేసింది. హిల్లరీ క్లింటన్ నాయకత్వం కింద 'అంతర్జాలస్వేచ్ఛ' అనేది ఆయా దేశాలకు చెందిన సిద్ధాంతం. మంచి ప్రభుత్వాలు, చెడ్డ ప్రభుత్వాలు, ఊగిసలాడే ప్రభుత్వాలు అని మూడు రకాలుగా ఉంటాయని ఆమె వాదం. ఈ వర్గీకరణను అనుసరించి అమెరికా, బ్రిటన్‌తోపాటు కొన్ని స్కాండినేవియా దేశాలు స్వేచ్ఛకు మద్దతు తెలిపే విధంగా చైనా, రష్యా, సౌదీ అరేబియా ఆధిపత్య ధోరణితో అంతర్జాలాన్ని విభజిస్తాయని భారత్, బ్రెజిల్, ఇండోనేషియా దేశాలు ఊగిసలాటతో వాటాన్ని బట్టి దూకేవిగా ఉంటాయనే భావనతో విభజన జరిగింది.

కానీ ' అంతర్జాల స్వేచ్ఛా సిద్ధాంతం తప్పుల తడకగా ఉంది. అమెరికా కట్టడి పద్ధతి చైనాకు ఏమాత్రం తీసిపోలేదు. చైనా రాజకీయ ప్రసంగాన్ని సెన్సార్ చేయగా అమెరికా నాలెడ్జి అందుబాటును సెన్సార్ చేస్తుంది. అందుచేత ఈ విషయంలో మేథోసంపత్తి (ఐపి) హక్కుల పరిరక్షణ కూటమికి కృతజ్ఞతలు తెలపాలి.

ప్రపంచ వ్యాప్తంగా ఏ రోజునైనా టెలివిజన్ ఛానెళ్ళపై సాంస్కృతిక ప్రసంగాలను ప్రజలు ఆదరిస్తారని, రాజకీయ ప్రసంగాలను కాదని గణాంకాలు చెపుతున్నాయి. చైనా చేపట్టే దోషపర్యవేక్షణ – సెన్సార్‌షిప్ ఆదేశ ప్రజలకు మాత్రమే వర్తిస్తుంది తప్ప ఇతర పరిధులలోని పౌరులకు వర్తించదు. కానీ అమెరికా విషయం అలాకాదు. అమెరికా విధించే సెన్సార్‌షిప్ చర్యలు దాదాపు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతాయి. ఆచర్యలు కేవలం వడపోతకు లేదా అడ్డుకోవడానికి మాత్రమే పరిమితంకాక గుర్తింపు, టెక్నాలజీతోపాటు ఆర్థికసాయం చేసే మధ్యవర్తులపై ఒత్తిడి తెస్తాయి. పరోక్షంగా తమ లక్ష్యాలను గురిచేసుకుంటాయి. చైనా తన పౌరులపై మాత్రమే రహస్య పర్యవేక్షణ నిర్వహించగా అమెరికా నిర్వహించే పర్యవేక్షణ కేవలం ఆదేశ పౌరులకే కాక అంతర్జాలాన్ని వాడే ప్రతి వినియోగ దారునికి వర్తిస్తుంది. మాల్‌వేర్, ట్రోజన్స్, బ్యాక్‌డోర్స్, టెల్కోస్, ఐఎస్‌పిఎస్, సబ్‌మెరైన్ ఫైబర్ ఆప్టిక్ కేబుల్స్, తదితర అనేక కార్యక్రమాలు, చర్యల ద్వారా బహుముఖ నిఘాతో కట్టడిచేసే యత్నం చేస్తుంది. "ప్రైవసీలేనిదే భద్రత లేదు. భద్రత ప్రైవసీ – రెండూ వుంటేనే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వున్నట్టు లెక్క' అని భద్రతా గురువు బ్రూస్ ష్నీయెర్ అంటారు. అందుచేత భద్రమైన అంతర్జాల సమాజ నిర్మాణానికి ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలు మూకుమ్మడి పర్యవేక్షణకు స్వస్తి పలుకవలసిన అవసరం ఉంది.

**భారత్‌కు అవకాశం :** భారత్‌లో పరిస్థితి అమెరికాకు భిన్నంగా ఉంది. వాక్ స్వాతంత్ర్యానికి, భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు విధిగా పరిజ్ఞానం అందుబాటులో ఉండాలని భారత్ నమ్ముతుంది. ప్రపంచవ్యాప్త మేథోసంపత్తి విధానం లేదా నాలెడ్జి లభ్యత విధానానికి సంబంధించి భారతదేశం అధిపతిగా వుంది. ప్రపంచ మేథోసంపత్తి సంస్థ ఈ విషయాన్ని అంగీకరిస్తుంది. ఈ అంశాలపై జాతీయ – అంతర్జాతీయ విధానాల అభివృద్ధిలో భారత్ అగ్రగామిగా నిలుస్తోంది. 70దశకం నుండి మన విధాన కర్తలు మందులను అందుబాటుకు తేవటం ద్వారా ఆరోగ్య హక్కును సమర్థించారు. ఇంకా ఇటీవల 2013లో దృష్టిలోపాలున్న వ్యక్తులకోసం మర్రాకెష్ ఒప్పందాన్ని సాధించటంలో భారత్ కీలకపాత్ర పోషించింది. ఈ ఒప్పందం కింద దృష్టి లోపాలున్నవారు ఇంతవరకూ అందుబాటుకు రాని పుస్తకాలను తమకు అనువైన రూపంలోనికి మార్పు చేసుకోవచ్చు. కాపీరైటు చెల్లించనవసరంలేదు. ఒప్పందాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అంతర్జాలం కీలకమైనది కనుక అంతర్జాల పాలనలో సమాచార సమాజాల పాలనలో భారత్ తన పలుకుబడిని మరింత విస్తృతపరచాలి. ప్రపంచ దేశాలలో వచ్చిన ఈ విధమైన గ్రంథాలు అంధులకు అందుబాటుకు వచ్చేలా చేయాలి.

స్నోడెన్ అనంతరకాలంలో ఊగిసలాడే దేశాలుగా పిలిచే దేశాలకు మరింత నైతిక ఆధారం లభించింది. ఈ సమయంలో అవి ధృఢమైన రాజకీయ సంకల్పంతో వ్యవహరించాలి. చేతికి చిక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. భారతదేశం వైద్యరంగంలో మాదిరిగా ఇతర రంగాలలో పేటెంటుహక్కు కల్పించాలి. నాలెడ్జి అందుబాటును మరింత విస్తృతపరచాలి. పేటెంటు హక్కులను, నిర్బంధ లెసెన్సింగు విధానాన్ని హార్డువేరు రంగంలో వినియోగించి అభివృద్ధిచెందుతున్న ప్రపంచానికి అందుబాటు ధరలలో వినూత్నమైన హార్డువేర్ లభింపచేయాలి. దీనివల్ల పేటెంటు హక్కుదారులకు, ఆవిష్కార కర్తలకు, వినియోగదారులకు, ప్రభుత్వానికి కూడా లాభం కలుగుతుంది. దీనివల్ల కాపీరైటు అమలు ఆధారంగా అమెరికా ఏర్పాటు చేసిన సెన్సార్‌షిప్ కట్టడి విధానం మనకూ లభిస్తుంది. అలాగే ప్రైవసీ విషయంలో ప్రపంచస్థాయి చట్టాన్ని రూపొందించాలి. స్వతంత్రమైన, స్వయంప్రతిపత్తిగల కమీషనరును నియమించాలి. ప్రైవేటు – ప్రభుత్వ ప్రతినిధులకు స్వల్పకాలిక కౌలుపద్ధతిపై భాగస్వామ్యం కల్పించాలి.

ఇంకా మానవ హక్కుల సిద్ధాంతాలకనుగుణంగా శాస్త్రీయమైన, లక్షిత పర్యవేక్షణ నిబంధన ఏర్పాటు చేయాలి. ఈ చర్యల వల్ల భారత్‌కు భారీ ప్రైవేటు రంగ పెట్టుబడులు వస్తాయి.

ప్రపంచవ్యాప్త పౌరసమాజం, స్వతంత్ర మీడియాల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. ప్రస్తుతం మనకువున్న పరిస్థితులలో ఈ చర్యలన్నీ గాలిలో మేడలే కావచ్చు. కానీ అసాధ్యం మాత్రం కాబోదు.

**అంతర్జాల పాలనకు గల అవకాశం ఏమిటి?**

అంతర్జాలపాలనకు సర్వత్రా అంగీకరించిన ఒక నిర్వచనం అంటూ ఏమీలేదు. బహుళ భాగస్వామ్యం – బహుముఖ విధానాల మధ్య ఉద్రిక్తతకు ఇది కొంతవరకు కారణం. మామూలుగా అంతర్జాలపాలన అంటే డొమైన్ నేమ్ వ్యవస్థ, ఐపి చిరునామాదారులు, రూట్ సర్వర్లతో సహా కీలకమైన ఇంటర్నెట్ వనరుల నిర్వహణ అనే నిర్వచనం ఉంది. ఇక్కడే అమెరికా ఆధిపత్యం చరిత్రాత్మకంగా ప్రముఖంగా నిలిచింది. బహుళ భాగస్వామ్య పద్ధతికూడా ఇంతవరకు స్పష్టంగా పనిచేసింది. అందుచేత ప్రస్తుత పాలనా ఏర్పాట్లను కూల్చివేయాలంటే అతి జాగ్రత్తగా ఆచితూచి అడుగువేయాలి. అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించటానికి విస్తృతపరిధిలో నాలుగుమార్గాలు వున్నాయి.

1. ప్రపంచీకరణ (అమెరికాతో సమంగా ఇతర భాగస్వామ్య దేశ ప్రభుత్వాలకు ప్రమేయం కల్పించడం)
2. అంతర్జాతీయీకరణ (ఐకాన్, ఐఎఎన్ఎ, నమోదుదారులు, సంస్థలను యుఎన్ నియంత్రణ కిందకు తీసుకురావడం)
3. ఐఎఎన్ఎ విధులలో ఆయా దేశ ప్రభుత్వాల పాత్రను నిర్మూలించడం.
4. పేర్లు – సంఖ్యల నిర్వహణకు పోటీదార్లను ప్రవేశపెట్టడం.

తుది పరిష్కారంతో నిమిత్తం లేకుండా పాలనా పరిధిలోని పేర్లను నియంత్రించి ఐపి చిరునామాదారుల కేటాయింపు చేసేవారు వాక్కు – భావవ్యక్తీకరణ స్వేచ్ఛలను ప్రభావితం చేస్తారు. అయితే భారతదేశ భద్రతపై ప్రభావం చాలా పరిమితంగానే వుంది. దేశ సరిహద్దుల లోపల మూడు రూట్ సర్వర్లు ఉన్నందున భారత్‌లో అంతర్జాలాన్ని మూసివేయటం అమెరికాకు దాదాపు అసంభవమే.

**మరింత విస్తృత నిర్వచనానికై అంతర్జాల పాలన నివేదిక కార్యబృందం నాలుగు విభాగాలను పేర్కొంది.**

ఎ. మౌలిక సదుపాయాలు, పాలనా పరిధిలోని పేర్ల వ్యవస్థ, అంతర్జాల ప్రొటోకాల్ చిరునామాదారుల పాలనతో సహా కీలకమైన అంతర్జాల వనరులు, రూట్ సర్వర్ వ్యవస్థ, సాంకేతిక ప్రమాణాలు, టెలీకమ్యూనికేషన్ల సదుపాయాలు, బహుభాషీకరణ నిర్వహణకు సంబంధించిన అంశాలు. అంతర్జాల పాలనతో ఈ అంశాలు నేరుగా ముడిపడి వున్నాయి. వీటిపై బాధ్యతతో కూడి ప్రస్తుతం వున్న సంస్థల పరిధి కిందకు వస్తాయి.

బి. స్పామ్, నెట్‌వర్క్ భద్రత, సైబర్‌నేరాలతోపాటు అంతర్జాల వాడకానికి చెందిన అంశాలు. ఈ అంశాలకు అంతర్జాల పాలనతో నేరు సంబంధం వుండగా ఇందుకు ప్రపంచ దేశాల నుండి ఏ విధమైన సహకారం అవసరమో స్పష్టంగాలేదు.

సి. అంతర్జాలానికి ఉచితమైన అంశాలు అయినప్పటికి ఇవి అంతర్జాలాన్ని మించి విస్తృత ప్రభావం చూపుతాయి. మేథోసంపత్తి హక్కులు లేదా అంతర్జాతీయ వాణిజ్యం దీని కిందకు వస్తాయి.

డి. అంతర్జాల పాలనకు చెందిన అభివృద్ధికోణాలకు చెందిన అంశాలు ముఖ్యంగా వర్ధమాన దేశాలలో సామర్థ్యా నిర్మాణం నాల్గవ కోవకిందకు వస్తాయి.

వీటిలోకొన్ని విభాగాలకు పరిష్కారం లభించింది. ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా వున్న మేథోసంపత్తి హక్కుల ప్రపంచ మేథో సంపత్తి సంస్థ, టెలికమ్యూనికేషన్ల మౌలిక సదుపాయాల అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ వంటి బహుముఖ సంస్థలు చేపట్టిన ప్రభుత్వ నిబంధనల ద్వారా ఈ పరిష్కారం దొరికింది. సైబర్‌నేరాల వంటి ఇతర విధానపరమైన సమస్యలను బహుముఖ సాధనాల ద్వారా పరిష్కరించే ప్రయత్నం జరుగుతుంది. సైబర్‌నేరంపై బుడాపెస్టుసభ, పరస్పర న్యాయ సహాయ ఒప్పందాల వంటి ద్విముఖ ఏర్పాట్లు తదితర సాధనాలు ఈ ప్రయత్నం చేస్తున్నాయి. ఒక ప్రైవేటు రంగం చేపట్టిన సందేశాలు, మాల్‌వేర్, దుర్వినియోగ నిరోధంపై సంచార కార్యబృందం మొదలైన స్వయం నియంత్రణ చర్యలతో ఈ సమస్యకు అడ్డుకట్ట పడుతోంది. పీలింగ్ – ఇంటర్‌కనెక్షన్ వంటి ఇతర రంగాలలో అంతర్జాతీయ లేదా ప్రపంచ వ్యాప్త సహకారం కొరవడుతోంది. దీనిపై పనిచేసే ప్రైవేటు ఏర్పాట్లు రహస్యంగా వుండటంతో ప్రజా ప్రయోజనానికి తగిన రక్షణ లభిస్తున్నదా అనేది స్పష్టంగా లేదు.

**అంతర్జాలాన్ని నిజంగా పాలించేది ఎవరు ?**

ఇక ఈ చివర్లో నిజంగా అంతర్జాలాన్ని పాలించేది ఎవరు అనేది శుష్కప్రశ్నే అవుతుంది. ఎందుకంటే అంతర్జాలాన్ని పాలించేవారు ఎవరూ లేరు. అది తనకు తానే అధిపతి. విభిన్న ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞానాలు, భాగస్వాముల సముదాయమే అంతర్జాలం. వివిధ స్థాయిలలో, సేవలు నాటకీయంగా భిన్నంగా వుంటాయి. ఇందులో భాగస్వాములైన ప్రభుత్వం, ప్రైవేటు రంగం, పౌరసమాజం, సాంకేతిక – విద్యాపరమైన కమ్యూనిటీలను ఇప్పటికే స్వయం నియంత్రణ, సహనియంత్రణ, ప్రభుత్వ నియంత్రణ వంటి వివిధ నిబంధనలు, ఆంక్షలతో క్రమబద్ధీకరించటం జరిగింది. ఇంకా మరింత కట్టడి అవసరమా? బహుముఖ విధానం, బహుళభాగస్వామ్య విధానం మధ్య మనం ఎంపిక చేసుకోవాల్సిన అవసరం వుందా? తదితర అన్ని ప్రశ్నలకు అవసరం లేదనే సమాధానం వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా తగిన పాలనా వ్యవస్థ ఒకటి వుంటే సరిపోతుంది. దానిని వికేంద్రీకరించి ఆయా పరిస్థితులకు తగినట్టు రూపొందించి పనిచేసేదిగా తీర్చిదిద్దాలి. వ్యవస్థలో బహుముఖ బహుళ భాగస్వామ్య సంస్థలు యంత్రాంగాలు వుంటాయి. ప్రజా ప్రయోజనాలకోసం నిబంధనల ఏర్పాటులో ఎంత ఆసక్తి చూపుతాయో అదే ప్రజాప్రయోజనాలకోసం నిబంధనల సరళీకరణలో కూడా అంతే ఆసక్తి చేపి అవి పనిచేయాలి.

*అనువాదం : పి. పార్వతీప్రసాద్*

# భారత్‌లో ఆర్థికాభివృద్ధి-నిర్వహణ మరియు భవిష్యత్ అవకాశాలు

ఏ దేశంలోనైనా అత్యంత సమగ్రమైన అభివృద్ధి సూచిక ఏదంటే స్థూలదేశీయోత్పత్తిలోని పెరుగుదల రేటే! అయితే నిర్ణీత కాలవ్యవస్థలో ధరల దేశీయ పెరుగుదలను బట్టి నిర్ణయిస్తేనే ఇది నమ్మదగినదిగా ఉంటుంది. అంటే మరో రూపంలోనే దేశీయ వస్తు సేవల లభ్యతనుబట్టి ఉంటుంది. జనాభా పెరుగుదల రేటును యధార్థ స్థూలదేశీయోత్పత్తి పెరుగుదలతో పోల్చినపుడు జీవన ప్రమాణాలలో పెరుగుదల ద్వారా ఈ వృద్ధి రేటు వ్యక్తమవుతుంది. అయితే ఈ అంచనాలను దేశీయంగా లభ్యమవుతున్న వస్తుసేవల ఆధారంగా మాత్రమే చూడాలి కానీ దిగుమతి చేసుకొనే వస్తుసేవలను లెక్కలోకి తీసుకోరాదు. ఈ విధంగా నిజస్థూలదేశీయోత్పత్తి, జనాభా మరియు తలసరి స్థూల దేశీయోత్పత్తి అనే మూడు ప్రమాణికాలు సుదీర్ఘకాలంలో ఒక దేశం సాధించిన నిజ ప్రగతిని యధార్థంగా అంచనావేస్తాయి.

భారతదేశంలో ఆర్థిక ప్రగతి ఆసక్తికరమే కాదు. స్ఫూర్తిదాయకం కూడా! మన దేశంలో ఇలా అంచనావేయదగ్గ సూచికలు దాదాపు 1900 సంవత్సరాల నాటి నుండీ లభ్యమవుతున్నాయి. ఏఏ అంశాలు మన ఆర్థిక ప్రగతికి యాధార్థంగా దోహదంచేశాయో తెలుసుకునే పరిశోధనలు చాలా జరిగాయి. ఈ పరిశోధనల ఫలితంగా మన ఆర్థికాభివృద్ధికి (1) 1900-1901 నుండి 1950-51 వరకు, (2) 1950-51 నుండి 1980-81 వరకు, (3) 1981 - 82 నుండి 1991-92 వరకు, (4) 1991-92 నుండి 2003-04 వరకు మరియు (5) 2003-04 నుండి 2011-12 వరకు అనే ఐదు విభిన్న దశలలో విశ్లేషించవచ్చు.

మొదటి దశలో అనగా మన దేశం బ్రిటీష్ వారి అధికారం క్రింద వున్న అర్థశతాబ్దకాలంలో వృద్ధిరేటు శూన్యం. స్థూల దేశీయోత్పత్తి సాలుసరి ఒక్కశాతంగా మాత్రమే ఉండేది. జనాభా పెరుగుదల కూడా అలాగే ఉండేది. 190 సంవత్సరాల పాలనలో బ్రిటీషు వారి విధానాలు మన దేశీయ ఉత్పాదక వనరులను, మానవ వనరులను సంపూర్ణంగా నిర్వీర్యం చేశాయి. ఇంత సుదీర్ఘకాలం తలసరి ఆదాయం నిర్వీర్యం కావడం మరెన్నో ఊహించని దుష్పరిణామాలకు దారి తీసింది. ఈ కాలంలో ఎవరైనా ఒకరు ఆర్థికంగా మెరుగుపడితే ఫలితంగా మరొకరు డీలాపడటం అనివార్యమైంది. దీనితో సమాజంలో ఎవరైనా ధనికులు అవుతున్నారంటే వారు ఎంత మందిని అన్యాయం చేస్తున్నారోనని ఆలోచించటం పరిపాటి అయింది. ఈ ధోరణి ఇప్పటికీ అలాగే ఉంది. క్రమేణా సమాజంలోని ఆర్థిక ప్రగతికి సామాజిక, సంస్కృతిక కారణాలు ప్రతిబంధకాలుగా మారసాగాయి. జీవన ప్రమాణాల్లో స్థబ్దతవల్ల వినియోగ విధానాల్లో మార్పు రాలేదని సూచిస్తోంది. అంటే ప్రజలు తమ జీవితాలలో ఒకేస్థాయి వినియోగ సంస్కృతికి అలవాటు పడిపోయారు. నూతనత్వం, సాంకేతిక ప్రగతి లేకుండా పోయాయి. వస్తువులను పునరుపయోగంకోసం భద్రపరచడం, వనరులను జాగ్రత్తగా వాడటం, తక్కువ ఖర్చుతో పాత విధానాలను ఉపయోగించుకోవడం అనేవి జీవన రీతిగా మారాయి.

స్వాతంత్ర్యానంతరం ఇటువంటి అల్పస్థాయి సమతుల్యతను ఛేదించడం ప్రధాన సమస్య అయింది.

స్వాతంత్రం సముపార్జనానంతరం, అటువంటి దిగువస్థాయి విష వలయాలను ఛేదించడమనేది పెద్ద సవాలుగా మారిపోయింది. రెండవ దశలో (1950-81), పబ్లిక్‌రంగ సంస్థల సృజన మరియు వివిధ విధి విధానాల రూపకల్పన, లైసెన్సులు, అధిక పన్నుల ద్వారా అటు ఆర్థిక ఇటు భౌతిక ప్రణాళికలను అనుసరించడం తద్వారా సమాజం యొక్క సాధారణ, సామ్యవాద విధానాలలో స్వయంసమృద్ధిని సాధించు కునేందుకు మనం అంకితమవుతూ వచ్చాం. ప్రధానంగా ప్రభుత్వరంగ ప్రమేయం కారణంగా మనం ఈ మెరుగైన అభివృద్ధిని సాధించుకోగలిగాం. కొనుగోలు చేయడం లేదా తయారీ కోసం యాజమాన్య నిర్ణయ విధానాల వలన స్వయంసమృద్ధిని సాధించాలనే జాతీయ భావం కారణంగా దిగుమతులకు ప్రత్యామ్నాయంగా ఖర్చును పట్టించుకోకుండా వస్తూత్పత్తిపైనే మొత్తం దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. ఎగుమతులపట్ల విముఖత కలిగిన ఆనాటి ఎందరో


రవీంద్ర హెచ్. ధోలాకియా

ఆచార్యుడు, ఆర్థికశాస్త్రం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్

నాయకుల వల్లనే ఇది సాధ్యపడింది. ప్రపంచ ఎగుమతులలో మన వాటా ఎంతగానో పడిపోవడం ప్రారంభమయినప్పటికీ, 30 సంవత్సరాలపాటు, అంటే 1950-81వరకు వాస్తవ స్థూల దేశీయోత్పత్తి అభివృద్ధి ఏడాదికి సుమారు 3.5శాతం వరకు పెరిగింది. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణా మౌలిక సదుపాయాల కల్పన వలన మరణాల రేటు ఎంతగానో తగ్గిపోయి నందున, జనాభా పెరుగుదలకూడా ఏటా 2.2శాతం వరకు పెరిగినందున తలసరి ఆదాయంలో కేవలం 1.2శాతం వార్షికాభివృద్ధి మాత్రమే నమోదయింది. అనగా వాస్తవ స్థూల దేశీయోత్పత్తి వార్షికాభివృద్ధిలో సుమారు 2.5శాతం పాయింట్లు, తలసరి ఆదాయ స్థూలదేశీయోత్పత్తిలో 1.2శాతం పాయింట్లు మాత్రమే పెరిగాయి.

చైనాకంటె మరీ వెనుకబడిపోకుండా1980ల తొలినాళ్లలో భారత్‌లో ఆర్థిక విధానాలలో సంస్కరణల ఆవశ్యకతను గుర్తించడం జరిగింది. ఇదేకాలంలో ద్రవ్యోల్బణ రేట్లలో వ్యత్యాసాలను సరిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నారు. వీటిలో మారకపు రేట్లు సవరించడం, ద్రవ్య విధానాన్ని ద్రవ్య లక్ష్యంగా మార్పుచేయడం, ఆర్థిక రంగాల్లో నూతన సంస్థల ఏర్పాటు, దీర్ఘకాలిక ప్రభుత్వ ద్రవ్య విధాన ప్రకటన, ఎంపికచేసిన అవసరాలలో కోటా అవసరాలను తగ్గించడం, టెలికాం, సమాచార మరియు సాంకేతిక రంగాలపై దృష్టిని కేంద్రీకరించడం మొదలైనవి ప్రధానమైనవి.

మూడవ దశలో ఆర్థికాభివృద్ధి మరింతగా పుంజుకుని ఏటా 3.5శాతంనుండి 5.1శాతానికి పెరిగింది. జనాభా పెరుగుదల 2శాతం వరకు తగ్గింది. అందువలన 1980లలో తలసరి ఆదాయం, స్థూల దేశీయోత్పత్తి వార్షికంగా 3శాతానికి మించి పెరగడం ప్రారంభించింది.

నాల్గవ దశలో ప్రభుత్వ ద్రవ్య విధానము, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బిఐ)కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం, వాణిజ్య విధానము, పెట్టుబడి మార్కెట్లు, విమానయాన రంగం, బ్యాంకింగ్ మరియు బీమారంగంవంటి ఆర్థికవిధాన సంస్కరణలు అమలు వేగవంతమయింది. కేవలం పబ్లిక్ రంగ సంస్థలకు మాత్రమే కేటాయించబడి కొన్ని కార్యకలాపాలకే పరిమితమైన భాగస్వామ్యాన్ని ఎంపిక చేసిన కొన్నిరంగాలకు అనుమతిస్తూ ప్రైవేటీకరణ చేయడం మొదలుకొని, లైసెన్స్‌లను రద్దు చేయడం ద్వారా ఆర్థిక కార్యకలాపాలను సరళీకృతం చేయడం, దేశీయ ఆర్థికవ్యవస్థను అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థతతో అనుసంధానం చేసేందుకు టారిఫ్ రేట్లను తీసివేయడం ద్వారా క్రమక్రమంగా ఆర్థికవ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించారు. ఫలితంగా బహుళ జాతి కంపెనీలుగా రూపొందేందుకు దేశీయ పారిశ్రామికవేత్తలను విశ్వవ్యాప్తంగా విస్తరించేందుకు అనుమతించడం వరకు ఒక నిర్దిష్ట క్రమంలో సంస్కరణలను ఎంతో శ్రద్ధతో రూపొందించడం జరిగింది. ఈ దశలో ప్రతి ఏటా వాస్తవ స్థూల దేశీయోత్పత్తి మరింతగా 6శాతానికి, తలసరి వాస్తవ స్థూల దేశీయోత్పత్తి 4శాతానికి వృద్ధి చెందింది.

చివరి దశలో, 2003-04నుండి 2011-12వరకు భారీ ఆర్థిక సంస్కరణ ఏదీ జరగనప్పటికీ, మన ఆర్థికవ్యవస్థను సంఘటితం చేసి ప్రాథమికంగా 5-6 సంవత్సరాల నిర్దిష్టకాలపరిమితి కొరకు రూపొందించిన సంస్కరణలకనుగుణంగా సర్దుబాటు చేయడం జరిగింది. అయితే గత నాలుగైదు సంవత్సరాలలో కొన్ని సంస్కరణలు, క్రొత్త నియంత్రణలు, నియమనిబంధనలు, అనుమతుల ఆవశ్యకతలు, బహిష్కరణలు, పర్యావరణ మరియు ప్రకృతి సమతౌల్య సంబంధిత అనుమతుల వంటి అంశాలను ప్రవేశపెట్టిన కారణంగా సమస్య జటిలమైంది. 2008నకు ముందున్న భౌగోళిక కారణాలు, అంశాలు సులభ ద్రవ్య విధానానికి జత కూడిన ఫలితంగా అభివృద్ధిలో ఎక్కువ పెరుగుదల కనిపించింది. వాస్తవ స్థూలదేశీయోత్పత్తి వార్షిక పెరుగుదల 8.4శాతానికి, తలసరి వాస్తవ స్థూలదేశీయోత్పత్తి 6.5శాతానికి మించి పెరిగింది. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే శ్రామిక సంస్కరణలు, వ్యవసాయ భూముల విక్రయ సంస్కరణలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ప్రత్యక్ష, పరోక్ష పన్ను సంస్కరణలు, వ్యయానికి సంబంధించిన సంస్కరణలువంటివి ఇంకా సంతృప్తికరంగా అమలుకావడంలేదు. ఇవన్నీ ఆర్థికాభివృద్ధి భవిష్యదవకాశాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

**2. భారత ఆర్థికాభివృద్ధికి అవకాశాలు**

కొద్ది కాలం క్రితమే 2007-08లో భారత్ అర్థికవ్యవస్థ అత్యుత్తమ పనితీరును కనబరచింది. 2010-11లో మనం మళ్లీ అటువంటి ప్రగతి సాధించేందుకు చేరువయ్యాం. ప్రస్తుతం మన ఆర్థికవ్యవస్థలో వాస్తవంగానే అటువంటి అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది.

2007-08లో భారత ఆర్థిక వ్యవస్థ, వాస్తవ స్థూల దేశీయోత్పత్తిలో వస్తువిలువ విషయంలో 9.3శాతం పెరుగుదలను, డాలర్ పరంగా 29శాతం ఎగుమతుల అభివృద్ధిని సాధించింది. ఈ సంవత్సరం వినియోగదారుల ద్రవ్యోల్బణంలో తప్ప దాదాపుగా అన్ని నిర్వహణా పరిమితులలోను అత్యుత్తమ నిర్వహణను ప్రదర్శించింది.ప్రాథమికంగా జిడిపిలో 36.8శాతం దేశీయ పొదుపురేటుతోను, 38.1శాతం దేశీయ పెట్టుబడుల రేటుతోను శిఖరాగ్రాన్ని చేరుకోవడంవల్లనే ఇదంతా సాధ్యమయింది.

తర్వాత 2008లో ఆర్థిక, విశ్వాస సంక్షోభాల కారణంగా తలెత్తిన అంతర్జాతీయ పరిస్థితుల వలన చమురు ధరలతో సహా నిత్యావసర వస్తువుల ధరల పెరిగాయి. యూరప్ సార్వభౌమ అధికారం దెబ్బతిన్నది. ఇది దాదాపుగా అన్ని అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలను తీవ్ర తిరోగమనంలోనికి నెట్టివేసాయి. అంతేకాదు, అభివృద్ధి చెందుతున్న చాలా ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా మందగించాయి. ఆ దారుణ పరిస్థితులనుండి బయటపడే ధ్యేయంతో ప్రపంచదేశాలు సామూహిక కృషితో అధికంగా ప్రభుత్వ ద్రవ్య మరియు నగదు సదుపాయాలు కల్పించడం జరిగింది. భారత్ ఆర్థికవ్యవస్థ త్వరితంగానే తేరుకుని ఆర్థిక మాంద్యం నుండి బయటపడినప్పటికీ, ద్రవ్యోల్బణాన్ని అదుపు చెయ్యడంలోను, ప్రభుత్వ ద్రవ్య మరియు కరెంటు ఖాతాల లోటును అదుపు చెయ్యడంలో వైఫల్యం, రూపాయి విలువ దారుణంగా

పడిపోవడం మరియు విదేశీమారకపు నిలువల్లో నష్టం వంటి ఎదరుదెబ్బలను తిన్నది. ప్రభుత్వరంగ పొదుపు నిలువలు 2007-08లోని జిడిపియొక్క 5శాతంనుండి, 2011-12లోని 1.3శాతానికి పడిపోయాయి. అలాగే ప్రయివేటు కార్పొరేటు రంగంయొక్క పొదుపు నిలువలు కూడా 2007-08లోని జిడిపియొక్క 9.4శాతం నుండి, 2011-12లోని 7.2శాతానికి దిగజారిపోయాయి. అందువలన 2011-12లో ఆర్థికవ్యవస్థలో మొత్తం పొదుపురేటు 6శాతానికి, జిడిపిలోని 30.8శాతానికి పడిపోవడం జరిగింది. పెట్టుబడుల రేటుకూడా 2007-08లోని జిడిపియొక్క 38.1శాతం నుండి, 2011-12లోని 35శాతానికి పడిపోయింది. అలాగే వాస్తవ జిడిపియొక్క పెరుగుదల2011-12నాటికి 6.2శాతానికి పడిపోయింది.

అత్యవసర మరియు విపత్కర పరిస్థితుల్లో సహజవనరుల సద్వినియోగము మరియు మౌలిక సదుపాయాల కల్పన ముడి సరకుల సరఫరాలలో పెట్టుబడులు పెట్టడం, పన్ను విధానం, పర్యావరణ అనుమతుల క్లియరెన్సులు, భారీ పెట్టుబడులతో కూడిన ప్రాజెక్టులకు సరైన సమయంలో ఇవ్వవలసిన అనుమతులు వంటి విధానపరమైన ప్రాధాన్యత కలిగిన అంశాలలో వివిధ కాలానుగుణమైన నిర్ణయాలు తీసుకోవడంలోని ప్రభుత్వ వైఫల్యం కారణంగా పెట్టుబడుల సామర్థ్యం తగ్గిపోయి, ఐసిఓఆర్ క్రమంగా పెరిగింది. ఆర్థిక వ్యవస్థ సామర్థ్య అంచనాల కోణంలో పరిశీలిస్తే , ఈ అంశాలన్నీ తాత్కాలిక ప్రవృత్తిగలవే కాబట్టి మనదేశం త్వరితంగానే వృద్ధిక్రమాన్ని సాధించే అవకాశం ఎంతైనా ఉంది. కేంద్ర ప్రభుత్వం కనుక వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడం పెండింగులో ఉన్న కేసులకు అనుమతులివ్వడం వంటి అంశాలతో చక్కని నిర్వహణా తీరును ప్రారంభించినట్లయితే, ప్రయివేటు కార్పొరేటు రంగంనుండి అదనపు పెట్టుబడులకు మంచి ప్రోత్సాహకాలు అందడమేగాక, ప్రస్తుతమున్న ప్రాజెక్టుల వినియోగ రేట్లలో మెరుగుదలను సాధించేందుకు ఇది దారితీస్తుంది. ఇదంతా కూడా ఐసిఓఆర్ స్థాయిని వెనుకటి అంటే 2007-08లోని స్థాయికి తగ్గించడాన్ని సాధించగలిగినపుడే వీలవుతుంది. అదేవిధంగా, కేంద్రప్రభుత్వం తన పాలనద్వారా ప్రభుత్వరంగ పొదుపునిల్వల పెంపును 2007-08నాటి స్థాయికి తగ్గించినపుడే ద్రవ్య సక్రమ వినియోగంలో ఒక చక్కని క్రమశిక్షణను సాధించగలుగుతుంది.

ఆవిధంగా సమీప భవిష్యత్తులో అతి త్వరలోనే 36.8శాతం వరకు దేశీయ పొదుపునిలువల రేటును సాధించే అవకాశం ఎంతగానో ఉంది. తర్వాత 38శాతం పెట్టుబడి రేటును సాధించడమూ సాధ్యమే. అప్పుడు భారత్ యొక్క భవిష్యత్ ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఎందుకంటే ప్రస్తుతం జనాభాపరమైన రాయితీలను అనుభవిస్తున్న ప్రపంచంలోని అతి కొద్ది దేశాలలో భారత్ కూడా ఒకటి. దేశ జనాభాలో ఉద్యోగసామర్థ్యం (అంటే 20నుండి 65 ఏళ్ల వయస్సువారు) కలిగినవారి నిష్పత్తి ఎక్కువగా ఉంది. ఐక్యరాజ్యసమితి అంచనాల ప్రకారం ఇదే స్థితి 2027-28వరకు కొనసాగుతూనే ఉంటుంది. అక్కడనుండి కొంతకాలం స్థిరమై, తరువాత తిరిగి తగ్గడం మొదలవుతుంది. రాబోయేకాలంలో దేశంలో ఎక్కువకాలం జీవించేవారి సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రస్తుత నిష్పత్తి స్థాయిని పొందాలంటే ఇంకా 15-20 ఏళ్లు పడుతుంది. అయితే 2027-28 వరకు దేశంలో ఇతరులపై ఆధారపడేవారి సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నందున, దేశీయ పొదుపు రేటు మరింతగా పెరిగి జిడిపిలో40-42శాతంతో ఆగ్నేయాసియా స్థాయికి చేరుకోవచ్చును. 4.1వద్ద నిలిచే ఐసిఓఆర్‌తో సమానంగా పెట్టుబడి వనరుల సామర్థ్యాన్ని నిర్వహించుకోగలిగినట్లయితే వాస్తవ స్థూలదేశీయోత్పత్తిలో 10శాతం వార్షిక పెరుగుదల రేటును సాధించుకునేందుకు కూడా ఎంతైనా అవకాశం ఉంది. మనం కేవలం 2శాతం విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలిగినా అది 2050నాటికి మన వార్షిక అభివృద్ధి సామర్థ్యం 10.5శాతానికి పెరిగే అవకాశం ఉంది.

జనాభా పెరుగుదల రేటు క్రమంగా తగ్గి సగటున ఏడాదికి 1శాతానికి చేరుకోవచ్చును. అప్పుడు వాస్తవ స్థూలదేశీయోత్పత్తిలో తలసరి ఆదాయము ఏడాదికి 9శాతం వరకు పెరుగుతుంది. అంటే తలసరి ఆదాయం ప్రతి ఎనిమిది సంవత్సరాలకు రెట్టింపు అవుతుంది. వస్తువులు మరియు సేవల లభ్యతతోబాటుగా ప్రజల వినియోగమూ అనూహ్యమైన రీతిలో పెరుగుతూంటుంది. వస్తు వినియోగంలో అత్యంత వేగవంతమైన ఈ విస్తరణ కారణంగా వినియోగ రీతులూ ఇంతకు మున్నెన్నడూ లేని రీతిన శీఘ్రగతిన మారిపోతుంటాయి. వస్తువుల వినియోగ కాలము, వాటి విలువ తగ్గే రేటు ఎంతో ఎక్కువగా ఉంటుంది. వస్తువులను దాచుకుని వాడుకోవడమనేది ఎక్కడా కనబడకుండా పోతుంది.వస్తువులను, వనరులను రీసైకిల్ చేయడం అనేది సర్వసామాన్య వ్యాపారమైపోయింది. సేవారంగం, వినోదం, సమాచారం, కమ్యూనికేషన్, పరిశోధన మరియు అభివృద్ధి రంగాలు ఎంతో ప్రాముఖ్యాన్ని పొందుతాయి. ఒక్కమాటలో చెప్పాలంటే మనదేశంలో ప్రస్తుత శతాబ్దంలోని తొలి యాభయ్యేళ్లు గత శతాబ్ది తొలి యాభయ్యేళ్లకు పూర్తిగా భిన్నంగానే ఉంటాయనే చెప్పవలసి వుంటుంది.

అటువంటి చురుకైన ప్రగతిశీలమయిన ఆర్థికాభివృద్ధి దశలో, పారిశ్రామిక ఉత్సుకత, వైవిధ్యంతోకూడిన వినియోగాలకోసం పరిశోధన మరియు అభివృద్ధికి అంకితమైన తగిన వనరులు సాధించుకోవడం ఎంతో అవసరం. ఇందుకొరకు నాణ్యతాపరంగా అత్యుత్తమ మానవ వనరుల అభివృద్ధి విధానం అవసరం. ప్రతి వ్యాపార సంస్థకు తాను నిలదొక్కుకుని తన స్థాయిని నిలుపుకునేందుకు శ్రామిక ఉత్పాదకత, సాంకేతిక అభివృద్ధి , ప్రత్యేకమైన వస్తూత్పత్తి, శీఘ్రమైన అభివృద్ధి అనేవి గుండెకాయవంటివి. విశ్వసనీయమైన గుర్తింపు కలిగిన ప్రయివేటు రంగ భాగస్వామ్యంతో బాటుగా వ్యాపారవేత్తలు స్వీయ ఆసక్తిని జోడించినట్లయితే వీటిని సాధించడం అసాధ్యమేమీ కాదు.

*అనువాదం: శ్రీమతి పి.వి.శేషారత్నం*

# మన ప్రతిజ్ఞ

మన పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం ప్రార్థనా సమయంలో తప్పని సరిగా విద్యార్థులు చదివే "భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా సహోదరులు..." అనే ప్రతిజ్ఞ అక్షర శిల్పి సుబ్బారావు మన రాష్ట్రానికి చెందిన వారు కావడం తెలుగువారికి గర్వకారణం. ప్రతిజ్ఞ రచయిత పూర్తి పేరు - పైడిమర్రి వెంకట సుబ్బారావు. పాఠశాల విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతిజ్ఞ ప్రచురించబడుతోంది. దానిక్రింద రచయిత పేరుని ముద్రించని సాంకేతిక లోపంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులలో ప్రతిజ్ఞ రచయిత గురించి తెలిసినవారు చాలా అరుదుగా ఉంటారు. మన జాతీయగీతం, జాతీయ గేయం వలెనే మన ప్రతిజ్ఞ కూడా ఐదు దశాబ్దాల నుండి విద్యార్థులలో అత్యంత దేశభక్తిని కలిగించే సందేశాత్మకమైన స్ఫూర్తిదాయక రచన అనడంలో సందేహం లేదు.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 66 ఏళ్ళయితే, విద్యార్థులు ప్రతిజ్ఞ చదవడం ఇప్పటికి 50 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆ విస్మృత రచయిత గురించిన పరిచయమే ప్రస్తుతవ్యాసం. పైడిమర్రి సుబ్బారావు నల్లగొండ దగ్గర్లోని అన్నేపర్తి అనే గ్రామంలో పైడిమర్రి రాంబాయమ్మ, రామయ్య దంపతులకు 1916, జూన్ 10న జన్మించారు. వీరి విద్యాభ్యాసం నల్లగొండలోనే జరిగింది. ఇప్పటికీ వీరి కుటుంబీకులు నల్లగొండలోనే ఉన్నారు. పైడిమర్రి మొదట అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో, నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లోని 'ట్రెజరీ శాఖ' (కోశాధికారి కార్యాలయంలో) ఉద్యోగంలో చేరారు. విశాఖపట్టణం, నెల్లూరులో ఆయన ఉపకోశాధికారి (ఎస్.టి.వో.) గా పనిచేసి, 1971 లో నల్లగొండ జిల్లా కోశాధికారి (డి.టి.వో.) గా పదవీ విరమణ చేశారు.

1962 భారత్ - చైనా యుద్ధ సమయంలో వీరు విశాఖపట్టణంలో కోశాధికారిగా పని చేస్తున్నారు. ఆ కాలంలో చైనా విద్యార్థులు, యువకుల దేశభక్తిని పెంచుతున్న చైనీయుల పాఠ్యాంశాలలోని ముఖ్యాంశాలను పరిశీలించారు. మన దేశ విద్యార్థులలో కూడా దేశభక్తిని పెంపొందించేందుకు పైడిమర్రి - 'ప్రతిజ్ఞ' కు రూపకల్పన చేశారు. విరామ సమయంలో పైడిమర్రి అనేక సాహితీ విషయాలపై చర్చించడంలో అనుబంధం కలిగిన ప్రముఖ రాజకీయ, సాహితీ వేత్త ఐన తెన్నేటి విశ్వనాథానికి ప్రతిజ్ఞను చూపించారు. దానిని తెన్నేటి అప్పటి విద్యాశాఖామంత్రి పి.వి.జి. రాజుకు చూపించారు. ఆయన ఈ రచన విద్యార్థుల్లో ఖచ్చితంగా దేశభక్తిని పెంపొందిస్తుందనే ఆశాభావాన్ని నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డితో చర్చించారు. 1963 లో ప్రతిజ్ఞను పాఠ్యపుస్తకాలలో చేర్చి ప్రతిరోజూ ప్రార్థనా సమయంలో తప్పక చదివించాలని ఉత్తర్వులు జారీ చేశారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లీష్, మిగతా భారతీయ భాషలలోకి తర్జుమా చేసి, పాఠ్యపుస్తకాలలో పొందుపరిచి దేశవ్యాప్తంగా అమలు చేశారు.


**గుమ్మడి లక్ష్మీనారాయణ**

ఉపాధ్యాయులు, నర్సంపేట


1987 లో పైడిమర్రి తన మనువరాలు మూడవ తరగతి పాఠ్యపుస్తకంలోని 'ప్రతిజ్ఞ' కంఠస్తం చేస్తుంటే విని ఆశ్చర్యపోయాడు. తను రాసినదానిలాగే ఉందని తన నోట్‌బుక్‌లో రాసుకున్నది సరి చూసుకొని తన కుటుంబ సభ్యులకు తెలియజేసిన నిరాడంబరుడు, నిగర్వి, నిస్వార్థ సేవాపరుడు పైడిమర్రి. జనగణమన, వందేమాతరం ఆలపించే లక్షలాది మంది భారతీయులకు సరిసమానమైన సంఖ్యలో నేడు విద్యాలయాల్లో రోజూ చదివే భావి భారత విద్యార్థులకు ప్రతిజ్ఞ కూడా గొప్ప దేశభక్తిని, దేశ సమైక్యతను కలిగిస్తోంది. అలాగే గురజాడ దేశభక్తి గేయం "దేశమును ప్రేమించుమన్నా...." కు సమానమైన దేశభక్తిని పెంపొందించడంలో సుబ్బారావు రాసిన ప్రతిజ్ఞ కూడా అంతే కీలకమైనదిగా భావించాలి. రెండేళ్ళ క్రితం కథా రచయిత ఎలిశెట్టి శంకరరావు కృషి ఫలితంగా పత్రికల ద్వారా, ఛానళ్ళ ద్వారా ఆయన పేరు లోకానికి తొలిసారి తెలిసింది. ఇటీవల ప్రభుత్వం జీవ వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తున్న దరిమిళా పైడిమర్రి ప్రతిజ్ఞ లోనూ "... జంతువుల పట్ల దయతో ఉంటాను..." అనే వాక్యాన్ని చేర్చడంతో ప్రతిజ్ఞకు మరింత సజీవత్వం చేకూరింది. విశాఖపట్నంలోనే ప్రతిజ్ఞకు రూపకల్పన జరిగినందున ఓ స్వచ్ఛందసంస్థ ఈ మధ్యనే విశాఖలో 'అర్థశతాబ్ది ఉత్సవాలు' జరపటం మన దేశభక్తికి నిదర్శనం.

పైడిమర్రి మంచి రచయిత. బహుభాషావేత్త, ఆయనకు ఇంగ్లీష్, తెలుగు, సంస్కృతం, ఉర్దూ, పారసీ భాషలలో ప్రావీణ్యం ఉంది. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' (1936) పేరుతో అనేక రచనలు చేశారు. 1945-46 లో నల్లగొండలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు. 1971 లో పదవీ విరమణ తర్వాత మన రాష్ట్రంలో నల్లగొండ జిల్లా సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. 1977-88 వరకు నల్లగొండ గాంధీ పార్కులో ఉచిత హోమియో వైద్య సేవలందించారు. 1988, ఆగష్టు 13 న ఆయన కన్నుమూశారు. దేశభక్తుడు, ప్రతిభాశీలి అయిన సుబ్బారావుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సరైన గుర్తింపు, సముచిత గౌరవం కల్పించుటకు ఈ యేడు ప్రతిజ్ఞకు స్వర్ణోత్సవాలు నిర్వహించాల్సిన ఆవశ్యకతను గుర్తెరగాలి. ■

# భారతదేశపు మూడు అస్త్రాలు

అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభంలో జపాన్, అమెరికా, ఇంగ్లాండ్ దేశాల నుంచి వస్తున్న ఇటీవలి త్రైమాసిక గణాంకాలు ఆశాజనకంగా లేవు, అంతర్జాతీయ ఆర్థిక రంగం కష్టాల కొలిమి నుంచి బయటపడలేదు. అయినా అసాధారణ రీతిలో మానవ జీవితానికి తన మద్దతు అందిస్తూనే ఉంది. పురోగతి నుంచి ఆవిర్భవిస్తున్న మార్కెట్ ఎకానమీ ఒకవైపు, మరోవైపు ప్రభుత్వరంగ సంస్థల నుంచి ప్రయివేటీకరణ వైపు ఈ రెండింటి మధ్య సమతులత్య అలా వేలాడుతోంది. 2010-2011 సంవత్సరాల నాటి మాయోపాయ సంధ్యలు లేదా పచ్చని కలలు తేలిపోయాయి. త్రైమాసికాలు వస్తున్నాయి, వెళుతున్నాయి. జీవనానికి మద్దతు ఉపసంహారమైంది. ఈ ప్రత్యేకమైన జీవన మద్దతుతో కూడా అమెరికా, జర్మనీ వంటి అభివృద్ధి సాధించిన ఆర్థిక వ్యవస్థలు మహా మాంద్యం సృష్టించిన నష్టాల అఘాతంలోంచి బయటకు రాలేకపోయాయి. 2003-2007 నాటి ఆర్థిక గణాంకాలతో పోలిస్తే అభివృద్ధి చెందిన దేశాల్లో అగ్రగామి అయిన అమెరికా కూడా జాతీయ స్థూల ఆదాయ లోటు నుంచి కోలుకోలేకపోయింది. నిజానికి ఇది అసాధారణమైంది. మాంద్యపు కష్టాల నుంచి బయట పడాలని చేసిన తాపాత్రయం పైన పేర్కొన్న అభివృద్ధి గణాంకాలతో పోలిస్తే చివరికి మిగిలింది ఈ గణనీయ నష్టమే!

కోలుకుంటున్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోవడానికి రెండు మార్గాలున్నాయి. కెన్నెత్ రోగోఫ్, కార్మెన్ రీన్‌హర్ట్ చెప్పిన విధంగా చూస్తే మాంద్యం స్థాయితో పోలిస్తే కోలుకొనే ప్రక్రియ చాలా దూరంలో ఉంది, పైగా ఇది ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో అసాధారణ రీతిలో నిదానంగానూ, భరింపరాని విధంగానూ ఉంది. మరో దృక్పథం ఏంటంటే ప్రస్తుతం ఉన్న తక్కువ స్థాయి అభివృద్ధి ఒక్కటే నిజంగా నిలబడి ఉంటుందనిపిస్తోంది. ఎందుకంటే 2003-2007 నాటి ఆర్థిక అభివృద్ధి అమెరికా, చైనా, జర్మనీ, యురోపియన్ యూనియన్‌లలో కూడా అనేక అసమతుల్యతలతో కూడికొని ఉన్నది. వాస్తవ విరుద్ధమైన ఉత్ప్రేక్షలతో, స్థిరంగా ఉండడం సాధ్యం కాని ఉపలంబనలతో ఊగిపోయింది. ఇప్పుడు ఈ అసమతుల్యతలు మాయాజాలం తొలిగిపోతోంది. తిరోగమన అభివృద్ధి ధోరణి స్థిరపడుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు "లౌకిక మాంద్యం"లో పడిందని హార్వార్డ్ యూనివర్శిటీకి చెందిన లారెన్స్ సమ్మర్ అభిప్రాయపడ్డారు. పాత తరహా అభివృద్ధి తిరిగి రావడం అనేది ఇప్పుడు సాధ్యం కాని పరిస్థితి ఏర్పడింది. సంక్లిష్ట రాజకీయ నిర్మాణ సంస్కరణల నేపథ్యంలో ఆనాటి ఊపు ఇకపై కానరావడం కష్టమేనంటున్నారు. దీన్నే మరోలా చెప్పాలంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకొనే ప్రక్రియ ప్రపంచీకరణ దుమారం చెలరేగుతున్న కాలంలో అత్యధిక రుణాలతో మాంద్యం ముందు నాటి పరిస్థితులను తాత్కాలికంగానైనా తీసుకొని రావడం సాధ్యం కాని పరిస్థితిని 'గ్రేట్ మోడరేషన్' సృష్టించింది. అయితే జపాన్ మాత్రం ప్రపంచీకరణ దుష్పరిణామాలను దిగమింగుకొని కోలుకుంటే మిగిలిన పురోగతి సాధించిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు సుదూరంగా ఉండిపోవడం విషాదం.

ప్రస్తుత ప్రపంచ ఆర్థికాభివృద్ధి రేటు 3 నుంచి 3.5 శాతంగా ఉండడాన్ని విధాన నిర్ణాయకకర్తలు అంగీరించడం లేదు. ఎందుకంటే 2003-2007 ఆర్థిక సంవత్సరంలో ఇదే అర్థికాభివృద్ధి 5 శాతానికి పైగా నమోదైంది మరి. అయితే ఇప్పటి అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి ప్రపంచీకరణ తరువాత వచ్చిన బూమ్‌కు ముందునాటి పది సంవత్సరాల స్థితిని ఎన్నటికీ చేరుకోలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే 1994-2003 నాటి కన్నా సగటున పోలిస్తే ప్రపంచంలో ఆవిర్భవించిన మార్కెట్లు శరవేగంగా వృద్ధి రేటు నమోదు చేస్తున్నాయి. అయితే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఈ విషయంలో వెనుకబడి ఉన్నాయి. 2003-2007 నాటి ఉద్దీపన ఫలితంగా ఆవిర్భవించిన నూతన

**అలోక్ షీల్**

సెక్రటరీ, ప్రధానమంత్రి యొక్క ఆర్థిక సలహాదారుల కౌన్సిల్

మార్కెట్ శక్తులతో పోలిస్తే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు "లౌకిక స్థబ్ధత"ను ఎదుర్కొంటున్నాయి. ఏదేమైనా ఆవిర్భవించిన మార్కెట్ శక్తులు గొప్ప ఆర్థిక సంక్షోభం తరువాత నుంచి ఏ సమయంతో పోల్చినా పురోగామి పథంలో ఏ మాత్రం వెనక్కి తగ్గకపోవడం విశేషం. ఇటీవల అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్వహించిన ప్రపంచ ఆర్థిక సింహావలోకన సదస్సులో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల వృద్ధి రేటుపై పదే పదే జోస్యం చెప్పింది. ఆవిర్భవించిన మార్కెట్ల పతనాన్ని ఊహించింది. ఈ రెండింటి మధ్య తేడాను తలసరి ఆదాయంతో పోలిస్తే వృద్ధి రేటులో పెద్ద తేడా ఉండదని తేల్చి చెప్పింది.

ప్రపంచంలోని ఇతర ఆవిర్భవించిన మార్కెట్ దేశాలకు ఉన్న సవాళ్లతో పోలిస్తే భారతదేశ ఆర్థిక వ్యవస్థ కొంచెం తక్కువైనా సమస్యల వలయంలో ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. వృద్ధి రేటులో క్షీణత, అంతర్గత, బాహ్య, నిర్మాణాత్మక అసమతుల్యత ఇతర ఆవిర్భవించిన మార్కెట్లతో పోలిస్తే అననుకూలంగా ఉన్నట్లు భావించాల్సి వస్తుంది. భారత దేశం ఇటీవలే జీ 20 దేశాల్లో అత్యధిక వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న రెండో ర్యాంకును ఇండోనేసియాకు వదులుకోవాల్సి వచ్చింది. సరిగ్గా ఈ కారణాలతో 1997 మరియు 2008 నాటి కన్నా భారత్ తీవ్రమైన కరెంటు ఖాతా లోటును ఎదుర్కొంటోంది. ఇదే పరిస్థితి ఇతర ఆవిర్భవించిన మార్కెట్ దేశాలతో పోలిస్తే మనది మరింత సంక్షుభిత కాలంగా చెప్పవచ్చు. దిద్దుబాటు మంత్రాలను గణనీయంగా సులభతరం చేసే నేపథ్యంలో ఈ స్థితి ఏర్పడడం గమనార్హం.

మధ్యంతర కాలంలో అత్యధిక వృద్ధి రేటును సుస్థిరతతో కూడుకున్న స్థాయికి చేరుకోవడంలో అడ్డుగా ఉన్న సంక్లిష్ట అంశాలు ఏమిటి? మధ్యంతర కాలంలో అంతర్జాతీయంగా ఆర్థిక వ్యవస్థలు కోలుకోవడం కష్టసాధ్యమైన వ్యవహారం తయారైంది. ఎందుకంటే దీనికి అతి ప్రధానమైన సమతుల్యతలను అనేక రంగాల్లో సాధించాల్సి ఉంటుంది. అందుకే మధ్యంతర కాలంలో భారత్ వృద్ధి రెండు ప్రధాన కారణాలు కారణభూతం అవుతున్నాయి. మొట్టమొదట, ఈ మధ్యనే భారత జాతీయ స్థూలోత్పత్తి 5.5-6.5 శాతం నుంచి 8-9 శాతానికి ఎగబాకడానికి రెండు ప్రధాన చోదక శక్తులు పనిచేశాయి. ఆధారపడే నిష్పత్తి తగ్గిపోవడం, అదే సమయంలో జాతీయ స్థూల ఉత్పత్తిలో వాటాగా దేశీయ పొదుపు వాటా పది శాతానికి పెరిగినా, నిజానికి ఆర్థిక పొదుపులో తాత్కాలికంగా ఏర్పడ్డ లోటు ఓ కారణంగా పేర్కొనవచ్చు. రెండోది, డిమాండ్ నియంత్రిత ప్రపంచంలో భారత్‌లో పంపిణీ సంబంధిత దేశీయ సంక్షోభం నెలకొంది. ఇతర ఆవిర్భవించిన మార్కెట్లు ఎక్కువగా అత్యధిక వృద్ధి రేటును సాధించడానికి బాహ్య శక్తులపై ఆధారపడినట్లుగా కాకుండా మనం దేశీయంగానే ఎక్కువ ఆధారపడ్డాం.

ఈ చోదక శక్తులను లాగడానికి ఉద్దీపన సరైన కాలంగా భావించవచ్చు. అత్యధిక అభివృద్ధి కన్నా మించినది మరోటి ఏదీ నష్టాన్ని భర్తీ చేయలేదు. అయితే వాస్తవం ఏంటంటే, ఉద్దీపన కాలంలో కొన్ని సంక్లిష్ట సంస్కరణలను మనం తేలిగ్గా మరుగున పెట్టి అవి లేకుండా కూడా వృద్ధి రేటు సాధించవచ్చు అనుకొనే స్థాయిలో మనల్ని మనం నమ్మించుకోగలిగాం. ఇదంతా ఉద్దీపన ప్రభావంగానే భావించాలి. నిజానికి దాన్ని అలా ఉంచితే, సరఫరా సంబంధ సమస్యలు మనకు మనగ్గా సృష్టించుకున్నవే, వీటిపై బాహ్యశక్తుల ప్రభావం ఏమీ లేదనే చెప్పాలి. ఇక దీనికి పరిష్కారాలు కూడా దేశీయంగానే సాధించాల్సి ఉంటుంది. అది మన నియంత్రణలో ఉన్న విషయాన్ని గమనించాలి. నిజానికి ఇది అంత తేలిక కూడా కాదు. థామస్ ఇలియట్ అనే ఆంగ్ల కవి అవిస్మరణీయ మాటల్లో చెప్పాలంటే భావనకు, వాస్తవానికి మధ్య నీడ పడుతుంది. ఈ దేశీయ అడ్డంకులను తొలగించడం నిజానికి రాజకీయపరమైన సవాలుగా భావించాలి, గుర్తించాలి, పరిష్కరించాలి.

అడ్డంకుల జాబితాను పేర్కొనే సమయమూ, వేదిక ఇది కాదు. దీని కన్నా మూడు ప్రధాన అడ్డంకులను అధిగమించే ప్రయత్నం చేయడం ఉత్తమమైంది. లేదంటే మూడు పెద్ద అస్త్రాలు లేదా బ్రహ్మాస్త్రాల చివర మంటలు రాజేయడమని చెప్పడం ఈ రోజుల్లో ఫ్యాషన్‌గా మారింది. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనడానికి వ్యవసాయ రంగాన్ని లక్ష్యం చేసుకోవడం, కరెంటు ఖాతా లోటు సమస్యను పరిష్కరించడానికి కార్మికులకు ఇబ్బడి ముబ్బడిగా వినియోగించే పారిశ్రామిక సంస్థల ఏర్పాటు, మౌలిక సదుపాయల లేమిని పరిష్కరించడానికి స్థూల ద్రవ్య పునర్ నిర్మాణం చేయడం.

సూక్ష్మ ఆర్థిక వేత్త ఎలాంటి వాడంతే అతడు జనరల్ ఫిజీషియన్‌తో సమానం. సాధారణ రోగాన్ని గుర్తించి దానికి ప్రాథమిక రోగ నిర్ధారణ ఈ ఇద్దరూ చేస్తారు. ఈ ఇద్దరికీ ప్రత్యేక రంగ పరిజ్ఞానం ఉండదు. లేదంటే ప్రత్యేకించిన పరిష్కారాలను సూచించే అనుభవమూ సూక్ష్మ ఆర్థిక వేత్తకూ, జనరల్ ఫిజీషియన్‌కూ ఉండవు. ఇక ఈ వ్యాసకర్తకు సరిగ్గా గురిచూసి బ్రహ్మాస్త్రాలను సంధించడానికి అవసరమైన దేశీయ జ్ఞానమూ, పథకాలు, నిర్మాణాలు లేవు.

అయినా సరే, ఈ మూడు బ్రహ్మాస్త్రాలను సరిగ్గా వంచిన విల్లు వంటి సుపరిపాలనతో సరిగ్గా గురించి ఖచ్చితత్వంతో సంధిస్తే మౌలిక ఆర్థిక అసమతుల్యతలు పరిష్కరించబడి, సుస్థిరతతో కూడుకున్న అత్యధిక స్థాయి వృద్ధి రేటు పథంలోకి ప్రవేశిస్తామని దృఢంగా విశ్వసిస్తున్నారు.

ఒకోసమయంలో ద్రవ్యోలబణానికి అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులకు సంబంధం లేకుండా దేశంలో అత్యధిక స్థాయిలో ద్రవ్యోల్బణం ఆవిర్భవించిన మార్కెట్ దేశాల సగటుతో పోల్చినా ఎక్కువగా ఉండడం అన్నది అంతుచిక్కని క్లిష్ట సమస్యగా ఉండేది. అంతర్జాతీయ ధోరణ కూడా తిరోగమనంలో ఉందనే చెప్పాలి. ఇక భారతీయ ఆర్థిక ద్రవ్యోల్బణ సమస్యకు మూల కారణాలు కూడా మౌలిక ఆర్థిక అసమతుల్యతల్లో లేకపోవడం కనిపించింది. అయితే ఆహార

ద్రవ్యోల్బణం మూల కారణంగా భావిస్తే నిజానికి దీనిపై తీవ్రంగా ఆలోచించాల్సిందే! ఎందుకంటే అంతర్జాతీయంగా ఆహార ధరలు తగ్గుతున్నాయి. ఇక్కడే ఉన్న అతి పెద్ద ప్రశ్న భారత్‌కే ఈ సమస్య ఎందుకుందని?

అంతర్జాతీయంగా పోలిస్తే సంప్రదాయంగా భారత్‌లో ఆహార వస్తువుల ధరలు తక్కువగానే ఉంటాయి. అత్యధిక స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నెలకొన్నా, కూరగాయలు, హార్టీకల్చర్ ధరల్లో ఎగుడుదిగుళ్లు ఉన్నా భారతీయ ఆహార వస్తువుల ధరలు తక్కువగానే ఉండేవి. ఈ కారణంగానే అంతర్జాతీయ వాణిజ్యం ఏ కారణ చేతనైనా దేశీయ ద్రవ్యోల్బణానికి కారణంగా చెప్పడానికి సాధ్యం అయ్యే ప్రసక్తే లేదు. భారతీయ ఆహార ద్రవ్యోల్బణానికి మూలాలు దేశీయంగానే ఉన్నాయి. అదే మార్కెట్ వైఫల్యం! నిజానికి పెద్దగా ఆశ్చర్యం వేసే అంశం కూడా కాదు. ఎందుకంటే ప్రపంచీకరణ తరువాతి పరిస్థితులు ఏర్పడిన తొంభై దశకం నాటి సామర్థ ఫలితాలను అందిపుచ్చుకోని రంగాల్లో భారతీయ వ్యవసాయరంగం కూడా ఒకటి.

తృణ ధాన్యాల ద్రవ్యోల్బణం పెరగడానికి మద్దతు ధరను పదే పదే పెంచడం కూడా ఒక కారణమైంది. ప్రభుత్వ వద్ద నిల్వలు, భారీయెత్తున ఆహార ధాన్యాల సేకరణ కార్యక్రమం కూడా దీనికి దోహదపడిరది. దీంతో తృణ ధాన్యాల కోసం ఉన్న డిమాండ్ కాస్త తగ్గిపోవడం దీని ప్రభావం తృణ ధాన్యేతర ఆహార దినుసలపై పడింది. వాటి ఆదాయం గణనీయంగా పెరిగింది. ఇక తృణ ధాన్యాలు కాని ఆహార వస్తువుల ద్రవ్యోల్బణం పెరిగిపోవడానికి పాతకాలం నాటి పద్ధతులు, మార్కెటింగ్ వ్యవస్థలు, పాత మౌలిక సదుపాయాలు కారణమయ్యాయి. దీంతో ఉత్పాదకత తగ్గిపోయింది. వ్యర్థం పేరుకుపోయింది. దీంతో పొలం నుంచి అంతిమ వినియోగదారుడిని చేరే సరికి ధరల మధ్య వ్యత్యాసం పెరిగింది. ఇక మార్కెట్ డిమాండ్, సరఫరా మధ్య సంచాలనంగా పనిచేసే సిగ్నలింగ్ వ్యవస్థ బలహీనమైంది. వ్యవసాయ అస్త్రం విధాయకమైన తప్పిదాలను పరిష్కరించే విధంగా సంధించబడాలి. వ్యవసాయ మార్కెట్లను ప్రక్షాళన చేయాలి. సాంకేతికతను నియంత్రించడం ద్వారా భారతీయ వ్యవసాయ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని ప్రసరింపచేసే సామర్థ్యానికి పెంపు చేయవచ్చు. ఎందుకంటే భారతీయ వ్యవసాయ రంగానికి అంత సామర్థ్యం ఉంది కూడానూ.

రెండో బ్రహ్మాస్త్రం సంధించే రంగం ఉపాధితో కూడుకున్న భారతీయ పారిశ్రామిక రంగాభివృద్ధి. కార్మికుల ఆధారిత పరిశ్రమలు భారత ఆర్థిక వ్యవస్థకు సాపేక్షకంగా ఎంతో లాభదాయమైన అంశంగా గుర్తించాలి. దీంతో తక్కువ ఆదాయం ఉన్న వ్యవసాయ రంగం నుంచి అత్యధిక ఉత్పాదన ఉన్న తయారీ పరిశ్రమలోకి భారీగా నిరుద్యోగులను, చిన్నపాటి ఉద్యోగులను తరలించడం సాధ్యం అవుతుంది. ఫలితంగా వ్యవసాయ కార్మికుల ఆదాయ స్థాయి పెరుగుతుంది. దీంతో భారతీయ కార్మిక సమూహాల పరిమాణమూ పెరుగుతుంది. చైనాలానే భారత్‌కి కూడా వస్తు తయారీ రంగంలో బలమైన ప్రయివేటు భాగస్వామ్యమూ, అభివృద్ధి చెందిన పెట్టుబడి మార్కెట్ల అండ ఉంది. అది భూమి అయినా, శ్రమ అయినా, నైపుణ్యమైనా, నిపుణత వృద్ధి అయినా, విద్యా, పాలన పరమైన అంశాల్లో నైనా చైనాతో సరిపోల్చుకుంటే మనమూ అంతర్జాతీయంగా ఆ దేశంతో అంతర్జాతీయ మార్కెట్లో ఎందుకు పోటీ పడలేకపోతున్నామో సకారణంగా చెప్పలేము. ఈ రెండో బ్రహ్మాస్త్రాన్ని సరిగ్గా సంధిస్తే భారతీయ కరెంటు ఖాతా లోటు సమస్య కూడా పరిష్కారం అవుతుంది.

మూడో బ్రహ్మాస్త్రం స్థూల ద్రవ్యానికి సంబంధించినది. భారత్‌లో ద్రవ్య సంస్కరణల విషయంలో పరిష్కరించదగ్గ గందరగోళం నెలకొన్న మాట వాస్తవం. ఎందుకంటే మనకు నిర్మాణపరమైన, చక్రాయుత బడ్జెట్ లోటు విషయంలో పెద్ద తేడా లేదు. వృద్ధి తగ్గిపోతే అది బడ్జెట్ లోటుపై పడుతుంది. దీంతో ఆదాయంలో లోటు ఏర్పడుతుంది. ఆదాయంలో ఏర్పడ్డ లోటు వృద్ధి తగ్గిపోవడానికి కారణం అవుతుంది. ఈ చక్రం అలా పరిభ్రమిస్తూనే ఉంటుంది. మొదటి దాని విషయంలో నిర్మాణ్మాతక సమతుల్యతలో ఎలాంటి మార్పు ఉండదు. చివరి దాని విషయంలో విధాన నిర్ణాయకకర్తలు తక్కువ స్థాయి స్థూల ద్రవ్య లోటును ఉంచడానికి ప్రయివేటు డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వాల డిమాండ్‌ని తగ్గించుకోవడం ద్వారా ఆర్థిక మాంద్యాన్ని పెంచాల్సి ఉంటుంది.

జాతీయ స్థూల ఉత్పత్తిలో ప్రభుత్వ లోటుతో పోలిస్తే భారత దేశ నిర్మాణాత్మక ద్రవ్యలోటు పెద్దగా ఉండకపోవడం ఓ గొప్ప ఉపశమనంగా భావించాల్సి ఉంటుంది. నిజానికి ఇది శరవేగంగా తగ్గిపోతోంది. ఇహ ద్రవ్య బ్రహ్మాస్త్రం నిజానికి భారత లోటు బడ్జెట్ నిర్మాణ స్థాయికి సంబంధించిది కాదు. ఇదే విషయాన్ని మరోలా చెప్పాలంటే అత్యధిక వృద్ధిరేటు ఎప్పుడూ అభివృద్ధి నాటి తొలి దశల్లో అది సొంత ద్రవ్య అవకాశాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా మానవ సుఖజీవనానికి తోడ్పడానికి, అత్యధిక వృద్ధి రేటు స్థిరపడడానికి అవసరమైన భౌతిక, సాంఘిక మౌలిక సదుపాయాలలో భారీ స్థాయి పెట్టుబడులకు ఎప్పుడూ వెసులుబాటు ఉంచుకుంటుంది. చారిత్రిక అనుభవాలు చెబుతున్నది కూడా ఇదే. ప్రయివేటు పెట్టుబడులు ఈ మార్జిన్లలో ఎంతగానో దోహదపడ్డాయి కూడా. విధానపరమైన నిర్ణయాలకూ అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. ఈ విధానపరమైన లక్షణాన్ని సేవలు, సరుకులను చౌకగా అందించే పరిస్థితులు తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అది వినియోగదారుడి సంక్షేమం పైన ప్రతికూల ప్రభావాన్ని ప్రసరింపచేస్తుంది. ద్రవ్య పునర్ నిర్మాణంలో పన్నుల సంస్కరణలు కూడా ఇమిడి ఉంటాయి. అంటే అది సరకులు, సేవా పన్నులు, ప్రత్యక్ష పన్నులు విధానం వంటివాటితో పాటు పన్ను పాలన యంత్రాంగాన్ని మెరుగుపరచాల్సి ఉంటుంది. తద్వారా జీడీపీలో పన్ను సంబంధిత ఆధాయం కుప్పలు తెప్పలుగావచ్చి పడడానికి దోహదపడుతుంది. ఇక వ్యయం విషయానికొస్తే లక్ష్యంలేని

*తరువాయి 15వ పేజీలో...*

# గాడి తప్పిన ఆర్థికం - సంస్కరణలతో సమూల మార్పులు

స్వాతంత్ర్యం వచ్చిన ఆరు దశాబ్దాలలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ అనేక కీలక మార్పులు సంతరించుకున్నది. 1955లో మొత్తం ఉత్పత్తిలో వ్యవసాయ వాటా 57 శాతంగా ఉండేది. కాని 2008 నాటికి ఆ వాటా 19.8 శాతానికి పడిపోయింది. 1957లో తయారీ రంగం వాటా మొత్తం ఉత్పత్తిలో 9.9 శాతం కాగా, 2008 నాటికి అది 15.6 శాతానికి పెరిగింది. ఇందుకు సంఘటిత లేదా సాధారణ తయారీ రంగం ఉత్పాదన 1955లో 4.9 శాతం నుండి 2008 నాటికి 10.6 శాతానికి పెరగడమే కారణం. భారత ఆర్థికరంగ వ్యవస్థలో పెనుమార్పునకు 1955లో 19 శాతంగా ఉన్న సేవారంగం 2008 నాటికి 40.7 శాతానికి పెరగడమే ముఖ్య కారణం. భారతదేశ ఆర్థికాభివృద్ధి నమూనాలో సేవారంగం వృద్ధి సగటు వార్షికాదాయంతో పోల్చినట్లయితే అనేక రెట్లు ఎక్కువగా ఉంది. 1993-2004 కాలంలో వేగంగా వృద్ధి చెందిన సేవారంగాలలో ఒకటి వ్యాపార సేవలు (24.3 శాతం), కాగా రెండవది కమ్యూనికేషన్స్ (20.3 శాతం). ప్రభుత్వరంగంలో ఏకఛత్రాధిపత్యంగా ఉన్న కమ్యూనికేషన్స్ రంగంలో ప్రైవేటు రంగానికి ద్వారా లు తెరిచి ప్రైవేటు సెల్యూలార్ కంపెనీలను అనుమతించడమే ఇందుకు కారణం. ఆర్థిక సంస్కరణల ఫలితంగా విదేశీ కంపెనీలు సేవా రంగంలో ప్రవేశించేందుకు నిబంధనలు సడలింపబడడంతో ప్రత్యక్షంగా సేవారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వాటా 1990 దశాబ్ది ప్రథమార్థంలో 10.5 శాతం నుండి ద్వితియార్థం నాటికి 30 శాతానికి పెరిగాయి. దీంతో సేవారంగం వేగంగా అభివృద్ధి చెందింది. 1992 నుండి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సాఫ్ట్ వేర్ రంగ ఎగుమతులు పెరగడంతో ఈ రంగంలో భారత వాటా ప్రపంచ వాటా కంటే ఆరు రెట్లు పెరిగింది.


**కునాల్‌సేన్**
డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ ప్రొఫెసర్,
ఐడిపిఎం, మాంచెస్టర్ యూనివర్సిటీ, యుకె.


తయారీ రంగం విషయానికి వస్తే, ఇందులో భిన్న పార్శ్వాలు ఉన్నాయి. ఒకవైపు సంఘటిత రంగంలోని తయారీ కంపెనీల సంఖ్య తక్కువ, కాని వాటిల్లో పనిచేసే శ్రామికులకు సాంఘిక భద్రత, ఉద్యోగ భద్రత, ఇతర ప్రయోజనాలు ఎక్కువ. మరోవైపు అసంఘటిత రంగంలో తయారీ యూనిట్ల ఎక్కువ, అందులో శ్రామికులకు సాంఘిక భద్రత, ఇతర ప్రయోజనాలు తక్కువ. సంఘటిత, అసంఘటిత రంగాలలో సంస్థల్లో శ్రామికుల ఉత్పాదకత, చెల్లించే వేతనాల విషయాలలో ఎంతో తేడా ఉంది. 2005-06లో సంఘటిత రంగ సంస్థల్లో శ్రామికుల ఉత్పాదకత అసంఘటిత రంగం కంటే 28 రెట్లు, వేతనాలు ఐదురెట్లు అధికంగా ఉన్నాయి. అంతే కాకుండా ఉత్పాదకత వ్యత్యాసాలు పెరిగాయి. 1984-85లో శ్రామికుల ఉత్పాదకత అసంఘటిత రంగం కంటే సంఘటిత రంగంలో ఐదు రెట్లు మాత్రమే అధికంగా ఉండేది. ప్రత్యేకించి 1980ల నుండి జిడిపిలో సంఘటిత తయారీరంగ వాటా పెరుగుతోంది. అదే సమయంలో స్వాతంత్ర్యం వచ్చిన ఆరు దశాబ్దాలలో అసంఘటిత తయారీరంగ వాటా జిడిపిలో స్థిరంగా ఐదు శాతం వద్ద ఉంది. మొత్తం తయారీరంగం అసంఘటిత రంగవాటా తగ్గుతున్నప్పటికీ, అందులో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య అనేక సంవత్సరాలుగా ఒకే రీతిలో కొనసాగుతోంది. 1984-85లో మొత్తం తయారీరంగంలో ఉన్న అసంఘటిత కార్మికులు 83 శాతం కాగా, 2005-06 నాటికి వారి సంఖ్య స్వల్పంగా 80 శాతానికి పడిపోయింది. ఆర్థికాభివృద్ధి వేగంగా మారుతున్న తరుణంలో భారతీయ తయారీ రంగంలో కొనసాగుతున్న భిన్నత్వం, అసంఘటిత రంగంలో పెద్దసంఖ్యలో తక్కువ ఉత్పాదకత(తక్కువ వేతనాలు) వంటివి కొనసాగడం విధానపరంగా ఆందోళన కలిగించే అంశాలు.

మరొక ప్రస్ఫుటమైన అంశమేమిటంటే భారత ఆర్థికాభివృద్ధి నమూనాలో వ్యవసాయం నుండి తయారీ రంగానికి, సేవా రంగానికి

కార్మికుల వలస మందకొడిగా ఉంది. ఎక్కడైనా దేశం అభివృద్ధి చెందిందంటే, తక్కువ ఉత్పాదకత ఉండే వ్యవసాయరంగం నుండి అధిక ఉత్పాదకత ఉండే సేవారంగాలకు కార్మికులు వేగంగా వలస పోతూంటారు. చైనా కంటే భారతదేశంలో వ్యవసాయరంగం నుండి తయారీరంగం, సేవారంగాలకు వలసపోతున్న కార్మికుల సంఖ్య తక్కువ. 1980లో చైనాలో వ్యవసాయరంగంలో ఉపాధి వాటా 68.7 శాతం ఉండగా, భారతదేశంలో ఇంచుమించుగా అంతే మొత్తంలో 68.1 శాతంగా ఉండేది. కాని 2000 సంవత్సరం నాటికి వ్యవసాయరంగంలో ఉపాధి వాటా చైనాలో 50 శాతానికి పడిపోగా, భారతదేశంలో మాత్రం 59.3 శాతంగా కొనసాగుతోంది. వ్యవసాయరంగాన్ని విడిచిన వారిలో అధికంగా సేవా రంగానికి వెళ్తుండడంతో, సేవా రంగంలోఉపాధి వాటా 1983లో 20 శాతం నుండి 2004లో 29శాతానికి పెరిగింది. ఇందుకు భిన్నంగా తయారీ రంగంలో ఉపాధి కల్పన వాటా పెద్దగా మారలేదు. 1983లో అది 10.7 శాతం ఉండగా, 2004 నాటికి స్వల్పంగా పెరిగి 11.7 శాతానికి పెరిగింది. అధిక వృద్ధి కలిగిన తయారీ, సేవా రంగాలలో కార్మికుల చేరిక తక్కువగా ఉండడంతో, దాని ప్రభావం అధికంగా ఉద్యోగాలు కల్పించే సామర్థ్యం కలిగిన ఆర్థికాభివృద్ధిపై పడుతోంది. ఉత్పాదకతలో ఉద్యోగాల వాటా – జిడిపిలో ఉద్యోగాల వాటా ఒక్క శాతానికి పెరగడంలో వాటా 1983– 1993లో 0.40 ఉండగా, 1993–2004లో 0.29కి పడిపోయింది. 1990లలో ఆర్థికాభివృద్ధి రేటు 1980లతో పోల్చినప్పుడు ఎక్కువగా ఉన్నప్పటికీ, 1993–2004లో ఉద్యోగాభివృద్ధి ఏటా 1.79 శాతం ఉండగా, అంతకుముందు 1.99 శాతంగా ఉంది. అయితే 1990లలో, 2000 దశాబ్ది తొలినాళ్ళలో ఉద్యోగకల్పన విధానాల్లో, నైపుణ్యాల విషయాల్లో తేడా వచ్చింది. అయితే పేదరిక నిర్మూలనలో ఉద్యోగ సృష్టికి ఎంత మంది నిపుణతలేని పనివాళ్ళకు ఉద్యోగాలు కల్పించామనడాన్నే సంకేతంగా పరిగణిస్తారు. కొత్వాల్, 2010 అధ్యయనం ప్రకారం 1980లలో వేగంగా అభివృద్ధి చెందిన రంగాలు నిపుణతలేని కార్మికులకు పెద్దగా ఉద్యోగాలు కల్పించలేకపోయాయి. పైగా ఆ రంగాలల్లో ఉన్న నిపుణతలేని (అన్ స్కిల్డ్) కార్మికుల తొలగింపు పెరిగింది. కాని 1990లలో మార్పు చోటు చేసుకుంది. వేగంగా పెరిగిన రంగాలలో నిపుణతలేని కార్మికులను విపరీతంగా వినియోగించుకున్నారు. ఎక్కువగా నిర్మాణరంగంలో వారి నియామకాలు జరిగాయి. నిపుణత లేని కార్మికుల తొలగింపు కూడా తగ్గింది. వ్యవసాయేతర రంగాల్లో ఉద్యోగిత 1993–2004లో 60.2 మిలియన్లు పెరిగింది. 1983–1993లో ఆ సంఖ్య 35.9 మిలియన్లు మాత్రమే ఉండేది.

**ఎన్నడూ జరగని మార్పు**

భారత ఆర్థిక వ్యవస్థలో అధిక వృద్ధి రేటు కొనసాగుతున్న సమయంలో ఉద్యోగ సృష్టి ఎందుకు తక్కువగా ఉందనే ప్రశ్న తలెత్తుతుంది: ఇలా ఎందుకు జరుగుతోంది? ఈ ప్రశ్నకు జవాబు చెప్పాలంటే, భారతదేశ ఆర్థికాభివృద్ధి నమూనా ఇతర అభివృద్ధి నమూనాల తరహాలో క్రమబద్ధమైన విధానాన్ని అనుసరించలేదు. పైగా ఇక్కడ నైపుణ్యం లేని కార్మికులు ఎక్కువ. జపాన్ మొదలు, కొరియా, సింగపూర్, తైవాన్, తాజాగా చైనా, వియత్నాం వంటి ఆసియాలోని పెద్ద ఆర్థిక వ్యవస్థలు దిగుమతి ప్రధాన ఆర్థిక వ్యవస్థల స్థాయి నుండి ఎగుమతి ప్రధాన ఆర్థిక వ్యవస్థలుగా వ్యూహాత్మకంగా ఎదిగాయి. తద్వారా తయారీ రంగంలో అధికసంఖ్యలో కార్మికుల ఆధారిత పరిశ్రమలు పెరిగాయి. ఈ దేశాలన్నిటిలో ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ మార్కెట్లతో అనుసంధానమయ్యాయి. ఫలితంగా ఆర్థికవ్యవస్థలు వ్యవసాయ ఆధారితం నుండి తయారీ రంగ ఆధారితంగా పరిణామం చెందాయి. తక్కువ ఉత్పాదకత కలిగిన వ్యవసాయరంగంలో పెద్ద సంఖ్యలో ఉన్న మిగులు కార్మికులను అధిక ఉత్పాదకత కలిగిన తయారీ రంగంలోకి తీసుకోవడం ద్వారా, తొలి దశల్లోనే కార్మికులు అధికంగా ఉండే తయారీరంగాన్ని పటిష్ఠపరిచి, ఎగుమతి మార్కెట్లకు ఉత్పత్తులను పెంచారు. అయితే భారతదేశంలో ఇలా జరగలేదు. శ్రామికులు అధికంగా అవసరమయ్యే తయారీరంగం వృద్ధికి ఊతంగా లేదు. దాని బదులుగా విజ్ఞాన ఆధారిత సేవా రంగం, పెట్టుబడి ఆధారిత తయారీ రంగాలు భారతదేశ ఆర్థికాభివృద్ధికి వాహకాలుగా నిలిచాయి. కాని ఈ రంగాల్లో కార్మికులు పెద్దసంఖ్యలో అవసరం లేదు. వ్యవసాయేతర రంగాలలో సృష్టించిన ఉద్యోగాలన్నీ దాదాపుగా తక్కువ ఉత్పాదకత, తక్కువ వేతనాలు కలిగిన సాధారణ సేవా రంగాల (ఉదాహరణ వ్యాపారం, హోటళ్ళు, రెస్టారెంట్లు) లోనివే. ఈ సాధారణ సేవారంగాలు వృద్ధి ఇతర రంగాల వృద్ధిపైనే ఆధారపడి ఉంటుందే తప్ప వృదిని ముందుకు తీసుకుపోయే సామర్థ్యం లేదా వ్యవసాయరంగం నుండి పనివారిని తమలో ఇముడ్చుకునే సత్తా లేదు. తయారీ రంగ ఉత్పాదకతలో, ఉపాధి కల్పనలో ప్రతిష్టంభన ఏర్పడడంతో పాటు సంఘటిత, అసంఘటిత సేవారంగాలలో ఉత్పాదకత పెరిగి, అసంఘటిత రంగంలోనే ఉద్యోగాల సంఖ్య పెరిగింది. శ్రామికులు ఎక్కువ అవసరమయ్యే తయారీరంగంలో ఉత్పాదకత, ఉపాధి కల్పనలో ప్రతిష్టంభన ఏర్పడడమే కాకుండా, సంఘటిత రంగంలో ఉన్న తయారీ రంగంలో కూడా క్రమంగా కాంట్రాక్టీకరణ జరిగింది.

ఇలా ఎందుకు జరిగింది? ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. సంస్కరణలు జరిగి క్యాపిటల్ గూడ్స్, ఇంటర్మీడియెట్ గూడ్స్ రంగాలలో రక్షణ తగ్గినప్పటికీ, భారతదేశంలో వాణిజ్యరంగం ఇప్పటికీ పెట్టుబడి కేంద్రీకృత తయారీరంగంవైపే మొగ్గు చూపుతోంది. ఇక రెండవ అంశం ప్రపంచంలోనే సంఘటితరంగ కార్మికులకు రక్షణ

కల్పించే అత్యంత కఠినమైన ఉద్యోగ రక్షణ చట్టాలు ఇక్కడ ఉండడం. డోరతీ(2008) చేసిన పరిశీలన ప్రకారం పెద్ద సంస్థలు (అంటే వంద లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు ఉండే సంస్థల్లో కూడా కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరగడం, పర్మినెంట్ కార్మికుల సంఖ్య తగ్గడం కనిపిస్తోంది. కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక చట్టాల ప్రయోజనాలు వర్తించవు. వంద లేదా అంత కంటే ఎక్కువ మంది కార్మికులు ఉండే పరిశ్రమలకే కార్మిక రక్షణ చట్టాలు వర్తిస్తాయి. అందుకే వాటిల్లో రెగ్యులర్ కార్మికుల సంఖ్య తగ్గి, తాత్కాలిక కార్మికుల సంఖ్య పెంచడానికి యాజమాన్యాలు మొగ్గు చూపుతున్నాయి. మరోవైపు వందలోపు కార్మికులు పని చేసే పరిశ్రమల్లో మాత్రం పర్మినెంట్ కార్మికుల సంఖ్య పెరుగుతోంది. ఒక అధ్యయనం ప్రకారం భారత రాష్ట్రాలలో కఠినమైన కార్మిక చట్టాల కారణంగా కార్మికుల అధికంగా ఉండే పరిశ్రమలను తక్కువగా స్థాపిస్తుండడంతో, ఉద్యోగాల కల్పన కూడా మందకొడిగా ఉంది. ఇక మూడవ కారణమేమిటంటే, సంఘటిత తయారీరంగంలో ఉద్యోగాల రహిత వృద్ధికి వ్యవస్థాగత అడ్డంకులు (ప్రత్యేకించి విద్యుత్ అందుబాటులో లేకపోవడం), చిన్న తరహా పరిశ్రమలకు అనుకూలంగా ఉన్న విధానం ప్రకారం ఆ రంగాలలో పెద్ద తరహా పరిశ్రమలకు అనుమతించకపోవడం(జోషి, 2010). చివరగా మన ఆర్థిక వ్యవస్థను విదేశాల నుండి వచ్చే సరుకులకు తలుపులు బార్లా తెరవడంతోపాటు సంస్కరణల ఫలితంగా పోటీకి అనుకూల శక్తులకు అవకాశాలు కల్పించడం, తద్వారా నైపుణ్యం, పెట్టుబడి ఆధారిత పరిశ్రమలు పెరిగాయి.

గతంలో అభివృద్ధి చెందుతున్న దేశాలు, ప్రత్యేకించి ఆసియా దేశాల్లో వృద్ధికి సంబంధించిన విజయగాథలతో పోల్చినట్లయితే మనదేశ వృద్ధి నమూనా భిన్నంగా ఉంది. భారతదేశ అభివృద్ధి నమూనా ఒక నిర్దుష్ట విధానాన్ని అనుసరించడంలేదు. దీనిని మనం తిరోగమన దారి అని భావించవచ్చు. శ్రామికులు కేంద్రీకృత తయారీరంగం కాకుండా విజ్ఞాన ఆధారిత రంగం, పెట్టుబడి ఆధారిత రంగాలకే ప్రాధాన్యత ఉండే ఇలాంటి అభివృద్ధి విధానం సామర్థ్యం విషయంలో కాని, మార్కెట్ వాటా విషయంలో కాని భారతదేశ దీర్ఘకాలిక ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుంది. భారతదేశంలో అధికంగా ఉన్న నైపుణ్యంలేని కార్మికుల కేంద్రీకృత తయారీరంగం అనే పునాదులపై ఈ నమూనాను నిర్మించలేదు. ఫలితంగా ఆర్థికాభివృద్ధి ప్రభావం పేదరిక నిర్మూలనపై లేదు. ఆర్థిక వ్యవస్థను వ్యవసాయ ఆధారిత రంగం నుండి తయారీ, ఆధారిత రంగంవైపు ఎంత వరకు మళ్లిస్తారనే అంశంపైనే భవిష్యత్తులో భారతదేశ పటిష్టమైన ఆర్థిక అభివృద్ధి , అదే సమయంలో సమాన అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

*అనువాదం : బి. కిరణ్*

*12వ పేజీ తరువాయి...*

## భారతదేశపు మూడు అస్త్రాలు

సబ్సిడీలకు బదులుగా, భౌతిక, మౌలిక సదుపాయాల కల్పన విషయం లో పెట్టుబడులు పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అయితే స్వల్ప కాలికంగా ఈ సంస్కరణలు, ఈ మార్పులు బాధకరంగా ఉంటాయి కాబట్టి, రాజకీయ నాయకులు ఈ విషయంలో లక్షిత వర్గాల విషయంలో జాగురూకతతో మెలగాలి. వారిని ఒప్పించి, మెప్పించాలి. ఒక దశాబ్దం క్రితం జర్మనీ ఛాన్సలర్ గెరార్డ్ ష్రూడర్ వేసిన మార్గం ఏంటంటే ద్రవ్య మద్దతు విషయంలో సంక్లిష్ట దశను దాటడానికి ప్రత్యేకంగా రచించి, రూపొందించిన లక్షిత సాంఘిక సురక్షవలయాలు విజయవంతం అయ్యాయి.


ఇక దీన్ని ముగించే ముందు, నా మొత్తం కేంద్రీకృత వాదనను మరోసారి సంక్షిప్తంగా సమీక్షించుకునే ప్రయత్నం చేస్తాను. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఏ రకంగానూ 2003-2007 నాటి స్థాయిని సాధించలేదు. కోలుకోవడం ఇప్పటికీ కష్టమే, రెండు అతిపెద్ద పునర్ సమతుల్యతల భవిష్యత్ అగమ్యగోచరంగానే ఉంది. జీవనాలకు మద్దతిచ్చే యంత్రాంగాలు ఇంకా ఉనికిలోకి రావాల్సి ఉంది. మౌలిక ఆర్థిక విధానాలపై సుదీర్ఘకాలం పాటు అత్యధిక అభివృద్ధి సాధించడానికి అతిగా ఆధారపడం ద్వారా వాటి వినాశనానికే దారి తీస్తుంది. ఇది ఇప్పటికే రుజువైన సత్యం కూడా. అందుకనే నూతన అభివృద్ధి యంత్రాలను, ఆర్థిక వ్యవస్థలకు కొత్త రక్తం ఎక్కించడానికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పాటు ఆవిర్భవించిన మార్కెట్‌లు కూడా రాజకీయంగా సంక్లిష్ట నిర్మాణపరమైన సంస్కరణలకు విధానకర్తలు నడుం బిగించాలి. ఇక భారతీయ ఆర్థిక వ్యవస్థ కూడా సమస్యల్లో ఉన్నప్పుడు దీని ముందు ఉన్న సవాళ్లు కొంత భిన్నమైనవి. దేశీయంగానే ఎక్కువగా పరిష్కారాలు లభ్యం అవుతాయి. డిమాండ్ కన్న సరఫరా రంగంలో పరిష్కరించదగ్గ సమస్యలున్నాయి. ప్రత్యేకించి వ్యవసాయరంగం, కార్మిక ఆధారిత తయారీ పరిశ్రమలు, ద్రవ్య రంగంలో ఈ మూడు అస్త్రాలను సుపరిపాలన అనే నిష్పకణికతో సంధించాల్సి ఉంటుంది. ఇది దేశీయ, బాహ్యపరమైన మౌలిక ఆర్థిక సమతుల్యతను సాధించడం ద్వారా సుస్థిరమైన పునాదిపై అత్యధిక వృద్ధి రేటు పథంలో ప్రయాణించడానికి దోహదపడుతుంది.

1) ఫిబ్రవరి, 18, 2014న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, బెంగుళూరు నిర్వహించిన "నేషనల్ వర్క్‌షాప్ ఆన్ మైక్రో పాలసీ ఎన్విరాన్‌మెంట్, ఐపీఆర్‌ఎస్ అండ్ కాంపిటీషన్ పాలసీ" లో ప్రారంభోపన్యాసంలోని కీలకాంశాలను తీసుకోవడం జరిగింది.

2) ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి కార్యదర్శి. ఇవన్నీ వ్యాసకర్త స్వంత అభిప్రాయాలుగానే పరిగణించాలి. భారత ప్రభుత్వానికి, మండలికి ఎలాంటి సంబంధం లేదు.

*అనువాదం : జి. దత్తాత్రేయ్*

# ఆంధ్రప్రదేశ్ విభజన



ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం పార్లమెంటు ఆమోదం పొందిన తరువాత మార్చి 1, 2014న రాష్ట్రపతి అంగీకారంకూడా పొంది గెజిట్ ప్రకటనరూపంలో వెలువడింది. నియామకపు తేదీ అయిన-జూన్ 2 నుండి ఇది అమలవుతుందని వేరుగా ప్రకటించారు. ఆ చట్టం లోని ప్రధాన భాగాలు

**తెలంగాణా రాష్ట్రం :** నియామకపుతేదీ నుండి కొత్త రాష్ట్రం ఏర్పడుతుంది. దాని పేరు తెలంగాణా. దీనిలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, వరంగల్, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం, హైదరాబాద్‌జిల్లాలు ఉంటాయి. అయితే 27 జూన్, 2005లో విడుదల చేసిన జీ.ఒ-111లో పేర్కొన్న రెవిన్యూ గ్రామాలను, బూర్గంపాడు మండలంలోని బూర్గంపాడు, సీతారాం నగరం, కండ్రిక గ్రామాలను ఖమ్మం నుంచి మినహాయించి మిగిలిన సీమాంధ్ర రాష్ట్రంలో కలిపారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం :** నియామకపుతేదీ నుండి పైన తెలిపిన ప్రాంతాలు కాక మిగిలిన ప్రాంతాలతో ఉండేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమవుతుంది.

**రాజధాని :** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న హైదరాబాద్ నియామకపుతేదీ నుండి రెండు రాష్ట్రాలకు పదేళ్లవరకు ఉమ్మడి రాజధానిగా కొనసాగుతుంది. తర్వాత అది తెలంగాణా రాష్ట్రానికి మాత్రమే రాజధానిగా కొనసాగుతుంది. ఇక్కడ ఉమ్మడి రాజధానిగా ఉండే హైదరాబాద్ అంటే-1955నాటి హైదరాబాద్ పురపాలక చట్టంలో పేర్కొన్న ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం!

**కొత్త రాజధానికి నిపుణుల కమిటీ :** ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఆరు నెలలలోగా ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఎంపిక కోసం వివిధ ప్రత్యామ్నాయాలను అధ్యయనం చేయడానికి, సిఫార్సులుచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుంది.

ములుగు రాజేశ్వరరావు
సీనియర్ జర్నలిస్ట్, హైదరాబాద్

**గవర్నర్:** నియామకపుతేదీనుండి ప్రస్తుతం ఉన్న గవర్నర్ శేష ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణా రాష్ట్రానికి కూడా గవర్నర్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్రపతి తదుపరి ఉత్తర్వులిచ్చేవరకూ ఆయన అలా కొనసాగుతారు. ఉమ్మడి రాజధాని పాలనలో భాగంగా ఆ ప్రాంతంలో నివసించే ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, ఆస్తి, ప్రాణాల భద్రతకు సంబంధించి ప్రత్యేక బాధ్యత గవర్నర్‌పై ఉంటుంది. ఉమ్మడి రాజధానిలో శాంతిభద్రతలు, ఆంతరంగిక భద్రత, కీలక సంస్థల భద్రత బాధ్యత గవర్నర్‌దే. విధినిర్వహణలో భాగంగా తెలంగాణా రాష్ట్ర మంత్రిమండలిని సంప్రదించిన తరువాత గవర్నర్ తనకు సముచితమనిపించిన చర్యలు తీసుకుంటారు. ఇదే అంతిమం. ఆయన విచక్షణ ప్రశ్నార్థకం కాదు. కేంద్రప్రభుత్వం నియమించిన ఇద్దరు సలహాదారులు గవర్నరుకు ఈ విధి నిర్వహణలో సహకరిస్తారు

**పోలీస్ :** విడిపోయిన రెండు రాష్ట్రాలకు అదనపు పోలీసుదళాలను సమకూర్చడంలో కేంద్రప్రభుత్వం తోడ్పడుతుంది. హైదరాబాద్‌లోని గ్రేహౌండ్స్ శిక్షణాకేంద్రం మూడేళ్ళపాటు కేంద్రం అజమాయిషీలో రెండు రాష్ట్రాలకు అందుబాటులో ఉండి, ఆ తరువాత అది తెలంగాణా రాష్ట్రానికి కేటాయించ బడుతుంది. ఇటువంటి మరో కేంద్రాన్ని శేష ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసుకోవడానికి కేంద్రం తోడ్పడుతుంది. రెండు రాష్ట్రాల్లో గ్రేహౌండ్స్ కొత్త కార్యాచరణ కేంద్రం ఏర్పాటుకు కేంద్రం ఆర్థికసాయం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న గ్రేహౌండ్స్, ఆక్టోపస్ దళాల సిబ్బందిని వారి కోరికమేరకు రెండు రాష్ట్రాల మధ్య పంచుతారు. వారు సంబంధిత డిజిపిల ఆధ్వర్యంలో పనిచేయాల్సి ఉంటుంది.

**ప్రజాప్రాతినిధ్యం :** నియామకపుతేదీనుండి శేష ఆంధ్రప్రదేశ్‌కు 25, తెలంగాణాకు 17 స్థానాల చొప్పున లోక్‌సభలో ప్రాతినిధ్యం ఉంటుంది. అలాగే ఆ రోజునుండి శేష ఆంధ్రప్రదేశ్‌కు 175, తెలంగాణాకు 119 శాసనసభాస్థానాలుంటాయి.

**ఆంగ్లో ఇండియన్ :** రెండు రాష్ట్రా శాసనసభలకు ఆంగ్లో ఇండియన్ సభ్యులను ఒక్కొక్కరు చొప్పున గవర్నర్ నియమించాలి. శాసనసభలో ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలు ఏ రాష్ట్రాలోకి

వస్తే, వారు ఆ రాష్ట్ర శాసనసభకు నియామకపుతేదీ తర్వాత ప్రాతినిథ్యం వహిస్తారు.

**శాసనమండళ్ళు :** ప్రస్తుతం ఉన్న శాసనమండలి నియామకపు తేదీ తర్వాత రెండు రాష్ట్రాలకు రెండు శాసనమండళ్లుగా విడిపోయి పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో 50 మంది, తెలంగాణాలో 40మంది సభ్యులుంటారు. నియామకపుతేదీకి ముందున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్, ఆ తేదీ తరువాత కూడా కొనసాగుతారు. నియామకపుతేదీ తర్వాత శాసనమండలికి ఉపాధ్యక్షుడిని సభ్యులు ఎన్నుకుంటారు. నియామకపుతేదీకి ముందున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్, ఆ తేదీ తరువాత కూడా కొనసాగుతారు. నియామకపుతేదీ తర్వాత శాసనమండలికి అధ్యక్షుడిని సభ్యులు ఎన్నుకునేవరకూ ఉపాధ్యక్షుడే అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

**నియోజకవర్గ హద్దుల మార్పు :** రాజ్యాంగంలోని 170వ అధికరణ కింద రెండు రాష్ట్రాల్లోని శాసన సభాస్థానాలను ఎన్నికల సంఘం నియమానుగుణంగా పెంచుతారు. తెలంగాణాలో 119నుండి 153కు, శేష ఆంధ్రప్రదేశ్‌లో 175నుండి 225కు పెంచుతారు. సరిహద్దులమార్పుగురించి ప్రతిపాదనలను, అందుకు వ్యతిరేకంగా వచ్చిన సూచనలను ఎన్నికల సంఘం ప్రజలకు బహిరంగ ప్రకటనలద్వారా తెలియపరచాలి. అభ్యంతరాలను, సలహాలను పరిశీలించి, అధీకృత రాజపత్రంద్వారా ప్రచురించాలి.

**హైకోర్టు :** నియామకపు తేదీ నుండి శేష ఆంధ్రప్రదేశ్‌కు హైకోర్టు ఏర్పడేవరకూ ఆ రెండు రాష్ట్రాలకు ఇప్పుడు హైదరాబాద్‌లో ఉన్న హైకోర్టే ఉమ్మడిగా పనిచేస్తుంది. న్యాయమూర్తులు కూడా అలాగే కొనసాగుతారు. ఉమ్మడి హైకోర్టు ఖర్చును జనాభా ప్రాతిపదికన రెండు రాష్ట్రాలు భరిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ఎక్కడ నుండి పనిచేయాలనే అంశాన్ని రాష్ట్రపతి నిర్ణయిస్తారు

**న్యాయమూర్తులు :** శేష ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటుకంటే ముందు హైదరాబాద్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ఉన్నవారు రాష్ట్రపతి నిర్ణయించినమేరకు, అది ఏర్పాటయిన తేదీనుండి హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తులుగా వారి పదవీకాలంముగిసి, శేష ఆంధ్రప్రదేశ్ కోర్టు న్యాయమూర్తులుగా వ్యవహరిస్తారు. హైదరాబాద్ హైకోర్టులో న్యాయమూర్తులుగా జరిగే నియామకం ప్రాతిపదికగానే శేష ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తుల(ప్రధాన న్యాయమూర్తితో సహా) ర్యాంకు ప్రాధాన్యత నిర్ణయమవుతుంది.

**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు :** విభజనకుముందు హైదరాబాద్ హైకోర్టుకున్న పరిధి అధికారాలు తెలంగాణాకు శేష ఆంధ్రప్రదేశ్‌లో చేర్చిన ప్రాంతాలపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు అధికార పరిధి ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదయి ఉండి, హైదరాబాద్ హైకోర్టులో వృత్తి, నిర్వహిస్తున్నవారు, తెలంగాణా బార్ కౌన్సిల్‌కు తనపేరు మార్చ వలసిందిగా ఒక ఏడాదిలోపు విజ్ఞప్తి చేసుకోవచ్చు.

**తెలంగాణా ఖర్చు :** నియామక తేదీ నుండి తెలంగాణా గవర్నర్ తెలంగాణా రాష్ట్ర సంచితనిధి నుంచి అవసరమని తనకు అనిపించిన ఖర్చు పెట్టవచ్చు. అయితే ఇది ఆర్నెల్లకు మించి పరిధిదాటకుండా ఉండాలి. అయితే నియామకపు తేదీ తర్వాత తెలంగాణా గవర్నర్ తెలంగాణా సంచితనిధినుంచి మరో ఆరు నెలలవరకు అవసరమని తనకు అనిపించిన తదుపరి ఖర్చును మంజూరుచేయవచ్చు. నియామకపు తేదీకి ముందు జరిపిన ఏ ఖర్చుకు సంబంధించిన నివేదికనయినా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కాంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) రెండు రాష్ట్రాల గవర్నర్‌లకు అందచేస్తారు. వారు ఆయా రాష్ట్రాల శాసనసభలముందుంచుతారు.

నియామకపుతేదీకి ముందు ఏ సేవలకు సంబంధించిన ఖర్చయినా ఆ ఆర్థిక సంవత్సరంలో మంజూరయిన మొత్తానికిమించి ఉంటే దానిని ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సంచిత నిధినుంచి మంజూరు చేస్తూ రాష్ట్రపతి ఆదేశాలివ్వవచ్చు.

**రెవిన్యూ పంపకం :** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌కు 13వ ఆర్థిక సంఘం మంజూరు చేసిన నిధులను రెండు రాష్ట్రాలమధ్య జనాభా తదితర ప్రాతిపదికలపై కేంద్ర ప్రభుత్వం పంచుతుంది. అయితే నియామకపు తేదీన రెండు రాష్ట్రాల్లో అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని 14వ ఆర్థిక సంఘం రెండు రాష్ట్రాలకు విడివిడిగా నిధులను మంజూరుచేయాలని రాష్ట్రపతి ఆదేశిస్తారు. సబ్‌సెక్షన్(1)తో సంబంధంలేకుండా కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాలలోని వనరులను పరిగణనలోకి తీసుకుని ఆయా రాష్ట్రాలలోని వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక అభివృద్ధి కోటా కింద ప్రోత్సాహకాలు, ప్రయోజనాలు కల్పించవచ్చు. తగిన గ్రాంటులు మంజూరు చేయవచ్చు. శేష ఆంధ్రప్రదేశ్‌కు ఆ విధంగా ప్రత్యేక అభివృద్ధి కోటాకింద మంజూరు చేసేటప్పుడు ముఖ్యంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు కేంద్రం తగిన ప్రోత్సాహకాలు అందించాలి.

**ఆస్తులు, అప్పుల పంపకం :** నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసుకున్న నిర్ణయాలవల్ల ఒనగూరే ప్రయోజనాలు అప్పులు విభజన తర్వాత రెండు రాష్ట్రాలకు చెందుతాయి. ఆస్తులు, అప్పుల పంపకం న్యాయబద్ధంగా, హేతుబద్ధంగా సమన్యాయంతో జరగాలి. వివాదాలు తలెత్తితే పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలి. అది కుదరని పక్షంలో కాగ్ సలహాతో కేంద్ర ప్రభుత్వమే ఆదేశాలు జారీచేస్తుంది. నియామకపుతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అన్నిస్థిరచరాస్థులు విభజనతర్వాత ఏ రాష్ట్రంలో ఉంటే అవి ఆ రాష్ట్రానికే చెందుతాయి. బయటి రాష్ట్రాలలో ఉన్న జనాభా ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలకు పంచుతారు. చరాస్తుల విషయంలో ఆస్తుల పరిస్థితిని బట్టి సమన్యాయం చేయడానికి కేంద్రం తగువిధంగా ఆదేశాలు జారీచేయవచ్చు. నిర్దిష్ట ప్రయోజనాలతో నెలకొల్పి నిర్మాణంలో ఉన్నవి అవి ఏ ప్రాంతంలో ఉంటే అవి ఆ రాష్ట్రానికే చెందుతాయి. సెక్రటేరియట్, శాఖల ప్రధాన కార్యాలయాలను జనాభా ప్రాతిపదికగా పంచుతారు.

(ఇక్కడ భూమి అంటే అన్ని హక్కులతో కలిసిఉన్న స్థిరాస్థిగా పరిగణించాలి. చరాస్తులలోని నాణాలు, బ్యాంకునోట్లు, కరెన్సీనోట్లు రావు)

**కోశాగారం :** నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్ కోశాగారంలో ఉన్న మొత్తం నగదు నిల్వలు, రిజర్వ్‌బ్యాంకు, ఎస్‌బిఐ, ఇతర బ్యాంకుల్లో ఉన్న రుణనిల్వలు రెండు రాష్ట్రాలమధ్య జనాభా ప్రాతిపదికన పంచుతారు. నియామకతేదీకి ముందు ఉన్న ఆస్తి పన్ను బకాయిలు, భూమిశిస్తు, ఇతర పన్నుబకాయిలు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందుతాయి. స్థానిక సంస్థలు, సంఘాలు, వ్యవసాయదారులు ఇతరుల నుండి జరిపే రుణాల వసూళ్ళపై అవి లేదా వారు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికే హక్కుంటుంది. బయటి రాష్ట్రాల్లో ఉంటే వాటిని ఉమ్మడి ఆస్తి గా పరిగణించి జనాభా ప్రాతిపదికన పంచుతారు.

**పెట్టుబడులు :** ప్రభుత్వ ఖాతాల్లోగానీ, నగదు నిల్వ పెట్టుబడుల ఖాతాలోగానీ ఉన్న పెట్టుబడులకు సంబంధించిన సెక్యూరిటీలు జనాభా ప్రాతిపదికపై రెండు రాష్ట్రాల మధ్య పంచుతారు. అయితే సహజ విపత్తు నిధిలోని సెక్యూరిటీలు మాత్రం అవి ఏ రాష్ట్రంలో ఉండే ఆ రాష్ట్రానికే చెందుతాయి. ఒక నిర్దిష్ట ప్రాంతానికి పరిమితమయిన లక్ష్యాలతో ఉంటే ప్రత్యేక నిధులకు చెందిన పెట్టుబడులు ఆ ప్రాంతం ఏ రాష్ట్రంలోకి వెడితే ఆ రాష్ట్రానికే కేటాయిస్తారు. ఒకవేళ అవి రెండు రాష్ట్రాలకు చెందిన ప్రాంతాల్లో ఉంటే జనాభా ప్రాతిపదికన పంచుతారు.

నియామకతేదీకి ముందు కేంద్ర, రాష్ట్ర లేదా ప్రావిన్షియల్ చట్టాలకింద ఏదయినా వ్యవస్థను ఏర్పాటు చేసి ఉంటే, ఒకవేళ అది అంతర్ రాష్ట్రహోదాలో ఉంటే దానికి రెండు రాష్ట్రాల మధ్య ఆ వ్యవస్థ ఆస్తులు ఏ ప్రాంతంలో ఉన్నాయనేది ప్రాతిపదికగా తీసుకుని పంచుతారు. నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు ఏ ప్రాంతంలో వాటి కార్యకలాపాలు సాగిస్తుంటే అవి వాటి ప్రధాన కార్యాలయం ఎక్కడున్నదానితో సంబంధంలేకుండా ఏ రాష్ట్ర పరిధిలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందినవిగా పరిగణిస్తారు. అయితే ఒకవేళ అవి అంతర్ రాష్ట్ర హోదాలో ఉంటే వాటి కార్యనిర్వాహక విభాగాలను రెండు రాష్ట్రాల మధ్య ప్రాంతం ప్రాతిపదికగా పంచుతారు. వాటి ప్రధాన కార్యాలయాలను జనాభా ప్రాతపదికగా పంచుతారు.

**ప్రభుత్వరుణాలు :** ప్రభుత్వరుణాలు, ప్రభుత్వ ఖాతాలకు సంబంధించి బకాయిలుగా ఉన్న అప్పులన్నీ జనాభా ప్రాతిపదికన పంచుతారు. నియామకతేదీకి ముందు అత్యవసర ప్రాతిపదికపై తీసుకున్న రుణాలు అవి ఏ సంస్థకోసం తీసుకున్నవో ఆవి ఏ రాష్ట్ర పరిధిలో ఉంటే దానికే కేటాయిస్తారు.

**ఫ్లోటింగ్ రుణాలు :** స్థానిక సంస్థలకు, కార్పొరేట్ సంస్థలకు, ఇతర సంస్థలకు స్వల్పకాలిక ఉపశమనం కింద నియామకపు తేదీకి ముందిచ్చిన ఫ్లోటింగ్ రుణాలకు సంబంధించి 1. సంబంధిత రాష్ట్రంలోని ప్రాంతానికి ప్రత్యేకంగా ఉద్దేశించినదయితే ఆ అప్పుల బాధ్యత ఆ రాష్ట్రానిదే. 2. ఇతర ప్రయోజనాలకయితే వాటిని జనాభా ప్రాతిపదికన పంచుతారు.

**అధిక పన్ను వసూళ్ళు :** భూమిశిస్తుతో సహా ఆస్తులపై పన్నులు, సుంకాలను అసలుకంటే ఎక్కువ మొత్తంలో నియామకపుతేదీకి ముందు వసూలుచేసి ఉంటే అటువంటి సందర్భాల్లో ఆ ఆస్తులు ఏరాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రమే వాటిని తిరిగి చెల్లించాలి. ఇతర పన్నుల విషయంలో వాటిని రెండు రాష్ట్రాలమధ్య జనాభా ప్రాతిపదికపై పంచాలి. ఆ విధంగా చెల్లించే క్రమంలో అవి రెండో రాష్ట్రంలో ఉంటే వాటిని ఆ రాష్ట్రానికే చెల్లించాలి.

**డిపాజిట్లు :** నియామకతేదీకి ముందు పౌరడిపాజిట్లు, స్థానిక నిధి డిపాజిట్లు అవి విభజన తర్వాత ఏ రాష్ట్రంలో ఉంటే వాటికే చెందుతాయి. ధార్మిక సంస్థలకు సంబంధించిన వ్యవహారలుకూడా అవి ఎక్కడ ఉంటే ఆ రాష్ట్రానికే వర్తిస్తాయి. అయితే ఆ సంస్థల కార్యకలాపాలు నియామకతేదీకి ముందు రాష్ట్రమంతటా వ్యాప్తిచెంది ఉన్నట్లయితే జనాభా ప్రాతిపదికన పంచుతారు.

**ప్రావిడెంట్ ఫండ్ :** నియామకతేదీనాడు విధుల్లో ఉన్న ప్రభుత్వోద్యోగి ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఆ ఉద్యోగి సేవలను శాశ్వతంగా పొందుతున్న రాష్ట్రానికే బదలాయించబడుతుంది.

**పించన్లు :** పించన్ల చెల్లింపులన్నీ చట్టంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లోని నిబంధనల ప్రకారం పంచడం లేదా కేటాయించడం జరుగుతుంది.

**కాంట్రాక్ట్‌లు :** నియామకపుతేదీకి ముందు కుదుర్చుకున్న కాంట్రాక్ట్‌ల విషయంలో ఆ కాంట్రాక్ట్ ప్రత్యేకంగా శేష ఆంధ్రప్రదేశ్ లేదా తెలంగాణాకు సంబంధించి ఉన్నట్లయితే దాని బాధ్యత ఆ రాష్ట్రానికే మాత్రమే చెందుతుంది. అలాకాని పక్షంలో అది ఉమ్మడిగా భావించి జనాభా ప్రాతిపదికనగానీ, రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం మేరకు మరో రూపంలో గానీ రెండు రాష్ట్రాల మధ్యపంచాల్సి ఉంటుంది. నియామకతేదీకి ముందు రిజిస్టరయిన ఒక సహకార సంఘం లేదా వ్యక్తికి పూచీకత్తుగా ఉంటే విభజన తర్వాత ఆ సంఘం ఏ రాష్ట్రంలో ఉంటే పూచికత్తు వ్యవహారం దానికే చెందుతుంది. లేని పక్షంలో జనాభా ప్రాతిపదికన లేదా ఉమ్మడి అంగీకారం మేరకు పంచడం జరుగుతుంది.

కేటాయింపుల్లోగానీ, సర్దుబాటులో కానీ విభజన తర్వాత ఏదయినా ఒక రాష్ట్రానికి న్యాయం జరగలేదని తెలిసినప్పుడు నియామకపు తేదీనుండి మూడేళ్ళ లోగా రెండు రాష్ట్రాలను సంప్రదించి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ఆదేశాలు జారీచేస్తుంది.

**కంపెనీలు, కార్పొరేషన్లు :** నియామకతేదీకి ముందు తొమ్మిదవ షెడ్యూల్ కింద పేర్కొన్న కంపెనీలు, కార్పొరేషన్‌లన్నీ అవి పనిచేసే చోటే ఆ తేదీనుంచే కొనసాగుతాయి. ఆస్తులు, హక్కులు, అప్పులు రెండు రాష్ట్రాలకూ 53వ అధికరణ ప్రకారం పంచుతారు.

**విద్యుత్ ఉత్పత్తి సరఫరా, నీటి పంపిణీ :** విద్యుత్ ఉత్పత్తికిగానీ, సరఫరాకుగానీ లేదా వీటికి నీరు సరఫరాచేసే ప్రాజెక్టుకు గానీ

విభజనవల్ల మార్పులు జరిగి వాటి పనికి అంతరాయం లేదా అసౌకర్యం కలిగించేపక్షంలో కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాలను లేదా అధీకృత సంస్థలను సంప్రదించి తగువిధంగా ఆదేశాలు జారీ చేస్తుంది.

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్(ఎపి ఎస్ ఎఫ్ సి) :** నియామకతేదీకి ముందున్నట్లుగానే తరువాత కూడా ఎస్ ఎఫ్ సి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తుంది. కార్పొరేషన్ డైరెక్టర్లబోర్డు కేంద్ర ప్రభుత్వం నుండి ముందుగా అనుమతిపొంది ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని పునర్వ్యవస్థీకరణ లేదా రద్దు లేదా మరో కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలించవచ్చు. ఈ ప్రతిపాదనను మెజారిటీ వాటాదారులు ఓటింగ్ ద్వారా సమర్థిస్తే దాన్ని తదుపరి ఆమోదానికి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలి.కేంద్రం ఆమోదిస్తే సంబంధిత వ్యక్తులందరూ దాన్ని శిరసావహించాల్సిఉంటుంది. ఒకవేళ కేంద్రం ఆమోదించకపోతే దీనిని సంబంధిత రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి పరిశీలనకు పంపడం జరుగుతుంది. ఆ న్యాయమూర్తి నిర్ణయమే తుది నిర్ణయమవుతుంది. అసలు వీటితో సంబంధంలేకుండా నియామకపు తేదీ తర్వాత రెండు రాష్ట్రాలు వాటికి అవసరమయినట్టుగా కొత్త ఎస్ ఎఫ్ సి లు ఏర్పాటుచేసుకోవచ్చు.

**రోడ్డు రవాణా :** ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ నియామక తేదీకి కొద్దిగా ముందు ఇచ్చిన పర్మిట్లు ఆ తేదీ తరువాతకూడా రెండు రాష్ట్రాల్లోని సంబంధిత అధికారుల ధృవీకరణ అవసరం లేకుండా వాటి కాల పరిమితివరకు చెల్లుతాయి. ఇటువంటి పర్మిట్లు, గ్రాంట్ చేసేనాటికి టోల్, ఎంట్రన్స్ ఫీజులు ఇతర చార్జీలు చెల్లించనవసరంలేని సౌకర్యంలో ఉన్నట్లయితే ఆ తేదీ తరువాత కూడా అవి కొత్త రాష్ట్రంలో ఎటువంటి చార్జీలు చెల్లించనవసరంలేదు.

**ఆలిండియా సర్వీసులు :** నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్‌లో ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ ఎస్ క్యాడర్‌లు ఆతేదీ తరువాత శేష ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌గానూ, తెలంగాణా క్యాడర్‌గానూ చెలామణీ అవుతాయి నియామకతేదీ నాటికిగానీ, ఆ తర్వాతగానీ ఏరాష్ట్రంలో ఎంతమంది ఏయే అధికారులు ఎక్కడక్కడ ఉండాలనేది కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా తెలియపరుస్తుంది.

**ఇతర సర్వీసులు :** నియామకతేదీకి ముందు ఆంధ్రప్రదేశ్‌లో సర్వీస్‌లో ఉన్న ఇతర కేంద్ర ఉద్యోగులు శేష ఆంధ్రప్రదేశ్‌లో కూడా అలాగే కొనసాగుతారు. అయితే తెలంగాణా రాష్ట్ర పరిధిలో నియామక తేదీకి ముందున్న ఉద్యోగుల కొనసాగింపునకు కేంద్రం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేస్తుంది.

నియామకతేదీ తర్వాత ఉద్యోగులిచ్చే ఆప్షన్‌బట్టి రెండు రాష్ట్రాల్లో ఒకటి కేటయించినా సిబ్బంది కొరతను బట్టి కేంద్రం తగువిధంగా చర్యలు తీసుకుంటుంది. నియామకతేదీకి ముందు అధికారులు ఏ హోదాలో ఉంటారో ఆ తర్వాత వారుమారిన రాష్ట్రంలో కూడా అదే హోదాలో కొనసాగుతారు. ఉద్యోగుల సర్వీస్ వ్యవహారాలు, విజ్ఞప్తులు, వివాదాలు పరిశీలించి తగు సిఫార్సులు చేయడానికి నియామకతేదీనుంచి 30 రోజులలోపు కేంద్ర ప్రభుత్వం సలహా సంఘాలను నియమిస్తుంది. ప్రభుత్వ అజమాయిషీలో నడిచే సంస్థలు, స్వయంప్రతిపత్తితో నడిచే సంస్థల్లో పనిచేసే సిబ్బంది నియామకపు తేదీ తర్వాత కూడా ఒక ఏడాదిపాటు అలాగే కొనసాగుతారు. ఈలోగా ఆ సంస్థల యాజమాన్యాలు సిబ్బందిని రెండు రాష్ట్రాల మధ్య ఎలా పంచాలో నిర్ణయిస్తాయి.

**పబ్లిక్ సర్వీస్ కమీషన్ :** నియామక తేదీకి ముందున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా కొనసాగుతుంది. దాని ఛైర్మన్, సభ్యులు కూడా అలాగే కొనసాగుతారు. తెలంగాణా రాష్ట్రానికి కొత్తగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏర్పాటవుతుంది. అది పూర్తయ్యేదాకా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ రాష్ట్రపతి ఆదేశాలమేరకు తెలంగాణా అవసరాలు తీరుస్తుంది. నియామకతేదీకి ముందు వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేసిన పనిని ఒక నివేదిక రూపంలో రెండు రాష్ట్రాల గవర్నర్లకు సమర్పించాల్సి ఉంటుంది.

**జల వనరుల నిర్వహణ, అభివృద్ధి :** నియామకతేదీనాటికి గోదావరి, కృష్ణా నదీజలాల బోర్డుల పనితీరు పర్యవేక్షణకు కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నతాధికార మండలిని ఏర్పాటు చేస్తుంది.దీనికి కేంద్ర జలవనరుల మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉంటారు. నియామకతేదీనుండి 60రోజుల్లోగా గోదావరి, కృష్ణా నదులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రెండు నదీజలాల నిర్వహణ బోర్డులను ఏర్పాటు చేస్తుంది. గోదావరి బోర్డు తెలంగాణా రాష్ట్రంలోనూ కృష్ణాబోర్డు శేష ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉంటాయి. ఇవి రెండూ స్వయం ప్రతిపత్తితో పనిచేస్తాయి. నిర్వహణ మాత్రం కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో ఉంటుంది. రిజర్వాయర్ల నిర్వహణలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు బోర్డులకు సహాయపడతాయి. పోలవరం నీటిపారుదల ప్రాజక్టును జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించడం జరిగింది. దీని క్రమబద్ధీకరణ, అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నేరుగా చూస్తుంది. తుంగభద్ర బోర్డు మునుపటిలాగే నీటిని విడుదల చేస్తుంది. ఈ బోర్డులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల గవర్నర్లు ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాతినిధ్య స్థానాల్లో కొనసాగుతారు.

**మౌలిక సదుపాయాలు :** నియామక తేదీ నుండి రెండు రాష్ట్రాలు బొగ్గు, చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీవంటి అంశాలకు సంబంధించి రెండు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీచేసే మార్గదర్శకాలు ఆదేశాలు పాటించాలి. నియామక తేదీ నుండి పదేళ్ళపాటూ రెండు రాష్ట్రాలు లాభసాటిగా అభివృద్ధి పొందడానికి అవసరమైన అన్ని చర్యలూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది. రెండు రాష్ట్రాల్లో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం పన్ను ప్రోత్సాహకాలతో సహా పలు ఆర్థికపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ రెండు రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉద్దేశించిన పథకాలకు కేంద్ర

ప్రభుత్వం చేయూతనిస్తుంది. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి అత్యవసరాలైన రాజ్‌భవన్, హైకోర్టు, సెక్రటేరియట్, శాసనసభ, మండలి ఇతరత్రా భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్థిక సాయం అందిస్తుంది. కొత్త రాజధానినిర్మాణం కోసం అవసరమయితే అటవీ భూములపై ఉన్న ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం సడలిస్తుంది.

**ఉన్నత విద్య :** కొత్తగా ఏర్పడే రెండు రాష్ట్రాల్లో ఉత్తమ ప్రమాణాలుకల ఉన్నతవిద్యకు సంబంధించి ప్రైవేట్, ప్రభుత్వరంగాలలో ఇతరత్రా అన్ని సంస్థలలో నియామకపుతేదీకి ముందు ఉన్నట్లుగానే తరువాత కూడా పదేళ్లపాటూ విద్యార్థులందరికీ అవే అవకాశాలు అలాగే కొనసాగుతాయి.

**బొగ్గు :** సింగరేణి కాలరీస్ కంపెనీలోని మొత్తం ఈక్విటీలో 51శాతం తెలంగాణాకు, 49శాతం కేంద్ర ప్రభుత్వానికి చెందుతుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న బొగ్గు లింకేజీలు ఎటువంటి మార్పులేకుండా అలాగే కొనసాగుతాయి. కొత్త లింకేజీలుమాత్రం కేంద్రం అనుసరించే కొత్త బొగ్గు పంపిణీ విధానాలకనుగుణంగా ఉంటాయి. బొగ్గు బ్లాకులకు కేటాయించిన కర్మాగారాలకు వాటి ఉత్పత్తిశక్తిమేర బొగ్గు సరఫరా కొనసాగుతుంది.

**చమురు, సహజవాయువు :** కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీచేసే విధివిధానాల కనుగుణంగా సహజవాయువు కేటాయింపులు కొనసాగుతాయి. చమురు, సహజవాయువు ఉత్పత్తికి సంబంధించి చెల్లించే రాయల్టీల ఉత్పత్తి ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికే చెందుతాయి.

**విద్యుచ్ఛక్తి :** విద్యుదుత్పాదన కర్మాగారాలు ఉన్న రాష్ట్రాలకనుగుణంగా ఎపిజెన్‌కో కూడా విడిపోతుంది. ఇప్పుడు పనిచేస్తున్న ప్రాజెక్టులకు లేదా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి డిస్కంల విషయంలో అమల్లో ఉన్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కొనసాగుతాయి. ఆర్నెల్ల లోగా రెండు రాష్ట్రాల్లో రెగ్యులేటరీ కమీషన్లు ఏర్పాటయ్యేవరకు ఇప్పుడున్న ఎపి విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ అలాగే పనిచేస్తుంది.

రెండు రాష్ట్రాల్లో విడివిడిగా ఎస్ ఎల్ డి సి లు ఏర్పాటయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రాష్ట్ర లోడెడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ ఎల్ డి సి) కొనసాగుతుంది. అప్పటివరకు ఇది బెంగళూరులోని దక్షిణాది ఆర్ ఎల్.డి.సి. పర్యవేక్షణలో పనిచేస్తుంది. రెండు రాష్ట్రాల్లో సరిహద్దుల మీదుగా వెళ్ళే 132 కెవి లేదా అంతకంటే ఎక్కువ హైఓల్టేజి విద్యుత్ సరఫరా లైన్లు అంతర్ రాష్ట్ర (ఐ.ఎస్.టి.ఎస్) లైన్లగా పరిగణింపబడతాయి. ఏ రాష్ట్ర భూభాగంలోకి వచ్చే లైన్లు ఆ రాష్ట్రానికే చెందుతాయి. వాటి నిర్వహణ కూడా ఆయా రాష్ట్రాలదే.

గత ఐదేళ్ళలో విద్యుత్ వినిమయం ఆధారంగా ఆ నిష్పత్తిలో విద్యుదాత్పాదన కేంద్రాలనుండి విద్యుత్ కేటాయించబడుతుంది. వచ్చే పదేళ్ళకాలంలో రెండు రాష్ట్రాల్లో విద్యుత్ కొరత ఎదుర్కొంటున్న రాష్ట్రానికి అదనపు విద్యుత్ కొనుగోలుకు సంబంధించిన తిరస్కరణ హక్కుంటుంది. ఇప్పుడు ఎపి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కింద ఉన్న అనంతపూర్, కర్నూల్ జిల్లాలు ఇకమీదట ఎపి సౌత్ పవర్ డిస్ట్రిబ్యూటర్ కంపెనీ లిమిటెడ్ కిందికి వస్తాయి.

**విద్య :** కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12వ, 13వ ప్రణాళికా కాలాల్లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఒక ఐఐటి, ఒక ఎన్ఐటి, ఒక ఐఐఎం, ఒక ఐఐఎస్ఇఆర్, ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఒక పెట్రోలియం విశ్వవిద్యాలయం, ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇక ఐఐఐటిని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో ఎఐఐఎంఎస్ స్థాయిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, బోధనా సంస్థను కేంద్రం ఏర్పాటుచేయాలి. రెండు రాష్ట్రాల్లో గిరిజన విశ్వవిద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయాలి. తెలంగాణాలో ఉద్యాన వన విశ్వవిద్యాలయాన్ని కేంద్రం ఏర్పాటు చేయాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విపత్తుల నిర్వహణా సంస్థను కేంద్రం ఏర్పాటుచేయాలి.

**మౌలిక సదుపాయాలు :** కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మేజర్ పోర్ట్‌ను దుగ్గిరాజపట్నంలో కేంద్రం అభివృద్ధి చేయాలి. దీని మొదటిదశ 2018లోగా పూర్తి చేయాలి. సమగ్ర ఉక్కు కర్మాగారాలను ఖమ్మం, కడప జిల్లాల్లో ఏర్పాటు చేసే అంశాన్ని సెయిల్ (ఎస్.ఎ.ఐ.ఎల్) జూన్ 2నుండి ఆర్నెల్లలోగా పరిశీలించాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్‌ఫీల్డ్ ముడిచమురు శుద్ధి కర్మాగారం, పెట్రోరసాయనాల కర్మాగారాల సముదాయాలను ఏర్పాటుచేసే అంశాన్ని ఐఓసిగానీ, హెచ్ పిసిఎల్‌గానీ ఆర్నెల్లలోగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి.

ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా అభివృద్ధిచేసే అవకాశాలను కేంద్రం జూన్ 2 నుండి ఆర్నెలలోగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. తెలంగాణా రాష్ట్రంలో 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం నెలకొల్పాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వేజోన్ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం జూన్ 2నుండి ఆర్నెల్లలోగా పరిశీలించాలి. నిర్ణయం త్వరగా తీసుకోవాలి. తెలంగాణాలోని వెనుకబడిన ప్రాంతాల్లో కొత్తరోడ్లను అభివృద్ధి పరిచేందుకు ఎన్.హెచ్.ఎ.ఐ తగిన చర్యలు తీసుకోవాలి. తెలంగాణాలో రైల్వేకోచ్ కర్మాగారం ఏర్పాటుపై, కొత్త రైలుమార్గాల అభివృద్ధిపై అవకాశాలను రైల్వే శాఖ జూన్ 2నుండి 6నెలలలోగా పరిశీలించాలి. నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. కొత్తగా ఏర్పడే ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం నుండి హైదరాబాద్‌కు ఇతర తెలంగాణా నగరాలకు రోడ్డు, రైలుమార్గాల అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో, విజయవాడ-గుంటూరు-తెనాలిలో మెట్రోరైలు అభివృద్ధికిగల అవకాశాలను కేంద్రం జూన్ 2నుండి ఏడాది లోగా పరిశీలించాలి. నిర్ణయం త్వరగా తీసుకోవాలి. ■

# గిట్టుబాటైన ఉపాధి మరియు విద్యా సాధికారత యువతరానికి ఎజెండా

"అత్యంత విలువైన సమయం, శ్రమదమాదులతో విద్యార్జన చేసిన వ్యక్తిని, అత్యంత ఖరీదైన యంత్రంతో పోల్చవచ్చు. అభ్యసించిన విద్య ఆధారంగా సాధారణ శ్రమతో పొందే సర్వసాధారణ వేతనం అతడు విద్య కోసం వెచ్చించిన ధన, సమయాలను భర్తీ చేస్తుంది"

"మానవులపై వెచ్చించేదానికన్నా అత్యంత విలువైన మూలధనం మరొకటి లేదు".

ఆర్థిక శాస్త్రం సుమారు 1776 నుంచి విద్యకు అగ్రస్థానం ఇవ్వడం ప్రారంభించింది. ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఆడమ్ స్మిత్ రచనలకు ఇదొక మూలస్తంభంగా నిలిచింది. అనంతర కాలంలో 19వ శతాబ్దపు ఆర్థిక శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ మార్షల్ కూడా ఆయనతో ఏకీభవించారు. అయితే, హరోడ్–డోమర్‌తోపాటు నూతన సంప్రదాయ పద్ధతులుసహా 20వ శతాబ్దం ముందునాటి వృద్ధి నమూనాలు మానవ మూలధనం ప్రాధాన్యాన్ని పలుచన చేయడమో, పూర్తిగా తొలగించడమో ఆధునిక ఆర్థికశాస్త్ర చరిత్రలో శోచనీయాంశాలు. నేటి సజీవ వృద్ధి నమూనాల ప్రాశస్త్యం ఏమిటో 1980 దశకం చివర, 1990 దశకం తొలినాళ్లకు ఆర్థికవేత్తలు గుర్తించటం ప్రారంభించారు. ఆర్థిక పురోగమనంలో కార్మిక శక్తి, మూలధనం–సాంకేతికతలపై మానవ మూలధనం ప్రభావాన్ని ఈ నమూనాలు ఎత్తిచూపాయి. అంతేకాకుండా తలసరి ఆదాయం, వృద్ధి నిష్పత్తిలో దేశాల మధ్య అంతరాలను స్పష్టంగా కళ్లకు కట్టాయి. దీంతో ఆర్థికపరంగా వాటికి ఆదరణ లభించింది. అందుకే ప్రసిద్ధ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత రాబర్ట్ లూకాస్ (1988) "ఆర్థిక వృద్ధి గురించి ఆలోచించడం ప్రారంభించిన వారెవరైనా ఇతర అంశాల గురించి యోచించడం కష్టసాధ్యం" అని వ్యాఖ్యానించారు.


**రాఘవేంద్ర ఝా**
ఆస్ట్రేలియా నేషనల్ యూనివర్సిటీ, కాన్‌బెర్రా


ఈ సైద్ధాంతిక పునశ్చరణతోపాటే ప్రయోగాత్మక పరిశోధన కూడా వేగంగా పరుగులు తీసింది. విద్యాభివృద్ధి అన్నది తలసరి స్థూల దేశీయోత్పత్తి వృద్ధిపై ఎంతటి ప్రత్యేక ప్రభావం చూపుతుందో ప్రసిద్ధ అమెరికా ఆర్థికవేత్త జోసెఫ్ రాబర్ట్ బారో (2001) వివరించారు. దాదాపు వంద దేశాల్లో 1965–1995 మధ్య కాలంలో ఇది ఏ మేరకు కీలకపాత్ర పోషించిందో ఆయన సోదాహరణంగా వివరించారు. ప్రత్యేకించి ఈ మానవ మూలధనం అన్న నిత్యత్వ భావన సంప్రదాయ పెట్టుబడికన్నా మూలధన వృద్ధిపై ఎంతో బలమైన ప్రభావం చూపుతుంది. ఒక అదనపు విద్యా సంవత్సరం తలసరి స్థూల దేశీయోత్పత్తిలో 0.44 శాతం పెరుగుదలకు దోహదపడుతుంది. అలాగే విద్యపై పెట్టుబడి 7 శాతం సామాజిక ప్రతిఫలాన్ని ఇస్తుంది. అంతేకాకుండా శాస్త్ర, గణాంక విద్యపై పెట్టే పెట్టుబడి మరింత బలమైన ప్రభావం చూపుతుంది. ఇదే సమయంలో మహిళలపరంగా తగినమేర తలసరి మానవ మూలధనం పెంపు దిశగానూ చేయాల్సింది ఎంతో ఉంది. ఇలాంటి అనుభవవాద ఆర్థిక ప్రగతి అనతికాలంలోనే పరిశోధనకు కీలకంగా మారింది. ఆర్థికాభివృద్ధితో విద్యను ముడిపెట్టడం ఎంతో అవసరమన్న వాస్తవానికి ప్రాముఖ్యం లభించి, ఏకాభిప్రాయం సమకూడిరది. మొత్తంమీద ఆడమ్ స్మిత్, ఆల్ఫ్రెడ్ మార్షల్ చెప్పినట్లు మధ్యకాలికం నుంచి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి దృష్ట్యా విద్యపై పెట్టుబడికి ధనరూప మూలధనంతో సమాన ప్రాధాన్యం ఉందన్న ప్రాథమిక సందేశం స్పష్టంగా తెలిసి వచ్చింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మానవ మూలధనం పెంపునకు ఆర్థికాభివృద్ధి ప్రణాళిక ప్రక్రియలో తగిన ప్రాధాన్యం

ఇవ్వలేదు. పైగా ధనరూప మూలధనం, శ్రామికశక్తిపై ఎక్కువగానూ, సాంకేతిక పరిజ్ఞానంపై నామమాత్రంగానూ దృష్టి కేంద్రీకరించారు. కానీ, ఆర్థిక ప్రగతిరథాన్ని పరుగులు తీయించాలంటే విద్యపై వ్యయమే కీలక పెట్టుబడి అన్న వాస్తవాన్ని భారత ప్రణాళిక రూపకర్తలు గుర్తెరగాల్సిన సమయం ఆసన్నమైంది. అలాగే ఆర్థిక వృద్ధికి మరింత ఉత్తేజంసహా శాస్త్ర, సాంకేతికతలకు పెద్దపీట వేస్తూ దూసుకుపోగల విద్యాభివృద్ధి విధానాలను అనుసరించాలి. దేశంలో అత్యధికస్థాయి మధ్యకాలిక, దీర్ఘకాలిక సుస్థిర ఆర్థిక వృద్ధికి పునాదులు వేసే విధంగా నవభారత యువతరానికి విద్యా సాధికారతను కల్పించాలి.

**భారత్‌లో జన సంపద**

దేశంలో విద్యపై పెట్టుబడిద్వారా సిద్ధిస్తున్న ప్రయోజనంపై గణాంకపరమైన అంచనాలు అందుబాటులో లేవు. అయినప్పటికీ యువతరం సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా రాబర్ట్ బారో (2001) అంచనాలకన్నా సామాజిక ప్రయోజనాంశం 7శాతం ఎక్కువేనని, భవిష్యత్తులో ఇది ఇంకా అధికంగా ఉంటుందని చెప్పవచ్చు. ఈ విషయంలో మన దేశ ప్రస్తుత పరిస్థితిని జనాభా సంఖ్య–సామర్థ్యంరీత్యా చైనాతోనూ, 2009 నాటి లెక్కల ప్రకారం డాలర్ల కొలమానాన్ని బట్టి కొనుగోలు శక్తిలో తలసరి స్థూల దేశీయోత్పత్తి మనతో సమానంగా ఉన్న ఇతర ప్రపంచ దేశాలతోనూ పోల్చవచ్చు. దేశ జనాభాలో 65 శాతం పనిపాటలు చేసే 15–64 ఏళ్ల మధ్య వయస్కులేనని 2012నాటి గణంకాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుత జనాభా ధోరణి ఆధారంగా చూస్తే భారత్ ఈ నిష్పత్తిలో చైనాను దాటిపోతుందని చెప్పవచ్చు. మన దేశంలో పరాధీనత (పనిచేసే జనాభా రీత్యా వృద్ధుల సంఖ్య) శాతం తక్కువగా ఉండటం కూడా ఇందుకు కారణం. అందువల్ల యువత ఉత్పాదకతలో నిమగ్నమయ్యే కొద్దీ దేశంలో ప్రైవేటు ఆర్థిక పొదుపు, భౌతిక మూలధన పెట్టుబడి మరింత ఊపందుకునే అవకాశాలున్నాయి. ఇక చైనాతో పోలిస్తే జనాభా పెరుగుదల 2025దాకా కొనసాగే సంభావ్యత ఉంది కాబట్టి, భవిష్యత్తులో భారత్ అధికాదాయ, మధ్యాదాయ దేశంగా రూపొందగలదు. ఇలాంటి కలిసివచ్చే పరిస్థితులు ఏవో కొన్నిటికి మినహా అన్ని దేశాల్లోనూ లేవనడంలో సందేహం లేదు. కొన్ని దేశాల్లో అయితే ఇలాంటి పరిస్థితులు ఏర్పడే ప్రసక్తే లేదు. కాబట్టి ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం ఇక భారతీయుల వంతు.

**విద్య, పనితీరు – సమర్థత**

దేశ జన సంపదను సద్వినియోగం చేసుకునేందుకు యువతరానికి సామూహిక విద్య ఒక ప్రధాన సాధనం. ప్రత్యేకించి ఉత్పాదక ఉద్యోగ, ఉపాధినిచ్చే శాస్త్ర, గణాంక విద్యగరపడం ముఖ్యం. తులనాత్మక కోణంలో చూస్తే ప్రపంచంలోని వంద దేశాలకుగాను పాఠశాల విద్యాభ్యాస సంవత్సరాల సగటు రీత్యా భారత్ 65వ స్థానంలో ఉంది. వాస్తవానికి తొమ్మిదేళ్ల లోపు పిల్లలకు నిర్బంధ విద్య, తప్పనిసరి బోధన మినహా మిగిలిన విషయాల్లో భారత్ పనితీరు పేలవమే. ఒకవైపు నవతరం సంఖ్య పెరుగుతున్నా 22 దేశాల్లోని వంద అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల జాబితాలో భారత్‌కు చిట్టచివరి స్థానం లభించడం మరింత శోచనీయం. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత స్థూల దేశీయోత్పత్తిలో 6 శాతాన్ని విద్యకు ఖర్చు చేయాలని ప్రతిపాదించినా 2002 నాటికి కూడా వెచ్చించింది కేవలం 4.1 శాతమే కావడం ఈ దుస్థితికి నిదర్శనం. భారతీయ ఉన్నత విద్య 1980–90 దశకాలను పూర్తిగా కోల్పోయిందన్నది కొందరు రచయితల అభిప్రాయం (పుష్కర్, 2013). ఉన్నత విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని చెప్పడానికి అనేక సజీవ ఉదాహరణలను కూడా వారు చూపారు. పదకొండో పంచవర్ష ప్రణాళిక (2007–12)లోనే కాకుండా ఆ తర్వాత పన్నెండో ప్రణాళిక (2012–17)లోనూ ఉన్నత విద్యపై వ్యయాన్ని గణనీయంగా పెంచారు. కానీ, ఇంత భారీ నిధుల కేటాయింపుద్వారా పూర్తి ఫలితాలు రాబట్టడంలో అనేక అవరోధాలు ఎదురయ్యాయి (పుష్కర్, 2013). ఉదాహరణకు ఉన్నత విద్యలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం, జోక్యం ఉండటంతో కొన్ని సందర్భాల్లో వాటి మధ్య సహకార ధోరణికన్నా క్షేత్రస్థాయిలో సమర వైఖరే చోటు చేసుకుంది.

ప్రాథమిక, మాధ్యమిక విద్య ఇందుకో సజీవ ఉదాహరణ. దేశవ్యాప్తంగా 1999లో ఒకటో తరగతిలో చేరిన బాలురలో 63శాతం, బాలికలలో 60 శాతం మాత్రమే ఐదో తరగతిదాకా వచ్చారు. దిగువ మధ్యాదాయ దేశాలతో పోల్చినా ఇది చాలా తక్కువే కావడం వాస్తవం. ఇటువంటి విద్యలో నాణ్యత అంశాన్ని పక్కన పెట్టినా, దాన్ని భిన్న ఆదాయ వర్గాలన్నిటికీ అందుబాటులో ఉంచలేకపోయామన్న గణాంకసహిత వాస్తవంతోనైనా జాగృతం కావాల్సి ఉంది.

**ఉపాధి, పనితీరు – సమర్థత**

భారత్‌తోపాటు అనేక దేశాల్లో నిరుద్యోగ గణాంకాలు ఇంచుమించు ఒక్కటిగానే ఉంటాయి. అయినప్పటికీ ప్రపంచ ప్రగతి సూచికలు–2013 ప్రకారం 2008–11 మధ్య విద్యావంతులైన దేశ యువతలో నిరుద్యోగం పురుషులలో 10 శాతం, మహిళలతోపాటు ప్రాథమిక విద్య మాత్రమే అభ్యసించినవారిలోనూ 12 శాతంగా ఉంది. ఇక మాధ్యమిక, తృతీయ స్థాయి విద్యావంతులలో 42 శాతం, 23 శాతంగా నమోదైంది. దేశంలో 15 ఏళ్లకు పైబడిన వారికి సంబంధించి 1991లో జనాభా, ఉపాధి నిష్పత్తి మేరకు నిరుద్యోగం 58శాతంగా నమోదైతే 2011 నాటికి కొంత తగ్గి 54 శాతానికి చేరింది. అంటే

శ్రామిక శక్తిలో యువత భాగస్వామ్యం అల్పాదాయ, దిగువ మధ్యాదాయ దేశాలకన్నా తక్కువగానే ఉంది. ఇక కుటుంబంలో మహిళల సేవ వంటి ప్రతిఫలానికి నోచని ఉపాధి భారత దేశంలో అత్యధికం. అంతేకాకుండా 1990-92తో పోలిస్తే 2009-11 మధ్య కాలంలో తలసరి సగటు స్థూల దేశీయోత్పత్తి వృద్ధిలో పెరుగుదల నమోదైనా చైనాతోపాటు అల్పాదాయ, మధ్యాదాయ దేశాలతో పోలిస్తే అది తక్కువే.

**తుది పలుకు**

ఏది ఏమైనా భారత దేశ యువతకు మెండుగా అందుబాటులోకి వచ్చిన విద్య, ఉపాధి అవకాశాల ప్రాధాన్యాన్ని ఈ వ్యాసం ప్రముఖంగా ఎత్తిచూపింది. వీటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలన్నదాన్ని నిర్దిష్టంగా వివరించగల పరిధి ఈ పత్రానికి లేకపోయినా కొన్ని ప్రాథమికాంశాలను సూచిస్తోంది. మొదటిది... విద్యారంగంలో ప్రాథమిక, మాధ్యమిక, తృతీయ స్థాయితోపాటు వృత్తి, ఉపాధి విద్యాబోధనలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (మానవ టఉపాధ్యాయఊ, పెట్టుబడి టమూలధనఊ రూపాల్లో) మరింత పెరగాల్సి ఉంది. ఇలాంటి పెట్టుబడి దేశీయ, విదేశీ ప్రత్యక్ష భాగస్వామ్యంతో సమకూరాలి. ఇందులో భాగంగా ప్రత్యేకించి శాస్త్ర, సాంకేతిక, గణాంక విద్యకు ప్రాధాన్యం ఉండాలి. ఈ మార్పులకు అనుగుణంగా ప్రతిస్పందించేలా విద్యారంగ నిర్మాణం సాగాలి. రెండోది... విద్యారంగం సత్వర విస్తరణకు వీలుగా ఒక నియంత్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాఖ్య స్ఫూర్తితో, పరస్పర సహకార ధోరణితో భాగస్వాములు కావాలి. ఉపాధి కల్పన విషయంలోనూ ఇదే విధానం అవలంబించాలి. ఇటీవలి కాలంలో భారత్ అత్యధిక ఆర్థిక వృద్ధిని చవిచూసింది. కానీ, అది ఉపాధిరహితం కనుక సుస్థిరమైనదిగా పరిగణనలోకి రాబోదు. అపరిమిత కార్మిక శక్తి, ఉత్పాదక (భారీ, చిన్నతరహా వ్యాపారాలపై) మార్కెట్ నియంత్రణలు కలగలసి శ్రామిక చైతన్యాన్ని, దేశీయ-ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మసలుకోవడాన్ని మందగింపజేస్తున్నాయి. ముందుగా ఈ సమస్యను సరిదిద్దాలి. ఇందుకోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని విధాన రూపకర్తల దృక్పథంలో మార్పు రావడం ముఖ్యం. వృద్ధి-పేదరికాల మధ్య ప్రస్తుత స్థిరీకరణను మనం అర్థం చేసుకోవచ్చు. అయితే... యువతకు విద్య, ఉపాధి కల్పనలే భారతదేశ అభివృద్ధి సిద్ధాంతానికి కేంద్రకాలన్న కీలకాంశాన్ని గుర్తించాలి. తదనుగుణంగా విధానాల్లో సైద్ధాంతికంగా విప్లవాత్మక మార్పులు తేవాలి. అలా చేయలేకపోతే మధ్యకాలిక అధిక వృద్ధి, సుస్థిర పేదరిక నిర్మూలన లక్ష్యాలను చేరడం అసాధ్యమన్నది కఠోర వాస్తవం.

*అనువాదం : ఇమ్మానేని కృష్ణమోహన్*

# మీకు తెలుసా ?

## ఐ.సి.ఎ.ఎన్.ఎన్. అంటే ఏమిటి?



ఇంటర్‌నెట్ కార్పోరేషన్ ఫర్ ఎస్సైన్డ్ నేమ్స్ అండ్ నంబర్స్ అనే సంస్థ అంతర్జాలంలో వెబ్‌సైట్ల చిరునామాలను సమన్వయం చేస్తుంటుంది. ఇలాంటి ఒక సంధానకర్త లేకపోతే మనకు ప్రపంచ వ్యాప్త అంతర్జాతల చిరునామాలను పొందటం కష్టసాధ్యమయ్యేది. ఈ సంధాన సంస్థ 1998లో ఊపిరిపోసుకుంది. లాభాపేక్ష లేకుండా ప్రపంచ వ్యాప్తంగా వ్యక్తులు, సంస్థలు ఈ సమన్వయ సంస్థ సభ్యులుగా చేరుతారు.

డొమైన్ నేమ్ సిస్టం అనేది అంతర్జాలం అందరికీ అందుబాటులోకి వచ్చేందుకు ఉపయోగపడుతుంది. ప్రపంచలోని అన్ని వెబ్‌సైట్ల పేర్లను గుర్తుంచుకోవడం సాధ్యం కాదు కనుక ఒక్కొక్కరికీ ఒక్కొక్క నిర్దిష్టమైన సంఖ్యను అక్షరాలను కేటాయిస్తుంది. దీని వలన అంతర్జాలంలో ట్రాఫిక్‌కు అంతరాయాలు తగ్గాయి. ఈ డి.ఎన్.ఎస్.తోనే డాట్‌కాం, డాట్‌ఆర్గ్, డాట్ నెట్ వంటి వర్గాలు ఏర్పడ్డాయి. ఇలా ఐసిఎఎన్ఎన్ ఇంటర్నెట్ ప్రొటోకాల్ విధానాన్ని నియంత్రిస్తుంది. అమెరికాలోని కాలిఫోర్మియా చట్టాలకులోబడి ఈ ఐ.సి.ఎ.ఎన్.ఎన్. పనిచేస్తుంది.

*యోజన సంపాదకవర్గం*

# నేను సైతం

రైతుల ఆత్మహత్యలు ఇటీవల ఎక్కువయ్యాయి. చాలామంది రైతులు వ్యవసాయం లాభసాటిగా లేక, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయితే ఈ విషాదాన్ని తరచి చూస్తే హాలాహలం వెంబటే అమృతం కూడా లభిస్తుందన్నది యథార్థం. ఉదాహరణకు మధ్యప్రదేశ్‌లోని సత్నాజిల్లాలో ఓ మారుమూల గ్రామం పితౌరాఘడ్ జాతీయ నేర రికార్డుల సంస్థ (ఎన్.సి.ఆర్.బి. 2010 వ సంవత్సరంలో ఈ గ్రామంలో జాతీయ సగటు కన్నా అధజకంగా మరో 50 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు రికార్డు చేసింది. అయితే ఇదే గ్రామంలోని ఒక రైతు 65 సంవత్సరాల బాబూలాల్ దహియా వినూత్న పద్ధతులలో మన సనాతన వ్యవసాయ విధానాలకు జీవం పోస్తూ సాగుబడిని తిరిగి లాభసాటిగా రూపొందించారు. నూతన విధానాలలో వ్యవసాయం చేయడమే కాదు, వినూత్న పద్ధతులను అక్కడ కనుగొని సంకరజాతుల /రకాల ఆధిపత్యానికి సవాలుగా నిలిచి సాటి రైతులకు మార్గదర్శకుడయ్యాడు.

బాబూలాల్ ఇంట్లోకి అడుగుపెడుతూనే మనకు ఎదురుగా గోడ మీద రకరకాల వరి విత్తనాలు అతిజాగ్రత్తగా ప్లాస్టిక్ సంచులలో తగిలించి కనపడతాయి. ఇటీవల పంటలో నుండి కొన్ని మొక్కజొన్న గింజలను విత్తనాలుగా ఆవుపేడలో నిల్వ ఉంచడాన్ని చూస్తే బాబూలాల్‌కు మన సంప్రదాయ విధానాలమీద ఉన్న మక్కువ అర్ధమవుతుంది. సంప్రదాయ భారతీయ వ్యవసాయ విధానాలపై అవగాహన ఉన్న బాబూలాల్ దిగుబడిని ఒక్కొక్కసారి ప్రశ్నార్థకం చేసే సంకరజాతులకన్నా, తెరమరుగైపోతున్న దేశీయ రకాలైన విత్తనాలు ఎంతమేలో తెలియచేశారు.

తెరమరుగైపోతున్న దేశీయ రకాలు మంచి రుచినేకాదు, మంచి రేటును కూడా మార్కెట్లో తెస్తాయి. సంకరజాతి వంగడాలకు రసాయనిక ఎరువులు కావాలి. ఇవి అధిక ధర, పర్యావరణ హానికారకమూ కూడా! కానీ దేశీయ రకాల వంగడాలకు దేశీయ ఎరువులైన ఆవుపేడ వంటివి సరిపోతాయి. వీటివల్ల భూసార పరిరక్షణేకాక, ఉత్పత్తి వ్యయం కూడా తక్కువే అంటాడు గర్వంగా బాబూలాల్. గ్రామ గ్రామానికి తిరిగి వృద్ధ తరంతో మాట్లాడి ఇప్పటికి దాదాపు 70 రకాల దేశీయ వంగడాలను సంపాదించగలిగాడు.

హానికారక క్రిములను ఈగలు, చీమలు, తేనెటీగలు సహజంగానే నియంత్రిస్తాయి. రోజుకు 24 గంటలూ పనిచేస్తూ వానపాములు భూసారానికి హానిచేసే క్రిములను తిని వేస్తాయి. సంకరజాతులతో పోలిస్తే దేశీయ రకాలు తక్కువ నీటిని వాడుకుని తక్కువ కాలంలోనే కోతకు వస్తాయి. కొన్ని రకాలు 70–75రోజులలోనే కోతకు వస్తే మరికొన్ని 100 –120రోజులలోనూ, ఇంకొన్నివిత్తన నాటి నుండి 130 రోజులలోపే పక్వానికి వస్తాయి.

అనేక రకాల విత్తనాల రకాలను వర్ణిస్తూ అందమైన జానపద గీతాలు ఉండేవి. తెరమరుగైపోతున్న అలాంటి అవగాహన గీతాలను బాబూలాల్ ఉద్యస్ఫూర్తితో ప్రోత్సహిస్తున్నారు. రేడియోలు, టెలివిజన్లు లేని పాతకాలంలో మన పెద్దలు మేఘాల రంగు, కదలికలను బట్టి వివిధ కాలాలలో వానరాకడను ఖచ్చితంగా అంచనావేసేవారు. అనేక ప్రాచీన జానపద గీతాలలో వాతావరణ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేయగలిగిన అధారలుండటం ఆశ్చర్యకరం. దేశీయ రకాలు తెరమరుగు కావడంతో ఆ పరిజ్ఞానంతో పాటు ఆ పదజాలంకూడా మాయమవుతున్నది.

బాబూలాల్ ఇలాంటి పదజాలంతో కూడిన జానపద గేయాలను పుస్తక రూపంలో అచ్చువేయించారు. పాత రోజుల్లో వ్యవసాయము, గ్రామీణ జీవనం పరిపూర్ణంగా స్వయం సమృద్ధమై ఉండేవి. ఒక్క ఉప్పు మినహాయించి మిగిలిన ఆహార పదార్థాలు గ్రామాలలోనే పండేవి. బార్టరు విధానంలో ప్రజలందరూ అన్ని రకాల పదార్థాలను సులభంగా పొందగలిగేవారు. మిశ్రమ పంటల విధానాన్ని అనుసరించేవారు. గ్రామీణ వృత్తి పనివారు వ్యవసాయానికి, కుటుంబానికి అవసరమైన అన్ని పనిముట్లను గ్రామంలోనే తయారు చేసి అందచేసేవారు. అలాంటి స్వయం సమృద్ధమైన స్థితికి మళ్ళీ మనం చేరుకోవాల్సిన సమయం ఇది! మనదైన స్వదేశీ విత్తనాలు, నాగలి, ఎద్దులు, ఆవుపేడ ఎరువులు కొంతవరకైనా మన సంప్రదాయాల్ని రైతు సోదరులను కాపాడగలవు.

*అనువాదం : యోజన సంపాదకవర్గం*

# మళ్లీ 'హిందూ వృద్ధిరేటు' దిశగా భారత్?

ఆర్థిక సంస్కరణల తర్వాతి కాలంలో భారతదేశం సాధించిన వృద్ధిరేటు గురించి చాలా ఏళ్లుగా పలువురు ఆర్థికవేత్తలు గొప్పగా చెబుతున్నారు. అహ్లూవాలియా (1975), శ్రీనివాసన్ (2002), స్టెర్న్ (2004), విర్మానీ (2004), టెండూల్కర్, భవానీ (2007), పనగారియా (2008), భగవతి పనగారియా (2012) లాంటి వాళ్ల పేర్ల ఈ విషయంలో తప్పక చెప్పుకోవాల్సిందే. 1950-90ల మధ్య కాలంలో భారతదేశ పారిశ్రామికీకరణ అంతా కేవలం సొంతదేశంలోనే ఉందన్న అపప్రథ ఉంది. తర్వాతికాలంలో స్థూల ఆర్థిక సంస్కరణల కారణంగా పారిశ్రామికీకరణ కోసం బయటకు చూడటం మొదలుపెట్టిన తర్వాత వృద్ధిరేటుకు మంచి ఊతం వచ్చింది. భారతదేశం మరింత వేగంగా ఆర్థిక వృద్ధి సాధిస్తుందని విధాన నిర్ణేతలు అప్పట్లో భావించారు. కానీ సంస్కరణల తర్వాతికాలంలో వృద్ధిరేటు చర్చనీయాంశంగా మారిపోయింది. భారతదేశానిది స్వేచ్ఛావాణిజ్య వ్యవస్థ అని, ఇక్కడ 'హిందూ వృద్ధిరేటు' వాస్తవానికి చాలా దూరంగా ఉందని ఆర్థికవేత్తలు వాదిస్తారు. ఈ అంశంలో బహిర్గత లింకేజి పొందేందుకు గాను భారతదేశంలో జీడీపీ వృద్ధికి, వాణిజ్యలోటుకు మధ్య ఉన్న సంబంధం యొక్క బలాన్ని పియర్సన్ కోరిలేషన్ కోఎఫీషియెంట్ (ఆర్) కనుగొంది.

**వృద్ధిరేటు వర్సెస్ 'హిందూ వృద్ధిరేటు'**

ఆర్థిక వృద్ధి అనేది స్థిరమైన విధానంగా నిర్వచించబడింది. దాని ద్వారానే ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక సామర్థ్యం కాలక్రమేణా పెరుగుతుంది, దాని ద్వారానే జాతీయ ఉత్పాదకత, ఆదాయం స్థాయి పెరుగుతుంది. ఈ విషయంలో శామ్యూల్సన్ మరియు నోర్డ్స్ (2007) తమ సిద్ధాంతంలో ఒక దేశ పొటెన్షియల్ జీడీపీ లేదా జాతీయ ఉత్పత్తి విస్తరణను ఆర్థిక వృద్ధి ప్రతిఫలిస్తుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వలస పాలనలో భాగంగానే భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అసమతౌల్యాన్ని ఎదుర్కొంటోంది. ఇక్కడ బలహీనమైన పారిశ్రామిక పునాది, మౌలిక సదుపాయాల లేమి, స్తబ్ధమైన ఆర్థిక వ్యవస్థ లాంటివి మిగిలిపోయాయి. భారతదేశం తొలిసారిగా 1948 ఏప్రిల్ 6న తన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు రెండిరటికీ ప్రాధాన్యం ఇచ్చారు.

ఇంతకుముందు పాత యూఎస్ఎస్ఆర్ లాంటి సోషలిస్టు దేశాలు అవలంబించిన ప్రణాళికా విధానాన్నే భారతదేశం కూడా పాటించింది. సోషలిస్టు కేంద్ర ప్రణాళికల తరహాలోనే భారతదేశం 1951 నుంచి తన ప్రణాళికలను ప్రారంభించింది. అయితే, తొలి పంచవర్ష ప్రణాళికలో మాత్రం పరిశ్రమల అభివృద్ధిని పెద్దగా పట్టించుకోలేదు. తొలి పంచవర్ష ప్రణాళిక ప్రకారం, ఒకవైపు దేశంలో కొత్త పరిశ్రమల ఏర్పాటు 1948-49 కాలంలో జాతీయాదాయంలో కేవలం 6.6శాతంగా మాత్రమే ఉంది. మరోవైపు దేశంలోని మొత్తం పనివారిలో 1-8శాతం మాత్రమే ఈ పరిశ్రమలలో ఉన్నారు.

1956 ఏప్రిల్ 30వ తేదీన కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు. అందులో పారిశ్రామికీకరణను వేగవంతం చేయడం, అందులోనూ ముఖ్యంగా భారీ పరిశ్రమలను పెద్దమొత్తంలో ఏర్పాటుచేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో షెడ్యూలు 'ఎ', షెడ్యూలు 'బి' ఉన్నాయి. షెడ్యూలు 'ఎ'లో పేర్కొన్న పరిశ్రమల పూర్తి బాధ్యత రాష్ట్రాలదే అవుతుంది. షెడ్యూలు 'బి'లోనివి మాత్రం ప్రభుత్వరంగ, ప్రైవేటురంగ పరిశ్రమలు రెండూ ఉంటాయి. మిగిలిన పరిశ్రమలన్నీ ప్రైవేటు రంగంలోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

మూడో పంచవర్ష ప్రణాళికను ప్రధానంగా దీర్ఘకాల ప్రయోజనాలు పొందేందుకు నిర్దేశించారు. జాతీయ ఉత్పాదకతను పెంచడం, భారీ మొత్తంలో ఉద్యోగావకాశాల కల్పన లక్ష్యంగా ఇందులో పెట్టుకున్నారు. ముఖ్యంగా పెట్టుబడుల అభివృద్ధి, వస్తువుల ఉత్పత్తి పరిశ్రమలపై దృష్టిపెట్టారు. అలాగే యంత్రాలు తయారుచేసే

**నళిన్ భారతి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐ.ఐ.టి.,పాట్నా
**కుమార్ గౌరవ్,** పరిశోధనా విద్యార్థి, ఐ.ఐ.టి.,పాట్నా
**ప్రియాంకా సిన్హా,** పరిశోధనా విద్యార్థి, ఐ.ఐ.టి.,పాట్నా

పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయాలనుకున్నారు. అయితే, పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిరేటు మాత్రం పడిపోయింది. మొదట్లో ఈ పతనం కొంత నెమ్మదిగానే ఉన్నా తర్వాత వేగంగా పడిపోయి స్తబ్ధత ఏర్పడింది. దాదాపు మూడేళ్ల పాటు ఈ ప్రభావం తీవ్రంగా కనిపించింది. ఆ సమయంలో దేశ ఆర్థిక పరిస్థితి కూడా ఒడిదుడుకులకు లోనైంది. 1968-69 సంవత్సరంలో మాత్రం మళ్లీ కోలుకునే లక్షణాలు స్పష్టంగా కనిపించాయి. నాలుగో పంచవర్ష ప్రణాళికా కాలం (1969-74)లో పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిరేటు లక్ష్యం 8-10శాతం పెట్టుకోగా కేవలం 3.9శాతం మాత్రమే సాధించగలిగారు.

1974లో ప్రారంభమైన ఐదో పంచవర్ష ప్రణాళిక కాలంలో స్వయం సమృద్ధితో వృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇనుము -ఉక్కు, నాన్ ఫెర్రస్ లోహాలు, ఎరువులు, మినరల్ ఆయిల్, యంత్రాల తయారీ, బొగ్గు లాంటి ప్రధాన రంగాల మీదే ఎక్కువ దృష్టిపెట్టారు. ఆర్థికవ్యవస్థపై అనేక ఒత్తిడులొచ్చాయి, 1974-75లో వృద్ధిరేటు అయితే కేవలం 2.5శాతం మాత్రమే ఉంది. కానీ 1975-76లో అది 5.7శాతం కావడంతో ఆర్థికవ్యవస్థ కాస్త కోలుకుంది. ఆరో పంచవర్ష ప్రణాళిక 1980లో ప్రారంభమైంది. ఈ సమయంలో విధాన నిర్ణయాల్లో మార్పులను ప్రకటించారు. పారిశ్రామిక లైసెన్సింగ్, నియంత్రణలను సడలించారు. దిగుమతుల విధానాన్ని కూడా అంతకుముందు కంటే బాగా సరళీకరించారు. తత్ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తిలో వృద్ధి కనిపించింది. 1985లో ఏడో పంచవర్ష ప్రణాళిక మొదలైంది. ఉత్పాదకతలో వృద్ధిరేటును పెంచడంపైనే ఇందులో దృష్టిపెట్టారు. ఈ ప్రణాళికా కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు లక్ష్యం 8.4శాతం పెట్టుకోగా, 8.5శాతం సాధించారు. అది మంచి ఊతాన్నిచ్చింది.

భారత ఆర్థికవ్యవస్థలో లోటు స్పష్టంగా ఉండటం వల్లే ప్రొఫెసర్ రాజ్ కృష్ణ బాగా ప్రసిద్ధి చెందిన "హిందూ వృద్ధిరేటు" అనే పదాన్ని సృష్టించినట్లు అహ్లూవాలియా (1995)లో తెలిపారు. అంతేతప్ప దీనికి ఎలాంటి మతంతోనూ సంబంధం లేదు. ఈ పదం ఆర్థిక సంబంధమైనది మాత్రమే. స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వం అవలంబించిన సోషలిస్టు విధానంపై ఎక్కుపెట్టిన విమర్శ ఇది. 1950ల నుంచి 1980ల వరకు భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి ఎంత స్తబ్ధంగా ఉందో ఇది సూచిస్తుంది. ఈ సమయంలో వార్షిక జీడీపీ వృద్ధిరేటు కేవలం 3.5శాతం మాత్రమే.

1991-92లో ప్రవేశపెట్టిన కొత్త ఆర్థిక విధానం భారత ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చిందని, 'హిందూ వృద్ధిరేటు' నుంచి 5-6శాతం వృద్ధి సాధించి, కొత్త 'హిందూ వృద్ధిరేటు'గా మారిందని విర్మానీ (2004) చెప్పారు.

**వృద్ధిరేటు తగ్గడానికి కారణాలు**

భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి సామర్థ్యాన్ని రెండు రకాలుగా లెక్కించచ్చు. అవి, పరిమాణాత్మకం, నిర్మాణాత్మకం. పరిమాణాత్మక విషయాలను అర్థం చేసుకోవాలంటే, వివిధ రంగాల వృద్ధిరేటు, మొత్తం జీడీపీ వృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలి. కానీ, ఆర్థిక వ్యవస్థను బాగా అర్థం చేసుకోవాలంటే, నిర్మాణాత్మక అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రంగాలవారీగా జీడీపీ పంపిణీలో మార్పులను చూస్తే, దేశ ఆర్థికవృద్ధి వాస్తవ రూపం మనకు మరింత బాగా అర్థమవుతుంది. 1970 వరకు ఈ రంగాలవారీ వృద్ధిలో వ్యవసాయానిది అగ్రస్థానంగా ఉండేది. 1950-51 సంవత్సరంలో జీడీపీలో వ్యవసాయం, దాని ఆధారిత రంగాల వాటా 55.3శాతంగా ఉండేది. రెండు దశాబ్దాలపాటు ప్రణాళికలు వేసిన తర్వాత కూడా వ్యవసాయం, అనుబంధ రంగాల వాటాలో పెద్దగా తగ్గుదల ఏమీ లేదు. భారతదేశంలో పరిశ్రమల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనం. పారిశ్రామికీకరణ అప్పటికి అంత వేగంగా జరగకపోవడంతో దీని వాటా చెప్పుకోదగినంతగా ఉండేది కాదు.

**సంస్కరణల తర్వాత వృద్ధి తీరు**

1991 నాటి సంక్షోభం తర్వాత భారత విధాన నిర్ణేతలు దిగుమతుల మీద కంటే ఎగుమతుల మీద ఎక్కువగా ఆధారపడాలనే విషయం గురించి ఆలోచించడం మొదలుపెట్టారు. మన ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోని ఇతర దేశాలతో కలిసి ఉండేది. ఆ తర్వాతి నుంచి పారిశ్రామిక విధానం, విదేశీ పెట్టుబడులు, వాణిజ్యం, మారకద్రవ్య విధానం, పన్ను సంస్కరణలు, ప్రభుత్వ రంగ విధానం, ఆర్థిక రంగ సంస్కరణలు, వ్యవసాయ రంగ సంస్కరణలు, కార్మిక మార్కెట్ సంస్కరణలు.. ఇలాంటివాటిని ప్రవేశపెట్టారు. వీటి ఫలితాలు చాలా త్వరగా కనిపించాయి. 1991-92లో జీడీపీ వృద్ధిరేటు కేవలం 1.43శాతం కాగా, 1992-93లో అది 5.36శాతానికి పెరిగింది.

**వ్యవసాయం, అనుబంధ రంగాలు**

భారత ఆర్థిక వ్యవస్థ చాలావరకు వ్యవసాయం మీదే ఆధారపడింది. దీని ప్రాధాన్యం రెండు రకాలుగా కనిపిస్తుంది. జీడీపీలో వాటా, ఉద్యోగావకాశాలు. అందువల్ల వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి, ఉత్పాదకత తక్కువగా ఉండటం వల్ల వ్యవసాయంలో నష్టాలు సంభవిస్తున్నాయి. వ్యవసాయ విధానంలో లోపాలు, పెట్టుబడులు లేకపోవడం ఇందుకు కారణాలు. వ్యవసాయరంగంలో చాలా ప్రమాదకరమైన లక్షణం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో దీనిపై పెట్టుబడి స్తంభించడం, దీంతోపాటు ఇతర నిర్మాణాత్మక కారణాలు వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధి మందగమనానికి కారణాలయ్యాయి.

**పరిశ్రమలు**

పరిశ్రమల విషయానికి వచ్చేసరికి ఆర్థిక సంస్కరణలు వేగవంతంగా అమలయ్యాయి. విధానాల్లో మార్పు వల్ల పరిశ్రమలకు మంచి ఊతం లభించింది. చాలావరకు పరిశ్రమలకు అసలు లైసెన్సులు అక్కర్లేదనడం అతిపెద్ద సంస్కరణ. కేవలం కొన్నింటికి మాత్రమే లైసెన్సులు అవసరమన్నారు. దీంతో ఈ సంస్కరణలు ప్రవేశపెట్టిన రెండు దశాబ్దాల తర్వాత పరిశ్రమల వృద్ధిరేటు గణనీయంగా పెరిగింది. 1991-92 నుంచి 2010-11 మధ్య సగటు వృద్ధిరేటు 5.7శాతం కాగా, 2006-07లో అత్యధికంగా 12.17శాతంగా నమోదైంది. అత్యల్పంగా 1991-92లో 0.34శాతంగా ఉంది.

**సేవా రంగం**

సంస్కరణల తర్వాత సేవారంగం జీడీపీలో దాని వాటాను గణనీయంగా పెంచుకుంది. 1991-92లో సేవారంగం వాటా 43.9శాతం కాగా, అది 2012-13లో 59.29శాతం అయ్యింది. ప్రధానంగా ఐటీ, టెలికం, బ్యాంకింగ్ బీమా, వినోదం.. ఇలా అనేక రంగాల్లో వృద్ధి బాగుంది. కానీ, కేవలం కొన్ని రంగాల్లో మాత్రమే ఇది ఉందన్న మాట కూడా వాస్తవమే. ప్రస్తుతం ఐటీ, దాని ఆధారిత రంగాలు, కమ్యూనికేషన్, బీపీఓ రంగాలకు భారత్ బాగా ప్రసిద్ధి చెందింది. సంస్కరణల తర్వాత వ్యవసాయ, పారిశ్రామిక రంగాల కంటే, సేవారంగం వృద్ధి సజావుగా సాగిపోయింది. 1991-92లో వృద్ధిరేటు 4.69శాతం ఉండగా, తర్వాత చాలా కాలం పాటు రెండంకెల స్థాయిలోనే ఉంది.

**భారత ఆర్థికవ్యవస్థ పనితీరు**

భారత ఆర్థికవ్యవస్థ వృద్ధిలో వేర్వేరు దశలున్నాయి. 1980లకు ముందు వరకు ఆర్థికవ్యవస్థ దాదాపు స్తబ్ధంగానే ఉంది. అప్పటికి సగటు వృద్ధిరేటు 3.5శాతం మాత్రమే. 1980లలో పాక్షికంగా సంస్కరణలు మొదలయ్యాయి. కానీ, 1991 తర్వాత మాత్రమే మొత్తం సంస్కరణలు అమలయ్యాయి. 1990ల నాటి కరెన్సీ సంక్షోభం తప్పనిసరిగా సంస్కరణలు రావాల్సిన పరిస్థితి తెచ్చింది. సంస్కరణల తర్వాత జీడీపీ అత్యధిక స్థాయికి వెళ్లింది. వ్యవసాయ, అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవలు.. ఈ మూడు రంగాల సగటు వృద్ధిరేటు వల్లే మొత్తమ్మీద వృద్ధిరేటు బాగుంది.

**బయటి లింకేజిలు**

ఇప్పటివరకు స్వదేశీ రంగాల గురించి చర్చించుకున్నాం. ఆర్థికవ్యవస్థను పూర్తిగా విశ్లేషించాలంటే, మన వృద్ధిరేటుకు సంబంధించిన బయటి లింకేజిలను కూడా అర్థం చేసుకోవడం తప్పనిసరి. ఇందులో ఎగుమతులు, దిగుమతులు ఉంటాయి. వాణిజ్య సమతుల్యం అంటే ఎగుమతుల మొత్తంలోంచి దిగుమతుల మొత్తాన్నితీసేయగా వచ్చేది. ఇది చాలాకాలంగా సకారాత్మకంగానే ఉంది. చెల్లింపుల ఖాతాలో వాణిజ్యలోటు అలాగే కొనసాగుతోంది. ఈ రెండింటి మధ్య సానుకూల సంబంధం ఉందన్న మాట. జీడీపీ పెరిగినప్పుడు భారత వాణిజ్యలోటు కూడా పెరుగుతుంది. అంటే, దిగుమతులు ఉన్నంత స్థాయిలో ఎగుమతులు లేవని అర్థమవుతుంది. ఈ వృద్ధిరేటును బట్టి చూస్తే, సంస్కరణల తర్వాత దిగుమతులు కూడా బాగానే పెరిగాయని, దాని ప్రభావం మన వృద్ధిమీద కూడా ఉందని తెలుస్తుంది 1991-2000 మధ్య వృద్ధిరేటును అంతకుముందే 1991లో వాణిజ్య సరళీకరణ మొదలైనా సాధించలేకపోయాం.

**ఇటీవలి వృద్ధి తీరు**

భారత ఆర్థికవ్యవస్థ ఇప్పటికీ పలు సమస్యలను ఎదుర్కొంటోంది. వాటికి సంబంధించిన వాస్తవాలను ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల శాఖ ఇటీవల రెండేళ్లుగా విడుదల చేసింది. దీన్నిబట్టి చూసేత వ్యవసాయ, అనుబంధ రంగాల పనితీరు దారుణంగా ఉంది. ఇందులో వృద్ధిరేటు చాలా శరవేగంగా మారుతోంది. అత్యధికంగా 2010-11 మూడో త్రైమాసికంలో 11శాతం ఉండగా, అత్యల్పంగా 2012-13 రెండో త్రైమాసికంలో 1.2శాతం ఉంది. ఈ కాలంలో సగటు వృద్ధిరేటు 3.4శాతం. పారిశ్రామిక రంగం గురించి కూడా విధాన నిర్ణేతలు, ప్రభుత్వపెద్దలు ఆందోళనకు గురవుతున్నారు. 2010-11 మొదటి త్రైమాసికం నుంచి 2012-13 రెండో త్రైమాసికం మధ్య కాలంలో పరిశ్రమలు 4.4శాతం చొప్పున వృద్ధి చెందాయి. ఇదే సమయంలో సేవారంగం స్థిరమైన తీరులో ఉంది. ఈ రంగంలో సగటు వృద్ధిరేటు 8.6శాతం చొప్పున ఉంది. ఈ కాలంలో జీడీపీ సగటు వృద్ధిరేటు 6.9శాతం ఉంది.

**ముగింపు**

సంస్కరణలకు ముందుకాలంతో పోలిస్తే, భారత ఆర్థిక వ్యవస్థ ఆ తర్వాతి కాలంలో వేగంగా వృద్ధి చెందింది. కానీ, ఏడీబీ మరియు ఇతర ఏజెన్సీలు విడుదల చేసిన అంచనాలు చూస్తే మాత్రం భారత ఆర్థికవ్యవస్థ మందగించిందని తెలుస్తోంది. వ్యవసాయ, అనుబంధ రంగాలు ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నాయి. సంస్కరణలకు ముందు కనిష్ఠంగా ఈ రంగంలో అభివృద్ధి 3.01శాతం ఉండగా, అత్యధిక ప్రమాణిక డీవియేషన్ 4.09శాతం ఉంది. 1991-92 నుంచి 2012-13 వరకు పరిశ్రమల సగటు వృద్ధిరేటు 6.5శాతం ఉంది. ఇందులో ప్రమాణిక డీవియేషన్ 3.16శాతం ఉంది. వ్యవసాయ అనుబంధ, పరిశ్రమల రంగాలతో పోలిస్తే సేవల రంగం పనితీరు బాగుంది. ఇక్కడ 1991-92 నుంచి 2012-13 వరకు సగటు వృద్ధిరేటు 8.24శాతం ఉంది. ప్రమాణిక డీవియేషన్ కేవలం 1.93శాతం మాత్రమే ఉంది. దీన్నిబట్టి చూస్తే భారతదేశంలో సేవల రంగం గణనీయంగా మెరుగుపడుతోందని చెప్పుకోవచ్చు.

*తరువాయి 30వ పేజీలో...*

# సింగరేణి బొగ్గు గనుల అభివృద్ధి

థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి, స్టీల్, ఇనుము, సిమెంట్, స్పాంజ్ ఐరన్ మొదలైన అనేక రకాల పరిశ్రమలకు బొగ్గు అతి ముఖ్యమైన ఇంధన వనరు. వ్యవసాయానికి నీరు మాదిరిగా పారిశ్రామిక రంగంలో బొగ్గు అంతే కేంద్రస్థానాన్ని ఆక్రమించింది. భారతదేశంలో బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ప్రధాన కంపెనీలలోసింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఒకటి. సింగరేణి బొగ్గు గనులకు 125 సం॥రాల చరిత్ర ఉన్నది. ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధిని కల్పిస్తూ, దక్షిణ భారతావనిలో వెలుగులు నింపే థర్మల్ ప్రాజెక్టులకు మరియు నాలుగు వేల పరిశ్రమలకు బొగ్గును సరఫరా చేసే సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. అంటే అతిశయోక్తి కాదు. ప్రారంభ దశ నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రస్తుత అభివృద్ధి సాధనలో లాభాల దిశగా అడుగులు వేస్తూంది. ఆదిలాబాద్ నుండి ఖమ్మం జిల్లా వరకు కరీంనగర్, వరంగల్ అనే నాలుగు జిల్లాల గుండా విస్తరించి ఉన్న గోదావరి నది పరివాహక ప్రాంతంలో 350 కిలోమీటర్ల వరకు నిక్షిప్తమై ఉన్న అపార బొగ్గు ఖనిజాన్ని వెలికి తీస్తున్న సింగరేణి కాలరీస్ దేశంలో మొట్టమొదటి ప్రభుత్వ రంగ సంస్థ మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ. ఒక కుగ్రామంలో 125 సం॥రాల క్రితం 1889లో మొదలై డిసెంబర్ 23, 1920న ప్రభుత్వరంగ సంస్థగా నిలిచింది. డిసెంబర్ 23న పబ్లిక్ సెక్టార్ కంపెనీగా ఆవిర్భవించిన ఈ సంస్థ ఒక బలమైన వ్యవస్థగా వెళ్లూనుకున్నది. 1973–74లో కోల్ ఇండియాతో సహా దేశంలోని ఇతర బొగ్గు కంపెనీలను జాతీయం చేసిన తర్వాత పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, అస్సాం. రాష్ట్రాల్లో గల ఏడు బొగ్గు సంస్థలు కోలిండియా కిందకి వచ్చినప్పటికీ సింగరేణి కాలరీస్ కంపెనీ మాత్రం కోలిండియాలో విలీనం కాకుండా స్వతంత్రంగా కొనసాగుతున్నది.

**సింగరేణి సంస్థ ప్రారంభ క్రమం**

19వ శతాబ్దపు పూర్వార్ధంలో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి నది తీరంలోని భద్రాచలంలో ఉన్న సీతారామ చంద్రులను దర్శించుకోవటానికి వచ్చే మారుమూల గ్రామాల ప్రజలు (భక్తులు) మార్గమధ్యలో విడిది చేసి వంట చేసుకుంటుంటే వంటకోసం పొయ్యిగా ఏర్పాటు చేసిన నల్లటి రాళ్ళు కట్టెలతో సహా మండడం చూసి, ఆ వింతను బ్రిటీష్ అధికారులకు చెప్పారు. మండే స్వభావం ఉన్న ఆ రాళ్ళను స్థానిక బ్రిటీష్ అధికారులు ఉన్నతాధికారులకు పంపి పరీక్షించగా వారు వాటిని రాక్షసి బొగ్గుగా గుర్తించి ఆ ప్రాంతంలో బొగ్గు అన్వేషణ మొదలుపెట్టారు. అప్పటి జియాలజీకల్ సర్వే ఆఫ్ ఇండియా ముఖ్య అధికారి డా. విలియమ్‌కింగ్ పరిశోధన ఫలితంగా 1871లో ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామ పరిసరాలల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. భూమిలో నిక్షిప్తమై ఉన్నట్లు నిర్ధారించిన బొగ్గు నిక్షేపాలను వెలికి తీయడానికి 1886లో హైదరాబాద్ దక్కన్ కంపెనీ పేరుతో ఒక సంస్థను స్థాపించి మొదటిసారిగా ఖమ్మం జిల్లా ఇల్లెందు వద్ద గనులను ఏర్పాటు చేసి 1889 నుండి బ్రిటిష్ అధికారులు బొగ్గు ఉత్పత్తి చేయడం మొదలుపెట్టారు. బ్రిటీష్ అధికారులు బొగ్గు అన్వేషణను, తవ్వకాలను ప్రారంభించినప్పటికీ తర్వాతి కాలంలో కంపెనీ నిజాం ప్రభువుల ఆధీనంలోకి వారి నుండి హైదరాబాద్ రాష్ట్ర ఆధీనంలోకి వెళ్ళింది. 1920 డిసెంబర్ 23న హైదారబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కంపెనీ యాక్ట్ క్రింద సంస్థను రిజిష్టర్ చేసారు. అదే రోజు పబ్లిక్ రంగ సంస్థగా కంపెనీని గుర్తించి “ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్”గా పేరు నమోదు చేసారు. 1920లోనే ఈ కంపెనీ షేర్‌లను ఇంగ్లాండ్‌లోని లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసారు. ఆ తర్వాత 1945లో నిజాం ప్రభుత్వం ఈ కంపెనీ షేర్‌లను కొనుగోలు చేసింది. ఈ విధంగా దేశంలో మొట్టమొదటి ప్రభుత్వరంగ సంస్థ అయింది. నిజాం పాలన ముగిసి హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 1949లో రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోకి సింగరేణి కాలరీస్ కంపెనీ వచ్చింది. అప్పటి నుండి ఇప్పటి వరకు అదే పేరుతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గానే కొనసాగుతుంది. ఖమ్మం జిల్లాలోని సింగరేణి పేరిట గల కుగ్రామంలో తొలి బొగ్గు గనిని తవ్వడం వల్ల ఈ సంస్థకు “సింగరేణి” అని పేరు వచ్చింది. “ఒక గ్రామం పేరు శాశ్వతంగా ప్రభుత్వరంగం యొక్క పేరును సంస్థకు పెట్టడం రాష్ట్రంలోనే మొదటిసారి”. 1956లో భారత ప్రభుత్వం సింగరేణి కాలరీస్ కంపెనీలో 49శాతం వాటాలను కొనుగోలు చేసింది. అప్పటి నుండి 51:49 నిష్పత్తి భాగస్వామ్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంయుక్త సంస్థగా సింగరేణి కొనసాగుతుంది.

**దొరెడ్ల శ్రీదేవి,** పరిశోధక విద్యార్థి,
కాకతీయ విశ్వ విద్యాలయం, వరంగల్

ఇల్లెందు, సింగరేణి ప్రాంతాలలో త్రవ్వకాలు ప్రారంభించిన ఈ సంస్థ నిరంతరం బొగ్గు నిక్షేపాలను అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర తెలంగాణాలోనే అనేక ప్రాంతాలలో బొగ్గు గనులను ఏర్పాటు చేసింది. 1928లో ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి, ఖమ్మం జిల్లా కొత్తగూడెం ప్రాంతాలలో, 1937లో ఆదిలాబాద్ జిల్లా మందమర్రిలోను, 1961లో కరీంనగర్ జిల్ల రామగుండం (గోదావరిఖని), ఆదిలాబాద్ జిల్లా శ్రీరాంపూర్ సమీపంలో కొత్త గనులను, 1975లో ఖమ్మం జిల్లా మణుగూరులో, 1991లో వరంగల్ జిల్లా భూపాలపల్లిలో బొగ్గు గనులను ఏర్పాటు చేసి తన ఉత్పత్తిని, ఉత్పత్త సామర్థ్యాన్ని విస్తరించినది.

**సింగరేణి బొగ్గు నిల్వలు – ఉత్పత్తి :**

సింగరేణి ఓ నల్ల బంగారు గని, దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు నిల్వలతో పోల్చితే 7 శతం బొగ్గు నిల్వలు సింగరేణి పరిధిలో ఉన్నాయి. జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం 2012 నాటికి దేశం మొత్తం మీద 2,93,497 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. దానిలో ఆంధ్రప్రదేశ్‌లోని సింగరేణి బొగ్గుగనుల పరిధిలో 2,2154.86 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం వెలికి తీయడానికి సిద్ధంగా ఉన్న బొగ్గు 9566.61 మిలియన్ టన్నులు, బొగ్గు తీయుటకు అనుమతించబడినవి. 3034.34 మిలియన్ టన్నులు మరియు 9553.91 మిలియన్ టన్నలు బొగ్గు నిల్వలు భూమిలో నిక్షిప్తమై ఉన్నవని జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) సూచించింది. ఈ సింగరేణి బొగ్గు నిల్వలు దేశంలో గొండ్వానాకోల్డ్ ఫీల్డ్స్‌కి చెందిన 10,350 చ.క.మీ. మేర విస్తరించి ఉన్న గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నాయి. ఇంకా ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 10వేల మిలియన్ టన్నుల వరకు ఉన్నట్లు గుర్తించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడి, జంగారెడ్డి గూడెం తదితర ప్రాంతాల్లోనూ బొగ్గు నిక్షేపాలు పుష్కలంగా ఉన్నట్లు గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా వినియోగిస్తే 60 ఏళ్ళలో బొగ్గు నిల్వను బయటకు తీయవచ్చు.

సింగరేణి (బొగ్గుగనుల్లో), సంస్థలో సంవత్సరానికి 30.27 మిలియన్ టన్నల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. ఇది మనదేశ సంవత్సరిక బొగ్గు ఉత్పత్తిలో 9.7 శాతంగా ఉంది. 1889లో కేవలం 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసిన సింగరేణి బొగ్గు ఉత్పత్తి 2012–2013 నాటికి 53 మిలియన్ టన్నులు దాటింది. ఇప్పటి దాకా వెలికి తీసిన బొగ్గు 1200 మిలియన్ టన్నులు 2012–13 ఆర్థిక సంవత్సరంలో 53,100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా 53.190 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించి లక్ష్యాన్ని అధిగమించింది. 2013–14 ఆర్థిక సంవత్సరంలో 54.300 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉత్పత్తిని కొనసాగిస్తూంది.

**సింగరేణి బొగ్గు గనుల రకాలు** : బొగ్గు గనుల నుండి రెండు రకాల త్రవ్వకాల ద్వారా బొగ్గును వెలికి తీస్తున్నారు. అవి (1) భూగర్భ బొగ్గు గనులు (2) ఉపరితల బొగ్గు గనులు.

**భూగర్భ బొగ్గు గనులు :** భూమి ఉపరితలం నుండి భూగర్భం లోపలికి వెళ్ళటానికి బావులు త్రవ్వి వాటి ద్వారా సొరంగ మార్గాలను ఏర్పాటు చేసి బొగ్గును త్రవ్వి తీస్తారు. సొరంగాలపై పొరగా ఉన్న భూమిపై నివాసం ఏర్పాటుకు, వ్యవసాయ చేసుకోవటానికి వీలు ఉంటుంది.

**ఉపరితల బొగ్గు గనులు:** భూమి ఉపరితలంపైననే గనులను ఏర్పాటు చేస్తారు. వీటివల్ల ఆవాసానికి, వ్యవసాయానికి వీలు ఉండదు.

నాలుగు జిల్లాలలో విస్తరించి ఉన్న సింగరేణి సంస్థలో 34 భూగర్భగనులు, 15 ఉపరితలగనులు, మొత్తం 49 బొగ్గు గనులు ఉన్నాయి. సింగరేణి వార్షిక ఉత్పత్తిలో 65 శాతం నుండి 70 శాతం బొగ్గు ఉపరితల గనుల నుండి ఉత్పత్తి అవుతుంది. ఈ రెండు రకాల గనుల నుండి 15 రకాల (జీ1, జీ2, జీ3, జీ4, జీ5, జీ6, జీ7, జీ8, జీ9, జీ10, జీ11, జీ12, జీ13, జీ14, జీ15) బొగ్గు ఉత్పత్తి అవుతుంది. 49 బొగ్గు గనులల్లో జీ7 గ్రేడ్ బొగ్గు ఎక్కువగా లభిస్తుంది. బొగ్గులోని కెలోరిఫిక్ విలువ ఆధారంగా బొగ్గు ధర నిర్ణయిస్తారు. గని నుంచి టన్ను బొగ్గు ఉత్పత్తి చేయాలంటే రూ. 1896 ఖర్చు అవుతుంది.

**సింగరేణి, బొగ్గు కార్మికులు :** బొగ్గుగని కార్మికుల చెమట చుక్కలు దేశంలోని ఎన్నో పరిశ్రమలకు ఇంధనం. వారు చెమటోడ్చి ఉత్పత్తి చేసిన బొగ్గుతో ఎన్నొ ప్రాంతాలలో విద్యుత్ వెలుగులు అందుతున్నాయి. జాతీయ బొగ్గు అవసరాల కోసం శ్రమిస్తున్న సింగరేణి కార్మికులు భూమి మీద సహజ వాతావరణానికి భిన్న వాతావరణంలో పని చేస్తారు.

కొన్ని దశాబ్దాలుగా వేలాది కుటుంబాలకు సింగరేణి ఉపాధి కల్పిస్తుంది. పరోక్షంగా మరికొన్ని కుటుంబాలు లబ్దిపొందుతున్నాయి. అయితే ఆధునిక యంత్రాలు అందుబాటులోకి రావడంతో ఉద్యోగుల సంఖ్య ప్రతి ఏటా తగ్గిపోతోంది. 1989లో సింగరేణి సంస్థలో 1,16,000 ఉన్న కార్మికుల సంఖ్య 2013 నాటికి 63 వేలకు కుదించబడింది. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు 17సార్లు గోల్డెన్ హ్యాండ్‌షేక్ (స్వచ్ఛంద పదవీ విరమణ పథకం) అమలు చేసారు. దీని ఫలితంగా కూడ కార్మికుల సంఖ్య క్రమేణా తగ్గిపోతోంది. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 63,000 మంది కార్మికులు, 2,300 మంది అధికారులు ఉన్నారు. జేబీసీసీఐ (వేజ్‌బోర్డు) ప్రకారం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో వేతనాలనే బొగ్గుగని కార్మికులకు కూడా నిర్ణయిస్తారు. బొగ్గుగని కార్మికుని కనీస వేతనం రూ. 32 వేల నుండి గరిష్ఠంగా రూ. 80 వేల వరకు ఉంటుంది. సింగరేణి సంస్థ తమ కార్మికులకు లాభాలలో వాటాగా బోనస్‌ను కూడా ఇస్తుంది. ఈ లాభాల వాటా బోనస్ 10 శాతం నుండి ప్రారంభమై 2012–13 వచ్చేసరికి 18 శాతానికి పెరిగింది. దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో ఈ వాటా బోనస్ విధానం లేదు.

**వివిధ పరిశ్రమలకు బొగ్గు సరఫరా** : సింగరేణి సంస్థ నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గులో అధిక శాతం విద్యుత్ సంస్థలకే సరఫరా అవుతుంది. రాష్ట్రంలోనే కెటీపిఎస్‌కు 9.63 మిలియన్ టన్నులు, రామగుండం (బి) పవర్ హౌస్ 0.3 మిలియన్ టన్నులు, ముద్దనూర్‌కు 2.91 మిలియన్లు, కేటీపీపీకి 2.14 మిలియన్ టన్నులు,పీటీపిఎస్‌కు 5.42

మిలియన్ టన్నులు, ఎన్టీపీసి రామగుండంకు 12.84 మిలియన్ టన్నులు, ఎన్టీపీసి సంహాద్రికి 0.44 మిలియన్ టన్నులు, పర్లీకి 1.78 మిలియన్ టన్నులు రాయచూర్‌కు 2.51 మిలియన్ టన్నులు, కాప్టివ్ పవర్ హెవీవాటర్‌కు 3.15 మిలియన్ టన్నులు, ప్రాజెక్టు (మణుగూరు) 0.45 మిలియన్ టన్నులు, సిమెంట్ పరిశ్రమలకు 5.48 మిలియన్ టన్నులు, స్పాంజ్ ఐరన్‌కు 0.54 మిలియన్ టన్నులు ఇతర పరిశ్రమలకు 2.01 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తూంది. సింగరేణి సంస్థ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక, రాష్ట్రాలల్లోని మొత్తం 4 వేల పై చిలుకు చిన్నా పెద్ద పరిశ్రమలకు ప్రతి సంవత్సరం బొగ్గు సరఫరా చేస్తున్నది. విద్యుత్ ఉత్పత్తికి, బొగ్గు ఉత్పత్తి 38 మిలియన్ టన్నుల వరకు సరఫరా అవుతుంది.

**విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి సింగరేణి సంస్థ** : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాకుండా ఆ బొగ్గుతో వెలుగులను వెదజల్లె విద్యుత్ ఉత్పత్తి రంగంలో కూడా అడుగులు వేయడానికి ప్రణాళికను సిద్ధం చేసుకుంది. బిజినెస్ డెవలప్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి ఆదిలాబాద్ జిల్లాలోని జైపూర్ వద్ద ఆరువేల కోట్ల అంచనా వ్యయంతో 1200 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును నిర్మించి తద్వారా 2015 నాటికి విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి అడుగుపెట్టనున్నది.

**ముగింపు** : భారతదేశంలో వ్యవసాయం మాదిరిగా ఆంధ్రప్రదేశ్ సామాజిక జీవితంలో కేంద్రస్థానాన్ని సంపాదించుకున్న పరిశ్రమ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. దేశంలో ఏర్పడిన మొట్టమొదటి పబ్లిక్ రంగ సంస్థగాను మొత్తం దక్షిణ భారతదేశంలోనే బొగ్గు ఉత్పత్తి చేసే ఏకైక కంపెనీగాను ఉత్తర తెలంగాణా జీవనాడిగా అంచెలంచెలుగా అభివృద్ధిని సాధించినది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగిస్తే రాబోయే 60 ఏళ్ళలో మరిన్ని బొగ్గు నిల్వలను బయటకు తీయగలుగుతుంది. డిటైల్డ్ ఎక్స్‌ప్లోరేషన్ తర్వాత పశ్చిమ గోదావరి జిల్లాలో గుర్తించిన బొగ్గు గనుల త్వవకాలను మరో ఐదేళ్లలో ప్రారంభించే అవకాశం ఉంది. లాంగ్‌వాల్, బ్లాస్టింగ్ గ్యాలరీ, హైవాల్ మైనింగ్ లాంటి ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తూ ముందుకు సాగుతుంది. 1989-97 మధ్య రెండుసార్లు సంస్థ పారిశ్రామిక పునః నిర్మాణ మండలి (బీఐఎఫ్ఆర్) పరిధిలోకి వెళ్లి కూడా యూనియన్లు, కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా ఆర్థికంగా మరల పుంజుకొని లాభాల బాటలో పయనిస్తూన్న ఈ కంపెనీ భవిష్యత్తు ప్రభుత్వం మరియు కార్మికుల చేతుల్లో వుంది. ఏ సంస్థ అయినా, పురోగమించాలంటే ఆ సంస్థలో పనిచేసే కార్మికులు, అధికారులు, యాజమానులే మూలం. చాలా రకాల ప్రభుత్వరంగ సంస్థలు అప్పుల పాలై మూలపడినాయి. అంతక్రితం బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి రూ॥ 1200 కోట్ల నష్టాలతో నడిచేది. కాని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత నష్టాల నుండి గట్టెక్కి లాభాలనార్జిస్తూ ఉన్నది. కార్మికులకు విరివిగా బోనస్‌లు కూడా లభించి సంస్థ ఆశాజనకంగా మారటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీని పురోభివృద్ధికి మరింత కృషి చేయవలసి అవసరమ్ముది. ■

*27వ పేజీ తరువాయి...*

## మళ్లీ హిందూ వృద్ధిరేటు దిశగా భారత్?

ఆర్థిక సంస్కరణలు, వాణిజ్య సరళీకరణ తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ గతిని నిర్దేశించడంలో వెలుపలి రంగం పాత్ర కీలకంగా మారింది. వాణిజ్య సమతౌల్యంలో ఎగుమతులు ఎప్పుడూ దిగుమతుల కంటే ఎక్కువే ఉండటం సంస్కరణల తర్వాత కూడా కొనసాగింది. జీడీపీ వృద్ధిరేటుకు, వాణిజ్యలోటుకు మధ్య సమన్వయ కోఎఫీషియెంట్ 0.58 ఉంది. వాణిజ్యలోటుతో పాటు జీడీపీ కూడా పెరగడం కొంతవరకు సానుకూల పరిణామంగా మారింది. ఈ కాలం ప్రారంభంలో ఈ నిష్పత్తి తక్కువగానే ఉన్నా, 1991 సంస్కరణల తర్వాత ఈ నిష్పత్తి వేగంగా పెరిగింది (సిన్హా మరియు భారతి 2012). జీడీపీ వృద్ధిరేటు పెరిగినా, ఎగుమతులు మాత్రం పెరగకపోవడంతో దిగుమతులు ఎక్కువయ్యాయి. అంటే దిగుమతులతో పోలిస్తే ఎగుమతులు అంత వేగంగా స్పందించడంలేదని అర్థమవుతుంది.

1991-92 నుంచి 2012-13 మధ్య కాలంలో సగటు జీడీపీ వృద్ధిరేటు 6.6శాతం వరకు ఉండటంతో హిందూ వృద్ధిరేటు అయిన 3.5శాతం కంటే ఎక్కువగానే ఉంది. పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధిరేటు 6.5శాతం, 8.2శాతం చొప్పున ఉంది. ఇది కూడా హిందూ వృద్ధిరేటు కంటే చాలా ఎక్కువ. కానీ, వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధిరేటు మాత్రం ఇదే సమయంలో కేవలం 3.01శాతం మాత్రమే.. అంటే హిందూ వృద్ధిరేటు కంటే కూడా తక్కువగా నమోదుకావడం ప్రమాదకర సంకేతం. వ్యవసాయ, అనుబంధ రంగాలు హిందూ వృద్ధిరేటుకు దగ్గరగా ఉన్నాయంటే అవి దైవాధీనం అన్నమాట. సంస్కరణల అనంతర కాలంలో కూడా రంగాల వారీ వృద్ధిరేటు చూసినప్పుడు ఇది పెద్ద ప్రశ్నార్థకంగా మిగిలింది. ఈ రంగం మీద ఆధారపడి జీవించేవాళ్లు కూడా తక్కువే. చాలా సంవత్సరాలుగా వ్యవసాయరంగ వృద్ధిరేటు నకారాత్మకంగానే ఉంది. అప్పటికి ఎక్కువ మంది ఈ రంగం మీద ఆధారపడి జీవించేవాళ్లు. ఆర్థికవ్యవస్థ వృద్ధిలో కొంత ఒడిదుడుకులు ఉండొచ్చు గానీ, సంస్కరణల తర్వాత లెక్కలు చూస్తే మాత్రం భారతదేశం ఎప్పటికీ హిందూ వృద్ధిరేటు స్థాయికి వెళ్లదని, దానికంటే చాలా ఎక్కువస్థాయిలో ఉంటుందని తెలుస్తోంది. హిందూ వృద్ధిరేటు స్థాయికి మళ్లీ వెళ్తామేమో అన్న భయాలు ఎవరికైనా ఉంటే అవి కేవలం ఊహాజనితం మాత్రమే!

***అనువాదం : పి.ఆర్.ఆర్. కామేశ్వర రావు***

ఏప్రిల్ 11 మహాత్మపూలే, ఏప్రిల్ 14 డా. అంబేద్కర్‌ల జయంతి సందర్భంగా...

# మహాత్మపూలే, అంబేద్కర్‌ల ఆర్థికతత్వం : అవలోకన

భారతదేశం ఆర్థికంగా, రాజకీయంగా, అంతర్జాతీయంగా చోటు చేసుకున్న నేటి విశ్వీకరణ పరిస్థితుల్లో ఒకటిన్నర శతాబ్దం కిందటే హక్కుల పునాదులు, సంక్షేమ ఆలోచనలు, విద్యా విధానాల గురించి ఉద్యమించిన మహాత్మ పూలే, డాక్టర్ అంబేద్కర్‌ల ఆర్థికతత్వాన్ని అవలోకనం చేసుకోవడం అవసరమయింది. భారతదేశంలో మొదటిసారి ఈ దేశ అణగారిన ప్రజల తరుపున ఒక మేధావిగా అభివృద్ధి చెంది మహాత్ముడిగా నిలిచిన జోతిరావ్ పూలే ఈ దేశ చరిత్రను, సామాజిక పరిస్థితుల్ని అవగాహన చేసుకోవడంలోను విశ్లేషణా పద్ధతుల్ని వాడటంలోను, కారల్‌మార్క్స్ సమకాలీనుడిగా తన శైలిని కనబరిచారు. ఈ సిద్ధాంతాన్ని వివరించి ముందుకు తీసుకుపోయినవాడు డాక్టర్ అంబేద్కర్ అని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. కారల్‌మార్క్స్ మాదిరిగా జోతిరావ్ పూలే, అంబేద్కర్‌లు తమ భావాలకు క్రమబద్ధమయిన సిద్ధాంత రూపం ఇవ్వలేదు. మహాత్మ జోతిరావు పూలే భారత సామాజిక వ్యవస్థలోని అసమానతల్ని, బానిసత్వాన్ని అమెరికా నీగ్రో జాతి సమస్యతో 1873లోనే పోల్చిన వ్యక్తి. ఈయన "సతారా" సమీపంలో గల "కటగన్" గ్రామాని చెందిన కుంటుంబంలోనివారు. పూలే ముత్తాత "చాగులా" భూమిశిస్తు, పంటల తనిఖీ ఉద్యోగి. పీష్వాల పాలనలో సామాజిక, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబం. పూల వ్యాపారం చేస్తూ పూనాలో స్థిర నివాసాన్ని ఏర్పరుచుకున్న కుటుంబం. 11, ఏప్రిల్ 1827లో గోవిందరావు, చిమ్నాబాయ్‌లకు పూలే జన్మించారు. 1891 ఇదే ఏప్రిల్ నెల 14 తేదీన మధ్యప్రదేశ్ "మౌ" కంటోన్మెంటు ప్రాంతంలో రాంజీసక్పాల్, భీమ్‌భాయ్‌లకు బాబాసాహెబ్ భీమ్‌రామ్ రాంజీ అంబేద్కర్ జన్మించారు. డాక్టర్ అంబేద్కర్ 1915లో "ఏనిషియంట్స్ ఇండియన్ కామర్స్" సిద్ధాంత వ్యాసాన్ని కొలంబియా విశ్వవిద్యాలయానికి సమర్పించారు.


జి.కె.డి. ప్రసాద్

పోస్ట్ డాక్టరల్ ఫెలో జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్ విభాగం, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం


1923లో "ది ప్రాబ్లెమ్ ఆఫ్ రూపీ" సిద్ధాంత వ్యాసాన్ని "లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్"కి సమర్పించి డాక్టరేట్ డిగ్రీని సాధించారు. 1916లో "నేషనల్ డివిడెంట్ ఆఫ్ ఇండియా – చారిత్రాత్మక విశ్లేషణ" అనే సిద్ధాంత వ్యాసాన్ని కొలంబియా యూనివర్సిటీకి సమర్పించి మరో డాక్టరేట్ డిగ్రీ పొందారు. ఆయన అమెరికాలో రాజకీయార్థికశాస్త్రం, వాణిజ్యం, ద్రవ్యం వంటి విభిన్న అంశాల్లో మూడు డాక్టరేట్ డిగ్రీలు పొందారు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి, కార్మిక సంక్షేమ రక్షణలు, లౌకికవిద్య, గ్రామీణాభివృద్ధికి తగిన ప్రణాళికలు, కనీసవసరాలు, గ్రంథాలయాల ఏర్పాటును పేర్కొనడం ప్రపంచ మేధావుల మన్ననలను పొందడానికి కారణమయింది. ఈ సందర్భంలో "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రిక "అంబేద్కర్ సామ్యవాద, సంక్షేమ ఆలోచనావిధానాన్ని" అభినందించింది.

సామాజికం గాను, ఆర్థికంగాను శూద్రులు ఎదుర్కొంటున్న కష్టాలను పూలే సవివరంగా బహిర్గతం చేశారు. పూలే పాశ్చాత్య సిద్ధాంతాలను చదవకపోయినప్పటికీ భవిష్యత్ సమాజం కోసం, సంపూర్ణ సమానత్వం కోసం రాక్షసరాజు బలి స్థాపించిన ధర్మ రాజ్యాన్ని ప్రాతిపదిక చేసుకున్నాడు. ఒక దేశ పౌరాణికగాథలో పేర్కొన్న బలివామనుల ఘర్షణని శూద్రుల, బ్రాహ్మణుల మధ్య కుల పోరాటంగా విడమర్చి చెప్పిన పూలే ఆధునిక భారతదేశ చరిత్రలోనే మొదటివాడు. ప్రజల్లో వ్యాప్తిలో వున్న గాథలు, పశ్చిమ దేశాలు జరిపిన పరిశోధనల ఆధారంగా పూలే చాతుర్వర్ణ వ్యవస్థ పుట్టుక మీద తన సిద్ధాంతాన్ని రూపొందించారు. డాక్టర్ అంబేద్కర్ పూలే వారసత్వాన్ని కొనసాగిస్తూ అభివృద్ధి చేశారు. మహాత్మ జ్యోతిరావ్ పూలే చిన్ననాటి నుంచి సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాల పట్ల అవగాహన పెంపొందిం చుకున్న మనిషి. ఈ ఆలోచనా విధానామే పూలే పునర్నిర్మాణవేత్తగా అవతరించడానికి కారణమయింది. ఎన్.ఆర్. ఫడ్కె రచన "ఎ లైఫ్ ఆఫ్ జస్టిస్ ఎమ్.జి. రనడే" గ్రంథంలో 1885లో వ్యవసాయ రంగం దీన స్థితిలో వున్నప్పటికీ రనడే వంశపారంపర్య భూస్వామ్య వర్గం

ఎంతో సామాజిక ప్రయోజనకర పాత్ర వహిస్తుందని మాట్లాడిన మాటల్ని పూలే తీవ్రంగా ఖండించారు. పందొమ్మిదవ శతాబ్దిలో మహారాష్ట్ర ప్రాంతంలోని వ్యవసాయ పరిస్థితులు దీనంగా వున్నాయి. ఈ స్థితిగతులను తెలియజేయడానికి ఆధారంగా వున్న రచనల్లో "చేతావని" ప్రధానమయినది. బ్రిటీష్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించింది. నీటి పారుదల విషయంలో ఉద్యోగుల నిర్లక్ష్యం రైతుల బతుకుల్ని చితికిపోయేటట్టు చేశాయని పూలే వాదన వివరిస్తుంది. ఈ అంశాలని పూలే తన రచన "షేత్ కార్యాంచ అసూడ్"లో వ్యక్తం చేశారు. "చేతావని" తెలుగు భాషలో "హెచ్చరిక" అనే అర్థం వచ్చే ఈ దీర్ఘవ్యాసంలో పీష్వాల కాలంలో మహారాష్ట్ర శూద్ర, అతిశూద్ర వ్యవసాయదారులు, శ్రామికుల దుర్భరస్థితిని పూలే వివరించారు. మితిమీరిన బ్రాహ్మణ పాలన వ్యవసాయ అభివృద్ధికి ఎటువంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు సరికదా పన్నుల దోపిడీకి పాల్పడిరదని పూలే పేర్కొన్నారు. మహాత్మ జోతిరావ్ పూలే రచనల్లో ప్రధానమయినది "గులాంగిరి" నాటకం. 19వ శతాబ్దిలో మహారాష్ట్రలోని శూద్రకులాల స్థితిగతులను వివరించే రచన ఇది. ప్రతి కులానికీ జనాభా ప్రతిపదికన ఉద్యోగాలు ఇవ్వాలని అప్పటి బ్రిటీష్ ప్రభుత్వానికి పూలే సూచించారు. సాంఘిక అసమానతలకు, అవకాశ లోపాలకు రిజర్వేషన్లు అవసరమని ఆనాడే గ్రహించిన మేధావిగా ఆయన్ని పేర్కొనవచ్చు. 1982 అక్టోబర్19న జోతిరావ్ పూలే హంటర్ కమిషన్‌కు ఒక వినతి పత్రాన్ని అందించారు. ఇది విద్యా కమిషన్ అయినప్పటికీ విద్య, ఆర్థిక వ్యవహారాలు పరస్పరం ఒకదానితో మరొకటి ముడిపడిన అంశాలు కాబట్టి పూలే వాటిని ప్రస్తావించారు. నేటి ప్రభుత్వం ఉన్నత వర్గాలను మాత్రమే విద్యావంతులుగా తీర్చిదిద్దే చర్యలు చేపడుతుందని విమర్శించారు. రైతుల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమయితే నిమ్నకులాల్ని కూడా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరే ఏర్పాట్లు చేయాలి. ప్రజలందరికి విద్యనందించి వారు ఉద్యోగులుగా మారి ఆర్థికంగా సుస్థిరత సాధించే దిశగా ప్రోత్సహించాలి. పేదరికంలో మగ్గిపోతున్న పల్లెల్లో వ్యవసాయదారుల పిల్లలకు విద్యనందించాలి. అంతేగాక పశువులు కాయడానికో, వ్యవసాయపనులకో పరిమితమవుతున్న ఈ బాలలకు ఉపకారవేతనాలు మంజూరు చేసి చదువుకు ప్రోత్సహించాలి. చదువులో చురుకుదనం కనబరిచినవారికి పోత్సాహకాలు అందజేయాలని పూలే పేర్కొన్నారు. వ్యవసాయం చేసుకొనే కులాల నుంచి వచ్చిన యువతకు శిక్షణ ఇచ్చి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దాలి. రైతు కులాల నుంచి, శ్రామిక కులాల నుంచి ఉపాధ్యాయులను తీర్చిదిద్దడం ఈ దేశ భవిష్యత్‌కు చాలా అవసరమన్నారు. పూలే చేతి వృత్తులను ప్రోత్సహించారు. ప్రభుత్వ ఉద్యోగాలు గురించి మాత్రమే వేచి చూడకుండా మనిషి జీవించడానికి ఈ వృత్తులు ఉపకరిస్తాయన్నారు. స్వయం ఉపాధి భావన ఆనాడే పూలే ఆలోచించారు. ఉత్పత్తి కులాలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నాయని, ప్రాణాలు తోడే వడ్డీ వ్యాపారులు పచ్చగా బతుకుతున్నారన్నారు. శూద్రులు చెల్లించే పన్నులతో సంపన్న ఉన్నత కులాల పిల్లల చదువుకుంటూ నిమ్నకులాల పిల్లలకు వట్టి చేతులు చూపుతున్నారని ఆయన ఆవేద వ్యక్తం చేశారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినేట్‌లో న్యాయశాఖ మంత్రిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు అనే గొప్ప సంఘసంస్కరణ. పురుషులకి, స్త్రీలకి మధ్య గల అసమానతల్ని రూపు మాపకుండా ఆర్థిక సమస్యల్ని పరిష్కరించడానికి చట్టాల్ని తయారు చేయడం రాజ్యాంగాన్ని కించపర్చడం అని అంబేద్కర్ పేర్కొన్నారు. రాజ్యాంగ మీద జరిగిన చర్చల్లో కూడా ఆయన ఇలానే స్పందించారు. "అణగారిన వర్గాలు" "ఇతర వెనుకబడిన కులాలు" వంటి పదాలు ఈ కోవకు చెందినవే. స్వాతంత్ర్యానికి పూర్వం ఇంత దూరదృష్టితో డాక్టర్ అంబేద్కర్ ఉపయోగించిన పదజాలం తదనంతర కాలంలో "ఓబీసీ"లకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్యమాల్లో ఆర్థిక పరిస్థితిని పరిగణించాలన్న అంశం కూడా మిళితమై వుండటాన్ని గమనించవచ్చు. డాక్టర్ అంబేద్కర్ ఆర్థిక విధానాలను ఆచరణాత్మక పంథాలో పరిశీ లించారు. డాక్టర్ అంబేద్కర్ ఏర్పాటు చేసిన "షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్" పార్టీ ప్రణాళికలో బీమాను జాతీయం చేయాలని' మద్యం నిషేధం ఆచరణ సాధ్యం కానిది, అందుకే దీని మీద పన్నులు విధించి ఆర్థిక వనరులు సమకూర్చుకోవచ్చని' అంతేగాక పార్టీ సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం ఏ విధానాన్నైనా అనుసరిస్తుందని' జీవితం మీద పార్టీ ఆలోచనా విధానం పూర్తిగా జాతీయతతోనూ, ఆధునికతతోను కూడి వుంటుందని పేర్కొ న్నారు. వ్యవసాయ యాంత్రీకరణ, సహకార వ్యవసాయానికి డాక్టర్ అంబేద్కర్ మద్దతు పలికారు. బంజరు భూముల్ని నిమ్నకులాలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక కారణాలతో హిందూమతాన్ని నిరాకరించడంతో పాటు ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించవలసి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మౌలికమయిన విధానాల్ని అనుసరిస్తున్నట్టు ప్రకటించారు. ఈ పంథా 1936లో ఇండిపెండెంట్ లేబర్‌పార్టీని స్థాపించే వరకు కొనసాగింది. ఇది కేవలం నిమ్నకులాల రాజకీయ ప్రాతినిధ్యం కోసమే కాకుండా, కార్మికవర్గ ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఏర్పాటయింది. ఈ రాజకీయపార్టీ మేనిఫెస్టో బ్రిటీష్, అమెరికా రాజకీయ, ఆర్థికవేత్తల మన్నల్ని పొందింది. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ప్రణాళికలో ప్రధానంగా సాంఘిక, ఆర్థిక, ప్రజాస్వామ్య అంశాల్ని మిళితం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా సమకాలీనంగా జరుగుతున్న సామ్యవాద పోరాటాల్లాగే పురోగమన దృక్పథంతో ముందుకు దూసుకొచ్చింది. పరిశ్రమలు ప్రజల ప్రయోజనాలను కాపాడేవిగా వుండాలని, ప్రభుత్వ హయాంలోనే

యజమాన్యం వుండాలని ఆకాంక్షించింది. ఈవిధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేసింది. ఆగస్టు 8, 1936 "జనత"లో డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్న విధంగా ఇండిపెండెంట్ లేబర్‌పార్టీ పార్టీ విధానాలు ఏ వర్గం ప్రజలకైనా వ్యతిరేకంగా వుంటే ఆర్థిక వ్యవస్థను మార్చే విధంగా చర్యలు తీసుకుంటామనే విషయాన్ని స్పష్టం చేసింది. కర్మాగార కార్మికుల రక్షణ, సంక్షేమాలకు సంబంధించిన పటిష్టమయిన చట్టాన్ని తీసుకొస్తామని వాగ్దానం చేసింది. డాక్టర్ అంబేద్కర్ నిర్వహించిన "జనత" పత్రిక పెట్టుబడిదారుల, భూస్వాముల చర్యల్ని ఎండగట్టేది. కార్మిక వర్గం నిరసనలు, రైతుల తిరుగుబాట్లకు సంబంధించిన వార్తలను ప్రచురించేవారు. కుల, వర్గ దృక్పథాలను సమాంతరంగా విశ్లేషించిన పత్రికగా దీనిని పేర్కొనవచ్చు. భారత కార్మిక వర్గంలో వామపక్షవాదులు పలుకుబడి పెంచుకున్న నేపథ్యంలో దళిత రాజకీయ కార్యకర్తల్లో అవగాహన కల్పించడానికి "జనత" పత్రికలో మార్క్సిజంపై చర్చలు, వాదోపవాదాలు, వ్యాఖ్యానాలను ప్రచురించేవారు. ఆర్థిక ఆలోచనలకు సంబంధించి దళిత కార్యకర్తల నుంచే డాక్టర్ అంబేద్కర్ తీవ్రవాద ధోరణిలో కొనసాగాలనే ఒత్తిడి వుండేది. ఎందుకంటే అక్కడి దళితులంతా కౌలుదార్లు, రైతులు, కూలీలు కావడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొంకణ ప్రాంతంలో ఖోటీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటం వల్ల అంబేద్కర్ నెలకొల్పిన కొత్తపార్టీ వర్గ లక్షణం బయటపడిరది. వలసపాలనలో వున్న భారతదేశంలో రైతు ఉద్యమం ఉద్భవించింది. రైతు సంస్కృతి కలిగిన మహారాష్ట్ర లోతట్టు ప్రాంతంలో రైత్వారీ వ్యవస్థ వుండేది. 1930 నాటికి కౌలుదార్లు భారీగా సంఘటితమయ్యారు. కొంకణ ప్రాంతంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్ని ప్రారంభించారు. ఖోటీవ్యవస్థ రద్దు కోసం 1937లో డాక్టర్ అంబేద్కర్ ఒక బిల్లు ప్రతిపాదించారు. ఆ సమయంలోనే బొంబాయికి మొదటి రైతు యాత్ర జరిగింది. కొంకణప్రాంత వాసి ఇండిపెండెంట్ లేబర్‌పార్టీ సభ్యుడు శ్యాంరావ్ పరులేకర్, చిత్రే, గుజరాతీ రైతునాయకుడు ఇందులాల్ యాజ్ఞిక్, కమ్యునిస్టు నాయకుడు ఎస్.ఎ.డాంగేతో కలిసి ఈ యాత్రకు నాయకత్వం వహించారు. అనంతరం బి.టి.రణదివే, జి.ఎస్. సర్దేశాయి వంటి కమ్యునిస్టు నాయకులు అంబేద్కర్‌తో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు. 1938 జనవరి 12న ఇరవై వేలమంది రైతులతో బొంబాయి కౌన్సిల్‌యాత్ర నిర్వహించారు. దీనిని భారత్‌కిసాన్ కాంగ్రెస్ ర్యాలీతో పోల్చారు. ఈయాత్రలో "ఖోట్ వ్యవస్థను రద్దుచేయండి" "సాహూకార్ల ఆధిపత్యాన్ని అణచివేయండి", "డాక్టర్ అంబేద్కర్ వర్ధిల్లాలి" మొదలయిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన ఉపన్యాసం కమ్యునిస్టుల్ని ఆకర్షించింది. కాంగ్రెస్ ధనికులకు అండగా నిలుస్తుందనే విషయం ప్రజలందరికీ తెలియాలని, కాంగ్రెస్ నిర్ణయానికి వ్యతిరేకంగా సంఘటితం కావాలనే నినాదంతో మార్క్సిజాన్ని సమర్థిస్తూ ప్రకటన చేశారు.

"నిజంగా ప్రపంచంలో రెండే కులాలు వున్నాయి. మొదటి రకం ధనికులు కాగా, రెండో రకం పేదలు. వీరు కాకుండా మధ్యతరగతి ఒకటి వుంది. అది అన్ని ఉద్యమాలను నాశనం చేస్తుంది." అని డాక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు. అంతేగాక ఇక్కడ వున్న కమ్యూనిస్టు నాయకులందరి కంటే మార్క్సిజానికి సంబంధించిన సాహిత్యాన్ని ఎక్కువగా, విపులంగా చదివానన్నారు. ఈ సిద్ధాంతం ఆచరణలో నిలవాలి. ఆ కోణంలో భారతీయ కమ్యూనిస్టులు పనిచేస్తే రష్యాలో విజయవంతమ యినంత సమయం, శ్రమ ఇక్కడ పట్టదని ఉద్ఘాటించారు. తాడిత వర్గాల పోరాటాలకు సంబంధించినంత వరకు కమ్యూనిస్టు సిద్ధాంతం నిమ్నకులాలకు సన్నిహితమయినదని అభిప్రాయపడుతున్నట్టు అంబేద్కర్ 15 జనవరి, 1938న "జనత" పత్రికలో ప్రకటించారు. సామాజిక సమానత్వంలో కులాన్ని మార్క్స్ ఎప్పుడు నిర్ణయాత్మక శక్తిగా పేర్కొనలేదని, భారతదేశంలో కులం ప్రజానీకాన్ని చీలుస్తున్నట్టుగానే యూరప్‌లో జాతీయత కార్మికులను విడదీస్తుందని ఆయన భావించారు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఒక్కటే కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించేదిగా డాక్టర్ అంబేద్కర్ పిలుపు నిచ్చారు. కార్మికవర్గ బలాన్ని సమీకరించదలచుకుంటే మతపరమయిన బానిసత్వాన్ని, మానసికపట్టును ముందు నాశనం చేయాలి అప్పుడే శ్రామికవర్గ సమైక్య పోరాటాల్లో కులనిర్మూలన కూడా సాధ్యమవుతుందని అంబేద్కర్ వివరించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 ఖాట్మాండ్‌లో జరిగిన ప్రపంచ బౌద్ధ మహాసభలో "మార్క్సిజం – బౌద్ధం" అంశం మీద ప్రసంగించారు. వర్గ సంఘర్షణ, దోపిడీ, జాతీయకరణ, లేదా ప్రైవేటు ఆస్థి రద్దు మొదలయిన అంశాలు మీద మార్క్సిజం విశ్లేషణలు అనుభవపూరకంగా నిరీర్యమయిపోతాయని' వీటికంటే భిక్కు సంఘంలోని స్వచ్ఛంద కమ్యూనిజం మెరుగైనదిగా ఆయన పేర్కొన్నారు. పాళీ భాషా రచనల్లో వ్యాపారస్తులు సంపద సమకూర్చుకోవడానికి తగిన గౌరవం లభించింది. సంపాదన, దాని అనుభవం నిజాయితీగా వుండాలనే విషయం అంబేద్కర్ మీద ప్రభావం చూపాయని చెప్పడానికి ఎలియనార్ జెలియో రచనలు ఆధారంగా వున్నాయి. ప్రాపంచికంగా అనేక సిద్ధాంతాల్ని అధ్యయనం చేసిన డాక్టర్ అంబేద్కర్, స్వయంగా సమాజ పోకడలను అవగతం చేసుకొని వాటి వెనుక గల శక్తుల్ని అంచనా వేసిన జోతిరావు పూలే లను ఈ దేశ అణగారిన వర్గాల, కులాల ప్రజల కోసం సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా తాత్వికతను సాధించిన మహనీయులుగా స్మరించడం ఎంతైనా అవసరం. ■

Civils - 2014
APPSC
VRO/VRA
SSC, RRB
IBPS (PO)
CWC Exams,



# విజ్ఞాన విపంచి

ప్రాతూరి పోతయ్యశర్మ

1. నేషనల్ టూరిజం అవార్డ్ (2012-13) ఏ రాష్ట్రానికి ఇచ్చారు?
(ఎ) తమిళనాడు (బి) సిక్కిం
(సి) మహారాష్ట్ర (డి) మధ్యప్రదేశ్
2. రుషికుల్య రూకరీ (తాబేళ్ళ)కోస్ట్(తీరం) ఎక్కడుంది?
(ఎ) బరంపురం (ఒడిషా) (బి) పశ్చిమబెంగాల్
(సి) బీహార్ (డి) చత్తీష్‌ఘడ్
3. భారతరాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ క్రింద క్షమాబిక్ష (మెర్సిపిటిషన్) అభ్యర్ధన రాష్ట్రపతికి పంపుకోవచ్చును?
(ఎ) 72 (బి) 164
(సి) 75 (డి) 32
4. ఢిల్లీ హైకోర్టు మహిళా ప్రధాన న్యాయమూర్తి ఎవరు కాబోతున్నారు?
(ఎ) జి. రోహిణి (బి) జయంతీనటరాజన్
(సి) మమతాశర్మ (డి) గిరిజావ్యాస్
5. ఏ దేశాలలో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నాయి?
(ఎ)7 ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, సిరియా
(బి) కెన్యా, సోమాలియా, నైజీరియా
(సి) పాకిస్తాన్ (డి) పైవన్నీ
6. BIMSTEC (బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీసెక్టారల్ టెక్నికల్ & ఎకనామిక్ కోఆపరేషన్) సమావేశం ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) నైయ్‌పీటా (మయన్మార్) (బి) కోలంబో
(సి) మాలే (డి) బ్యాంగ్‌కాక్
7. కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన 'మౌలానా ఆజాద్ సెహత్‌స్కీం" & నలంద ప్రాజెక్ట్" ఎందుకోసం?
(ఎ) మైనార్టీల ఆరోగ్యం మరియు విద్య
(బి) గృహనిర్మాణం
(సి) పర్యాటకవృద్ధి (డి) ఉపాధి
8. 86వ అకాడమీ అవార్డ్‌లు (ఆస్కార్ అవార్డులు) ఏ సినిమాలకి వచ్చాయి?
(ఎ) "12 ఇయర్స్ ఏ స్లేవ్" (ఉత్తమ చిత్రం)
(బి) "గ్రావిటి" (7 బహుమతులు) (సి) 'డల్లాస్ బయర్స్‌క్లబ్(డి) పైవన్నీ
9. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఉత్తమ నటుడు : మాథ్యూమెక్‌కోనావ్‌గే
(బి) ఉత్తమ నటి : కేట్ బ్లాన్ ఛెట్ (బ్లూ జాస్మిన్)
(సి) ఉత్తమ దర్శకుడు : ల్ఫాన్సో క్యూరోన్
(డి) పైవన్నీ
10. 16వ లోక్‌సభ ఎన్నికల వివరాలేవి?
(ఎ) ఆరు దశలలో నిర్వహిస్తారు
(బి) ఆంధ్రప్రదేశ్, ఒడిషా, సిక్కిం అసెంబ్లీలకు కూడా ఎన్నికలు నిర్వహిస్తారు (సి) 81.4 కోట్లమంది ఓటర్లు, 9.13 లక్షల పోలింగ్ స్టేషన్లు (డి) పైవన్నీ
11. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ఆంధ్రప్రదేశ్ : 294 (బి) ఒడిషా : 147
(సి) సిక్కిం : 32 (డి) పైవన్నీ (రాష్టాలు : అసెంబ్లీ సభ్యుల సంఖ్య)
12. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) రాణిలక్ష్మీబాయ్ ఆవార్డ్ : మానసి ప్రధాన్
(బి) రాణి రుద్రమదేవి అవార్డ్ :ఎం. వెంకయ్య
(సి) మాతాజిజియాబాయ్ అవార్డ్ : బినాసేథ్‌లష్కరి (డి) పై అందరై 2013 స్త్రీశక్తి పురస్కారాలు అందుకున్నారు)
13. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్ ?
(ఎ) కన్నగి అవార్డ్ : టి. రాధా, కె. ప్రశాంతి
(బి) రాణిగైదినులు జిలియంగ్ అవార్డు : వార్తికనంద (సి) దేవి అహిల్యాబాయ్ హోల్కర్ అవార్డ్ : సీమాసఖారే (డి) పై అందరూ (బహుమతి విలువ : రూ. 3 లక్షలు)
14. దేన్ని 'జావాకాటన్' అంటారు?
(ఎ) కాపోక్‌చెట్టు (సీబాపెంటాంద్రా) (బి) సీతాఫలం (సి) జనుము (డి) ప్రత్తి
15. 31.3.2009 నాటికి భారతదేశంలో ఎంతమంది ఎడ్యుకేషన్‌లోన్ తీసుకున్నారు? (విద్యారుణం తీసుకున్న వారి నుండి వసూలు కావాల్సిన బకాయి రూ. 26,912.73కోట్లు)
(ఎ) 15.8లక్షలు (బి) 0.19లక్షలు
(సి) 10 లక్షలు (డి) 20 లక్షలు
16. కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రంలోని ఎన్ని గ్రామాలను ఎకోసెన్సిటివ్ ఏరియా నుండి మినహాయించదల్చింది? వివరాలు ఏమిటి?
(ఎ) 123 (బి) మొత్తం 9,993.7 చదరపు కిలోమీటర్లు (సి) 9107 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం (డి) పైవన్నీ
17. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ససారాం (బీహార్) : షేర్షా (సమాధి ఉంది)
(బి) ఆగ్రా : షాజహాన్ తాజ్‌మహల్ నిర్మించాడు
(సి) ఔరంగాబాద్ : ఔరంగజేబ్ (బీబీకా మక్‌బారా నిర్మించాడు) (డి) పైవన్నీ
18. దేమ్‌వే ప్రాజెక్ట్ వివరాలేమిటి?
(ఎ) లోహిత్‌నది మీద నిర్మిస్తున్నారు (బి) 1750 ఎండబ్ల్యు మెగా డ్యాం ప్రాజెక్ట్, అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్మించదలిచారు (సి) దీనివల్ల దిబ్రూ - సైఖోవానేషనల్ పార్క్ ప్రభావితం (డి) పైవన్నీ
19. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) NBWL : నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్
(బి) NGT: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్
(సి) NHRC: నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్
(డి) పైవన్నీ
20. లక్షద్వీప్‌లోని మినికాయ్ ప్రజలు మాట్లాడే భాష ఏది?
(ఎ) మహల్ (ధివేహి భాషకుచెందినది)
(బి) పంజాబీ (సి) తెలుగు (డి) కన్నడ
21. మినికాయ్‌దీవి ఏ సముద్రంలో ఉంది?
(ఎ) బంగాళాఖాతం (బి) అరేబియా సముద్రం
(సి) పసిఫిక్ మహాసముద్రం(డి)దక్షిణ సముద్రం
22. భారతదేశంలోని మొత్తం ఓటర్లలో / లోక్‌సభ సీట్లలో సగభాగం ఏ రాష్ట్రాలలో ఉన్నారు?
(ఎ) యుపి (80) : బీహార్ (40)
(బి) పశ్చిమబెంగాల్ (42); ఆంధ్రప్రదేశ్ (42)
(సి) తమిళనాడు (39) (డి) పైవన్నీ కలిపి (వీటిని ఇలా గుర్తుంచుకోవచ్చును UMABAWT 'ఉమాబాట్' (బ్రాకెట్‌లో ఎంపి సీట్లు)
23. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 2009 -2014 కాలంలో చేరిన ఓటర్లు : 10కోట్లు (బి) ఓవర్‌సీస్ ఎలక్టోర్లు : 11,844
(సి) సర్వీస్ ఎలక్టోర్లు : 13.3 లక్షలు(డి) పైవన్నీ
24. లోక్‌సభలోగల 545 స్థానాలకు, 543 స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. మిగిలిన రెండు స్థానాలు ఎలా నింపుతారు?
(ఎ) ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటికి చెందిన వారిని రాష్ట్రపతి, నామినేట్ చేస్తారు (బి) కళా కారులు (సి) సినిమా నటులు (డి) క్రీడాకారులు
25. ఇటీవల కేరళ రాష్ట్ర గవర్నర్‌గా ఎవరు నియ మితులయ్యారు?
(ఎ) బి.ఎల్. జోషి (బి) షీలా దీక్షిత్
(సి) నిఖిల్ కుమార్ (డి) కె. రోశయ్య
26. ఎలిసిస్ ప్యాలెస్ ఏ దేశంలో ఉంది?
(ఎ) పారిస్, ఫ్రాన్స్ (బి) మాస్కో
(సి) సెయింట్‌పీటర్స్‌బర్గ్ (డి) ఆంటారియో
27. SMAC అక్షరాలలోగల పదాలేవి?
(ఎ) సోషల్, మొబైల్ (బి) ఎనలిటిక్ (సి) క్లౌడ్
(డి) పైవన్నీ వరుసగా (బ్యాంకింగ్ రంగం, దీన్ని వాడుకుంటోంది, వ్యాపారం కోసం)
28. 2013-14, మూడవ క్వార్టర్‌లో భారతదేశ సిఎడి ఎంతకు తగ్గింది. (యుఎస్ డాలర్లు బిలియన్లలో)
(ఎ) 4.2 (బి) 31.9 (సి) 5.2 (డి) 2.7
29. MGNREGA క్రింద గిరిజనులకు ఎన్ని రోజుల ఉపాధి లభిస్తుంది?
(ఎ) 150 (బి) 90 (సి) 60 (డి) 180
30. లోక్‌సభ అభ్యర్థి ఎన్నికల ఖర్చు పెద్ద రాష్ట్రాలో ఎంతవరకు ఉండవచ్చును(లక్షల రూపాయల్లో)
(ఎ) 28 (బి) 70 (సి) 40 (డి) 54

31. వరుణాస్త్ర టార్పెడో వివరాలేవి?
(ఎ) 1500 కిలోల బరువు (బి) విశాఖపట్నంలోని నేవల్ సైన్స్ & టెక్నాలజీ లేబరేటరీ అభివృద్ధి చేసింది (సి) దీన్ని నావికా దళం పరీక్షిస్తుంది (డి) పైవన్నీ

32. పెట్టుబడుల ఉపసంహరణ (డిజిఇన్‌వెస్ట్‌మెంట్) ద్వారా కేంద్ర ప్రభుత్వం, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 7300కోట్ల ఏ సంస్థల నుండి అందుకోదల్చింది? వివరాలేవి?
(ఎ) ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్
(బి) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
(సి) ఐఓసిలో 10% షేర్లు ఓఎన్‌జిసి & ఆయిల్‌కి బిహెచ్ఇఎల్‌లో 5% షేర్లు ఎల్ఐసి అమ్ముతుంది. (డి) పైవన్నీ

33. 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో (2012-17) సుగంధ ద్రవ్యాల పంటల వ్యవసాయాభివృద్ధి స్కీం కోసం ఎంత కేటాయింపు సిసిఇఎ ఆమోదించింది? (కోట్ల రూపాయల్లో)
(ఎ) 6700 (బి) 500
(సి) 1000 (డి) 12,000

34. మధ్యధరా సముద్రం & మొరాకో దేశం సరిహద్దులుగా గల దేశం ఏది?
(ఎ) స్పెయిన్ (బి) ఇంగ్లాండ్
(సి) రష్యా (డి) ఉక్రెయిన్

35. లెజిస్లేటివ్ అసెంబ్లీ అభ్యర్థి ఎన్నికల ఖర్చు పెద్ద రాష్ట్రాలలో ఎంతవరకు ఉండవచ్చును? (లక్షల రూపాయల్లో)
(ఎ) 28 (బి) 16 (సి) 20 (డి) 15

36. ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) ఇటీవల ఏ ప్రభుత్వరంగ సంస్థలకి ఆర్థిక ప్యాకేజీలు ఆమోదించింది?
(ఎ) ITI (బి) హిందూస్తాన్‌ఫోటోఫిల్మ్
(సి) HMT (డి) పైవన్నీ

37. ఆంధ్రప్రదేశ్‌లో 1973లో రాష్ట్రపతిపాలన విధించినపుడు ఎవరు గవర్నర్?
(ఎ) ఖండూభాయ్ కసన్‌జీ దేశాయ్
(బి) వికెరావు (సి) హెచ్‌సి సరీన్
(డి) జలగం వెంగళరావు

38. భారత రాజ్యాంగం ఆర్టికల్ 356 ప్రకారం ఎప్పుడు రాష్ట్రపతి పాలన విధించవచ్చును?
(ఎ) కాన్‌స్టిట్యూషనల్ మిషనరీ విఫలమైనప్పుడు (బి) రాష్ట్ర లెజిస్లేచర్, ముఖ్యమంత్రిని ఎన్నుకోలేనపుడు (సి) ఎన్నికలు నిర్వహించడం, అనవార్య కారణాల వలన, పొడిగించడంవలన(డి) పైవన్నీ

39. మొబైల్ వరల్డ్ కాంగ్రెస్, ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) ఏథెన్స్ (బి) బార్సెలోనా
(సి) రోం (డి) పారిస్

40. భారతదేశంలో సుమారు 100 కోట్ల సెల్ ఫోన్లు వాడకంలో ఉన్నాయి? ఎన్ని సెల్‌ఫోన్ టవర్లు ఉన్నాయి? (లక్షల్లో)
(ఎ) 5.5 (బి) 10
(సి) 12 (డి) 20

41. ఈజిప్ట్ దేశ నూతన ప్రధానమంత్రి ఎవరు?
(ఎ) ఇబ్రహీం మహ్లాబ్ (బి) హోస్నీముబారక్
(సి) మొహమ్మద్‌మోర్సి
(డి) మోహమ్మద్ అహమ్మద్ నెజాయిద్

42. గాలిలోని ధూళికణాల ఏ సైజులో ఉంటే, ముక్కుల గుండా ఊపిరితిత్తులకు చేరి ఆరోగ్యహాని కలిగిస్తాయి?
(ఎ) పిఎం 2.5 (పార్టిక్యులేట్ మీటర్ 2.5)
(బి) పిఎం 5 (సి) పిఎం 10 (డి) పిఎం 15

43. న్యూక్లియర్ పవర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కొవ్వాడలో నిర్మించనున్న పవర్ స్టేషన్ వివరాలేవి?
(ఎ) జిఇ హిటాచిసాంకేతిక పరిజ్ఞానంలో నిర్మింస్తారు (బి) 1594 ఎండబ్ల్యుఇ ఉత్పాదక సామర్థ్యంగల 6 రియాక్టర్లు నెలకొల్పుతారు (9,600 ఎండబ్ల్యుఇ విద్యుఛ్ఛక్తి ఉత్పత్తి చేస్తారు) (సి) 2000 ఎకరాల భూమిని సేకరిస్తారు (డి)పైవన్నీ

44. ఏ నగరంలో ఐఎంఆర్ ఎక్కువగా ఉంది?
(ఎ) ఢిల్లీ (64% నవజాతి శిశువులు తొలి48 రోజుల్లోనే (బి) ముంబాయ్ (సి) చెన్నయ్ (డి) కోల్‌కత

45. ఫార్సీ ఏ దేశ భాష ?
(ఎ) టర్కీ (బి) ఇరాన్
(సి) జపాన్ (డి) చైనా

46. జి20 దేశాల ఆర్థిక మంత్రుల & సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల సమావేశం ఇటీవల ఎక్కడ నిర్వహించారు?
(ఎ) సిడ్నీ, ఆస్ట్రేలియా (బి) లండన్
(సి) సోచి (డి)జిబ్రాల్టర్

47. వాట్స్ ఆఫ్ వ్యవస్థాపకుడు ఎవరు (వాట్స్ ఆఫ్‌ని ఫేస్‌బుక్ కొన్నది?
(ఎ) జాన్ కౌం (బి) స్నోడెన్
(సి) జుకర్ బెర్గ్ (డి) స్టీవ్ జాబ్స్

48. ఉక్రెయిన్ తాత్కాలిక అధ్యక్షుడు ఎవరు?
(ఎ) వ్లాడిమిర్‌పుతిన్ (బి) అలెక్జాండర్ టర్చీనోవ్ (సి) మిషెల్ బాస్‌లెట్ (డి) జార్జియో నెపోలిటెనో

49. కెనడా దేశ గవర్నర్ - జనరల్ ఎవరు?
(ఎ) డేవిడ్ జాన్‌స్టన్ (బి) మౌంట్‌బాటెన్
(సి) వారెన్ హేస్టింగ్స్(డి) క్వెంటిన్ బ్రైస్

50. పసిఫిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రాన్ని కలిపే 'మారిటైం సిల్క్‌రోడ్‌ని ఏ దేశం ప్రతిపాదించింది?
(ఎ) చైనా (బి) జపాన్
(సి) తైవాన్ (డి) ఇండోనేషియా

51. "లొంబాక్" జలసంధి ఎక్కడుంది?
(ఎ) హిందూమహాసముద్రంలో, ఇండోనేషియా దగ్గర (బి) అరేబియా సముద్రం (సి) బంగాళా ఖాతం (డి) అట్లాంటిక్ మహాసముద్రం

52. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) BCIM : బంగ్లాదేశ్, చైనా, ఇండియా
(బి) స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్ (ముత్యాల సరం) మయన్మార్ : చైనా మిత్రీ ప్రాజెక్టు (సి) SLOC : సీలైన్స్ ఆఫ్ కమ్యూనికేషన్స్(డి) పైవన్నీ

53. 2013-14 సం.లో భారతదేశపు ఆహార ధాన్యాల ఉత్పత్తి 263.20 మిలియన్ టన్నులు. దీనిలో ఏవి ఎంత? (మిలియన్ టన్నులలో)
(ఎ) వరి : 106.19 (బి) గోధుమ : 95.60
(సి) పప్పుధాన్యాలు : 19.77 (డి) పైవన్నీ

54. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్? (లక్షల టన్నుల్లో)
(ఎ) చెరకు గెడలు : 3459.23
(బి) నూనె గింజలు : 329.83
(సి) తృణధాన్యాలు : 416.4 (డి) పైవన్నీ (2013-14లో భారతదేశం ఆహారోత్పత్తి)

55. ఈ క్రింది వాటిల్లో ఏదికరెక్ట్?
(ఎ) ఆస్పెన్ పర్వతాలు : యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (బి) క్వీన్స్ టౌన్ : న్యూజిలాండ్
(సి) దావోస్ : స్విట్జర్లాండ్(డి) పైవన్నీ (మంచు క్రీడలకు ప్రసిద్ధి)

56. ఏ ప్రాంతాన్ని స్కాట్‌లాండ్ ఆఫ్ ఇండియా అంటారు?
(ఎ) ఊటీ (బి)కూర్గ్ (కర్నాటక)
(సి) సిమ్లా (డి) శ్రీనగర్

57. కూర్గ్ (లేక) కొడగులోగల ప్రఖ్యాత ప్రదేశాలేవి?
(ఎ) తలకావేరి (కావేరి జన్మస్థలం) (బి) నిసర్గ ధామ (ఒకదీవి) (సి) అబ్బేఫాల్స్ (జలపాతం) (డి) పైవన్నీ

58. రబ్బర్ - రైస్ ఒప్పందం, 1952, ఏ దేశాలు తమ మధ్య చేసుకున్నాయి?
(ఎ) శ్రీలంక - చైనా (బి)చైనా- బంగ్లాదేశ్
(సి) చైనా - థాయ్‌లాండ్ (డి) చైనా - బర్మా

59. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ పాప్యులేషన్ & డెవలప్‌మెంట్ ఎప్పుడు కైరో ప్రోగ్రాం ఆఫ్ యాక్షన్ అమలు చేయ ఆమోదించినది?
(ఎ) 1994 (బి) 1948
(సి) 1947 (డి) 1956

60. లెబనాన్ దేశ నూతన ప్రధానమంత్రి ఎవరు?
(ఎ) తమ్మమ్ సలాం (బి) మిఛెల్ సులేమాన్
(సి) నాబిహ్‌బెర్రి (డి) సమీర్ కస్సిర్

61. ఆరుణాచల్‌ప్రదేశ్‌లో సియాంగ్ నదిమీద నిర్మించదలచిన 44 డ్యాంలలో ఎన్నింటిని, వద్దని సెంట్రల్ కమీషన్ చెప్పింది?
(ఎ) 10 (బి) 15 (సి) 20 (డి) 6

62. లోక్‌సభలో ప్రివిలేజెస్ కమిటి చైర్మన్ ఎవరు? (ఈ కమిటిలో 15మంది సభ్యులుంటారు)
(ఎ) పి.సి. ఛాకో (బి) మురళీమనోహర్‌జోషి
(సి) షీలాదీక్షిత్ (డి) దిగ్విజయ్ సింగ్

63. బెర్లిన్‌లో గోల్డెన్ బేర్ బహుమతి ఏ సినిమాకిచ్చారు?
(ఎ) బాయ్ రియాన్ హువో (నల్లని బొగ్గు, పలుచని ఐస్) (బి) ఛియ్ సాయ్ ఔభి
(సి) హైవే (డి) లైఫ్ ఆఫ్ రిలే

64. ఇటీవల ఏ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ స్టేటస్ (హోదా) ఇవ్వదలిచారు?
(ఎ) వ్రజభాష (బి) ఒడియా
(సి) సిరోహిభాష (డి) అస్సామీభాష

65. 'జుమ్రాకొండల' అటవి ఎక్కడుంది?
(ఎ) బొకారో (బి) తమిళనాడు
(సి) హిమాచల్‌ప్రదేశ్ (డి) ఉత్తరాఖండ్

66. 'థాంగ్‌టా' ఏ రాష్ట్ర యుద్ధకళ?
(ఎ) పంజాబీ (బి) మణిపూర్
(సి) కాశ్మీర్ (డి) కేరళ

67. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) ముంబయ్ (బి) కోల్‌కత
(సి) మంగుళూరు (డి) బెంగుళూరు

68. ప్రసారభారతి ప్రస్తుత ఛైర్‌పర్సన్ ఎవరు?
(ఎ) కె.ఎస్. శర్మ (బి) మ్రినాల్ పాండే
(సి) హెచ్.ఆర్. భరద్వాజ్ (డి) వసుంధర రాజే

69. ఉక్రెయిన్ దేశ రాజధాని ఏది?
(ఎ) బుడాపెస్ట్ (బి) కీవ్
(సి) ఉలాన్ బతార్ (డి) కాన్ బెర్రా

70. పసిఫిక్ సముద్రాన్ని చేరటానికి గల ఏ సముద్రాన్ని భారతదేశ మారిటైం గేట్‌వే అంటారు?
(ఎ) హిందూ మహాసముద్రం
(బి) సౌత్ చైనా సముద్రం
(సి) పసిఫిక్ మహాసముద్రం (డి) నల్లసముద్రం

71. క్రొత్త సిఎస్ఆర్ రూల్స్ ప్రకారం, ప్రతి కంపెనీ కనీసం ఎంత శాతం లాభాలు ప్రతి ఏటా సమాజ అభివృద్ధికోసం ఖర్చుపెట్టాలి?
(ఎ) 2% (బి) 5% (సి) 6% (డి) 4%

72. అమెరిషియం -241, ఐసోటోప్ దేనిలో ఉంటుంది?
(ఎ) రేడియో యాక్టివ్ వేస్ట్ పదార్థాలలో
(బి) బంగారం (సి) వెండి (డి) రాగి

73. ఢిల్లీలోని ఎర్రకోటను నిర్మించిందెవరు?
(ఎ) బాబర్ (బి) షాజహాన్
(సి) అక్బర్ (డి) బాల్బన్

74. మధ్యయుగకాలంలో, బీదర్‌ని పాలించిందెవరు?
(ఎ) కుతుబ్‌షాహీలు (బి) బరీద్‌షాహిరాజులు
(సి) బానిస వంశస్థులు(డి) తుగ్లక్ వంశస్థులు

75. 2014 ఎఫ్.ఐ.ఎఫ్.ఎ వరల్డ్‌కప్ ఏ దేశంలో నిర్వహిస్తారు?
(ఎ) దక్షిణాఫ్రికా (బి) బ్రెజిల్
(సి) చైనా (డి) అర్జెంటీనా

76. మాట్టియో రెంజి ఏ దేశ ప్రధానమంత్రి?
(ఎ) ఇథియోపియా (బి) ఇటలీ
(సి) ఐవరీకోస్ట్ (డి) ఉగాండా

77. 'ఆదిట్రైబ్' వారు ఏ రాష్ట్రంలో నివసిస్తున్నారు?
(ఎ) అరుణాచల్ ప్రదేశ్ (బి) తమిళనాడు
(సి) కేరళ (డి) కర్నాటక

78. కొత్తగా ఏర్పాటుచేసిన రైల్వే డివిజన్లు ఏవి?
(ఎ) సిల్చార్, అస్సాం (బి) ఉదంపూర్, జె&కె
(సి) గుల్బర్గా, కర్నాటక (డి) పై మూడు

79. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య ఎంత?
(ఎ) 31 (బి) 25 (సి) 24 (డి) 21

80. 2009 సంవత్సరానికి ముందు ఎడ్యుకేషన్‌లోన్ తీసుకున్న వారికి, ఎప్పటివరకు రిలీఫ్ లభిస్తుంది?
(ఎ) 31-12-2013 (బి) 1 జనవరి 2013
(సి) 31 డిసెంబర్ 2013 (డి) 1ఏప్రిల్ 2013

81. సెల్‌ఫోన్స్‌మీద ఎక్సైజ్ డ్యూటీ ఎంత విధించారు (2014-15 కేంద్ర బడ్జెట్‌లో)?
(ఎ) 6% (బి) 16% (సి) 20% (డి) 24%

82. 2014 -15లో కేంద్ర ప్రభుత్వం అప్పులు జిడిపిలో ఎంతశాతం? (ఇది రూ.5,96,083 కోట్లు)
(ఎ) 4.8% (బి) 4.6%
(సి) 3.3% (డి) 5%

83. ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రి రాజీనామాను ఎవరు ఆమోదించారు?
(ఎ) రాష్ట్రపతి (బి) అసెంబ్లీ స్పీకర్
(సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
(డి) లోక్‌సభ స్పీకర్

84. 2014-15 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో వ్యవసాయ ఋణాల కోసం ఎంత కేటాయించారు?
(ఎ) రూ. 7.35లక్షలు (బి) రూ. 8 లక్షలు
(సి) రూ. 5 లక్షలు (డి) రూ. 10 లక్షలు

85. 2014-15 కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రక్షణశాఖ (డిఫెన్స్) వ్యయంకోసం ఎంత కేటాయించారు?(కోట్ల రూపాయల్లో)
(ఎ) 2,24,000 (బి) 1,46,000
(సి) 2,50,000 (డి) 5,00,000

86. సోపోట్ నగరం ఏ దేశంలో ఉంది?
(ఎ) అల్జీరియా (బి) పోలాండ్
(సి) సిరియా (డి) లెబనాన్

87. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'సింగిల్ మాన్ - దిలైఫ్ & టైమ్స్ ఆఫ్ నితీష్‌కుమార్ ఆఫ్ బీహార్" సంకర్షణ్ ఠాకూర్
(బి) 'షోర్ లైన్స్...' అంజతాసుబ్రమణియన్
(సి) 'వాకింగ్ ది టైట్‌వైర్' : మార్టినెజ్(డి) పైవన్నీ

88. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపిఎస్ఇ) ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ (ఇటిఎఫ్) వివరాలేవి?
(ఎ) దీనిలో 10 బ్లూచిప్ కంపెనీలు పాలుపంచుకుంటాయి (బి) దీని కార్పస్ ఫండ్ విలువ : రూ. 3,000 కోట్లు (సి) వ్యక్తులు కనీసం రూ. 5000లు పెట్టుబడి పెట్టవచ్చు, అత్యధికంగా రూ. 10లక్షలు పెట్టుబడి పెట్టవచ్చును (డి) పైవన్నీ

89. 2013-14లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉప సంహరణ ద్వారా లభించనున్న సొమ్మును రూ. 40 వేల కోట్ల నుండి ఎంతకు తగ్గించారు? (కోట్ల రూపాయల్లో)?
(ఎ) 16,027 (బి) 4,000
(సి) 5,000 (డి) 6,000

90. ఎక్స్ఛేంజ్ ట్రేడ్ ఫండ్స్ ని భారతదేశంలో ఎప్పుడు ప్రారంభించారు?
(ఎ) 2005 (బి) 2001
(సి) 2010 (డి) 2012

91. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) RFQ : రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన్
(బి) EGOM: ఎంపవర్డ్ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్
(సి) SIAM : సొసైటీ ఆఫ్ ఆటో మొబైల్ మాన్యుఫాక్చరర్స్ (డి) పైవన్నీ

92. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని మండల్ పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు?
(ఎ) 16589 (బి) 1096
(సి) 50907 (డి) 1000

93. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) "సాల్ట్ వాటర్" : ష్రేయ్
(బి) "ఇండియా ఎట్ టర్నింగ్ పాయింట్' : టిఎస్ఆర్ సుబ్రమణియన్ (సి) 'దిలాంగెస్ట్ రైడ్' : నికొలస్ స్పార్క్ (డి) పైవన్నీ

94. ఆంధ్రప్రదేశ్‌లోని 22 జిల్లా ప్రజాపరిషత్‌లలో ఎన్ని మండల్ ప్రజా పరిషత్తులున్నాయి?
(ఎ) 500 (బి) 1,096 (సి) 400 (డి) 200

95. "దిసౌండ్ ఆఫ్ మ్యూజిక్" సినిమా (1959) ఆధార గ్రంథం ఏది?
(ఎ) హిట్లర్ గ్రంథం (బి) జూలీ ఆండ్రూస్
(సి) జూలీ ఆండ్రూస్ (డి)జార్జ్‌లుడ్విగ్ వాన్‌ట్రాప్

96.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) హైదరాబాద్ (ICMR) అభివృద్ధి చేసిన కిట్‌లు ఏవి?
(ఎ) MELISA ఆధారిత సెరం ఫెర్రిటిన్ ఎస్టిమేషన్ కిట్
(బి) డ్రైడ్ బ్లడ్ స్పాట్ (డిబిఎస్) కలెక్షన్ కిట్ (సి) సిపిఆర్ - ఆధారిత పాథోజెన్ డిటెక్షన్‌కిట్ (డి) పైమూడు

97. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి ఎవరు?
(ఎ) నీలంసంజీవరెడ్డి (బి) దామోదరం సంజీవయ్య
(సి) పివి నరసింహారావు (డి) కాసు బ్రహ్మానంద రెడ్డి

98. గోరుమారానేషనల్ పార్క్ ఎక్కడుంది?
(ఎ) జల్‌పాయ్ గురి జిల్లా, పశ్చిమబెంగాల్
(బి) అస్సాం (సి) బీహార్ (డి) సిక్కిం

99. సాహిత్య అకాడమీ అవార్డులు, ఇటీవల ఎవరికిచ్చారు?
(ఎ) జావేద్ అఖ్తర్ (ఉర్దూ)(బి) సుబోధ్ సర్కార్
(సి)ఆర్.ఎన్.జసోడిక్రజ్(తమిళ)(డి) పైఅందరూ

100. వేటిని BIMARU రాష్ట్రాలంటారు?
(ఎ) బీహార్ (బి) మధ్యప్రదేశ్
(సి) రాజస్థాన్ & ఉత్తరప్రదేశ్ (డి) పైవన్నీ
(పేరులోని మొదటి అక్షరాలు)

**జవాబులు (ఏప్రిల్ 2014)**

| | | | |
|---|---|---|---|
| 1 - బి | 26 - ఎ | 51 - ఎ | 76 - బి |
| 2 - ఎ | 27 - డి | 52 - డి | 77 - ఎ |
| 3 - ఎ | 28 - ఎ | 53 - డి | 78 - డి |
| 4 - ఎ | 29 - ఎ | 54 - డి | 79 - ఎ |
| 5 - డి | 30 - బి | 55 - డి | 80 - ఎ |
| 6 - ఎ | 31 - డి | 56 - బి | 81 - ఎ |
| 7 - ఎ | 32 - డి | 57 - డి | 82 - బి |
| 8 - డి | 33 - ఎ | 58 - ఎ | 83 - ఎ |
| 9 - డి | 34 - ఎ | 59 - ఎ | 84 - బి |
| 10 - డి | 35 - ఎ | 60 - ఎ | 85 - ఎ |
| 11 - డి | 36 - డి | 61 - బి | 86 - బి |
| 12 - డి | 37 - ఎ | 62 - ఎ | 87- డి |
| 13 - డి | 38 - డి | 63 - ఎ | 88 - డి |
| 14 - ఎ | 39 - బి | 64 - బి | 89 - ఎ |
| 15 - ఎ | 40 - ఎ | 65 - ఎ | 90 - బి |
| 16 - డి | 41 - ఎ | 66 - బి | 91 - డి |
| 17 - డి | 42 - ఎ | 67 - బి | 92 - ఎ |
| 18 - డి | 43 - డి | 68 - బి | 93 - డి |
| 19 - డి | 44 - ఎ | 69 - బి | 94 - బి |
| 20 - ఎ | 45 - బి | 70 - బి | 95 - ఎ |
| 21 - బి | 46 - ఎ | 71 - ఎ | 96 - డి |
| 22 - డి | 47 - ఎ | 72 - ఎ | 97 - ఎ |
| 23 - డి | 48 - బి | 73 - బి | 98 - ఎ |
| 24 - ఎ | 49 - ఎ | 74 - బి | 99 - డి |
| 25 - బి | 50 - ఎ | 75 - బి | 100-డి |

# ఆశయాలు - అవకాశాలు - వ్యూహరచనలు

మీరు ఏమి కావాలనుకుంటున్నారో అది సాధించడానికి తోడ్పడే ఒక ప్రధాన అంశం మీ స్వయం ప్రతిబింబం. ఇది మీ అదుపులోనే ఉంటుంది. మీ గురించి మీరు ఆవిష్కరించుకునే చిత్రాన్ని మీ మనస్సులో ఇది ముద్రిస్తుంది.

మీరు సాధించే విజయాలకు ఇదే సరిహద్దులు నిర్ణయిస్తుంది. మీరు ఏమి చేయగలరో, ఏమి చేయలేరో ఇది నిర్వచిస్తుంది. మీ స్వయం ప్రతిబింబాన్ని మీరు స్పష్టంగా యథార్థంగా అభివృద్ధి పరచుకుని ఆవిష్కరించుకోగల్గితే అది మీలో కొత్త ప్రతిభలు, సమర్థతలు అభివృద్ధి చెందించడమేగాక, వైఫల్యాలను విజయాలుగా మార్చగల్గుతుంది.

సాధారణంగా మన స్వయం ప్రతిబింబాల ఆవిష్కరణను, రూపురేఖలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితుల ప్రభావం ఎంతో ఉంటుంది.

మీ జీవితం గమ్యం, లక్ష్యం ఏమిటో మీకు స్పష్టత లేకపోతే అచటకు మీరు ఎలా చేరుకోగల్గుతారు? ఎచటకు వెళ్ళాలో తెలియకుండా కారు ఎవరైనా స్టార్టు చేస్తారా? మీరు లక్ష్యం ఏర్పరచుకుంటే అచటకు జేరగల్గుతారు.

మీ లక్ష్యాన్ని మీరు చేరాలనే తపన ఉండడమే కాదు దానిని చేరుకునేందుకు కావలసిన వ్యూహ రచన కూడా చేసుకోవాలి. దీనికి ఒక పద్ధతి ఆటో సజెషన్. అంటే లక్ష్యాన్ని చేరుకోవాలనే అనుకూల దృక్పథం, చేరగలరనే విశ్వాసం అలవరచుకోవాలి. లక్ష్య సాధనకు మీరు ప్రణాళికను రూపొందించుకోవడమే గాక చిత్తశుద్ధితో వాటిని అమలుపరుస్తూ ఉండాలి.

**ఆశయాలు**

- జేమ్స్ అనే యువకుడు రైళ్ళలోని ప్రయాణీకులను దోచుకునేవాడు. బ్యాంకులు లూటీ చేసేవాడు. తాను దొంగిలించిన వస్తువులను, సొమ్మును పేదవారికి పంచేవాడు. తాను పేదవారికి అండగా వారి జీవితాలకు ఆధారంగా ఉంటున్నట్లు భావించేవాడు.
- నిజానికి ఈ పేదవారు జేమ్స్‌ను ఎంతో గౌరవించేవారు. జేమ్స్ తన పాలిట దేముడని భావించి ఎంతో భక్తితో ఉండేవారు. జేమ్స్‌తాను చేస్తున్నది గొప్ప విషయమని భావించేవాడు. పైగా తాను ఆ పనులు ఆశయాల కోసం చేస్తున్నట్లు తలచేవాడు.


సి.వి. సర్వేశ్వర శర్మ

ప్రెసిడెంట్ – కోనసీమ సైన్సు పరిషత్


- ఒక రోజున పోలీసులకు జేమ్స్ దొరికాడు. జేమ్స్ నేరస్తుడని నిర్ణయించిన కోర్టు అతనికి జైలు శిక్ష విధించింది. అంటే మనం చేసే పనులు ఉన్నతమైన ఆశయాల సాధనకు చేయాలిగాని, మనం రైటు అనుకున్న ఆశయాలమేర చేస్తే ప్రమాదంలో పడే అవకాశం ఉంటుంది.
- మన గమ్యాన్ని నిర్ణయించేది మన స్థితికాదు మన నిర్ణయం. ఒక ఇంద్రధనస్సు ఏర్పడాలంటే వర్షం, సూర్యకిరణాలు రెండూ కావాలి. మన జీవితాలు అంతే. జీవితంలో సుఖదుఃఖాలు ఉంటాయి. మంచీ చెడూ ఉంటాయి. చీకటి వెలుగులు ఉంటాయి. చెడును జాగ్రత్తగా హేండిల్ చేయగల్గితే అది మనకు బలాన్ని చేకూరుస్తుంది.
- మన జీవితంలో ఏర్పడే ఘటనలను మనం అదుపుచేయలేము. కాకపోతే వాటితో తలపడేటప్పుడు మనల్ని మనం అదుపు చేసుకోగలం.

**కోరికలు**

- ఒక లక్ష్యాన్ని సాధించాలనే బలమైన కోరిక విజయం సాధించాలనే ప్రేరేపణ చేస్తుంది. మనిషి మనస్సు ఏమి అర్థం చేసుకుని, ఏమి నమ్ముతుందో దానిని సాధించగల్గుతుంది.
- హోదా కల్గిన ఉద్యోగం కోరుకుంటారు. సాధించిన తరువాత మరింత హోదా కల్గిన ఉద్యోగం కోరుకుంటూ అది సాధించే దిశలో దృష్టినిలుపుతారు.
- ఉద్యోగ రంగంలో మీ అంత మేథావి మరొకరు లేరని నిరూపించుకునే ఆరాటం. ఈ పోరాటంలో శారీరక, మానసిక ఆరోగ్యాలు పట్టించుకోకపోవడం జరుగుతున్న ఒక నిజం.
- హోదా కోసం మగవారు పడే తాపత్రయం చాలా ఎక్కువ. మగవాని ఆధిపత్య ధోరణి ఏడాది వయస్సు నుండే మొదలౌతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

'మనమంతా ఒక్కటే' అనే భావన బాలికల్లోను 'నాకు నేనే' అనే ధోరణి బాలురల్లోను కన్పించడం ఒక ఆసక్తికరమైన అంశంగా ప్రకటిస్తున్నారు శాస్త్రవేత్తలు.

- పైకి ఎదగాలనే కోరిక యాదృచ్ఛికంగా, సామాజిక పరంగా వచ్చినది కాదు. పురుషుల్లో ఈ కోరికకు కారణం జీవ సంబంధమైనది అంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ లక్షణం అన్ని సమాజాల్లో చివరకు జంతువుల్లో కూడా ఉండడం మరొక అంశం.

- ఆధిపత్య పోరులో ఎదురయ్యే ఒత్తిడికి మగవారు ఎన్నో అనారోగ్యాలకు బలైపోతున్నారు. కిందిస్థాయి ఉద్యోగిగా ఉండడం కూడా పురుషుల్లో ఆరోగ్యం పై ప్రభావం చూపుతోంది. 'క్షీణించిన సామాజిక ఆర్థిక పరిస్థితులు కారణంగా రోగాలు వస్తాయని' మానసిక విశ్లేషకులు చెపుతున్నారు.
- సమస్యల సుడిగుండంలో యువత మానసిక సంఘర్షణకు లోనై ఒత్తిడికి గురైపోతోంది. ఎదగాలనే కోరిక, తపనల పర్యవసానం ఇది. జీవితంలో ఆనందానికి కొంతచోటు ఉంచుకుంటే ఒత్తిడి ప్రభావం, తీవ్రత తగ్గుతాయి.

**అవకాశాలు**

- అవకాశాలు మనిషి కోరికను తీసుస్తాయి. అవకాశాలు మనం సృష్టించుకోవాలి. సాధారణంగా అవి మనకు సమీపంలోనే ఉంటాయి. దానిని గుర్తించడం నేర్చుకోవాలి.
- అవకాశం గుర్తించడం తెలియకపోతే అది మన తలుపు తట్టినప్పుడు శబ్దం చేసి చికాకు పరుస్తోందనుకుంటారు.
- అవకాశం ఒక సారే వస్తుంది. అటువంటి అవకాశం మళ్ళీరాదు. అంతకన్నా పెద్దది లేదా చిన్నది రావచ్చు. ఉన్నచోటనే ఉనికిని చాటుకోవాలి.
- పట్టుదలతో అవకాశాలు సృష్టించుకోవచ్చు. ఉదాహరణకు రేవతి డాక్టరు కావాలని చాలా పట్టుదల ఉంది. ఆమె ప్రవేశపరీక్షరాసి ఆ కోర్సులో జేరే అవకాశాన్ని సృష్టించుకుంది. ఆ తరువాత డాక్టరు అయ్యింది.
- పట్టుదల అనేది 'కోరిక' నుండి పుడుతుంది. పట్టుదల భావంతోనే మనిషి ఉండిపోతే కోరుకోవడం వరకే మనిషి పరిమితం అయిపోతాడు. 'పట్టుదలను' పనిలోకి మార్చుకోగల్గితే మాత్రమే కోరిక నెరవేరుతుంది.
- మనిషి ఆశ–నిరాశల నడుమ ఊగిసలాడుతూ ఉంటాడు. ఈ ఊగిస లాటలో పట్టుదల పెరిగితే విజయం సాధిస్తాడు. పట్టుదల సడలితే నిరాశకు లోనౌతాడు.
- అవకాశాలు సృష్టించుకోకుండా పట్టుదలతో పని ప్రారంభిస్తే అది ఎటువంటి ఫలితాలను ఇవ్వదు.
- పట్టుదల వలన నిగ్రహము వస్తుంది. ఒకే పని ధ్యాస కల్గి ఉండడం నిగ్రహం.
- అవసరాల కోసం అవకాశాలు సృష్టించుకుంటారు. అవసరాలు లేకపోతే అవకాశాల కోసం అన్వేషించరు. ఉదాహరణకు 'ఆకలి' అనే అవసరం 'ఆహారం' అనే అవకాశం తీరుస్తుంది. అంటే అవకాశాలు అవసరాలు తీరుస్తాయి. అంతేకాదు అవకాశాలు అవసరాలను సృష్టిస్తాయి కూడా.
- అవకాశాన్ని సృష్టించుకోవడం, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకోవడం మరువకూడదు. అవకాశము సృష్టించుకునేందుకు సాహసం, విజ్ఞత అవసరం. అవకాశం వినియోగించుకోవడానికి సహనము, తెలివితేటలు కావాలి.
- కొంతమంది మెరుగైన అవకాశంకోసం తమకు అందుబాటులో వున్న అవకాశాన్ని వదులకుంటారు. ఇటువంటప్పుడు అవకాశాలు ఎన్నిక అవసరం.
- సమస్యలను పరిష్కరించుకోవడం వలన అవకాశాలు కలుగుతాయి. వినయంగా, విధేయతలతో ఉండేవారే అవకాశాలు సృష్టించుకోగల్గుతారు. విప్లవధోరణితో ఉండేవారికి ఇతరులు అవకాశాలు సృష్టిస్తేగాని పొందలేరు.

**వ్యూహరచనలు**

- ఏ పని సాధించాలన్నా తగిన వ్యూహరచనతో కృషి చేయాలి. ప్రణాళికలతో కూడిన ప్రయత్నాలే విజయానికి చిరునామాలు అని మరువకూడదు.
- ఆలోచించడం మనసు చేస్తుంది. ఆచరించడం పని వల్ల సాధ్యమౌతుంది. ఫలితం మనిషి పొందుతాడు.
- ఆలోచనలు మనసుపెట్టి చెయ్యాలి. శరీరం పనిచేసేందుకు సహకరించేటట్లు చేసుకోవాలి. లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రెండు పనులు చేయాలి.
- చేయాల్సిన పనులు వాయిదా వేయకూడదు. చేయకూడని పనిని త్వరగా చేయాలని ప్రయత్నం చేయకూడదు. వాయిదాలు వేసేవారికి పరాజయాలు ఎదురౌతాయి. వాయిదా నిరాశ తెచ్చిపెడుతుంది. పరాజయం అంచుకు వెళ్ళే పరిస్థితులను మొదట్లోనే గమనించుకుని వాటి నుండి బయటపడాలి.
- ఫలితాన్ని ఆశించకుండా ప్రణాళికా బద్ధంగా పనిచేసేటప్పుడు పనిని గురించి ఆలోచిస్తూ పని చెయ్యాలి. పని మీద దృష్టిపెట్టి సమర్థవంతంగా పనిచేస్తే ఫలితం దానంతటదే వస్తుంది.
- వ్యూహరచనకు చర్చలు బాగా ఉపకరిస్తాయి. వాటివల్ల సమస్య లేదా లక్ష్యం పై అవగాహన పెరుగుతుంది. మనసులోని భావాలను ఎదుటివారు గాయపడకుండా చెప్పాలి.
- పనిచేసే చోట వినయ, విధేయతలతో ఉండాలి. గట్టిగా అరవడం, కేకలు వేయడం వంటి అమర్యాదకరమైన పనులు చేయకూడదు.
- పని సాధనకు కావలసిన పూర్తి సమాచారం, దత్తాంశం సేకరించుకోవాలి. ఏ దిశలో పని ప్రారంభించాలో వ్యూహరచన చేసుకోవాలి. చెప్పదలచుకున్న విషయాన్ని తేలికమాటలతో ఎదుటివారికి అర్థమయ్యేటట్లుగా చెప్పాలి.
- కింది వారితో క్షమాగుణంతో వ్యవహరించాలి. వారి పై కక్ష సాధింపు చర్యల ధోరణి ఉండకూడదు.
- ఏ వృత్తిలో ఎవరువున్నా 'అది జాతి ప్రగతికే తప్ప స్వార్థ ప్రయోజనాలకు కాదు' అనే విషయం దృష్టిలో ఉంచుకోవాలి.
- కుతంత్రాల కోసం వ్యూహరచనలు చేయకూడదు. ప్రగతికోసం, ఉన్నతి కోసం తగిన ప్రణాళికలు రూపొందించుకుని విజయం సాధిస్తే అంతులేని తృప్తి ఉంటుంది. ఇతరుల అభినందనలు ఉంటాయి. ■

# ప్రపంచీకరణ-వినియోగదారుల హక్కులు
# భారత్ ముందున్న అవకాశాలు, సవాళ్లు

**పూర్వరంగం**

ఆర్థిక సంస్కరణల ఫలితంగా పెట్టుబడులు పెద్దఎత్తున రావడంతో మార్కెట్లో సరుకులు, సేవల్లో వైవిధ్యంతోపాటూ నాణ్యత, ప్రమాణాలు కూడా పెరిగాయి. టెలిఫోన్ సేవలు, ఇంటర్నెట్, కంప్యూటర్లు, విమానప్రయాణం వంటివి చౌకగా లభ్యమవుతున్నాయి. ఏడాది పొడవునా రాత్రింబవళ్లు (24×7) అందుబాటులో ఉండే ఈ-కామర్స్‌వంటి స్వేచ్ఛా విపణి కూడా వీటికి తోడైంది. లాభాలు బాగా ఆర్జించిపెట్టే ఈ-మార్కెట్‌తోపాటూ సామాజిక జీవన విధానాన్ని మార్చే వినిమయ అలవాట్లు, అభివృద్ధి చెందిన దేశాల్లోనే కనిపించే ఇటువంటి దృశ్యాలు ఇప్పుడు మనకు ఈ అంగళ్లలో కూడా ఎక్కువగా తారసపడుతున్నాయి. తత్ఫలితంగా బహుళ అంతస్తుల సూపర్ మార్కెట్‌లు, రకరకాల సరుకులతో నిత్యం నిండుగా కనిపిస్తున్నాయి. వీటిలో అత్యంత ఖరీదైన వస్తువులు, సేవలు కూడా ఉన్నాయి. మనదేశంలో సంపన్నవర్గాల వారితోపాటూ విస్తారంగా ఉండే మధ్యతరగతి వారు కూడా సామాజికంగా వస్తున్న కొత్త పోకడలను ముందుండి పరిగెత్తిస్తుండడంతో మన వినియోగదారుల మార్కెట్లు లాభసాటిగా కనిపిస్తున్నాయి. దీనిని పసిగట్టి లాభాల సూత్రాలతో నడిచే ప్రపంచ మార్కెట్ శక్తులు దేశంలోని వీధివీధికీ ఎగబాకుతున్నాయి. అరాకొరా సమాచారంతో జనాలను కళ్లు తిప్పుకోలేని విధంగా కట్టిపడేసే వ్యాపార ప్రకటనలు సామాన్యుడి నిర్ణయావకాశాలను తప్పుదారి పట్టిస్తున్నాయి.

వ్యాపార ప్రకటనలు కార్లనుంచీ ఎలక్ట్రానిక్ వస్తువులు నిత్యావసరాల నుంచీ ఏవైనా కావచ్చు. తమ వస్తువులను కొనాలనీ లేదా కొనే విధంగా ప్రోత్సహిస్తూ తప్పుదోవ పట్టించే విధంగా వెంటతరుముతూ వచ్చిపడే ప్రకటనలు 1986నాటి వినియోగదారుల చట్టంలో పొందుపరిచిన వినియోగదారుల హక్కులకు ఖచ్చితంగా భంగకరమే ! ఇటువంటి సందర్భాల్లోనే మనం సంక్షేమరాజ్యం పాత్రను గుర్తుచేసుకోవాల్సింది. స్వేచ్ఛావిపణిమీద ఎక్కువగా ఆధారపడుతున్న పౌరుల శ్రేయస్సు దృష్ట్యా వారి ప్రయోజనాలకు తగు భద్రత కల్పించడానికి వినియోగదారుల రక్షణ యంత్రాంగాన్ని పటిష్టంగా రూపొందించడం ప్రభుత్వానికి అనివార్యమైన బాధ్యత. లాభాల లక్ష్యాలతో నడిచే మార్కెట్లు వినియోగదారుల హక్కులకు భంగం కలిగించేవిధంగా ఆరోగ్యం, పర్యావరణం, సంక్షేమం వంటి వాటికి హాని కలిగిస్తున్నప్పుడు ప్రజల ఆందోళన, అసంతృప్తి అంతకంతకూ పెరుగుతూ పోతున్నది. ఉదాహరణకు కల్తీ సరుకుతో లక్షలాది పేదలకు జరుగుతున్న నష్టాన్ని తేలిగ్గా ఊహించి చెప్పలేం. చెప్పుకరుస్తున్న వాడికే ఆ బాధేమిటో తెలుస్తుంటుంది. ఇదేమీ పెద్ద విద్రోహమేమీ కాకపోయినా చాలా ఆందోళన చెందాల్సినవిషయమే. ఇది విధాన నిర్ణయాలకు సంబంధించి సామాజిక ఆర్థిక రాజకీయ ప్రశ్నలు లేవనెత్తుతున్నందువల్ల తీవ్రంగా స్పందించి ప్రభుత్వం సమగ్ర చర్యలతో ముందడుగు వేయాల్సిన సమస్య ఇది.

అదృష్టవశాత్తూ ఐక్యరాజ్యసమితి చొరవతో 1986లోనే మన పార్లమెంట్ వినియోగదారుల చట్టాన్ని తీసుకొచ్చింది. 1991లో సరళీకరణ, ప్రైవేటీకరణలవైపు భారత్ అడుగు వేయకముందే మనం తీసుకొచ్చిన ఈ చట్టం వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించడానికి జిల్లా, రాష్ట్ర, దేశ స్థాయిలో యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడానికి వీలు కల్పించింది. ప్రపంచంలో ఇంత చురుగ్గా స్పందించి, అంత త్వరగా విప్లవాత్మకమైన చట్టాన్ని తెచ్చిన చాలా కొద్ది దేశాల్లో భారత్‌కూడా ఒకటి.

**ప్రొ. ఎం.సి. పాల్,** సామాజిక శాస్త్ర ఆచార్యుడు,
జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ

**ప్రపంచీకరణ, మార్కెట్ అభివృద్ధి, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన:**

ఆర్థిక సంక్షోభం తలుపు తట్టనంతవరకూ గతకొద్ది సంవత్సరాలలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచదేశాల్లో చైనా తర్వాత స్థానం మనదే (8శాతం). వినియోగ సంస్కృతికూడా వేగంగానే పెరుగుతున్నదని అంచనా వేస్తున్నారు. అయితే సమగ్ర నియంత్రణా వ్యవస్థ లేకుండా స్వేచ్ఛావిపణి కార్యకలాపాలు కొనసాగడం సామాన్యుల పాలిట వరమా శాపమా అనేదానిమీద సుదీర్ఘ చర్చ జరపాల్సిన అవసరముంది. ఎందుకంటే కార్పొరేట్ సామాజిక బాధ్యత అన్నారు, బాగానే ఉంది. కానీ దాన్ని సమగ్రంగా నిర్వచించలేదు, వ్యాపారులుగానీ వ్యాపారాల్లోగానీ వినియోగదారుల హక్కులకు కూడా వారు సముచిత స్థానం స్వచ్ఛందంగా కల్పించనంత వరకూ వినియోగదారుల హక్కుల ఉల్లంఘన విషయంలో సామాన్యుడు సంతృప్తి చెందే పరిణామాలు కన్పించవు.

**మార్కెట్ ఆర్థికవ్యవస్థలో వినియోగదారులు ఎదుర్కొనే సమస్యల్లో కొన్ని ఎలా ఉన్నాయంటే...**

- పరిమాణం, నాణ్యత, ధరల విధానాలకు భిన్నంగా మోసపూరిత మైన ప్యాకేజింగ్ విధానాలు, సేల్స్ ప్రమోషన్ పథకాలు అనైతికంగా, అక్రమంగా ఉండడం
- పొంతనలేని ధరలతో అమాయక వినియోగదారుల దోపిడీ.
- సరుకుల పంపిణీ మధ్యవర్తుల సంఖ్య పెరగడం, బహుళ అంచెల పద్ధతులు రావడంతో అ ఖర్చంతా వినియోగదారుడేభరించాలి.
- చాలా సందర్భాల్లో సరుకు నాసిరకంగా ఉండడం, తూకం తక్కువగా ఉండడం, సేవలు కూడా అసంతృప్తికరంగా ఉండడం
- కంపెనీల నిర్లక్ష్యంతోకానీ, నాణ్యతా ప్రమాణాలు, పరీక్షలు నాసిరకంగా ఉండడం వల్ల కానీ చౌకబారు సరుకులు మార్కెట్‌కు చేరతాయి. అయితే వినిమయదారుల చైతన్యం వల్ల, మార్కెట్ విస్తరణ కారణంగా ఉత్పత్తిదారుల్లోకూడా ఒక భయం ఏర్పడింది.
- సిగరెట్లు, మద్యం వంటివే కాకుండా ఆరోగ్య రక్షణపేరుతో పౌష్టి కాహారం వంటివి స్వల్పకాలానికి లేదా దీర్ఘకాలానికిగానీ హాని కలిగించేవి మార్కెట్లను ముఖ్యంగా గ్రామీణ మార్కెట్లను ముంచెత్తు తున్నాయి. ప్రముఖ కంపెనీల నకిలీలుకూడా వస్తున్నాయి.
- వినియోగదారులను మాయచేయడానికి మీడియాను చాకచక్యంగా ఉపయోగించుకోవడం ఎక్కువైంది. దీనివల్ల బాధితులకు ఆర్థికంగా, మానసికంగా, భౌతికంగా నష్టం వాటిల్లుతున్నది.
- కొంతమంది ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తిలోని విడిభాగాలు త్వరగా పనికిరాకుండా పోయేవి ఉంచి తర్వాత వాటిని వేరుగా అమ్మిలాభాలు గడిస్తున్నారు.
- బ్యాంకింగ్, బీమా, రియల్ ఎస్టేట్, ఆరోగ్యం, హోటల్, టూరిజం, విద్య, విమాన ప్రయాణం వంటి వాటిల్లోకూడా వినియోగదారుల సేవల విషయంలో చాలా తరచుగా అసంతృప్తి వ్యక్తం అవుతున్నది.
- అవసరాలకు మించి కొనుగోళ్లు, వాడకాలు చేసేవిధంగా వినియోగదారులను ప్రోత్సహించడం వల్ల వ్యాపారాల్లో లాభాలు గడిరచవచ్చు. కానీ, భవిష్యత్ తరాలవారిని దెబ్బతీసే విధంగా పర్యావరణం కలుషితమవుతున్నది. 'ప్రజల అవసరాలను పూర్తిగా తీర్చగలిగినన్ని వనరులు మనకున్నాయి. కానీ ప్రజల దురాశమేరకు మాత్రం లేవు' అని గాంధీజీ చెప్పినట్లు వినిమయ సంస్కృతి హద్దులు దాటితే చేటు కలిగిస్తుంది.
- చాలా కంపెనీలు ఒకరితో మరొకరు కుమ్మక్కయి వినియోగ దారులను పూర్తిగా తమ అదుపులో ఉంచే గుత్తస్వామ్య పద్ధతులకు పాల్పడుతున్నారు. వీటిని క్రమబద్ధీకరించాల్సిన అవసరంఉంది.
- తరచుగా వినిపించే మాట ఏమిటంటే– 'స్వేచ్ఛా విపణిలో వినియోగదారుడే రాజు. అతన ఎప్పుడు, ఎలా, ఎక్కడ, ఏమి కావాలనుకుంటే అదికొనుగోలు చేయవచ్చు' అని. కానీ వాస్తవంగా పరిస్థితి ఎంత భిన్నంగా ఉందంటే 1986నాటి వినియోగదారుల చట్టాన్ని మూడుసార్లు సవరించాల్సి వచ్చినా, వారి హక్కుల ఉల్లంఘనలు కొనసాగుతూనే ఉన్నాయి.

అందువల్ల అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందాలంటే చట్టాలను మరింత కఠినతరం చేయాలి. నియంత్రణా యంత్రాంగాన్ని మరింత పకడ్బందీగా రూపొందించాలి. ఇక్కడకూడా మరోసారి గాంధీజీ మాటలు గుర్తుచేసుకుందాం. 'వినియోగదారుడు మా ప్రాంగణంలో విశిష్ఠమైన వ్యక్తి. అతను మామీద ఆధారపడిలేడు. మేమే అతనిపై ఆధారపడి ఉన్నాం. అతను మా వ్యాపారానికి బయటి వ్యక్తి కాదు. అతను మా వ్యాపారంలో ఒక భాగం. అతనికి సేవ చేయడం ద్వారా మేమేదో అతనికి చాలా మేలు చేసామని అనుకోవడం లేదు. నిజానికి మాకా అవకాశం ఇచ్చి అతనేమాకు ఆ మేలు చేస్తున్నాడు.'

అంటే వినియోగదారులు, ఉత్పత్తిదారులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు. దేశంలోని అన్నిరకాల వ్యాపారస్థులు గాంధీజీ సూక్తులను ఒంటపట్టించుకునేటట్లు చేస్తే వినియోగదారుల ఉద్యమంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. అయితే లాభాల రుచిమరిగినవారికి ఇవి చెవికెక్కవు. ఇక్కడే సంక్షేమ రాజ్యం చాలా బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది.

**వినియోగదారుల్లో చైతన్యం**

నిజానికి ఇది మనకు కొత్త కాదు. ఎంత పాతదంటే– అసలు వ్యాపారం ఎప్పుడు మొదలయిందో అప్పట్నుంచే ఉంది. తూనికల్లో మోసాలు, కల్తీవంటి పలునేరాలను అరికట్టడానికి వినియోగదారులకు రక్షణగా కౌటిల్యుడు తన అర్థ శాస్త్రంలో చాలా మార్గదర్శకాలిచ్చాడు. శిక్షలుకూడా ప్రతిపాదించాడు. మనం ఏదయినా వస్తువుని కొని రశీదు తీసుకుంటే దానిమీద ఒక సూచన లాంటి హెచ్చరిక ఉంటుంది. "ఒకసారి అమ్మిన వస్తువులు వాపసు తీసుకొనబడవు. మార్చు కోవడానికి కూడా వీలుకాదు."అని. ఇదే స్వేచ్ఛావిపణిలో అయితే.."మా

దగ్గర మీరు కొన్న వస్తువులతో సంతృప్తిచెందకపోతే నెలరోజుల్లోగా వాపసుచేయవచ్చు. బదులుగా మరే వస్తువయినా తీసుకోవచ్చు లేదా మీ డబ్బు మీరు తిరిగి తీసుకోవచ్చు." వినియోగదారుల విషయంలో భారత్‌కు, పాశ్చాత్యదేశాలకు మధ్య ఉండే తారతమ్యానికి ఇదొక చక్కటి ఉదాహరణ.

వివిధ రాష్ట్రాల్లోని వినియోగదారుల న్యాయస్థానాలనుంచి సేకరించిన గణాంకాలు చూస్తే, నిరక్షరాస్యులకూ ప్రజల్లో దీని పట్ల చైతన్యానికి నేరుగా సంబంధముందనిపిస్తుంది. అందువల్ల వినియోగదారుల సంఘాలు కూడా వినియోగదారులకు విశ్వాసం కలిగించాలి. నిర్దిష్టమైన అధికారాలతో నియంత్రణ యంత్రాంగం మంచి ఫలితాలను రాబట్టగలదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంకూడా ఈ అక్రమాలకు అడ్డుకట్టవేయగలదు. చైతన్యం, చురుకుదనం ఉండే వినియోగదారులు పౌరసమాజంలో చాలా కీలక పాత్ర పోషిస్తారు. దీనివల్ల వినియోగదారులను సంతృప్తి పరచే సేవలు దొరకడంతోపాటూ, వ్యాపారంలో నైతికత చోటుచేసుకుంటుంది. వినియోగదారుల హక్కులు అందరికీ తెలిసేలా చేసి చైతన్యం తీసుకురావాలని చెప్పేది ఖచ్చితంగా ఇందుకే.

**మీడియా–వినియోగదారుల రక్షణ**

టీవీలు, వార్తాపత్రికలు, ఇంటర్నెట్...ఇవన్నీ ప్రజల్లో విస్తారంగా వ్యాపించిఉన్నాయి. ఇప్పటికే ఇవి వినియోగదారుల రక్షణకు చాలా కృషి చేస్తున్నాయి. అయినా మోసాలు, హక్కుల ఉల్లంఘనలు యధేచ్ఛగా జరిగిపోతూనే ఉన్నాయి. వెబ్‌సైట్లు చూస్తే దేశంలోని వినియోగదారులు ట్రావెల్‌కంపెనీల కారణంగానూ, విద్య, వైద్యం, బ్యాంకింగ్, బీమా వంటి రంగాల్లోనూ ఎలా మోసపోతున్నారో వారి ప్రత్యక్ష అనుభవాలు ప్రజలు వివరిస్తుంటే గుండె చెరువవు తుంటుంది. ఉత్పత్తిదారుల సంఘాలను, డీలర్ల సంఘాలను జాతీయ, రాష్ట్ర, స్థానిక సంస్థలను ఒకే వేదిక మీదకు తెచ్చి వినియోగదారుల హక్కుల రక్షణ అనేది దేశప్రజలందరి సౌభాగ్యం కోసమేనన్న భావన వారిలో కలిగించాలి. నిజానికి మన దేశంలో కొన్ని కంపెనీలు ఈ విషయంలో చాలా బాధ్యతగా వ్యాపారం చేస్తున్నాయి. ప్రజలకుకూడా వారి ఉత్పత్తులమీద గట్టి నమ్మకం ఉంది. ఇది మిగిలిన వాళ్లు కూడా తప్పనిసరిగా పాటిస్తే హక్కుల ఉల్లంఘనలు చాలామటుకు తగ్గిపోతాయి.

అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడీ చట్టపరంగా ఇచ్చిన మద్దతుతో అమెరికాలో వినియోగదారుల ఉద్యమం ఊపందుకుంది. "ఒకవేళ వినియోగదారుడికి నాసిరకం సరకులు అమ్మినా, అత్యధిక ధరలకు ఇచ్చినా, పనికిరాని, హాని కలిగించే మందులమ్మినా, దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగినట్లే." అని ఆయన ప్రకటించారు. చట్టపరంగా మార్చి, 15న ఆయన మౌలికంగా నాలుగు హక్కులు వారికి అందించాడు. (1) అభిరుచి మేరకు కొనే అవకాశం (2) సమగ్ర సమాచారం (3) భద్రత (4) అసంతృప్తిని ప్రకటించడం. ఈనాలుగూ వారు హక్కులుగా పొందిన మార్చి 15ను ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

**వివాదాల పరిష్కారం : సవాళ్ళు**

ఐక్యరాజ్యసమితి చొరవతో భారత ప్రభుత్వం సకాలంలో స్పందించి చరిత్రాత్మకమైన భారత వినియోగదారుల చట్టం, 1986ను తెచ్చింది. వినియోగదారుడు అంటే ఎవరో ఈ చట్టం నిర్వచించింది. "తన సొంత వాడకంకోసం వస్తువులు, సేవలు కొనేవాడు వినియోగదారుడు" అంది. "అయితే వీటిని తిరిగి అమ్మే ఉద్దేశంతో కొనేవాడు మాత్రం వినియోగదారుడుకాదు" అని కూడా స్పష్టం చేసింది. ఈ చట్టంకింద కేంద్ర, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటుచేశారు. విప్లవాత్మకమైన ఈ చట్టంతో సమానమైన చట్టం ప్రపంచంలోని మరే దేశంలో కూడా లేదు.

ఈ చట్టం ప్రత్యేకత ఏమిటంటే... ఫిర్యాదులను తక్కువ ఖర్చులో వేగంగా పరిష్కరిస్తుంది. తగిన పరిహారంకూడా ఇప్పిస్తుంది. నిర్దిష్టమైన ఉపశమనం కలిగేటట్లుచేస్తుంది. ఈ చట్టంకింద ప్రభుత్వం జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వినియోగదారుల కోర్టులు ఏర్పాటు చేసింది. వీటన్నింటికంటే పైన జాతీయ వినియోగుదారుల కమిషన్ ఏర్పాటుచేసింది. ఇది న్యూఢిల్లీలోని ఉపభోక్తన్యాయభవన్‌లో ఉంది. ఇప్పటివరకు 35 రాష్ట్ర కమిషన్లు, 629 జిల్లా స్థాయి కమిషన్లున్నాయి. ఇవి వినియోగదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ 90నుండి 150రోజులలోపు ఫిర్యాదులను పరిష్కరించాల్సి ఉంటుంది.

ఎప్పటికప్పుడు ఎదురవుతున్న కొత్తరకం సవాళ్లను విజయవంతంగా అధిగమించాలంటే కాలానికి తగ్గట్టుగా ముఖ్యంగా 21వ శతాబ్దపు సాంకేతికతకు తగ్గట్టుగా న్యాయ వ్యవస్థ ఆధునికీకరణ బాటపట్టాలి. కొత్తగా ఏర్పాటయిన వినియోగదారుల కోర్టులకు అవసరమైన సిబ్బందిని పౌర న్యాయస్థానాలనుంచి రిటైరైన వారిని తీసుకున్నారు. వీరికి కొత్త వినియోగదారుల చట్టంపట్ల అవగాహన లేదు. పాతన్యాయస్థానాల్లో లాగానే మూసపద్ధతిలో వ్యవహరించకుండా ఉండాలంటే వీరికి తగిన శిక్షణ ఇవ్వాలి. చట్టం ఇచ్చిన ప్రోత్సాహంతో న్యాయస్థానాలకు వస్తున్న వినియోగదారుల ఉత్సాహాన్ని ఇప్పుడున్న సిబ్బంది నీరుగారుస్తున్నారు.దానితో వారికి వీటిపట్ల విశ్వాసం సన్నగిల్లుతున్నది. ఈ నేపథ్యంలో వారికి గోడదెబ్బ, చెంపదెబ్బ తగులుతున్నాయి. ఒకటి మార్కెట్ శక్తుల చేతిలో రెండోది ఈ కోర్టుల్లో అనవసర సాంకేతిక చిక్కులతో విధానపరమైన సమస్యలతో సతమతమవుతున్నారు. అందువల్ల ఈ కోర్టుల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి, తీర్పులు ఆలస్యం చేస్తున్నారు. తగినంతమంది న్యాయవాదులుండడం

లేదు. ఉన్నవారు కూడా అసలు విషయంకంటే సాంకేతిక అంశాలవంటి కొసర్లపైనా, చీటికీమాటికీ వాయిదాలు అడగడంపైనా సమయం వృథా చేస్తున్నారు.దీనితో ఇవి మరో సివిల్‌కోర్టులలాగా తయారవుతున్నాయి. వినియోగదారులుకూడా ఇవి చూసి సమయం, శక్తి, డబ్బు వృథా తప్ప మనకు ఒరిగేదేమీలేదన్న అభిప్రాయానికి వస్తున్నారు.

అందువల్ల వినియోగదారుల న్యాయస్థానాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు సమకూర్చాలి. సకాలంలో, సక్రమంగా ఇవి విధులు నిర్వర్తించేటట్లు చూడాలి. తీర్పులు ఆలస్యం చేయకూడదు. న్యాయవాదులను నిషేధించాలి. వాయిదాలు ఇవ్వకూడదు. న్యాయకళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వినియోగదారుల చట్టాలకు సంబంధించిన కోర్సులు ప్రవేశపెట్టాలి. ఈ కోర్సులద్వారా అర్హులైనవారికే వినియోగదారుల న్యాయస్థానాల్లో న్యాయవాదులుగా, న్యాయమూర్తులుగా అవకాశం ఇవ్వాలి.

పైనచెప్పిన పలు సంస్కరణవల్ల న్యాయస్థానాల్లో కూడా కేసులు నెలల తరబడి పెండింగ్‌లో పడకుండా పరిష్కరించవచ్చు.

**సమగ్ర వినియోగదారుల రక్షణ యంత్రాంగం :**

- బాధ్యత లేకుండా వినియోగదారుల పట్ల సానుభూతి చూపితే సమస్యలు పరిష్కారం కావు. ప్రభుత్వాలు ఈ విషయంలో వాటికున్న చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే.........
- ఉత్పత్తిదారులు, డీలర్లు, సేవలు అందించేవారు అన్నిరకాల వాణిజ్య, వ్యాపార కార్యకలాపాల్లో దేశ ప్రజలపట్ల బాధ్యతను గుర్తిస్తూ ధర్మబద్ధంగా, హేతుబద్ధంగా, నీతిబద్ధంగా తప్పని సరిగా మెలిగేలా చేయాలి.
- ఈ ఆదర్శాన్ని మనసావాచా పాటించడానికి సిఐఐ, ఎఫ్ఐసిసిఐ, అసోచామ్ ఇతర చిన్నవ్యాపార సంఘాలు తప్పనిసరిగా పాటించేలా నియంత్రణ చేయాలి.
- అన్నిరకాల వ్యాపారాలు చేసేవారు, ఉత్పత్తిదారులు, డీలర్లు, సేవలు అందించేవారు, వారి పర్యవేక్షణలో ఫిర్యాదుల పరిష్కారాల విభాగాలు నెలకొల్పుకోవాలి.
- కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద మొదటి లక్ష్యంగా వినియోగదారుల రక్షణను చేర్చాలి. తదుపరి ప్రాధాన్యత సామాజిక సంక్షేమం, వితరణవంటి లక్ష్యాలకు ఇవ్వాలి.
- ప్రభుత్వరంగ సంస్థలు, కేంద్ర రాష్ట్రాలలోని మంత్రిత్వశాఖలు చేపట్టే ఉత్పత్తి, సరుకుల పంపిణీ విషయంలోకూడా వినియోగదారుల హక్కుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- వినియోగదారుల న్యాయస్థానాలను మరింత పటిష్ట పరచడానికి అవసరమయితే సవరణలు తెచ్చయినా ఈ కింది మార్గదర్శకాలు పాటించాలి.

1. గుర్తింపు పొందిన స్వచ్ఛంద వినియోగదారుల సంఘాలు ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యంతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మధ్యవర్తుల కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలి. విక్రయదారులు, డీలర్ల దగ్గర తమకు అన్యాయం జరుగుతున్నదని వినియోగదారులు భావించిన వెంటనే ఈ మధ్యవర్తి కేంద్రాలను సంప్రదించే పద్ధతి ఉండాలి.
2. కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో మధ్యవర్తుల కేంద్రాలను క్రమబద్ధీకరించే పనిని జాతీయ వినియోగదారుల వివాదాల పరిరక్షణ కౌన్సిల్ (ఎన్‌సిడిఆర్‌సి)కి అప్పగించాలి. మధ్యవర్తుల స్థాయిలో జరిపే సంప్రదింపులకు న్యాయవాదులను అనుమతించకూడదు. ఇక్కడ సంతృప్తి చెందనప్పుడే వినియోగదారుడు న్యాయస్థానానికి ఫిర్యాదుచేయాలి.
3. వినిమయదారుల హక్కుల రక్షణకుపయోగించే సంచార వాహనాల ద్వారా మధ్యవర్తులను నిర్దిష్ట ప్రాంతాలలోని మార్కెట్లవద్ద ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తే ఇది విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుంది.
4. వినియోగదారులను చైతన్యపరచడానికి ముందుకొచ్చే సంస్థలు, సంఘాలు, గుర్తింపు పొందిన న్యాయకళాశాలలు, విశ్వవిద్యాలయాల వారిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కొన్ని మూల నిధులను సమకూర్చాలి. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో కూడా దీనిని చేర్చాలి. అవసరమయితే అమ్మకం పన్నులు, సేవా పన్నుల్లోనుంచి కొంతమేర దీనికి కేటాయించవచ్చు.
5. పైన చెప్పిన అధికార, అనధికార, ఇతరత్రా అన్ని సంస్థల పనితీరును పర్యవేక్షించడానికి తగు సూచనలు చేయడానికి చర్యలు సిఫార్సుచేయడానికి దేశంలో అత్యున్నత స్థాయి సంస్థను ఒకదానిని ఏర్పాటుచేయాలి.

వినియోగదారులకు రక్షణ కల్పించే హక్కులను విశృంఖలంగా ఉల్లంఘిస్తున్నందువల్ల పైనచెప్పిన వినూత్న సూచనల అమలు పౌరులకు ఉపశమనం కలిగించడానికి ఉద్దేశించినవే. ప్రపంచీకరణ, సరళీకరణ నేపథ్యంలో న్యాయవ్యవస్థ, చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, మీడియా ఈ నాలుగు వ్యవస్థలూ కలిసి వినియోగదారుల హక్కుల ఉల్లంఘన జరగకుండా ఉమ్మడిగా కార్యరంగంలోకి దిగాల్సిన సమయం ఆసన్నమైంది.

*అనువాదం: ఎం. సరోజా*

ఏప్రియల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ...

# నివారణ, చికిత్స కంటే మేలు - వ్యాధులపట్ల అవగాహన

**ఆరోగ్యం నిర్వచనం**

ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యు.హెచ్.ఓ నిర్వచనం ప్రకారం ఆరోగ్యం అనేది ఒక వ్యక్తి యొక్క సంపూర్ణతతో కూడిన శరీర, మానసిక, సామాజిక క్షేమం" అంతేకాని వ్యాధి అంటే వైకల్యం లేకపోవడం మాత్రమే కాదు.

**ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడే అంశాలు**

ఆరోగ్యం మూడు అంశాలు కలిగి ఉంది. శారీరక, మానసిక, సామాజిక అంశాలు. ఆరోగ్యంగా ఉండే వ్యక్తి మంచి అర్హతగలిగి ఉంటే శారీరక, మానిసక సామర్థ్యాలను సవ్యంగా ఉపయోగించుకోగలుగుతాడు. ఆరోగ్యవంతునికి ఆరోగ్యమైన మనసే మంచి అర్హత. శారీరకంగా ఎంతో ఆరోగ్యంగా ఉండే వ్యక్తి సామాజిక మానసిక భాదలు లేని వ్యక్తిగా కూడా ఉంటాడు.

**మానసికంగా ఆరోగ్యంగల వ్యక్తికి గల గుణాలు**

1. తనలో అంతర్ ఘర్షణలు లేకుండా ఉండటం, విపరీత ఆలోచనలు చేయకూడదు.
2. తన సామర్థ్యానికి తగిన విధంగా తను సాధించిన విషయాలు ఉన్నాయి అనే నమ్మకం, సంతోషం కలిగి ఉండాలి. ప్రతి విషయాన్ని పాజిటివ్‌గా ఆలోచించడం.
3. తన కార్యకలాపాలపై తనకు పూర్తి నియంత్రణ కలిగి ఉండాలి.
4. తన విధులను తాను సంతృప్తిగా నెరవేర్చకలగాలి. నిరాశ నిస్పృహ లేకుండుట.
5. ఇతరులతో సర్దుబాట్లు చేసుకొని సఖ్యంగా ఉండడంలో ఇష్టం చూపాలి. అందరిలో మంచి చూడాలి.

**వ్యాధి : సహజంగా జీవికి అనారోగ్యం తప్పదు**

'మంచి ఆరోగ్య స్థితి నుండి వచ్చే ఏ చెడు మార్పునైనా మనం వ్యాధి అనవచ్చును. శరీరంలో ఏ కణజాలం లేదా అవయవం యొక్క నిర్మాణంలోనైనా అవాంఛనీయమైన మార్పులు కనబడితే అదే వ్యాధి. వైద్యులు పలురకాల పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తారు.

సహజంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు :

**శారీరక పరీక్షలు :** దృష్టి సమర్థత, అవయవాల కదలిక, గుండెచప్పుడు, నాడికొట్టుకొనుట మొదలైనవి.

**జీవ రసాయన పరీక్షలు :** శరీరంలో క్రొవ్వు పదార్థం, చక్కెర ఆల్బ్‌మిన్‌లు ఏ పరిమాణంలో ఉన్నాయో తెలుసుకొనుట.

సుసర్ల మాధవి
ఫ్రీలాన్సర్

**ఎక్స్ కిరణ పరీక్షలు :** ఎముకలు విరగడం, ఊపరితిత్తుల లోపాలు కనుగొనడం మొదలైనవి తెలుసుకొనుట.

**మైక్రోస్కోప్‌తో పరీక్షలు :** రక్తం, మూత్రం మొదలైన వాటిలో దోషాలు గుర్తించడం కొరకు పరీక్షలు

**శస్త్ర చికిత్స పరీక్షలు :** లోపలి భాగాలు అనారోగ్యకరమైనవి అనిపించినవాటిని పరీక్షించుటకు చేసేవి. సాధారణంగా మనం ఏదో విధమైన రుగ్మతతో వైద్యుని వద్ద పరీక్షలు చేయించుకుంటాము. వ్యాధుల రకాలు తెలుసుకొని వాటిని మనకు మనమే రాకుండా చూసుకొని నివారించుకోవడం తెలుసుకోవాలి.

**వ్యాధుల రకాలు :**

**అంటువ్యాధులు :** గాలి, నీరు, ఆహారం, వస్త్రాలు, మొదలైన వాటి ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాపించే స్వభావం కలవి. ఉదా : కలరా, మలేరియా, క్షయ, ఆటలమ్మ (చికెన్‌ఫ్యాక్స్), దగ్గు, జలుబు, మలేరియా, ప్లేగ్, తట్టు (మీజిల్స్), గవదబిళ్లలు (మక్యా), ఈ వ్యాధులు కొందిరలో ఒక తరం నుండి మరొక తరానికి బదిలీ అవుతుంటాయి. ఇవి జీవ ప్రక్రియలోని లోపాల ద్వారా వస్తాయని కనుగొన్నారు. ప్రస్తుతం 250 అనువంశిక వ్యాధులను గుర్తించారు. ఇవి రెండు రకాలు :

1. క్రమోజోముల లోపాల ద్వారా కలిగేవి.
2. సాధారణంగా ఉండే 23 జాతులకంటే క్రోమోజోమ్‌ల సంఖ్య భిన్నంగా ఉండడం వల్ల కలిగేవి.

జన్యులోపాలు వాటిలోని మ్యుటేషన్ ప్రక్రియల ద్వారా ఏర్పడతాయి. అవి : ఉదా: డౌన్స్ సిండ్రోమ్ (మానసిక మాంధ్యం), హిమోఫిలియా (రక్తంగడ్డకట్టకపోవడం), సికిల్‌సెల్ ఎనీమియా (రక్తహీనత డిఎన్ఎ కొడవలి ఆకారంలోకి మారడం, తలసేమియా (రక్తహీనత) అల్బినిజమ్ (పాలవలె తెల్లని చాయ, బూడిదరంగు కనుగ్రుడ్లు, కాంతిని భరించలేకపోవడం), గౌట్ (కీళ్ళనొప్పులు), (స్ప్లీన్‌పెరగడం, లివర్ పెరగడం, నరాల వ్యాధులు) గాలక్టోసేమా వ్యాధి (మానసిక మాంద్యం, లివర్‌పెరగడం). గ్లైకోజన్ నిల్వలు (గుండెజబ్బులు, కండరాల నీరసం, మానసిక మాంద్యం) మొదలైనవి

3. కొన్ని ప్రాణాంతకమైన వ్యాధులు : క్యాన్సర్, ఇటీవల ఎయిడ్స్ ప్రాణాంతక వ్యాధులలో ముఖ్యమైనవి.

**వ్యాధుల నివారణ**

మానవ శరీరానికి సహజంగా వ్యాధులు వస్తుంటాయి. వ్యాధులకు దూరంగా ఉండాలంటే వ్యాధులకు కారణాలు తెలుసుకొని కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఈ అంశాన్ని ప్రాచీనులు గుర్తించారు. మరి మనం నేడు మరిచిపోతున్నామేమో అనిపిస్తోంది.

**ప్రాచీన కాలంలో పాటించిన వ్యాధినిరోధక పద్దతులు :** నేటికీ అనుసరణీయమే! భారతదేశంలో చాలా మంచి పద్దతులు మన పూర్వీకులు పాటించారు.

- భోజనానికి ముందు, భోజనం తర్వాత చేతులు బాగా కడుక్కోవడం, కాళ్లు చేతులు శుభ్రపరచుకోవడం.
- ప్రతిరోజూ కుళాయిదాలలోనే స్నానం చేయడం.
- నివసించే గదులలోకి చెప్పులు తీసుకొని రాకపోవడం
- వంటఇంటిలోకి అందరినీ, అన్ని సమయాల్లో రానివ్వకపోవడం మొదలైనవి.

**వ్యాధుల వ్యాప్తిని అరికట్టే ఆధునిక పద్దతులు**

ఆధునిక పద్దతుల ద్వారా అంటువ్యాధులను నిరోధించడం లేదా వ్యాప్తిని నియంత్రణం చేయడం జరుగుతున్నది. నివారణ చేయడం వ్యాధులకు చికిత్సచేయడం కంటే చాలా మేలు అని చాలా మంది భావిస్తున్నారు.

**నివారణ పద్దతులు**

**టీకాలు వేయించడం :** టీకాలు వేయించడం వల్ల వ్యక్తుల్లో ప్రత్యేక రోగాలకు సంబంధించిన వ్యాధికారాకాలను అరికట్టే శక్తిని కల్గిస్తాయి. వ్యక్తుల్లో సహజమైన వ్యాధి నిరోధక శక్తిపెరుగుతుంది. వ్యాధి నిరోధక శక్తిని కల్గించే పద్దతులను రెండు విధాలుగా అమలు చేస్తారు.

**1. క్రియాశీలక నిరోధక పద్దతులు :** ఈ పద్దతులలో వ్యాధిని కలిగించే జీవరాశి యొక్క ఏంటిజెనిక్ (ప్రతిజనన పదార్థాన్ని) పదార్థాన్ని ఉపయోగించి నిరోధక శక్తిని కల్గిస్తారు.

**2. జడ నిరోధక పద్దతులు :** ఈ పద్దతులలో తాత్కాలికంగా రక్షణ కల్పించి సూక్ష్మజీవుల వ్యాధి ప్రభావాన్ని అరికడతారు.

టీకాలను (వ్యాక్సిన్) మూడు రకాలుగా పేర్కొంటారు.

**1. లూక్సాయిడ్ టీకాలు :** డిఫ్తీరియాకు, ధనుర్వాతానికి వేసే టీకాలు

**2.వైరస్‌ల టీకా మందులు :** టైఫాయిడ్, కలరా, ప్లేగు, డిప్తీరియా, పోలియో టీకాలు ఈ రకానివే.

**3. బలహీన సజీవ టీకాలు :** బిసిజి టీకాలు మసూచి టీకాలు, రేబిస్ టీకాలు, పోలియో టీకాలు, మీజిల్స్, రూబెల్లా టీకాలు ఈ రకమైనవి.

**రసాయనిక చికిత్స :** ఔషధాలు అని పిలవడే రసాయన పదార్థాల సహాయంతో వ్యాధులను నియంత్రించడం.

**క్వారంటైన్ :** కొన్ని రకాల అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి ఇది చాలా ఉపయోగం అంటువ్యాధితో బాధపడుతున్న మనిషిని ఇంక్యుబేషన్ కాలానికి సమానమైనంత కాలం స్వేచ్ఛగా తిరగనీయకుండా ఒకచోట ఉంచుతారు. ఒక వ్యక్తిలో వ్యాధికారకాలు వృద్ధి చెంది, వ్యాధిరూపంలో బైటపడడానికి పట్టేకాలాన్ని ఇంక్యుబేషన్ కాలం అంటారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పద్దతి :** నేడు ఈ పద్దతి అతికఠినమైనది. అయినా సాధ్యమైనంతవరకు వ్యక్తులు, ప్రభుత్వం కృషిచేసి ఇండ్ల శుభ్రత, నీటి సరఫరాలో శుభ్రత పరిశుద్ధమైనగాలి, వీధిలో తయారు చేసే తినుబండారాలు తినకుండా ఉండడం, గాలి వెలుతురు వచ్చేలా ఇళ్లను నిర్మించడం, గాలి కాలుష్యం తగ్గించడం, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో క్రిమినాశనాలను చల్లడం మొదలైనవి సాధ్యమైనంత వరకు చేపడితే కొంతవరకు వ్యాధులు నివారించుకోవచ్చు.

**ప్రపంచ ఆరోగ్య సంస్థ – ప్రజల ఆరోగ్యానికి కృషి**

ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948, ఏప్రియల్7న స్థాపించ బడినది. ప్రపంచ ప్రజల సంపూర్ణ ఆరోగ్యసాధనకు ఈ సంస్థ కృషిచేస్తుంది. సభ్యదేశాల ప్రభుత్వాలు తమ ప్రజల ఆరోగ్యాన్ని పెంపొం దించుకునే విషయంలోను, వైద్య పరిశోధనలను నిర్వహించేందుకు, జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుకునే విషయంలోను సహాయ పడుతుంది. ప్రపచంలోని మానవాళికి సంబంధించిన ఆరోగ్య రక్షణకై వివిధ రకాల వ్యాధులను నిర్మూలించడానికై సభ్యదేశాలకు సూచనలు, ఆదేశాలు జారీచేసి అధికారం ప్రపంచారోగ్య సంస్థకు ఉంది. అవసరమైన మేలురకపు ఆహార పదార్థాల వాడకం విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ధారిస్తుంది. ప్రపచంలోని పౌరులందరికీ మంచి ఆరోగ్యం అందించడం కొరకు అనేక రకాల కార్యక్రమాలు ప్రారంభిస్తుంది.

అంతర్జాతీయ బాలల అత్యవసరనిధి యునిసెఫ్‌తో కలిసి బాలలకు సంబంధించిన మీజిల్స్, డిఫ్తీరియా, టెటానస్, క్షయ, పోలియో కోరింతదగ్గు మొదలైన వ్యాధులను అదుపు చేస్తోంది. ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం, నిషేధ కార్యక్రమం ప్రారంభించింది. డబ్ల్యుహెచ్ఓ పది ప్రాణాంతక జబ్బులను గుర్తించి పరిశోధనలు తీవ్రతరం చేసింది.

**భారతదేశంలో ఆరోగ్య పరిరక్షణకు కృషి**

- 1988 జాతీయ ఆరోగ్య కార్యాచరణ విధానం పేర్కొన్న అంశాలలో చాలా కార్యాచరణ పథకాలు అమలు కావడం లేదు. కొన్ని విజయవంతంకాలేదు. వ్యాధుల చికిత్స గురించే ఆలోచించి వ్యాధుల నివారణను నిర్లక్ష్యం చేయడం.
- మన ఆరోగ్య సంస్థలు కూడా చికిత్స పద్దతులకే ప్రాముఖ్యం ఇస్తున్నారు. కాని నివారణ పద్దతులకు ప్రాధాన్యత చూపడంలేదు. ఈ చికిత్స పద్దతులు గ్రామాలలో ఉపయోగపడవు. ప్రభుత్వం పిహెచ్‌సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాలలో పనిచేస్తున్నాయి. డాక్టర్ల సంఖ్య, పారామెడికల్ సిబ్బంది నర్సులు, హెల్త్ వర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్‌లు ఎక్కువ సంఖ్యలోనే ఉంటున్నారు. కాని ఫలితాలు మాత్రం సంతృప్తికరంగా లేవు. ప్రజలలో వ్యాధిపట్ల అవగాహన లేదు.
- వైద్య విజ్ఞానం, శిక్షణ పరిశోధన, హాస్పిటల్ ఏర్పరచడం మొదలైన వాటికి కావాల్సిన పుస్తకాలకు పరికరాలకు, ఔషధాలను, ఆలోచనలకు పాశ్చాత్యులపై ఆధారపడే ఉన్నాము.
- ఈ మధ్యకాలంలో అభినందించదగ్గ మార్పు మన ప్రభుత్వంలోను, ప్రజలలోను రావడం విశేషం. ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఎన్నో టీకాలు, మందులు ఉచితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు పేద ప్రజలకు అందిస్తోంది. కాకపోతే దళారుల దందా ఉండనే ఉంది. అయినా పసిపిల్లలకు ముందు జాగ్రత్తగా ఇచ్చే వ్యాక్సిన్‌లు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఇస్తున్నారు. పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైనది. పనివయసు వరకు ఆరోగ్యంగానే కొందరు ఉంటున్నారు. తర్వాత కలుషిత ఆహారం తీసుకోవడం, వీధులలో అమ్మే ఆహార పదార్థాలు తీసుకోవడం, ఆహారం అవగాహన లేకుండా పిల్లలు తినడం వలన పెద్దలు చెప్పకపోవడం వలన స్థూలకాయం లేదా రక్తహీనత ఇలా ఎన్నో సమస్యలు కనబడుతున్నాయి. పరిసరాల కాలుష్యం అందరినీ భాదిస్తోంది. వ్యాధి నివారణ ప్రచారం చాలా ముఖ్యం.

ఏది ఏమైనా ప్రివెన్షన్ ఈజ్ బెటర్‌దాన్ క్యూర్' అనే ఫార్ములాను ఉపయోగిస్తూ అందరూ ఆరోగ్యాన్ని మహాభాగ్యంగా భావించాలి. ■

# సాంకేతిక స్వావలంబనతో ఆర్థికవృద్ధి - ఈ పరిణామం దేనికి సంకేతం?

భారతదేశ ఆర్థికావృద్ధిలో ఇటీవల చోటు చేసుకున్న పునర్జావనపై విస్తృత చర్చలు, సమాలోచనలు జరిగాయి. భారతదేశాన్ని ప్రపంచంలో శీఘ్రగతిని అభివృద్ధి చెందుతున్న రెండవ దేశంగా పరిగణించారు. అయితే ఇటీవలి కాలంలో ఈ వృద్ధిరేటు కొంత తగ్గింది. సాంకేతిక విజ్ఞానాభివృద్ధి దేశ పటిష్ఠ ఆర్థిక వృద్ధి కారకాలలో ఒకటిగా వుందని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. దేశంలోని శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో నూతన కల్పనల పరంగా కానివచ్చిన పెరుగుదల గురించి ఎంతో చర్చించాయి. ఇందుకు దిగువ తెలిపిన అంశాలు కారణ భూతమై వుండవచ్చు.

**సేవల రంగంలో ప్రత్యేకించి ఆరోగ్య సంరక్షణకు సంబంధించి వినూత్న విధానాలు చోటు చేసుకున్న పెక్కు సందర్భాలున్నాయి.** ప్రస్తుతం, సేవారంగం జిడిపిలో మూడింట రెండు వంతులుగా వుంది. సేవ, తయారీ రంగాలు రెండూ కూడా బాగా పనిచేస్తున్నాయి. దేశ విధాన రూపకర్తలు , సాంకేతిక విజ్ఞాన కార్యకలాపాలకు సంబంధించిన విధాన పత్రాలలో 'నూతన కల్పన' అనే స్పష్టమైన పదాన్ని చాలా కాలం ప్రయోగించలేదు. 'నూతన కల్పన' అనే పదాన్ని మొట్టమొదటిసారిగా 2008లో జాతీయ నూతన కల్పనల చట్టమనే విధాన పత్రంలో ఉపయోగించారు. దేశం మరింత వినూత్న రీతిలో కనీసం కొన్ని పరిశ్రమల విషయంలో పురోగమిస్తున్నదని విధాన రూపకర్తలు వ్యాపార వర్గాలు భావిస్తున్న సంగతి ఇది సూచిస్తుంది.

**దేశంలోని ఉత్పాదనలో పరిజ్ఞాన ఆధారిత పెరిగింది**

ప్రస్తుతానికి మొత్తం ఎన్‌డిపిలో ఇది సుమారు 14శాతం. దీనిలో అధికభాగం సేవారంగం నుంచి లభించింది. పరిజ్ఞాన ఆధారిత ఉత్పత్తిరంగంలో వృద్ధి మొత్తం ఆర్థిక వ్యవస్థ వృద్ధికంటే మించి వుండటం గమనార్హం. కొత్త కంపెనీలలో అధిక భాగం ఈ రంగానికి చెందినవిగా వున్నాయి. ఈ రంగానికి చెందిన అనేక సంస్థలు సుమారు ఏడు సంవత్సరాలుగా ఏర్పాటయ్యాయని వివరాలు తెలుసుతున్నాయి. ఆర్థిక సంస్కరణలను 1991లో అమలు పరిచారు. అందువల్ల కార్యరూపం ధరించిన అన్ని పారిశ్రామిక ప్రతిపాదనలలోని సాంకేతిక విజ్ఞాన అంశాలు ద్వారా ఈ ధోరణి వ్యక్తమయింది. జౌళి, మరికొన్ని ఇతర పరిశ్రమలు మినహా రసాయనాలు, ఇంధనం, విద్యుత్ పరికరాలు వంటి రంగాలలోని సాంకేతిక విజ్ఞానం లక్ష్యంగా గల పరిశ్రమల నుంచే కొత్త ప్రతిపాదనలు అధికంగా వస్తున్నాయి.

**సునీల్ మణి,** ప్లానింగ్ కమిషన్ చైర్ ప్రొఫెసర్,
సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్, త్రివేండ్రం, కేరళ

**భారతదేశం నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ) పెరిగింది.**

1993లో 2 మిలియన్ అమెరికన్ డాలర్లుగా వున్న ఈ పెట్టుబడి 2010-11 నాటికి సుమారు 17 మిలియన్ అమెరికన్ డాలర్లకు పెరిగింది. భారతీయ కంపెనీలు విదేశాలలో చేపట్టిన కొన్ని అత్యాధునిక సాంకేతిక విజ్ఞాన ఆధారిత పరిశ్రమలు దీనిలో చేరివున్నాయి. ఈ సంస్థల మనుగడ గురించిన సమాచారం లభ్యంకావడంలేదు. మన దేశం నుంచి ఎఫ్‌డిఐలు తక్కువగా ఉండేవి కాగా, 2005లగాయతు ఈ పెట్టుబడి బాగా అధికమైంది. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ క్రిందికి వచ్చే తయారీ రంగంలోని సాంకేతిక విజ్ఞాన ఆధారిత సంస్థలకు ఈ పెట్టుబడులలోని అధికభాగం వెళ్లింది.

భారతీయ సంస్థలు అట్టి సామర్థ్యాలను, స్థోమతలను సృష్టించాయి. అట్టి సంస్థలు గతంలోనే ఆవిర్భవించి, క్రమంగా వృద్ధిచెందుతూ వచ్చాయి. ఏకానామిస్టు (2009) పత్రిక ప్రకారం, విదేశీ కంపెనీలలో పెట్టుబడి పెట్టేందుకు సాంకేతిక విజ్ఞాన వినియోగం బలీయహేతువుగా వర్తిస్తోంది. యూరప్‌లోని రెండవ అతిపెద్ద ఉక్కు కర్మాగారం (స్టీల్ ప్రొడ్యూసర్) కోరస్, దీని వార్షిక రాబడి సుమారు 12 బిలియన్ డాలర్లు. టాటా స్టీల్స్ దీనిని కొనుగోలు చేయడానికి ముందు, దానికి ఒక్క అమెరికన్ పేటెంటు కూడా లేదు. దీనిని స్వాధీనం చేసుకోవడానికి 80 పేటెంట్లనే కాకుండా సుమారు వేయి మంది పరిశోధన సిబ్బందిని కూడా స్వీకరించింది.

కాబట్టి సాంకేతిక వృత్తి పదజాలంలో క్రియాశీల లక్ష్యాలు అని వ్యవమరించే విదేశీకంపెనీల సేకరణలో పెరుగుతున్న సంఖ్య ఆ విధంగా సేకరించిన సంస్థల సాంకేతిక విజ్ఞాన సామర్థ్యాన్ని భారతీయ

కంపెనీలకు గణనీయంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. తద్వారా అవి ప్రారంభ దశ నుంచి అలాంటి సామర్థ్యాలను కలిగి వుండే అవకసరం లేకపోయింది. విలీనాల విషయాలలో కూడా ఇదే మాదిరి పరిస్థితి ఎదురైంది.

**ఉన్నత సాంకేతిక రంగాలలో మన దేశం మరింత పోటీ పడుతున్నది.** తయారైన వస్తువు ఎగుమతులలో స్వల్ప సాంకేతిక విజ్ఞాన ఉత్పత్తులే అధికంగా వున్నప్పటికీ, ఉన్నత సాంకేతిక ఉత్పత్తులు గత 20 సంవత్సరాలలో రెంట్టింపు అయ్యాయి. మన దేశం 2005 నుంచి ఐటి సేవలలో ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది. అప్పటి నుంచి మన దేశం ఆ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వుంటున్నది. ఐటి సేవల ఎగుమతులు 2011-12లో 62 బిలియను డాలర్లు మేరకు వున్నాయి. మన దేశంలో ఎయిరోస్పేస్ ఉత్పత్తుల ఎగుమతులు, 15శాతంగా వున్న ప్రపంచ ఎగుమతులతో పోలిస్తే, ఏడాదికి 74శాతం రేటు చొప్పున పెరుగుతున్నాయి. మన దేశం అంతరిక్ష నౌకల రూపకల్పన తయారీలో గణనీయమైన సాంకేతిక విజ్ఞాన సామర్థ్యాన్ని కలిగి వుందనే ఖ్యాతి గడించింది. ఇప్పుడు, రిమోట్ సెన్సింగ్‌లో ప్రపంచంలోని అగ్రగామి దేశంగా పేరు పొందింది. ఫ్యూట్రాన్ వారి 2011లో స్పేస్ కాంపిటీటివ్‌నెస్ ఇండెక్సులోని పదినమోదుల ర్యాంకింగు ప్రకారం, మన దేశం కొరియా , ఇజ్రాయిల్, బ్రెజిల్ కంటే ఉన్నత స్థానంలో వుంది. అయితే ఈ రంగంలో వినూత్న ప్రయోగాలు పరిశ్రమ రంగం కంటే ప్రభుత్వ రంగం నుంచే అధికంగా వున్నాయి. భద్రతా అంశాన్ని ప్రస్తావిస్తూ ఎయిరోస్పేస్ పరిశ్రమలో వినూత్న విధానాలను సమకూర్చే ప్రయత్నాలను భారత ప్రభుత్వం ప్రోత్సహించలేదని నా భావన.

అవసరమైన అన్ని సదుపాయాలు వున్నప్పటికీ, పౌర ఎయిరో స్పేస్ రంగంలో మన దేశం ప్రముఖ పాత్ర పోషించలేకపోవడానికి ఇదికారణమవుతుంది. అయితే, ఈ పరిస్థితి మారబోతున్నది. విమానాల విడి భాగాలు, ఇతర పరికరాలకే ఎగుమతులు పరిమితమైనప్పటికీ కూడా, మన దేశం నుంచి ఎయిరోస్పేస్ ఎగుమతులు ఇటీవలి కాలంలో ఎన్నో రెట్లు పెరిగాయి. ఈ రంగంలో సుమారు 300 చిన్న మధ్య తరహా సంస్థలు, తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. మన దేశం ఎయిరోస్పేస్ పరిశ్రమలో ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా క్రమక్రమంగా రూపుదిద్దుకుంటున్నది.

**మన దేశం మితవ్యయ నూతన కల్పనలకు కేంద్రంగా వుంది**

అనేక మిత వ్యయ నూతన కల్పనలు మన దేశంలోనే రూపుదిద్దుకున్నాయి. ప్రస్తుతమున్న ఉత్పత్తులలో కొత్త నమూనాలు (ఉదాహరణకు, నానోకారు, స్వచ్ వాటర్ ఫిల్టర్, చోటీ కూల్ రిఫ్రిజిరేటరు) లేదా సేవలు (ఉదాహరణకు అరవింద్ ఐ క్లినిక్, తక్కువ ఖర్చుతో గుండె శస్త్ర చికిత్సలకోసం నారాయణ హృదయాలయ, తక్కువ ఖర్చుతో ప్రసూతి సంరక్షణ కోసం లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి) వంటివి ఆవిర్భవించాయి.

వ్యాపార సంస్థల (బి2బి) మధ్య అనేక నూతన కల్పనలు కూడా వున్నాయి. ఉదాహరణకు, ఈనాడు అనేక మంది ప్రజలు అనుసరిస్తున్న ప్రపంచవ్యాప్త బట్వాడా ధోరణి సమర్థవంతంగా కొనసాగుతోంది. రోజు రోజుకు మన దేశంలో జరుగుతున్న ప్రాసెస్ విధానం వ్యాపారం దినదినాభివృద్ధి చెందడానికి తావిచ్చింది. ఇవి పైకి కనిపించని మార్పులు. కాని, ఇవి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరంగా ముమ్మర వ్యాపార విలువలను సృష్టించాయి.

ఇండియన్ ఎయిరో స్పేస్ టెక్నాలజీస్ & ఇండస్ట్రీస్ సొసైటీలో 2009లో 300 మంది సభ్యులు వున్నారు. ఇది 1991లో ఏర్పాటయింది. దీని ప్రధాన కేంద్రం బెంగుళూరు. ఈ సొసైటీ ఎయిరోస్పేస్‌లో పరిశోధన అభివృద్ధి (ఆర్ & డి), తయారీ, మద్దతు సేవలను అందుబాటులోకి తెస్తున్నది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎయిరోస్పేస్ పరిశ్రమతో సంబంధమున్న ప్రభుత్వ రంగం, ప్రయివేటు రంగం పరిశ్రమలు, సంస్థలు దీనిలో సభ్యులుగా చేరారు.

**సాంకేతిక విజ్ఞాన అభివృద్ధిని నిర్ధారించడం**

అభివృద్ధి చెందుతున్న దేశంలో సాంకేతికవ ఇజ్ఞాన అభివృద్ధికి విదేశీ సాంకేతిక విజ్ఞానం స్వీకరించడంతోపాటు దేశీయ సాంకేతిక విజ్ఞాన, కృషి దోహదం చేస్తుంది. టెక్నాలజీకి రూపక్పన చేసేందుకు కంపెనీలు, పరిశోధన సంస్థలు ఖర్చు చేసే ఆర్థిక వనరుల పరిమాణం ఆధారంగా దేశీయ సాంకేతిక విజ్ఞాన అభివృద్ధిని లెక్కకడతారు. పరిశోధన అభివృద్ధిపై అయ్యే వ్యయాల విశ్లేషణ ద్వారా దీనిని నిర్ధారిస్తారు. అయితే, ఈ పెట్టుబడి వల్ల అన్ని సందర్భాలలోను కొత్త ఉత్పత్తులు, ప్రాసెస్‌లు రూపొందించకపోవచ్చు. నూతన కల్పనలు కాకుండా కేవలం ఉత్పాదకాలను మాత్రమే నిర్ధారించే సమస్యను అధిగమించడానికి పేటెంట్ల ధోరణులను అధ్యయనం చేశారు. నూతన కల్పనల ఫలితాలను నిర్ధారించేందుకు పేటెంటు కౌంట్లు ఉత్తమ సాధనం. ఎంఎన్‌సిలు, వాటి అనుబంధ కంపెనీలు వాటికి అనుబంధించని కంపెనీ లమధ్య కుదుర్చుకున్న విదేశీ సాంకేతిక ఒప్పందాల సంఖ్యనుబట్టి విదేశీ టెక్నాలజీ స్వీకరణను నిర్ధారిస్తారు. మొదట, దేశీయ టెన్నాలజీకల్ అభివృద్ధిలో ఇటీవలి ధోరణుల గురించి, ఆ తర్వాత విదేశీ టెక్నాలజీ స్వీకరణపై ఇటీవలి వైఖరి గురించి చర్చిద్దాం.

**భారతదేశంలో దేశీయ సాంకేతికాభివృద్ధి**

**(అ) పరిశోధన - అభివృద్ధి ధోరణులు**

1991లో ఆర్థిక వ్యవస్థ సరళీకరణ ప్రారంభమైనప్పటి నుంచి దేశంలో జిఇఆర్‌డి ఉజ్జాయింపు వాస్తవ పురోగతి రేట్లు తగ్గాయి. దేశం మొత్తంమీద పరిశోధన కార్యకలాపాలు సుమారు 0.80శాతంగానే వున్నాయి. మరోవైపు చైనాలో జిఇఆర్‌డి /జిడిపి దామాషా రెట్టింపుకు మించి అంటే 1.42 శాతంగా వుంది. ఈ అంకెలను అన్వయించుకోవడంలో జాగ్రత్త వహించవలసి వుంది. అంటే, దేశ పరిశోధన కార్యకలాపాల లోని విచిత్ర పరిస్థితుల మూలంగా ఆర్ &

డిలో మొత్తంమీద పెట్టుబడి తగ్గింది. కాగా, వ్యాపార సంస్థల ఆర్ & డి పెట్టుబడి పెరిగింది. వీరి పెట్టుబడి 1991లో 14శాతం మాత్రమే వుండగా ఇప్పుడు సుమారు 30శాతానికి పెరిగింది. ఈ రంగంలో చైనాలోని వ్యాపార సంస్థలు 71శాతం మేరకు పెట్టుబడి పెడుతున్నాయి. ప్రభుత్వ పరిశోధన సంస్థల వాటా 19శాతం మాత్రమే. ప్రయివేటు రంగం నిర్వహించే ఆర్ & డిలో వారి వాటా పెరగడమన్నది వాంఛనీయమైన ధోరణి. ఎందుకంటే ఆ సంస్థలు ప్రభుత్వ రంగం కంటే త్వరితంగా తమ పరిశోధన ఫలితాలను ఉత్పత్తులు, ప్రాసెస్‌ల రూపంలోకి మార్చగలుగుతాయి.

ప్రాథమిక అనువర్తిత, ప్రయోగాత్మక అభివృద్ధి మొదలైన వాటి రూపంలో పనిని బట్టి జిఇఆర్‌డి విభజన ప్రకారం ప్రాథమిక పరిశోధనకు వినియోగించే పైకం మొత్తం జిఇఆర్‌డిలో సుమారు 18శాతం నుంచి 2006లో 26శాతానికి పెరిగింది. దేశంలో ఆర్ & డి పై ప్రభుత్వ వ్యయం అణుఇంధనం, రక్షణ,అంతరిక్షం, ఆరోగ్య వ్యవసాయ రంగాలపై దృష్టి సారిస్తోంది.

ప్రభుత్వ పరిశోధన ఫలితాలు పరిమితంగానే పౌర వినియోగార్థం ఉపకరిస్తున్నాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వం సాంఘిక ఆర్థిక లక్ష్యాలకు పరిశోధన ఫలితాలను వినియోగించేందుకు కృషిచేస్తోంది. ప్రత్యేకించి, పర్యావరణ పరిరక్షణ, సెటిలైటు కమ్యూనికేషన్లు మొదలైన వాటి అభివృద్ధితో అంతరిక్ష పరిశోధన రంగంలో ఈ కృషి సత్ఫలితాల నివ్వ సాగింది.

దేశంలో జరిగిన ఆర్ & డి లు ఉన్నత విద్యారంగానికి సంబంధించిన కృషి స్వల్పంగానే వుంది. అయితే, వాస్తవానికి ఈ రంగం క్రింద 1909లో బెంగుళూరులో ప్రారంభించిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌ని ప్రస్తుతమున్న ఎనిమిది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ 200కు పైబడిన విశ్వ విద్యాలయాలు వున్నాయి. ఒక విధంగా ఆలోచిస్తే దేశంలో ఉన్నత విద్యా రంగం టెక్నాలజీ వనరు కాదు. (పరిశ్రమతో ఐఐటిలు నిర్వహించిన కాంట్రాక్టు పరిశోధన సంగతేమిటి?) అయితే దేశ పరిశోధన వ్యవస్థలో ఇతర రంగాల నిమిత్తం మానవ వనరుల పరంగా ఇది ముఖ్యమైన ఆధారం అని చెప్పాలి.

కాబట్టి పరిశ్రమరంగం ముఖ్యంగా ప్రయివేటు కంపెనీలే ఇది వరకటి కంటే ఎక్కువగా ఆర్ & డిని నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతానికి ప్రయివేటు కంపెనీలు ప్రభుత్వ సంస్థలకంటే నాలుగురెట్లు అధికంగా ఆర్ & డిపై ఖర్చు చేస్తాయి. ప్రభుత్వ పరిశోధన సంస్థలు జిఆర్ఐలు తో పోలిస్తే వాటికంటే దాదాపు మూడు రెట్లు అధికంగా ఖర్చు చేస్తాయి. మరో మాటలో చెప్పాలంటే దేశంలోని ప్రయివేటు సంస్థలు దేశ నూతన కల్పన విధానం దిశగా పురోగమిస్తున్నాయి.

వ్యాపార సంస్థలు, తమ ఆర్ & డి వ్యయం గురించి శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖకు నివేదించవలసి వుంటుంది. ఆర్ & డిలో పెట్టుబడి పెడుతున్న ఏవైనా వ్యాపార సంస్థలు మన దేశంలో లభ్యమయ్యే పన్ను ప్రోత్సాహకాలను పొందడానికై తమ ఆర్ & డి వ్యయాన్ని అధికం చేసి చూపడానికి ప్రయత్నించే అవకాశం వుంది. కాబట్టి, ఈ విషయంలో వాస్త పరిస్థితి కొందరు ప్రశ్నించవచ్చు. ఈ పన్ను ప్రోత్సాహకాలను వారు నిర్వర్తించే ఆర్&డికి జోడిస్తారు. ఒక్కొక్క వ్యయాన్ని అధికంగా చూపితే చూపవచ్చు. అయితే ఈ అనుమానానికి తగిన ఆధారాలు లేవు. ఈ అంశాన్ని సరిచూసే నిమిత్తం, ఆర్ & డి పెట్టుబడిని 1991-2003 సం.రాల దేశ ఆర్థిక వ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం అందించిన వివరాలతో సరిపోల్చి చూశారు. 1990 దశకం కంటే 1991-2003 లో ఆ శాఖ నివేదించిన స్థాయి అధికంగావున్నట్లు ఈ పోలిక తెలుపుతున్నది. ఈ వ్యత్యాసం అటు తరువాత కాలంలో తగ్గడం ప్రారంభించింది. అంతేకాక, ఈ రెండు ధోరణులు ఒకేదిశగా పయనించాయి. ప్రయివేటు కంపెనీలు చేసే ఆర్ & డి వ్యయంలో పెరగుదల గణాంక వివరాల పనే అనడం సబబుగా తోచడంలేదు.

నాలుగు పరిశ్రమలు ఆర్ & డిలో అత్యధిక పెట్టుబడి పెట్టాయి. వాటిలో ఫార్మాస్యూటికల్, ఆటోమోటివ్ పరిశ్రమలు అగ్రస్థానంలో నిలుస్తాయి. వాస్తవానికి దేశంలో జాతీయ నూతన కల్పనల వ్యవస్థను ఫార్మాస్యూటికల్ పరిశ్రమే నడుపుతున్నదని కొన్ని సందర్భాలలో భావించారు.

జిఇఆర్‌డి పెరగకపోయినాప్పటికీ ప్రయివేటు రంగంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమే ఆర్ & డి కోసం అధిక మొత్తాన్ని వ్యయపరుస్తున్నది. ఈ ఒక్క ఉదాహరణ ఆధారంగా దేశంలోని యావత్ పారిశ్రామిక రంగం 1991 నుంచి మరింత నూతన కల్పనలను సృష్టిస్తోందని చెప్పడానికి తగినంత సాక్ష్యాధారాలు లేవు. కాని, దేశంలోని ఫార్మాస్యూటికల్ పరిశ్రమ ఎన్నెన్నో వినూత్న కల్పనలకు దారి తీసిందని చెప్పవచ్చు. ఈ వాదనను మరికొంత వివరిస్తాను. దరఖాస్తు చేసిన మంజూరైన పేటెంట్ సంఖ్యను ఈసందర్భంగా ప్రస్తావించవలసి వుంటుంది.

**ఆ) పేటెంటు ధోరణులు**

దేశంలోని ఆవిష్కర్తలకు మంజూరైన పేటెంట్లు సంఖ్యనే నూతన కల్పన లేదా సాంకేతికాభివృద్ధికి ప్రామాణికంగా పరిగణిస్తారు. మన దేశంలోని ఆవిష్కర్తలు దేశంలోగాని లేదా విదేశాలలోగాని అంటే అమెరికా పేటెంటు అండ్ ట్రేడ్ మార్కు కార్యాలయం (యుఎస్‌పిటిఒ) నుంచి గాని పేటెంట్లను పొందవచ్చు. ముఖ్యంగా గత దశాబ్దకాలంలో దేశంలోను విదేశాలలోను పేటెంటు పొందడం గణనీయంగా పెరిగింది. అయితే దేశంలోను యుఎస్‌పిటిఓలోను పేటెంటు కోసం దరఖాస్తు చేసుకున్న మూడింట రెండు వంతుల కంపెనీలు మన దేశం నుంచి తమ కార్యాకలాపాలను నిర్వహిస్తున్న విదేశీ కంపెనీలేనని ఈ పేటెంట్లు యాజమాన్యం గురించి జరిపిన సవివరమైన విశ్లేషణ వెల్లడించింది. మన దేశంలో సైన్సు, ఇంజనీరింగు రంగాలలో తక్కువ వ్యయానికి మానవ వనరులు లభ్యమవడం. మన దేశ పేటెంటు విధానంలో ట్రిప్స్ (టిఆర్‌పిఐఎస్) నిబంధన ద్వారా సమర్థమైన బౌద్ధిక సంపద

లభ్యమవడం పట్ల ఆ విదేశీ కంపెనీలు ఆకర్షితులయ్యాయి. బహుళ జాతీయ కంపెనీలు మన దేశంలో తమ ఆర్ & డి కార్యకలాపాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ, వాటి ఫలితాల ఆధారంగా పేటెంట్లను పొదుతున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంకు రూపొందించిన కొన్ని అంచనాల ప్రకారం మన దేశంలో మొత్తం పారిశ్రామిక ఆర్ & డిలో 20శాతం మేరకు పరిశోధనలను విదేశీ కంపెనీలే నిర్వహిస్తున్నాయి. దీనిని బట్టి మన దేశం నూతన కల్పనలకు కాక, నూతన కల్పన కార్యకలాపాలకు ముఖ్యమైన స్థావరంగా మాత్రం అవుతున్నదని భావించవలసి వుంటుంది.

**ఇ) ప్రచురణల ధోరణులు**

థామ్‌సన్ రైటర్స్ వెబ్ ఆఫ్ సైన్స్ ప్రకారం, 2000 సంవత్సరం నుంచి దేశంలోని ప్రచురణ విషయంలో గణనీయమైన పెరుగుదల ఏర్పడింది. 1998లో 16,500 ప్రచురణలు మాత్రమే మన దేశంలో వెలువడ్డాయి. 2007 నాటికి 30వేల ప్రచురణలు వెలువడ్డాయి. ప్రచురణల పరంగా మన దేశం అత్యధిక వృద్ధిరేటును సాధించింది. వివిధ రంగాలలో వైవిధ్యమైన ప్రచురణలు వచ్చాయి. రసాయన శాస్త్రం వ్యవసాయ విజ్ఞానశాస్త్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

**విదేశీ టెక్నాలజీలపై ఆధారపడడం**

ట్రిప్స్ (వర్తక సంబంధ మేధోపరహక్కులపై ఒప్పందం) అమలుపై జరిపిన చర్చలలో ఎన్నో ముఖ్యమైన ప్రకటనలను చేశారు. వీటితో మన దేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ హక్కుల రివర్సు ఇంజనీరింగును అసాధ్యమయ్యే మేరకు కట్టుదిట్టం చేయగలమనేది ఆ ప్రకటనలలో ఒకటి. ఎం.ఎన్‌సిలు అభివృద్ధి చెందుతున్న దేశాలలో నెలకొనివున్న అనుబంధంకాని కంపెనీలకు మునుపటికంటె మరింత స్వేచ్ఛగా టెక్నాలజీని బదిలీ చేయడానికి ఈ పరిస్థితి దోహదపడుతుంది. ఇప్పుడు ట్రిప్స్ అమలుతో ఐపిఆర్ విధానాలుకట్టుదిట్టమవడంతో ఎంఎన్‌సిలు మన దేశంలోని వాటికి అనుబంధంకాని కంపెనీల మధ్య కుదుర్చుకునే సాంకేతిక సహకార ఒప్పందాల సంఖ్య బాగాపెరగవచ్చు.

ట్రిప్స్ అమలుకాలం, ఆర్థిక సరళీకరణ కాలం ఒకదానితో ఒకటి కలిసి వచ్చాయి. ఈ సరళీకరణలో భాగంగా ప్రభుత్వం షరతులను ఇది వరకే సడలించింది. తద్వారా, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీల మధ్య పరస్పర సాంకేతిక సహకార ఒప్పందాలు మున్నెన్నడూ లేనివిధంగా లాంఛన ప్రాయ ఆమోద ప్రక్రియ ద్వారా ఈ సహకార ఒప్పందాలు జరుగలేదు. అంతేకాక రాయల్టీ చెల్లింపులు సాంకేతిక పరిజ్ఞాన రుసుములపై నిర్ణయించిన గరిష్ట పరిమితులను గణనీయంగా పెంచారు. అభివృద్ధి చెందిన దేశాల సంస్థల నుంచి టెక్నాలజీని దిగుమతి చేసుకునే నిమిత్తం భారతీయ కంపెనీలు అనుసరించే సంప్రదాయ పద్ధతికి అంటే అధిక సంఖ్యలో ఒప్పందాలు కుదుర్చుకునే పద్ధతికి – ఇవి దోహద పడి వుండేవి. దీనిని పరిశీలించడానికి వీలుగా ఎంఎన్‌సిలు, భారతీయ కంపెనీల మధ్య కుదిరిన లైసెన్సింగు కాంట్రాక్టుల సంఖ్యను గమనించడానికి రెండు వేర్వేరు పద్ధతులపై వివరాలను సేకరించాం. సహకార ఒప్పందాల మొత్తం సంఖ్యలోను, మొత్తం మీద ఎటువంటి ఈక్విటీ చెల్లింపులు చేయనవసరంలేని సహకార ఒప్పందాలు వాటిలోను ఇప్పుడు లభ్యమయ్యే వివరాలను సంకలనం చేశాం. సంపూర్ణ సాంకేతిక సహకారం ఒప్పందాల వాటా కొద్దికాలంగా క్రమేపి తగ్గిపోతున్నది.

భారతదేశంలో తమ స్వంత అనుబంధ సంస్థలను అనుమతించినట్లయితేనే ఎంఎన్‌సిలు మన దేశంలోని కంపెనీలకు టెక్నాలజీలను బదిలీ చేయడానిక ఇష్టపడుతున్నాయని ఇది స్పష్టంచేస్తోంది.

మన దేశ ంనుంచి ఈ వివరాలను విదేశాల నుంచి అమెరికా ఎంఎన్‌సిలు పొందిన రాయల్టీ రాబడుల వనరులతో ఈ విషయాన్ని సరిచూసుకోవచ్చు. ఆ ఎంఎన్‌సిలు విదేశాలలోని తమ స్వంత అనుబంధ సంస్థల నుంచే మూడింట రెండు వంతుల రాబడులను పొందుతున్నామని తెలుస్తున్నది. మొత్తం సహకార ఒప్పందాల సంఖ్య (జిడిపిలో యూనిట్‌కు రాయల్టీ చెల్లింపు) పెరుగతుతూ వుండగా ఈ అత్యధిక లావాదేవీలు అంతర్గత ఫర్మ్ బదిలీలుగా వున్నాయి. అంటే, ఎంఎన్‌సిలు వాటికి అనుబంధం కాని సంస్థల మధ్యకాకుండా ఎంఎన్‌సిలు మన దేశంలోని వాటి అనుబంధ సంస్థల మధ్య బదిలీలుగా వున్నాయి.

**ముగింపు**

మన దేశంలో ముఖ్యంగా గత ఐదేళ్ళలో ఆర్థికవృద్ధి చోటు చేసుకున్నదని మనం గమనించాం. ఒక విధంగా చెప్పాలంటే , ఇది సరైన పద్ధతిలో జరగలేదు. కొన్ని ప్రాంతాలకు, కొన్ని ఆదాయ వర్గాలకు ఇతరులకంటే ఎక్కువ ప్రయోజనం చేకూరింది. ఆర్థిక వృద్ధిని మరింత సమగ్రపరచడానికి వీలుగా ప్రభుత్వం శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగం పట్ల ఎ ంతో శ్రద్ధచూపుతున్నది. పదకొండవ పంచవర్ష ప్రణాళిక (2007–2012) కాలంలో ఆ రంగానికి బడ్జెట్ కేటాయింపును అత్యదికంగా పెంచింది. సాంఘిక ఆర్థిక లక్ష్యాల దిశగా ప్రభుత్వ రంగంలో నూతన కల్పనలను సృష్టించడానికి కూడా ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నది.

మన దేశం అంతరిక్ష పరిశోధన, జీవశాస్త్రాలు ముఖ్యంగా బయోఫార్మాస్యూటికల్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో ఎంతో ముందంజవేసింది. దేశీయంగా ప్రాముఖ్యత సంతరించుకున్నపటికీ, మన దేశ టెక్నాలజీ వ్యవస్థలో విదేశీ కంపెనీల ప్రమేయం ఎంతగానో పెరిగింది. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సిబ్బంది ప్రమాణాలు సంఖ్యను మెరుగుపరచాలన్నదే మన దేశం ఎదుర్కొంటున్న ముఖ్య సవాలు విధాన రూపకర్తలు ఈ సమస్యపట్ల శ్రద్ధవహించడం అదృష్టమని చెప్పాలి. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికై అనేక శక్తివంతమైన చర్యలు తీసుకున్నారు. మన దేశ ఎస్‌టిఐ వ్యవస్థ భవిష్యత్తు అనేది అవి ఎంత బాగా విజయవంతం మవుతాయో అన్న విషయంపై ఆధారపడి వుంటుంది.

***అనువాదం : జి.ఎం.ఎస్.రావు***

# ప్రపంచీకరణ యుగంలో పాలనా యంత్రాంగం

ఇరవై ఒకటవ శతాబ్దిలో రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, సాంకేతిక, పర్యావరణ రంగాల్లో ప్రపంచీకరణ ప్రభావం కీలకమైంది. ఫలితంగా బహుళజాతి సంస్థల వృద్ధి, బ్యాంకింగ్, ఆర్థిక సంస్థల సరళీకరణ, ఉదారవాద వాణిజ్యం, కంప్యూటీకరణ, సమాచార, సాంకేతిక అభివృద్ధి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం పెరిగాయి. వివిధ రంగాల్లో వినూత్న విధానాలు, నూతన ప్రక్రియలు, సాంకేతిక పరిజ్ఞానం, సేవలు, సరుకుల విస్తృతి విస్తారమైంది. ప్రస్తుత కాలమాన పరిస్థితులు కొంగొత్త సాంఘిక ఆశలు రేకెత్తడానికి, విలువల వ్యవస్థలను మారడానికి, రాజ్యము, పాలనా వ్యవస్థల స్వభావంలో మార్పులు, చేర్పులు చోటు చేసుకోవడానికి కారణభూతమవుతున్నాయి. ఆర్థిక రంగంపై ప్రపంచీకరణ ప్రభావం మిశ్రమమైంది. పోటీ కారణంతో వచ్చే ఫలితాలకు తోడు ఆర్థిక సంక్షోభాలు వెన్నంటే ఉంటున్నాయి. రాజ్యము బలహీనమవడం, మార్కెట్ ఆధారిత విలువల ప్రచారం, సంపద పోగుపడడంలో నియంత్రణ లేకపోవడంతో పేదరికం, అసమానతలు, సమాజంలో సంక్షోభాలు పెరిగిపోయి అభివృద్ధిపై దుష్ఫలితాలు చూపిస్తున్నాయి.

**ప్రజాపాలనా యంత్రాంగంపై ప్రభావం**

రాజ్యనిర్మాణంలో అంతర్భాగమైన ప్రజాపాలనా యంత్రాంన్ని ప్రపంచీకరణ ప్రభావితం చేస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలపై సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక, సామర్థ్య పెంపు, అంతర్జాతీయ సంస్థల పెరుగుతున్న వత్తిడే దీనికి ప్రధాన కారణం. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రత్యేకించి అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందిస్తున్న ఆర్థిక సాయంతో పాశ్చాత్య దేశాలపై ఆర్థికంగా, రాజకీయంగా, సైనిక పరంగా ఆధారపడడం పెరగడంతో దుష్ఫలితాలు సంభవిస్తున్నాయి. ఇది చాలా దేశాల్లో ప్రతిఫలిస్తోంది, అక్కడి ప్రజలు వారి ప్రాధాన్యతలు, విధానపరమైన ప్రాముఖ్యతలను నిర్ణయించుకోవడంలో నిస్సహాయిలవుతున్నారు. చాలా అభివృద్ధి చెందిన దేశాలు అనుసరిస్తున్న నిర్మాణపరమైన సర్దుబాటు విధానాలను స్థానిక పాలన శక్తిని కాలరాస్తున్నాయని భావిస్తున్నారు.

**ఉమా మేదూరి**

ప్రొఫెసర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఇగ్నో, న్యూఢిల్లీ

ప్రపంచీకరణ కారణంగా కేంద్రీకృత ఆర్థిక ప్రణాళికలు నెమ్మదిగా అంతర్జాతీయ ఆర్థిక ప్రయోజనాలతో అనుసంధానమైన మార్కెట్ నిర్మాణాల వైపుగా రూపుదిద్దుకుంటున్నాయి. దీంతో ఈ సరికొత్త వాతావరణానికి అనువుగా ప్రజల ఆలోచనా పద్ధతులను మార్చుకోవడంపై, కొత్త నైపుణ్యాలను, సామర్థ్యాలను సంపాదించుకోవడంపైనా, పాలనాయంత్రాంగ నిర్మాణం, రాజ్యయంత్రాంగంపైనా ప్రభావం పడుతోంది.

ప్రజా పాలనాయంత్రాగం ఎప్పుడూ పౌరుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ, వారికి ప్రాతినిధ్యం వహిస్తూ, సమానత్వాన్ని రక్షిస్తూ, ప్రజా ప్రయోజనాలను ప్రోత్సహిస్తూ చట్టానికి కట్టుబడి ఉండేది. అధికారిక, ఉన్నతస్థాయి వ్యవస్థ, నిబంధనలు, నియమాలపై ఆధారపడే సాంప్రదాయకంగా వస్తున్న పాలనా యంత్రాంగం కాలక్రమంలో దాని సామర్థ్యం, ప్రభావంపై అత్యంత ముఖ్యమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సోవియట్ యూనియన్ కుప్పకూలిపోవడంతో పాటు ప్రజా పాలనపై పెరిగిపోయిన వ్యయం, పన్నులు, పాలనా యంత్రాంగం తీరుపై పెరిగిన అసంతృప్తి జమిలిగా కలిసి సంప్రదాయ రాజ్య వ్యవస్థ సరైన విధానాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని, ప్రత్యామ్నాయ విధానాల అవసరముందనే భావనకు బలం చేకూరుతోంది. రాజ్యమూ, పాలనా యంత్రాంగం విస్తృత పరిధిలో కొనసాగింపే ధ్యేయంగా పనిచేస్తుంటే, వాటి స్వభావం, పాత్రలో ప్రపంచీకరణ ఫలితంగా గణనీయమైన మార్పు చోటుచేసుకుంది.

ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజాపాలనా యంత్రాంగం పాత్రపై లోతైన కోణాలను ఆవిష్కరించడానికి మేధోపరమైన చర్చలు, వాదవివాదాలు జరుగుతున్నాయి. సంప్రదాయ పాలనా యంత్రాంగంలోని సంక్లిష్టతలు, సంభావ్యతలు కొత్త ఆలోచనకు దారి తీస్తున్నాయి:

- మారుతున్న ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ సంస్కరణలు అవసరం.
- కేవలం కర్తవ్యాలను నెరవేర్చేవిగా ఉన్న ప్రభుత్వ సంస్థల్లో పనితీరు ఆధారంగా పనిచేసే మార్పు రావాల్సిన అవసరం ఉంది.
- సవాళ్లను స్వీకరించే, సేవలందించే, సంక్షేమానికి పాటుబడే సంస్థలుగా అవి మారాలి.

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఎదుర్కొంటున్న సమస్యల కారణంగా ఈ మార్పులు అనివార్యమయ్యాయి. చమురు సంక్షోభం కారణంగా ఏర్పడిన 1970 నాటి ఆర్థిక మాంద్యంతో ప్రభుత్వాల ఆదాయ వ్యయాల్లో పెద్దయెత్తున లోటు ఏర్పడింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు కూడా కింది వాటి గురించి తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి:

- ప్రజాపాలన యంత్రాంగం వ్యయం పెరగడం
- అనేక ప్రభుత్వ కార్యకలాపాల్లో సామర్థ్య లోపాలు, అవినీతితో కూడిన నిర్వహణా రాహిత్యం, నిరవధిక అలసత్వం, వ్యర్థం.
- జావాబుదారీతనం లేకపోవడం, మరియు
- ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాల్లో ప్రజా ప్రయోజనం లోపిస్తుందనే సాధారణ భావన.

సంక్షేమ రాజ్య వ్యవస్థల సామర్థ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇవి ద్రవ్యోల్బణానికి, మార్కెట్ యంత్రాంగాన్ని నిరుత్సాహపరచడానికి, దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలను కాలరాయడానికి కారణమవు తున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అంతర్జాతీయంగా పెరుగుతున్న పోటీ తత్వంతో ముడివడిన సాంఘిక, ఆర్థిక మాంద్యం సంస్కరణల అవసరాన్ని మరింత పెంచుతోంది. ప్రభుత్వ సేవలు చెల్లిస్తున్న మూల్యానికి తగ్గ విధంగా లేవనే విస్తృత ప్రజాభిప్రాయంగా ఉంది. పౌరుల డిమాండ్లు, సాంకేతికత, మార్కెట్‌పై అంతర్జాతీయ మార్పులపైన ప్రజా పాలనా యంత్రాంగం స్పందించకపోవడంతో అనేక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రజల కోర్కెలు, అవసరాలకు స్పందించని, కఠినతరంగా ఉండే అధికారిక వ్యవస్థపై మదింపు జరుగుతోంది.

**మారుతున్న రాజ్యం పాత్ర**

సాంఘిక పాలనలో రాజ్యం కీలక పాత్ర పోషిస్తుంది. సంప్రదాయంగా చాలా దేశాలు రాజ్యమంటే సంక్షేమానికి కట్టుబడి ఉండేదని భావిస్తాయి. ప్రజా సంక్షేమానికి అపరిమితమైన ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ వ్యవస్థలు ఈ దేశాల్లో ఉన్నాయి. అంతర్జాతీయంగా ప్రపంచీకరణ 80, 90 దశకాల్లో వివిధ రంగాల్లో విస్తారంగా వ్యాపించడంతో స్థానిక రాజకీయ, పాలన పద్ధతులతో నిమిత్తం లేకుండా రాజ్యం పోషించే పాత్రలో మార్పులొచ్చాయి. దీంతో ప్రజా పాలనా యంత్రాంగ ప్రక్రియ, ఇతర యంత్రాంగాలు, ప్రభుత్వ వ్యవస్థలు లక్ష్యాలను సాధించడంలో నిరుపయోగమైన నిస్సారమైనవిగా కనిపించడం మొదలెట్టాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా, అనువుగా, సంతృప్తికరంగా తక్షణమే స్పందించడంలో రాజ్యం విఫలం కావడంతో ఈ అసంతృప్తి పెరిగిపోయింది. విస్తృతంగా రాజ్యం వ్యాపించి ఉన్నా, స్పందనలు లోపించాయనే భావన పెరిగిపోయింది.

- పాశ్చాత్యదేశాల్లో ప్రబలంగా కనిపించే వాదన ప్రకారం ప్రభుత్వాలు తమను తాము పరిమితం చేసుకోవాలని శక్తివంతమైన ఉదాహరణ ప్రకారం
- తక్కువ చేయాలి
- పాత తరహా బాధ్యతలతో మోసే బరువులను తగ్గించుకోవాలి, వదిలించుకోవాలి.
- ప్రభుత్వ సేవలను ఆచరణయోగ్యమైన ప్రతిచోటా ప్రయివేటీకరించాలి.
- మార్కెట్ పోటీ, సామర్థ్యానికి తగ్గట్టుగా వాటి కార్యకలాపాలను సంస్కరించుకోవాలి.

ఈ వాదనకు ఆధారం.. మానవ అవసరాలు, కోర్కెలను ప్రభుత్వాల కన్నా మార్కెట్ వ్యవస్థ తీర్చగలదనే భావన నుంచి ఉద్భవించిందే మార్కెట్ నియంత్రణలో ప్రభుత్వ మనే నినాదం. మారుతున్న రాజ్య లక్షణం కూడా కొత్త నిర్మాణాలను, రూపురేఖలను సంతరించుకుంటోంది. ప్రయివేటు మంచిది, ప్రభుత్వం చెడ్డది అనే మార్కెట్ అనుకూల, రాజ్య వ్యతిరేక తత్వం అమెరికా, ఇంగ్లాండ్‌లల్లో 80, 90 దశకాల్లో విస్తారంగా ఉండేది. దీంతో రాజ్యం కేంద్రంగా ఉండే పాత తరహా ఆర్థిక వ్యవస్థ స్థానే మార్కెట్ ఆధారిత నూతన రాజకీయ ఆర్థికాభివృద్ధి వాదానికి బలం పెరిగింది.

**పాలనా యంత్రాంగంలో నిర్వహణా కోణం!**

1960ల నాటి నుంచి సాంఘిక, ఆర్థిక, పర్యావరణ వత్తిడులకు అనుగుణంగా ప్రజా పాలనా యంత్రాంగం మార్పులకు లోనవుతూ వస్తోంది. దీనికి అనువైన పరిస్థితులు 1970ల్లో నెలకొన్నాయి. అంతర్జాతీయంగా ప్రత్యేకించి పాశ్చాత్య దేశాల్లో పాలన విధానాల్లో సమూల మార్పులు చోటు చేసుకోవడం మొదలయ్యాయి. అప్పటి నుంచే సంప్రదాయ ప్రజా పాలనాయంత్రాంగం నిర్మాణం, అధికార వ్యవస్థ, సహేతుకత, కేంద్రీకృత అధికారాలపై ప్రశ్నలు తలెత్తాయి. వర్తమాన పరిస్థితుల్లో పాత పాలన యంత్రాంగ విధానాలు చెల్లుబాటుకాని స్థితి ఏర్పడిరది. ప్రజా సేవా దృక్పథం, విధానాలు, పద్ధతులకు ప్రాముఖ్యత ఇచ్చే పాత తరహా ప్రజాపాలనా యంత్రాంగం ఫలితాలను సాధించే సామర్థ్యానికి, ఆర్థిక రంగానికి దారి నివ్వడం మొదలెట్టినట్లు కనిపిస్తుంది. వ్యాపారంలో వృద్ధికి నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ప్రాధాన్యత పెరిగింది.

"నూతన ప్రజా నిర్వహణ" కింద నిర్వహణా విధానాలు, మార్కెట్ యంత్రాంగం, పోటీతత్వం, వినియోగదారుడే ముఖ్యమనే వాటికి ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది.

19వ శతాబ్దం చివర, 20వ శతాబ్ది మొదట్లో చాలా దేశాల్లో పాలన సామర్థ్యమంటే నిరంకుశత్వానికి సంబంధించినదే! అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు కూడా విద్యుత్, నీటి సరఫరా వంటి ప్రజా ప్రయోజన రంగాలను ప్రభుత్వమే నిర్వహించడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందనే వాస్తవాన్ని నేర్చుకోవాల్సి వచ్చింది. దీంతో గణనీయ స్థాయిలో మౌలిక సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ పెట్టుబడుల కారణంగా ఆర్థికాభివృద్ధి సాధ్యమైంది. ఆ తరువాత ప్రత్యక్ష ప్రభుత్వ పెట్టుబడులున్న రంగాల్లో ప్రయివేటీకరణ, ఔట్‌సోర్సింగ్ వాటికి స్థానం లభించింది.

ద్రవ్య విధానాల కారణంగాను ప్రభుత్వ రంగ పెట్టుబడులపై పెరిగిన అసంతృప్తి బ్రిటన్, కెనడా, న్యూజీలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల ఆలోచనలో కీలకమైన మార్పుకు దోహదపడింది. ఈ దేశాల్లోని రాజకీయ నాయకత్వం ప్రజా పాలన నిర్వహణలో మార్పులు తీసుకొని రావడానికి అనుకూలంగా ఉండేది. ప్రభుత్వ రంగ వ్యవస్థల్లో మార్పులకు మేధోపరమైన అనుకూలతలు కూడా దోహదపడ్డాయి. ఈ కొత్త హక్కు తత్వశాస్త్రం అన్నింటికన్నా మార్కెట్‌ను ఉన్నతమైందిగా భావిస్తుంది. బలమైందిగా గుర్తిస్తుంది. దీన్ని అన్ని ప్రజా సంబంధమైన సాంఘిక రంగాలకు వర్తింప చేసేదిగా సూత్రీకరించారు. ఈ నేపథ్యంలో ఉదారవాద ఆర్థిక నిపుణులు ప్రభుత్వ పెద్దరికాన్ని ప్రశ్నించారు. సమాజంలోని అన్ని వర్గాలను కలిపే శక్తి స్వేచ్ఛా విపణికి మాత్రమే ఉందని వాదించారు. నిరంకుశత్వాన్ని కాదనే స్కూళ్ల అనుభవాల నుంచి కొత్త హక్కు సిద్ధాంతకర్తలు ప్రేరణ పొంది ప్రతిపాదించిన దాని ప్రకారం ప్రభుత్వ పాత్ర సాంఘిక సహాయాన్ని అందించడానికి మాత్రమే పరిమితం చేస్తూ సాంఘిక న్యాయాన్ని, సంక్షేమాన్ని అందించాలనే చట్టబద్ధమైన భావనకు తిలోదకాలివ్వాలి. దీంతో మార్కెట్ శక్తుల ప్రవేశం, సేవలందించడంలో నిర్వహణ సామర్థ్యానికి ప్రాధాన్యత పెరగడం మొదలైంది.

1980, 90ల్లో నిర్మాణాత్మక సర్దుబాటు, స్థిరీకరణ కార్యక్రమాలను భారత్ వంటి అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు పాటిస్తూ దేశీయ మార్కెట్లను సరళీకృతం చేయడం, ప్రయివేటీకరణ, ఉదారవాద ఆర్థిక విధానాలు, బలమైన మౌలిక ఆర్థిక, వాణిజ్య, పరపతి విధానాలకు పెద్దపీట వేశాయి. ఈ విధానం ప్రభుత్వ పాత్రను ఆర్థిక జోక్యాన్ని తగ్గించుకుంటూ కేవలం ద్రవ్య విధానాలు, ఆస్థి హక్కులు, విద్యా, ఆరోగ్య, మౌలిక సౌకర్యాల కల్పనకు పరిమితం చేసింది.

**ప్రజాపాలనా యంత్రాంగం: తలెత్తుతున్న సవాళ్లు**

వర్తమాన పరిస్థితుల్లో అంతర్జాతీయంగా ప్రభుత్వ సాధనమైన పరిపాలనా యంత్రాంగం సమూల మార్పులకు లోనవుతోంది. అధికార పాలనా యంత్రాంగమంటే అనుకూలమైన, చురుకైన, నష్టాలను భరించడానికి సిద్ధపడే, వ్యాపార లక్షణాలున్న, ప్రభుత్వాన్ని, ప్రజా సేవా విధానాలను సవరించుకుంటూ సమాచార, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆచరణలో పెడుతూ సుపరిపాలనకు తావిచ్చేదిగా ఉండాలనే భావన పెరుగుతోంది. అభివృద్ధి బాటలో ప్రయాణించడానికి అంతర్జాతీయ బాధ్యతగా భావించే స్థాయికి మార్కెట్, ప్రభుత్వం, సమాజం తమను తాము పునర్నిర్వచించుకొనే విధంగా మారాలనే వత్తిడి పెరుగుతోంది. ఇది ప్రజా పాలనా యంత్రాంగానికి కొత్త సవాళ్లను విసురుతోంది. వాటిలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి:

**రాజ్యం పాత్రను పునర్నిర్వచించాలి!**

రాజ్యంపై ప్రపంచీకరణ ప్రభావం నిస్సందేహంగా భారీగానే ఉంటుంది. దాని విధానాలు, సంస్థలు, వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. బలమైన కార్పొరేట్ రాజ్యం ఉనికిలోకి రావడంలో ప్రజా రంగం, పౌరుల ప్రాతినిధ్య పాత్ర కుచించుకొని పోతున్నట్లు కనిపిస్తుంది.

రాజ్యం పాత్ర మార్పుకు గురికావాల్సి ఉంటుంది. సోషలిస్టు దేశాలతో పోలిస్తే ఉద్దేశపూర్వంగా మర్చిపోయేది లేకపోతే, దాటవేసే అంశం ఏంటంటే మార్కెట్ ఆర్థిక విధానాలు అమలు కావాలంటే సరిపడా సంస్థాగత మౌలిక సదుపాయాలకు ప్రయివేటు వాణిజ్యానికి, విధానకర్తలు ఇద్దరికీ మార్కెట్ సంబంధిత ప్రోత్సాహాలకు, మార్కెట్ పరిరక్షణ తోడుగా నిలవాల్సి ఉంటుంది. మార్కెట్ శక్తుల చక్కగా పనిచేయాలంటే బలమైన రాజ్యం ఉండాల్సిన అవసరం తప్పకుండా ఉంటుంది. సామాజిక కార్యాచరణతో పాటు ప్రభుత్వ, ప్రయివేటు ప్రయోజనాలను పరిరక్షించే సరికొత్త ప్రాముఖ్యతతో కూడుకున్న పాత్రను రాజ్యం పోషించాల్సి ఉంటుంది. వర్తమాన పరిస్థితుల్లో రాజ్యానికి బహుముఖ పాత్రలను పోషించాలి. రాజ్యం ప్రజాస్వామయయుతంగా ఉండాలి, పాలుపంచుకొనే విధంగా ఉండాలి, క్రమబద్ధీకరించే విధంగా, ఉత్పాదకత పెంచే విధంగా ఉండాలి. పాలనా ప్రక్రియలో ప్రజలే కీలకమైన అంశం. అప్పుడు మాత్రమే ప్రపంచీకరణలోని దుష్ప్రభావాలను తగ్గించుకోవడం సాధ్యమవుతుంది.

మార్కెట్ శక్తులకు అనువైన వాతావరణం కల్పించడం ద్వారా అవి చక్కగా తమ కార్యకలాపాలను నిర్వహించుకోవడంతో పాటు సాంఘిక బాధ్యతను కూడా నెరవేర్చే వాతావరణాన్ని సృష్టించడానికి రాజ్యముండాలని ఆర్థిక పాలన సామర్థ్యం కోరుతుంది. మార్కెట్‌లో నియమాలను రూపొందిస్తూ మార్కెట్ సంస్థలను ఏర్పాటు చేస్తూ వాటిని క్రమబద్ధీకరించడంలో రాజ్యం పాత్ర ముఖ్యమైంది. సుస్థిర ఆర్థికతను సాధించడంలో, ఆరోగ్యకర పోటీ వాతావరణాన్ని ప్రోత్సహించడంలో పాలనా పరమైన మద్దతు అవసరం ఉంది.

రాజ్యం ప్రజాస్వామయయుతంగా ఉండాలి, పాలుపంచుకొనే విధంగా ఉండాలి, క్రమబద్ధీకరించే విధంగా, ఉత్పాదకత పెంచే విధంగా ఉండాలి. తెలివైన ప్రజాస్వామ్య రాజ్యానికి కింద పేర్కొన్న అంశాలు మైలురాళ్లుగా నిలుస్తాయి:

- బలమైన పాలన సంస్థలు, చట్టం
- నిష్పాక్షిక, స్వతంత్ర్య న్యాయవ్యవస్థ
- ఆర్థిక కార్యకలాపాలకు చక్కటి చట్ట నిబంధనలు
- బహిరంగ, పోటీతో కూడుకున్న ఆర్థిక పర్యావరణం
- ధరల స్థిరీకిరణ, ద్రవ జవాబుదారీతనం
- సమానమైన పన్ను విధానం
- అభివృద్ధి చెందిన, పోటీ పడే శ్రామికులు, ఆర్థిక, పెట్టుబడి మార్కెట్లు
- సరిపడా క్రమబద్ధీకరణ, నియంత్రణ, అమలు చేసే సామర్థ్యాలకు చట్టపరమైన ప్రయివేటీకరణ, ప్రయివేటు శక్తులకు సేవలను ఔట్ సోర్సింగ్ చేయడం.
- చిన్న, మధ్య, సూక్ష్మ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తూ వాణిజ్య ప్రోత్సాహంలో ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం.

స్థూలంగా చెప్పాలంటే సరికొత్త లక్షణాలున్న రాజ్యం అవతరించాల్సి ఉంటుంది. ఆ రాజ్యం వ్యవస్థలను, సేవలను క్రమబద్ధీకరిస్తూ సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉంటూ, మార్కెట్ వ్యతిరేక శక్తులను తొలగిస్తూ, ఉన్నత ప్రమాణాలను నెలకొల్పొతూ, ఉద్యోగులు, యజమానులు, వినియోగదారుల ప్రయోజనాలను కాపాడడానికి సరిపోయే చట్టాలను తయారు చేసి అమలు చేసే విధంగా ఉండాలి. మార్కెట్ క్రమబద్ధీకరణ అంటే స్థూలంగా ఉద్యోగులు, యజమానులు, వినియోగదారులు, వాటాదారులు, మార్కెట్ ఆధారిత సంస్థలు వైవిధ్యభరితమైన పోటీ ప్రయోజనాలను సంయుక్తంగా ఉండాలి. ఆరోగ్యకరమైన పోటీని, ధరలను, నాణ్యమైన సేవలను, వినియోగదారుల పరిరక్షణను రాజ్యం క్రమబద్ధీకరణ కల్పించాల్సి ఉంటుంది.

**పౌర సమాజాన్ని అనుబంధ ప్రజాస్వామ్య ఆదర్శంగా చూడాలి!**

మారిన వర్తమాన నేపథ్యంలో ఆవిర్భవించిన వ్యక్తిత్తవాదం మార్కెట్ శక్తులతో నియంత్రించబడే ప్రభుత్వం, మార్కెట్ ఉన్న ఏ సమాజానికీ అనుకూలమైంది కాదు. అందువలనే రాజ్యము, మార్కెట్లు రాజ్యేతర సంఘాలు, పౌర సమాజ సంస్థల రూపంలో ప్రత్యామ్నాయాన్ని చూపించాల్సి ఉంటుంది.

18, 19వ శతాబ్దాల్లో రాజ్యపు రాజకీయ ఆవరణకు దూరంగా, వెలుపలి రంగంగా పౌర సమాజం ఆవిర్భవించింది. ఈ పౌర సమాజం పాశ్చాత్య దేశాల రాజకీయ సంస్కృతి, హేతుబద్ధమైన నిర్ణయాల్లో మూలాలను ఏర్పరుచుకొని రాజ్యము, ప్రభుత్వానికి భిన్నంగా పౌర సంఘంగా రూపొందింది. రాజ్యం ఆవరణ నుంచి ప్రత్యేక ప్రతిపత్తి ఉన్న ప్రజా సంఘాల సామూహిక వ్యవస్థగా ఉన్న పౌరసమాజానికి దాని సభ్యుల తరుపున రాజ్యాన్ని ప్రభావితం చేసే ప్రాధాన్యత ఉన్న పాత్ర ఉంది.

మార్కెట్లు ఎప్పుడూ లాభాపేక్షతో నడుస్తున్నందున, రాజ్యానికున్న సామర్థ్యలేమి, స్పందించలేని గుణం కారణంగా తక్కువ నిరంకుశత్వం, అనుకూలమైన, సమీకృత లక్షణాలతో ప్రజలకు చేరువయ్యే పౌరసమాజాలకు ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది. వారి సంక్షేమాల విషయంలో వాదించడంలో పౌరులకు కీలక పాత్ర ఉంది. పౌర సమాజాల అభివృద్ధిని "సామూహికవాదం" పరిగణించడం జరిగింది. రాజ్యం, మార్కెట్ తీసుకొనే సుదూర నిర్ణయాలు సమూహాల జనవాసాలపై పెద్దగా ప్రభావం కనిపించకపోవచ్చు. ఇప్పుడు కొత్తగా వచ్చిన "సామూహికవాద" ఉద్యమం వేగం పుంజుకుంటూ (స్థానిక, స్వచ్ఛంద, వృత్తితరహా మొదలైన) నూతన సమూహాలతో కూడుకున్న సమాజానికి పరస్పరం సహకరించుకొనే శక్తిని ఇస్తోంది. కో-ఆపరేటివ్‌లకు, స్థానిక సంస్థలకు, సమూహాలకు రాజ్యం తన అధికారాలను సాపేక్షికంగా బదలాయించాలనే వాదన నెమ్మదిగా పెరుగుతోంది. ఇది ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు దారి తీస్తుంది. స్వేచ్ఛా విపణికున్న పరిమితులకు మూడో మార్గంగా ప్రభుత్వం, పౌరులు, ప్రయివేట్ సెక్టార్ సంస్థల మధ్య సంబంధాన్ని బలోపేతం చేయాల్సిన ప్రాముఖ్యతను పెంచుతుంది.

**రాజ్యం-మార్కెట్ మధ్య అనుబంధం**

అత్యంత ఉదారవాద ఆర్థిక వ్యవస్థలున్న దేశాల్లో కూడా ఆర్థిక జీవితానికి రూపురేఖలిచ్చే పాత్రను రాజ్యమే పోషిస్తోంది. మార్కెట్ ఎకానమీకి బలమైన ప్రభుత్వ సంస్థల పునాది అవసరం ఉంది. అది వాణిజ్యాభివృద్ధికి దోహదపడుతుంది. సరిపోయే క్రమబద్ధీకరణ, పర్యవేక్షణ యంత్రాంగాల ద్వారా నెరవేరుతుంది. ఈ సందర్భంలో పాలనా యంత్రాంగమంటే వాణిజ్య పునర్ నిర్మాణం, ఆర్థిక రంగం, మౌలిక రంగాల్లో సంస్కరణలు వంటి చర్యల ద్వారా సరైన కార్పొరేట్ పాలనతో చక్కటి, బలమైన వాణిజ్య విధానాలను రూపొందించేది. రాజ్యము-మార్కెట్ సంబంధాల నేపథ్యంలో రాజ్యం పాత్రగా ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ, నియంత్రించేదిగా చెప్పుకోవాలి. దీనికి పోటీ మార్కెట్ వాతావరణాన్ని కల్పించడం అవసరం. దీంతో పాటు కమ్యూనిటీ కార్యకలాపాలనను ప్రోత్సహించాలి. ధరలను నిర్ణయించాలి. మార్కెట్ శక్తుల సామర్థ్యాన్ని అంచనా వేస్తూ, పర్యవేక్షిస్తూ మార్కెట్ వైఫల్యాలను సరిదిద్దడంలో చొరవ తీసుకోవాలి.

అభివృద్ధి విధానాల రూపకల్పనలో రాజ్యానికి ఎప్పుడూ కీలక పోషిస్తుంటుంది. దీనికి విధానాల పరిరక్షణ అవసరం. అందుకు అనువైన, సుస్థిరమైన రాజకీయ, సాంఘిక వాతావరణాన్ని రాజ్యం కల్పించాలి. సరైన సంస్థాగతమైన వాతావరణ కల్పన, విధానాల అమలు ముఖ్యం.

అయితే ఉన్నట్లుండి విస్తారంగా విస్తరించిన అంతర్జాతీయ ఆర్థికవాదం రాజ్యం యొక్క సామర్థ్యాన్ని, దాని సంస్థల ఆర్థిక రూపకల్పనలో శక్తిని ప్రశ్నిస్తోంది. మార్కెట్ ఆధారిత కార్యక్రమాలను అమలు చేయలాంటే పాలన, రాజకీయ నిర్మాణం అవసరమని నెమ్మదిగా అర్థం అవుతోంది. జోక్యం చేసుకొనే రాజ్యం పాత్రకు ప్రాముఖ్యత పెరుగుతోంది. అయితే ప్రభుత్వ జోక్యం ఎప్పుడూ కూడా మార్కెట్లు చక్కగా పనిచేయడానికి దోహదపడాలి. ప్రజలకు అనుకూలంగా ఉండాలి. సామాజిక బాధ్యతతో కూడుకొని ఉండాలి. రాజ్యం-మార్కెట్ మధ్య సహకారానికి ప్రభుత్వ పాత్ర ఈ విధంగా ఉండాలి:

- సంపూర్ణంగా ఆర్థిక విధానాలను అందించాలి.
- అవసరమైన మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయాలి.
- మార్కెట్ వ్యతిరేక శక్తులను నిర్మూలించడం.
- సేవా ప్రమాణాలను నెలకొల్పడం.
- సంబంధిత రంగంలో ప్రయివేటు పోటీ దారుల మధ్య ఆరోగ్యకరమైన పోటీకి దోహదపడడం.
- మార్కెట్లో పోటీదారుల కోసం సరైన క్రమబద్ధీకరణ, చట్ట నిర్మాణాలను ఏర్పాటు చేయడం.
- వాటాదారులు, యజమానులు, ఉద్యోగులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం. మరియు
- మార్కెట్‌లో పోటీదారులకు పెట్టుబడులను సమకూర్చడం.

*తరువాయి 54వ పేజీలో...*

ఏప్రియల్ 23 వావిలాల వర్ధంతి సందర్భంగా ...

# గాంధేయవాది వావిలాల గోపాలకృష్ణయ్య



స్వాతంత్ర్య సమరంలో, రాజకీయ రంగంలో, సంఘ సంస్కరణోద్యమంలో, వయోజన విద్యారంగంలో గ్రంథాలయోద్యమంలో ఎనలేని కృషిచేసిన ఆంధ్రుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. ఏరంగంలో వున్నా గాంధేయవాదిగానే జీవితం గడిపారు. స్వార్థం ఎరగని మహా పురుషుడు ఆయన.

1906 సెప్టెంబర్ 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లి గ్రామంలో జన్మించారు. తండ్రిపేరు నరసింహం, తల్లి పేరిందేవి. జాతీయ నాయకుడు గోపాలకృష్ణ గోఖలే స్ఫూర్తితో తమ నాల్గవ సంతానినికి గోపాలకృష్ణయ్య అని నామకరణం చేశారు తల్లిదండ్రులు. ప్రాథమిక విద్య సత్తెనపల్లి మిషన్ స్కూల్‌లో కొనసాగింది. ఉపాధ్యాయుడైన అద్దంకి యజ్ఞనారాయణ ఉపన్యాసాలు వావిలాలను బాగా ప్రభావితం చేశాయి.

**రాజకీయ రంగంలో...**

చిన్నతనంలోనే రాజకీయ రంగంలో ప్రవేశిస్తే స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొనవచ్చని వావిలాల నమ్మారు. 1920 ఆగస్టు 1న తిలక్ మరణించారు. ఆరోజు దేశవ్యాప్తంగా మౌనంగా ఊరేగింపులు, బహిరంగ సభలు జరిగాయి. వావిలాలకు అప్పుడు 14 సంవత్సరాల వయసు. ఊరేగింపులో పాల్గొనటానికి తన దగ్గర ఖద్దరు లేదు. ఒక రైతు వద్ద గడ్డిమోపు, దానికి కట్టిన ఖద్దరు గుడ్డ చూశాడు వావిలాల. ఆ రైతు పేరు అడుసుమిల్లి నారయ్య. వావిలాల ఆ ఖద్దరు గుడ్డను తీసుకుని దానికి బదులు మల్లు గుడ్డను ఇచ్చాడు. ఊరేగింపులో పాల్గొన్నాడు.

1920 నాటికి జాతీయ ఉద్యమం శాసన ధిక్కారం, నిర్మాణ కార్యక్రమాలపైకి మళ్లింది. ఖద్దరు ప్రబోధం, రాట్నాలు నెలకొల్పడం, భీమవరపు నరసింహారావుతో కలిసి సత్తెనపల్లిలో ఇంటింటికి వెళ్లి స్వరాజ్య భిక్ష అని బియ్యంగాని జొన్నలు గాని మరేదైనా సేకరించడం వీటిలో నిమగ్నమయ్యాడు వావిలాల.

డా. ఇమ్మానేని సత్యసుందరం
ఫ్రీలాన్స్ రచయిత

1921లో గాంధీజీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమంలో వావిలాల పాల్గొని అరెస్టయ్యారు. 1923 డిసెంబర్‌లో కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభలో కార్యకర్తగా పాల్గొన్నారు. గుంటూరులో 1930లో దేశభక్త కొండా వెంకటప్పయ్య ఉన్నవ లక్ష్మీనారాయణ గార్ల నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహ శిబిరాలు ఏర్పాటయ్యాయి. వారు సత్తెనపల్లికి రాగానే వావిలాల అందులో చేరారు. జూన్ 5న అరెస్టు అయ్యారు. తొమ్మిది నెలల పాటు కఠిన కారాగార శిక్ష అనుభవించి 1931లో విడుదలయ్యారు.

1942లో క్విట్ ఇండియా ఉద్యమం నాటికి వావిలాల కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు, యుద్ధ నిధులు వసూలు చేయడాన్ని వ్యతిరేకించారు. ఆ సమయంలో ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు పార్టీ బాగా బలం పుంజుకుంది. అయినా, 1947 అసెంబ్లీ ఎన్నికలలో సత్తెనపల్లి నుంచి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. వావిలాలను అరెస్టు చేసి మద్రాసు జైలులో ఉంచారు. హైదరాబాద్ సంస్థానంపై పోలీసు చర్యను కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తే, వావిలాల సమర్థించారు. వావిలాల అప్పటి నుండి కమ్యూనిస్టు పార్టీని వదిలి ఇండిపెండెంట్‌గానే ఉన్నారు. 1952 నుండి 1972 వరకు రెండు దశాబ్దాలుపాటు సత్తెనపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 1967 మార్చిలో జరిగిన శాసనసభ ఎన్నికలలో వావిలాల పోటీ చేసి గెలిచారు. ఖర్చు చేసింది కేవలం నాలుగువేల రూపాయలు. శాసనసభ్యునిగా తన జీతాన్ని స్వచ్ఛందంగా 10శాతం తగ్గించుకున్నారు. తన నియోజక వర్గంలోని గ్రామాలలో తిరిగి అక్కడ ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేవారు.

యోజన

**మే 2014** ప్రత్యేక సంచిక **" ఇంధన భద్రత "** అనే ప్రత్యేకాంశంతో వెలువడనుంది.

**జూన్ 2014** ప్రత్యేక సంచిక **" భారతీయ వ్యవసాయం "** అనే ప్రత్యేకాంశంతో వెలువడనుంది.

**యోజన పత్రికలో తమ వ్యాసాలు ప్రచురించగోరువారు 'పేజిమేకర్ 6.5/ అనుఫాంట్ 6.0'లో చేసి సాఫ్ట్‌కాపీ (ఇ-మెయిల్ లేదా సిడి) తోపాటు హార్డ్‌కాపీని పోస్టుద్వారా తప్పనిసరిగా పంపాలి. వ్యాసంతోపాటు హామీ పత్రాన్ని జతచేయడం మరిచిపోవద్దు.**

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక చేరకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040-23310162 పై సంబంధిత వ్యక్తితో నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాలకోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

*- సీనియర్ ఎడిటర్*

రాజకీయ రంగానికే వన్నె తెచ్చిన వ్యక్తి వావిలాల. ఏ పార్టీలోనూ సభ్యులుగా లేకుండా, ధనము, కార్యకర్తలు లేకుండా రాజకీయ రంగంలో ప్రవేశించడం అంత తేలిక కాదు. రాజకీయ రంగంలోనూ ఒక వ్యక్తిగానే సేవలు అందించారు. కొంతకాలం కమ్యూనిస్టులతో కలిసి రైతు కూలీ, రైతు యువజనోద్యమాల్లో పాల్గొన్నారు.

**ప్రజాసేవే ముఖ్యం :** ఏ నాయకుడికైనా ప్రజాసేవే ముఖ్యమని నిరూపించారు. అధికార భాషా సంఘానికి అధ్యక్షులుగా, స్వామి రామానంద తీర్థ విశ్వ విద్యాలయానికి ఉపాధ్యక్షులుగా, మద్య నిషేధ కమీషన్ అధ్యక్షులుగా పనిచేశారు. వావిలాల అయితే వేతనం తీసుకోలేదు. రెండవ తరగతిలోనే ప్రయాణం చేసేవారు.

వావిలాల విద్యారంగానికే తన సేవలను అందించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ స్థాపనకు కృషిచేశారు. వివిధ విశ్వ విద్యాలయాల సెనెట్ సభ్యులుగా వున్నారు. అధికార భాషగా తెలుగు అమలు చేయాలని ఆయన ఆశ. ఆ దిశగా కృషి చేశారు.

వావిలాల మద్యనిషేధోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1934లోనే దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుని సత్తెనపల్లి ఆహ్వానించి గ్రంథాలయ సభలు నిర్వహించారు. వావిలాల పట్టుదల మేరకు 1961లో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రంథాలయ శాఖను ఏర్పాటు చేసింది. వావిలాల ఆశయాలు కొనసాగించేందుకు 1991 నవంబర్‌లో వావిలాల ట్రస్టు ఏర్పడింది.

ఏ కళాశాల, విశ్వ విద్యాలయాల్లోనూ చదువులోని వావిలాల ఆర్థిక, రాజకీయ సాంఘిక విషయాలపై పట్టు సాధించారు. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ చాలా గ్రంథాలు, వ్యాసాలు రాశారు. ఆంధ్రపత్రిక, భారతి పత్రికలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు.

పద్మభూషణ్, కళాప్రపూర్ణ బిరుదులు పొందిన వావిలాల 2003 ఏప్రిల్ 23న హైదరాబాద్‌లో కన్నుమూశారు. ■

*52వ పేజీ తరువాయి...*

## ప్రపంచీకరణ యుగంలో పాలనా యంత్రాంగం

**రాజ్యం, సమాజాన్ని ఏకీకృతం చేయడం!**

అనేక సాంఘిక సంస్థల రూపాలతో కూడి ఉన్న రాజ్యం ప్రభుత్వ పాలనలో చురుకైన పాత్ర పోషిస్తుంది. అందువలన రాజ్యం, సమాజం మధ్య భాగస్వామ్యంతో కూడుకున్న ఏకీకృత వ్యవస్థ సృష్టికి ప్రాధాన్యత పెరుగుతోంది. దీని కోసం క్షేత్రస్థాయిలో కమ్యూనిటీలు స్వయం పాలన దిశగా, వారి వనరులు, అవసరాలపై నియంత్రణ కల్పించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సమిష్టి స్వయం సహాయక దృక్పథాలు అనేక రూపాల్లో వస్తున్నాయి. వీటి ద్వారా అటవీ పరిరక్షణ, నీటి పంపిణీ, సాగు వంటి అనవరాలను క్షేత్రస్థాయిలో స్వయంప్రతిపత్తితో నిర్ణయించుకోవడం సాధ్యమవుతోంది.

**రాజ్యం, సమాజాన్ని ఏకీకృతం చేయడానికి సరైన వ్యూహాలు అవసరం:**

- సమీకృత, సమన్వయ ప్రక్రియలను కొనసాగించడం, అభివృద్ధి చేయడం, బలోపేతం చేయడం.
- సంస్థాగత అభివృద్ధికి దోహదపడడం ద్వారా వనరుల సేకరణ, సమన్వయం, సహకారం సాధ్యమవుతుంది.
- పారదర్శకత, సాధికారత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం. మరియు
- మానవ సామర్థ్యాలను బలోపేతం చేయడం.

అభివృద్ధి చెందిన, చెందుతున్న అన్ని దేశాలు కూడా సంప్రదాయ ఆవరణలోనే పాలన వ్యవస్థలను కలిగి ఉన్నాయి. అయితే అతి బలమైన ప్రపంచీకరణ ప్రభావంతో ప్రజా పాలన సంస్థల విలువలు తీవ్ర ఒత్తిడికి, మార్పుకు గురవుతున్నాయి. అందువలన సరైన సంస్కరణల ద్వారా ప్రపంచీకరణ దుష్ఫలితాలను నిరోధించడానికి దాన్ని ప్రజాస్వామీకరణ చేసే చేయాలనే వాదనలు పెరుగుతున్నాయి. దీని కోసం పాలనా యంత్రాంగాల సామర్థ్యాలను పెంపు చేయడం, రూపురేఖలను మార్చడం ద్వారా కొత్త లక్ష్యాలను సాధించవచ్చు. దీంతోపాటు ప్రజల ప్రయోజనాలకు పెద్దపీట వేసే లింగ భేదం లేని సుస్థిర అభివృద్ధికి పాటుపడే దృక్పథాన్ని అవలంభించాలి. ఇక అభివృద్ధిని కొనసాగించే దిశగా రాజ్యం తన పాత్రను పరిమితం చేసుకుంటూ పౌరసమాజానికి, మార్కెట్‌కు వాటి అనుసంధానికి తావిచ్చే విధంగా ఉండాలి. అధికార యంత్రాంగం సవాళ్లను ఎదుర్కొనడానికి ఈ కింది వాటికి సిద్ధంగా ఉండాలి:

- రాజ్యానికి సంబంధించిన రంగాలను, రాజ్యానికి వెలుపల ఉన్న క్షేత్రాలను పునర్ నిర్వచించాలి. వీటి మధ్య సహకార, అనుసంధానికి అనువైన యంత్రాంగాలను సృష్టించాలి.
- విశ్వాసాన్ని సుస్థిరతను, పరిరక్షణను కల్పించడానికి అవసర మైన, అనువైన చట్టాలను, నిబంధనలను రూపొందించాలి.
- వృత్తిపరమైన సివిల్ సర్వీసు అధికారుల తయారీలో అవసరమైన పోటీతత్వం, నైపుణ్యాలు, ప్రజా సేవా దృక్పథం, సమీకృత పౌర అనుకూల నైతికత సాధించాలి.

*అనువాదం : జి. దత్తాత్రేయ*

# అమ్మకపు పన్ను: భవిష్యత్ సంస్కరణలు, సవాళ్లు

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోంది. సామాజిక న్యాయాన్ని కాపాడుతూ, వృద్ధి రేటుని పెంపొందించాలనేది భారత ఆర్థికాభివృద్ధి లక్ష్యం. ఈలక్ష్యం కారణంగా నిర్దేశిత ప్రణాళిక కాలంలో గుర్తింపు కలిగిన వృద్ధిరేటు ప్రభావం ఆర్థిక వ్యవస్థ మీద పడుతుంది. కాని ఆర్థికవృద్ధి రేటు మొత్తం గణనీయంగా పెరిగినప్పటికీ, అనుకున్న అంచనాలను దాటి ముందడుగు వేయలేకపోయింది. ఇలాంటి పరిస్థితులను పోలిన ఇతర దేశాలు ఇదే సమయంలో భారీ వృద్ధి రేటును సాధించాయి. వృద్ధిరేటు తగ్గుముఖం పట్టి ఖర్చులు భారీగా పెరిగిపోయి ఆర్థిక సమతుల్యత లేక 1991నాటి సమూల మార్పుల అమలు కార్యక్రమం పతనం అంచుకి చేరింది.

**పన్నుల సంస్కరణలు**

1991లో పన్నుల విధానాల్లో చేపట్టిన సంస్కరణలే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని చెప్పవచ్చు. మొదటగా ప్రత్యక్ష పన్నుల్లో ధరల నిర్ణయాన్ని సూక్ష్మంగా హేతుబద్ధీకరించారు. ఏదిఏమైనా పన్నుల విధానాల్లో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా మిగులు బకాయిలు ఆదాయం మీద బహుముఖ ప్రభావాన్ని చూపి పన్నుల విధానాల్ని అమలు చేయడం కష్టతరమవుతున్నది. పర్యవసనంగా ఆదాయపన్నుల చట్టాన్ని తిరిగి రాయాల్సి వచ్చింది. సవరించిన చట్టాన్ని ప్రత్యక్ష పన్నుల కోడ్‌గా (డి.టి.సి) పిలిచారు. దీనికింద వివిధ రకాల పన్నులను తీసుకొచ్చారు. ఆదాయపుపన్ను, వాటాల(డివిడెంట్) పంపిణీ పన్ను, లబ్ధి పన్ను మరియు సంపద పన్ను మొదలయిన వాటి ద్వారా ప్రత్యక్ష పన్నుల విధానం ఆర్థికంగా స్థిరత్వ సాధనను సుసాధ్యం చేస్తుంది.

**మహేష్ సి. పురోహిత్**
సంచాలకులు, ప్రజా అర్థశాస్త్రం, విధాన పరిశోధన సంస్థ, న్యూఢిల్లీ

ఇదే ఎక్సైజు సుంకం, అమ్మకం పన్ను వంటి పరోక్ష పన్నుల విషయంలో వివిధ రకాల పన్నుల ధరలను తగ్గించడానికి వీలుంటుంది. వాటిని హేతుబద్ధంగా క్రమబద్ధీకరించ వచ్చు. పన్నుల విధానంలో ద్వంద్వ వ్యాట్ పద్ధతి అత్యంత లాభదాయకమయినది. ఇది ఆర్థిక వ్యవస్థ ఎప్పటికీ దెబ్బతినకుండా రక్షించగలుగుతుంది. అయినప్పటికీ ఇది కేవలం స్వల్పకాలిక సంస్కరణే! ద్వంద్వ వ్యాట్ విధానం పన్నుల వ్యవస్థలోని అన్ని లోటుపాట్లను గణనలోకి తీసుకోలేదు. ఈ విధానం ఇప్పుడు ఈ కింది బలహీనతలతో సతమతమవుతుంది.

- కేంద్ర వ్యాట్ వ్యాపార వస్తువుకు సంబంధించి చాలా అంశాలు వెలుగు చూస్తాయి. ధర నిర్ణయ సమూహాలు విలువ నిర్దేశించే దశలో అధికసంఖ్యలో న్యాయపరమయిన చిక్కులు ఎదురవుతాయి.
- సేవల మీద కేంద్రం పన్నులు విధిస్తుంది. ఆ పన్నులు వస్తువుల మీద వేరుగా వుంటాయి. ఇవి కౌలు ఒప్పందం లేక పన్నుల ఒప్పందంలో భాగంగా సరఫరా చేసిన సరుకుల మీద పన్ను విధింపులో ప్రతిబంధకాలకు కారణాలయ్యాయి.
- ఈ విధానంలో తటస్థ వైఖరి లేకపోవడం కారణంగా అసమర్ధంగా, పరిమితమయినదిగా కొనసాగుతుంది.
- కేంద్ర వ్యాట్ కింద అమ్మకపు పన్ను, అమ్మకపు పన్ను కింద కేంద్ర వ్యాట్ ప్రక్రియ కొనసాగుతుంది. ఇది కేంద్ర వ్యాట్ ప్రక్రియ కొనసాగుతుంది. ఇది కేంద్ర అమ్మకపు పన్నుకు వర్తిస్తుంది.
- ప్రస్తుత సుంక విధానం దిగుమతులకు పక్షపాతంగా వుంది. ఇది అంతర్గతంగా కనిపించని సుంకాలను భరించలేదు.
- కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో సుంక పాలన లేదా నిర్వహణ ఇప్పటికి చాల క్లిష్టంగాను, జటిలంగాను వుంది. పైన పేర్కొన్న బలహీనతల్ని

గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేవలపై ఇతర వస్తువులపై సుంక విధింపునకు వీలుగా ప్రస్తుతం వున్న ద్వంద్వ వ్యాట్ (Dual-VAT ) స్థానంలో వస్తువులు, సేవల పన్నుని (GST) ప్రవేశపెట్టాలని ప్రతిపాదన.

**వస్తు సేవల పన్నుల (GST) ప్రతిపాదన**

రాజ్యాంగ చట్టం ద్వారా అధికారం కలిగిన రాష్ట్ర ఆర్థిక మంత్రుల కమిటి వస్తువులు, సేవల పన్నుల (GST) గురించి ప్రమాణాలతో కూడిన సూత్రాలను వివరంగా సమర్పించమని కోరుతూ 2009లో ఒక సంయుక్త కార్యచరణ బృందాన్ని (JWG) నియమించింది. కేంద్రవ్యాట్ (CenVAT) (యూనియన్ ఎక్సైజ్ సుంకంతో కలిపి) కేంద్ర ప్రభుత్వ GST తో కలసి వుండాలి. పాన్‌మసాల, పెట్రోల్, పొగాకు ఉత్పత్తుల మీద అదనపు సుంకాన్ని , అదనపు ఎక్సైజ్ సుంకాల చట్టం 1957 (ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన వస్తువులు) (CVD) కింద విధించాలి. దేశీయ, దిగుమతి వస్తువుల మధ్య సమతుల్యత సాధించడం కోసం అదనంగా ప్రతిబంధక సుంకాలు (CVD), ఇతర దేశీయ సుంకాలను (కస్టమ్స్ సుంకాలుగా ప్రస్తుతం వర్గీకరించినవి) సెస్సు, సర్ ఛార్జీలు విధించడం, హైస్పీడ్ డీజిల్, మోటారు స్పిరిట్‌ల మీద ప్రత్యేక అదనపు సుంకం విధింపు. రాష్ట్ర పన్నుల్లో, వస్తువులు, సేవల పన్నులతో కలిసి రాష్ట్ర వ్యాట్, కొనుగోలు పననఅ్ను, వినోదపు పన్ను, విలాసాల పన్ను, ఆక్ట్రాయ్‌లో భాగంగా విధించని ప్రవేశ సుంకం, శుద్ధి చేయని పెట్రోల్, దాని ఉత్పత్తులపై సుంకాన్ని GST పరిధి నుంచి మినహాయించాలి.

వివిధ రకాల పన్నుల విధింపు ద్వారా వనరులను అధికంగా సమీకరించే ఉద్దేశంతో GST నుంచి ముడిచమురు, దాని ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వాలి. వాస్తవానికి ఇది లోనికి వచ్చే అంశాలపై పన్ను విధించి అధిక వనరుల్ని వృద్ధి చేసుకోవడానికి కారణమవుతుంది. ఇది అవసరమయితే చమురు రంగం పూర్తి సామర్థ్యం మీద ప్రభావం చూపుతుంది. ఈకారణంగా అధిక ఆదాయ సమీకరణ కోసం చమురు రంగాన్ని, వస్తు,సేవల (GST) పన్నుల పరిధిలోకి తెచ్చి అదనపు ఎక్సైజ్, అమ్మకపు పన్ను విధించాలని సూచించింది.

పొగాకు GST కి మూలాధారంగా ప్రతిపాదించింది. అయినప్పటికీ, కేంద్రం దాని కార్యక్రమాల కోసం అవసరమయిన అధిక వనరుల సమీకరణ కోసం ప్రత్యేక మయిన ఎక్సైజ్ సుంకాన్ని విధించుకోవచ్చు. రాష్ట్రాలు దీనిపై అదనపు పన్నులు విధించకూడదు. కేంద్రం, రాష్ట్రాల మధ్య ఎందుకు ఈ అసమానతలు అనే ప్రశ్న ఉదయించకుండా జాగ్రత్త పడాలి.

నిర్దేశిత మూలాధారం ఏదైనప్పటికీ చివరకు కేంద్ర, రాష్ట్రాల ద్వారా ప్రతిపాదన జరిగిన రెండు రకాల సుంకం కేంద్రం విధించేది CGST , రాష్ట్రం విధించేది SGST అని పిలుస్తారు. ఈసందర్భంలో పన్ను సాధారణ అంగీకారం ప్రకారం మొత్తం పన్ను భారం, కేంద్ర, రాష్ట్రల్లో అంతర్గతంగా వున్న ఆదాయ అంశాలను దృష్టిలో వుంచుకొని ఈ రెండు విభాగాల పన్ను రేట్లను నిర్ణయించడం జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో సుంక పరిపాలన లేదా నిర్వహణ, ఇంకనూ చాలా సంక్లిష్టంగాను సమస్యాత్మకంగా వుంది. ఈ సందర్భంలో సాధికార కమిటీ (EC) పన్ను రేటు 15శాతంలోపే వుండాలని, CGST 7శాతం గాను, SGST 8శాతం గాను పన్ను విధించాలని సూచించింది. ఇది ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో వున్న వ్యాట్ పన్ను రేటు 13.5శాతం ఆధారంగా జరిగింది.(కొన్ని 5శాతం పన్ను రేటుతోను, మరికొన్ని 13.5శాతం కంటే ఎక్కువ) కేంద్ర వ్యాట్ 10శాతం, సేవల పన్ను 12శాతంగా వున్నాయి.

మరొక ప్రక్క కేంద్రప్రభుత్వం మొదటి సంవత్సరంలో మూడంచెలుగా అనగా అవసరాల మీద 6శాతం, సేవల మీద 8 శాతం, ప్రామాణిక పన్ను రేటు 10శాతంగా ప్రవేశపెట్టాలని ప్రతిపాదించింది. ప్రామాణిక పన్ను రేటు రెండవ సంవత్సరానికి 9శాతంగాను, తదుపరి సంవత్సరంలో 8శాతం వుండాలని సూచించింది. అలాగే అవసరాలపైన 6శాతంగా వున్న పన్ను రేటు మూడవ సంవత్సరంలో 8శాతం పెరిగి ఒకే GSTగా వుండిపోతుంది.

అయినప్పటికీ రాష్ట్రాలు ఈ విషయంలో విభేదించాయి. వాస్తవంగా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఇటీవల కొన్ని విదేశాలు పర్యటించి తర్వాత, యూరపు దేశాలు వాటి వ్యాట్ పాలనలో ఒకశాతం కన్నా అధికంగా వుండగా, అదే విధానం మన దేశంలో ఎందుకు సమస్య అయిందనే అభిప్రాయానికి సాధికార కమిటీ (EC) వచ్చింది. అంతఃరాష్ట్ర వర్తకం మీద ప్రస్తుతం అమల్లో వున్న ద్వంద్వ వ్యాట్ విధానం ఉత్పత్తి ఆధారంగా విధింపు జరిగి, ఎగుమతి చేస్తున్న రాష్ట్రం ద్వారానే కేంద్ర అమ్మకం పన్ను చట్టం (1956) కింద వసూలు చేయబడుతుంది. ఉత్పత్తి ఆధార కేంద్ర అమ్మకపు పన్ను (CST), GST పరస్పరం పొంతన లేనివి. ప్రస్తుతం వున్న జూరు స్థానంలో గమ్యం ఆధారంగా వున్న సమగ్ర, GST ప్రతిపాదన జరిగింది. ఈ కారణంగా దిగుమతి చేసుకునే రాష్ట్రాలకు పన్ను ఎగుమతులు వుండవు. యంత్రాలతో పాటు అన్ని అంతర్లీన విషయాల నిర్మాణం కొనసాగుతుంది. ఎగుమతుల మీద కూడ పన్ను వుండదు. గతంలో ఇదే అంశం మీద ఏదోఒక అంగీకారం వున్నట్టయితే, వివిధ రకాల అంతరాష్ట్ర పన్నుల విధానం గల Pandora's box (తీవ్రమైన సమస్యలతో కూడుకున్న పద్ధతి) పునఃప్రారంభించినట్టు కనిపిస్తుంది. ఇది దురదృష్టమే అయినా తప్పనిసరిగా పరిష్కారం జరిగేటట్టు భావించాలి.

**రాజ్యాంగ సవరణలు**

ప్రస్తుత రాజ్యాంగ ఏర్పాట్లలో వస్తు ఉత్పత్తులను మించి పన్ను వేయడానికి కేంద్రానికి, సేవల మీద పన్నులు విధించడానికి రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ కారణంగా GST విధింపునకు ముందుగా ఒక రాజ్యాంగ సవరణ కావాలి. ఈ వాస్తవాన్ని దృష్టిలో వుంచుకొని ఆర్థికశాఖ మంత్రికి 22-3- 2011న 115వ రాజ్యాంగ సవరణ బిల్లుని లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. సాధికారకమిటీ (EC) పరిశీలన నిమిత్తం ఆగస్టు - అక్టోబరు 2010, ఫిబ్రవరి -2011న జరిగిన వివిధ సమావేశాలకు కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లుని మూడు ముసాయిదాలుగా పంపిన విషయాన్ని ఇక్కడ గమనించాలి. ఈ బిల్లుపై రాష్ట్రాలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అవి ఈ కింది విధంగా వున్నాయి.

1. పన్ను రేట్లు, మినహాయింపులు, ప్రవేశ పరిధులు మీద సిఫార్సు చేయడానికి ఒక CST మండలిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ యోచన చేసింది. కేంద్ర ఆర్థికమంత్రి అధ్యక్షులుగా, కేంద్ర రెవెన్యూశాఖ సహాయమంత్రి మరియు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా మండలి ఏర్పాటుకు ఈ బిల్లు రాష్ట్రపతికి అధికారమిచ్చింది. అయినప్పటికీ మండలిలో అన్ని అంశాలకు సంబంధించి రాష్ట్రాలకు అన్ని సమాన అధికారం వుండాలని రాష్ట్రాలు అభిప్రాయపడ్డాయి. రాష్ట్రాలు లేవనెత్తిన అభ్యంతరాలను దృష్టిలో వుంచుకొని, గత దశాబ్దకాలంగా అద్భుత ఫలితాలు సాధించిన సాధికార కమిటీ (EC) త్వరలోనే CST మండలిని ఏర్పాటు చేయాలని మేము ప్రతిపాదిస్తున్నాం. ఆ విధంగా, ప్రతిపాదిత మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి, అన్ని రాష్ట్రాల ఆర్థికమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా వుంటారు. పాలనలో చోటు చేసుకున్న ఏ మార్పయినా కేంద్ర, రాష్ట్రాల మీద సమానంగా ప్రభావం చూపుతుంది కనుక కేంద్ర ఆర్థిక అంశాల పట్ల అసంకల్పితంగానే తగిన జాగ్రత్తలు తీసుకుంటారు.

2. ఈ బిల్లు GST వివాదాల పరిష్కార సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. GST మండలి సిఫార్సులను కేంద్రం గాని లేదా రాష్ట్రాలు కాని అతిక్రమించడం కారణంగా ఎదురయ్యే వివాదాల పరిష్కారానికి ఈ సంఘంలో ఒక అధ్యక్షుడు, ఇద్దరు సభ్యులు వుంటారు. అటువంటి సంఘం వుండాలని ప్రధానంగా రాష్ట్రాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

3. పెట్రోలు ఉత్పత్తులను GST పరిధి నుంచి మినహాయించాలనే నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని, పన్నులకు విశాలమైన పరిధి వుండాలంటే చమురు ఉత్పత్తులను GST నిర్వచనంలో చేర్చాలనేది ప్రతిపాదన. ప్రస్తుతం GST ఆయా వస్తువులపై పన్ను విధించకపోయినప్పటికీ రాజ్యాంగ సవరణ బిల్లులో నిర్వచనము, పరిధి నుంచి ఆయా వస్తువుల్ని మినహాయించడం వంటి నిర్ణయాలు విధానాన్ని మార్చలేనిదిగా చేస్తుంది. భవిష్యత్‌లో కేంద్రం లేదా రాష్ట్రాలు కాని ఆయా ఉత్పత్తులపై పన్ను వేయాలంటే మరో రాజ్యాంగ సవరణ అవసరమవుతుంది.

భవిష్యత్ దృష్ట్యా పన్ను పరిధిని రాజ్యాంగం కింద బంధించడం తెలివైన పని కాదు. పైన పేర్కొన్న అంశాలపై జాగ్రత్తలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్రాలకు ఆమోదమేనని ఆశించవచ్చు.

**వస్తువులు, సేవల పన్నుల (GST) పాలన లేదా నిర్వహణ**

GST పరిపాలనా అథారిటీ ఏర్పాటు కలవరపెట్టే అంశం. సాధికారిత కమిటీ (EC) ద్వారా నియామకం జరిగిన సంయుక్త కార్యచరణ బృందం పన్ను చెల్లింపుదారులు (రిజిస్ట్రేషన్, వసూలు, CGST, SGST, ITC వంటి వ్యవహారాల్లో) రోజువారీ పాలన విషయాల్లో ఒక నిర్వచన, ప్రవేశ పరిధిలో రాష్ట్రాల అధికారాలకు జవాబుదారీగాను, నిర్ధారించిన టర్నోవర్ పన్నుల చెల్లింపు దారులు కేంద్ర, రాష్ట్రాల అధికారాలకు జవాబుదారులుగా వుండాలని సూచించింది. సాధికారిక కమిటీ (EC) ఈ సిఫార్సులను మరింతగా పరిశీలించి దాని ఉద్దేశ్యాలను భారతదేశంలో GST నమూనాగా ముందుకు తెచ్చింది. ఆ విధంగ వస్తువులు, సేవల టర్నోవర్ ప్రవేశ పరిధుల ఆధారంగా పరిపాలన లక్ష్యాలను నిర్ణయించారు. అవి ఈ విధంగా వున్నాయి.

1. మొత్తం వస్తువుల విలువ కోటిన్నర రూపాయల వరకు టర్నోవర్ కలిగిన వాటిని ప్రత్యేకంగా రాష్ట్రాలకు కేటాయించాలి.
2. మొత్తం సేవల విలువ కోటిన్నర రూపాయల వరకు టర్నోవర్ కలిగిన వాటిని ప్రత్యేకంగా కేంద్రానికి కేటాయించాలి.
3. మొత్తం కోటిన్నర రూపాయిలు పైబడిన వాటిని CGST కోసం కేంద్రానికి, CGST అమలు కోసం రాష్ట్రాలకు కేటాయించాలి.

పైన ఉదహరించిన నమూనా GST అమలు కోసం రెండంచెల ప్రభుత్వాలను భాగస్వాములను చేయడమే కాకుండా వర్తకులకు సుంకపాలనలో గల కేంద్ర, రాష్ట్ర అధికారులకు మధ్య పరస్పర ప్రభావింపజేసుకొనే అవసరం కూడా వుంటుంది.

అయినా సరే పన్నుల చెల్లింపుదారుల సౌకర్యార్థం నియమాలు, కనీస గౌరవప్రదమైన వెలను దృష్టిలో వుంచుకొని అన్ని పరిపాలన వ్యవహారాల్లో రెండు ప్రభుత్వాలను భాగస్వాముల్ని చేయడం

కన్నా కేంద్రం, రాష్ట్రాలకు ప్రత్యేక కార్యాలను నిర్దేశించడం, మరింత హేతుబద్ధంగా వుంటుందనేది ఒక ప్రతిపాదన.

ఈ కారణంగా, GST హేతుబద్ధ అమలు పాలన కోసం కింది ఉదహరించిన మార్గపటం Road Map ప్రతిపాదన జరిగింది.

1. రెండు స్థాయిల్లో (SGST విభాగాలు, CGST విభాగాలు) GST విభాగాన్ని సంపూర్ణంగా తిరిగి నిర్మించాలి. ఇది కేంద్ర, రాష్ట్రాల స్థాయిల్లో ప్రతి పన్ను విభాగం పైన తప్పనిసరిగా అధికారం, జవాబుదారీ తనం, బాధ్యత స్థిరపడేలా జరగాలి.
2. కేంద్ర పరిధిలో పరిమిత సంఖ్యలో గల అధికారులకు CGST, SGST కింద అధికసంఖ్యలో గల వర్తక కార్యకలాపాలను నిరంతరంగా పరిశీలించే ప్రత్యేక విధులను నిర్దేశించాలి. పన్ను చెల్లింపు, వర్తకుల పరిమాణంతో సంబంధం లేకుండా నివేదికల అందజేత వంటి రోజువారి వ్యవహారాలను రాష్ట్రాలకే వదిలివేయాలి. మరో మాటలో చెప్పాలంటే వర్తకులు వారు నివసిస్తున్న రాష్ట్ర పరిధిలోని పన్ను విభాగంలో నమోదు చేసుకొని నివేదికలను అదే విభాగంలో అందజేస్తారు. సాధారణంగా, వర్తకులు పన్ను అధికారుల మీద మాత్రమే ఆధారపడి సంభాషిస్తారు.
3. నమోదు జరిగిన వర్తకులు పన్ను సంబంధిత ప్రభుత్వ బ్యాంకు ఖాతాలో చెల్లించవలసి వుంటుంది. అంటే, SGSTకి చెందిన పన్ను చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి, CGST పన్ను చెల్లింపులు కేంద్ర ప్రభుత్వ ఖాతాలోకి జమ చేయాలి.
4. నూతన పాలన కింద పత్రాల నిశిత పరిశీలన తప్పనిసరిగా చేయాలి. సరైన ఆ మూలాగ్ర పరిశీలన లేకపోయి నట్లయితే వర్తకులు పన్నులు ఎగవేయవచ్చు లేదా పన్ను చెల్లించవలసిన అమ్మకాలపై నిర్ణీతపరిహారాన్ని కోరవచ్చు. కేంద్రీకరణను పోలిన ప్రాంతీయ విభాగాలను ఏర్పాటు చేయడం, ఫ్రాన్స్ దేశం మాదిరి పన్ను ఎగవేత – వ్యతిరేక సంస్థను ఏర్పాటు చేయడం మొదలైన వాటి ద్వారా పన్ను ఎగవేతను నివారించవచ్చును. ఫ్రాన్స్ దేశాల అనుభవాలను దృష్టిలో వుంచుకుని SGST, CGST అధికారుల మధ్య పాత్రల విభజన జరగాలని ప్రతిపాదన జరిగింది. రాష్ట్రాలు వాటి పరిధిలోని విషయాలను ఆమూలాగ్రం నిశిత పరిశీలన చేస్తే, అంతరాష్ట్రీయ పన్నుల విషయాలు, అంతర్జాతీయ చిక్కులను కేంద్రం పరిశీలిస్తుంది.
5. పన్ను నివేదికలకు, పన్ను చెల్లుంపుదారుని వాస్తవ జవాబుదారి తనానికి మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి లేదా కుదించడానికి తనిఖీ ఆడిటింగ్‌ని తప్పనిసరి చేయాలి. అందువల్ల వస్తువులు, సేవల టర్నోవర్ ప్రకారం జరిపిన వర్గీకరణను సవరించి, వివిధ రకాల పన్ను చెల్లింపుదారులకు చెందిన వివిధ రకాల ఆర్థిక వ్యవహారాల తనిఖీ (Auditing ) కోసం తగిన యంత్రాంగాన్ని రూపొందించాలి. ఈ ప్రణాళిక ధిక్కారాలను గుర్తించడానికి, ధిక్కరించినవారిపై వివిధ రకాల విధివిధానాలను పొందుపర్చాలి. GST తనిఖీలో స్థానిక అంశాలు అలాగే అంతరాష్ట్ర విషయాలు వుండాలి. దీనిని కేంద్ర CGST, రాష్ట్ర (SGST) అధికారులకు కేటాయించాలి. సాధారణంగా, అంతరాష్ట్ర సరిహద్దు విషయాలు గల అంశాలను CGST అధికారులు పరిష్కరించాలి. ఇది SGST, CGST ఉన్నతాధికారుల మీద విషయాలు, బాధ్యతల ఎంపికలో సమన్వయం అవసరమయ్యేలే పని చేస్తుంది.
6. CGST, SGST కార్యాలయాల మధ్య నిర్వహణ, సమాచార (MIS) విషయాల్లో ఒక సమగ్ర కార్యచరణ చర్య కావాలి.

CGST, SGSTల సమాచారం, కస్టమ్స్, ఆదాయపన్నుల సమాచారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే పద్ధతి ( TINXSYS ) తప్పనిసరిగా GST పాలనలో ఒక భాగం కావాలి. ఈ అంశాలన్నీ సంబంధిత అధికారుల వద్ద వున్నప్పుడు ఆయా సమాచారాలు అవసరమయినప్పుడు సంబంధిత అధికారులకు అవి అందుబాటులో వుంటాయి.

**ముగింపు** :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష పన్నుల విధానంలోను GSTని కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్ష పన్నుల విధానంలో (DTC)ని ప్రవేశపెట్టడం కారణంగా ఆర్థిక సామర్థ్యం, లాభదాయకమయిన పారదర్శక విధానానికి సహాయపడుతుంది. అది భారతీయ పన్ను చెల్లింపుదారులను దేశీయంగాను అలాగే అంతర్జాతీయంగాను పోటీ పడేలా చేస్తుంది. అయినాసరే దాన్ని ప్రవేశపెట్టడంలో ఎదురయ్యే అడ్డంకులు, ఒడుదుడుకులను నివారించడం ఇక్కడి ప్రధానాంశం. రాష్ట్ర పరిధిలోని ఇతర పన్నులను కూడా సంస్కరించాల్సిన అవసరం వుంది. రాష్ట్ర, ఎక్సైజ్, మోటారు వాహనాలపై పన్ను, ప్రయాణికుల మీద పన్ను, వస్తువులపై పన్ను, స్టాంపులపై పన్ను, రిజిస్ట్రేషన్ పన్ను మొదలయిన రాష్ట్ర పన్నులను సంస్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాల్సిన అవసరం వుంది. ఈ పరిణామం భారతీయ పన్నుల విధానాన్ని ఉపయుక్తంగా చేసి, సంపద పెరుగుదల్లో అభివృద్ధి జరిగి దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తుంది.

*అనువాదం : డా. జి.కె.డి. ప్రసాద్*

# విత్త నియంత్రణలో కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ పాత్ర - ఒక పరిశీలన

'భారత దేశ పాలనా, రాజకీయ వ్యవస్థలలో విత్తం ప్రధాన భూమిక పోషిస్తుంది. ప్రజల ద్వారా పన్నుల రూపంలో వచ్చే ధనాన్ని సక్రమంగా వినియోగించవలసిన బాధ్యత పాలనా, రాజకీయ వ్యవస్థలపై వుంది. పన్నుల వసూళ్లు, వాటిని వివిధ శాఖలకు కేటాయించడంలో ఆర్థిక మంత్రిత్వశాఖ పాత్ర కీలకంగా వుంటుంది. ప్రభుత్వానికి ప్రధాన ఆర్థిక వనరు పన్నుల ద్వారా వచ్చే ఆదాయం. తేనె టీగ పుష్పంపైన వాలి పుష్పానికి తెలియకుండానే ఎలాంటి హాని జరుగకుండా మకరందాన్ని ఏ విధంగా సేకరించి తేనెను తయారు చేస్తుందో, ప్రభుత్వం కూడా ప్రజలు తాము పన్నుల కడుతున్నమనే భావన వారికి రాకుండా పన్నులు, విధింపు , వసూళ్ళు వుండాలని కౌటిల్యుని అర్థశాస్త్రములో పేర్కొన్నారు. కావున ప్రభుత్వము పన్నుల విధింపులో ఎంతో చాకచక్యముగా వ్యవహరించవలసిన అవసరం ఎంతో ఉంది. వివిధ శాఖలకు బడ్జెట్‌లో కేటాయించిన డబ్బులు, కేటాయించిన వాటికే ఖర్చు చేస్తున్నారా? లేదా? ఒకదానికి కేటాయిస్తే మరొకదానికి ఖర్చు చేశారా? మొదలగు వాటిని తెలుసుకోవడానికి, నియంత్రించడానికి బారత దేశంలో విత్త నియంత్రణ అవసరం. దానిలో భాగంగానే కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విభాగం ఏర్పడింది.

ప్రజాస్వామ్యం అమలులో ఉన్న దేశాలన్నింటిలో కార్యనిర్వాహక శాఖ శాసనసభకు జవాబుదారీ కాబట్టి, కార్యనిర్వహక శాఖ కార్యకలాపాలన్నింటిని విమర్శనాత్మక దృష్టిలో పరిశీలించి, వాటి మీద నిర్ణయాలు తీసుకోవలసిన బాధ్యత శాసనసభకు ఉంది. కార్య నిర్వహక శాఖ కార్యకలాపాలన్నింటిలో ప్రధానమైన విత్త వ్యవహారాలను ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధతో పరిశీలించాలి. విత్త వ్యవహారాలను పరిశీలించటానికి పార్లమెంటుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం ఉండదు. కాబట్టి, కార్యనిర్వహక శాఖ యొక్క ఆర్థిక కార్యకలాపాల పరిశీలనను మొదట ఆడిట్ శాఖ నిర్వహిస్తుంది. తరువాత పార్లమెంటు ముందు ఉంచుతారు. భారతదేశంలో ఆడిట్ పనిని ఆడిట్ & అకౌంటింగ్ శాఖ నిర్వహిస్తుంది. ఆ శాఖకు అధిపతి కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో C&AG ఒక ప్రముఖ అధికారి అని పేర్కొన్నారు.


డా॥ కె. రాజేందర్ రెడ్డి, లెక్చరర్
ప్రభుత్వపాలనా శాస్త్ర విభాగం, యల్.బి. కళాశాల, వరంగల్
డా॥ ఇండ్ల నాగేశ్వర్ రావు
లెక్చరర్, ఆర్ట్స్ కళాశాల పి.జి. సెంటర్, వరంగల్


**కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ పరిణామ క్రమం:**

ఆడిట్ మొట్ట మొదటిసారిగా ఇంగ్లాండులో ప్రారంభమైంది. ఆడిట్ అనగా ప్రజాధనాన్ని రక్షించుటకు శాసన నిర్మాణ సభకు గల నియంత్రణాధికారం, సార్వభౌముని పరిపాలనా కాలంలో అప్పటి పార్లమెంటుకు ప్రభుత్వం ఆదాయ, వ్యయాలపై అధికారముండవలయు నని రాజుకు ఖర్చుల విషయములో అతని ఇష్టం ప్రకారం విశేషాధికారలను కలిగి యుండవచ్చునని అభిప్రాయ పడింది. కాని స్టూవర్టుల నిరంకుశాధికారం క్రింద పార్లమెంటు సభ్యులు మరింత ఖచ్చిత వైఖరిని అవలంబించి వారికి ప్రజాహిత కార్యక్రమాలపై జరుగు ఖర్చుల విషయంలో కూడా నియంత్రణాధికారం కావాలని పట్టుబట్టారు. రాను రాను అధికారం రాజుల చేతులలోనుండి పార్లమెంటుకు సంక్రమించటంతో ప్రస్తుతం అమలులో ఉన్న ఆడిటింగ్ పద్ధతి అనగా ఖర్చులపై నియంత్రణను పార్లమెంటు కలిగిఉండే పద్ధతి రూపుదిద్దుకుంది.

ఇంగ్లాండులో 1834 సం॥లో Exchequer And Audit Department Act ప్రకారం ఆడిట్ పద్ధతి అమలులోకి వచ్చింది. 1840 నుండి 1850 వరకు పార్లమెంటుకు బడ్జెట్ నియంత్రణ అధికారం కేవలం నామమాత్రంగా వుంది. అటువంటి పరిస్థితుల్లో నెలకొల్పబడిన

సెలెక్ట్ కమిటీ పార్లమెంటు ఆమోదం పొందిన బడ్జెట్ నందలి ధనం కార్యనిర్వహక వర్గం ఏవిధంగా ఖర్చు చేస్తున్నదో తెలుసా? అని ప్రశ్నించింది. దానికి 'తెలియదు' అనే సమాధానం వచ్చింది. దీనితో సెలెక్ట్ కమిటీ పార్లమెంటుకు ధన వ్యయాన్ని సమీక్షించు అధికారం లేదని, బడ్జెట్ ఖర్చులు వీరి పరిధిలోకి రావని, పార్లమెంటు ఖర్చులకు సంబంధించిన అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని ఖర్చులు జరుగుచున్నది లేనిది తెలియదనే బాధాకరమైన నిర్ణయానికి వచ్చింది.

బడ్జెట్ పై ఏదో ఒక నియంత్రణ జరపాలని 1852లో సెలెక్ట్ కమిటీ సలహా ఇచ్చింది. దీనితో పార్లమెంటు తమ ఇష్ట ప్రకారము కొన్ని విధానాలు సమర్పించింది. దాని ప్రకారం పార్లమెంటు తరుపున వృత్తి రీత్యానిపుణడైనటువంటి ఒక ఆడిటర్‌ను నియమించి అతనిచే జమాఖర్చుల లెక్కలను పర్యవేక్షించి అతడు తనిఖీ నివేదికను పార్లమెంటుకు సమర్పించేటట్లు నిర్వహించింది. అతనినే కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్‌గా గుర్తించారు. ఇతడు పార్లమెంటు తరుపున స్వతంత్రగా నిష్పక్షపాతంగా ఖాతా వివరాలను పరిశీలించును. అదే విధంగా 1861లో మొదటి సారిగా ఇంగ్లాండులో కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ కార్యాలయం స్థాపించారు. ఈ సంస్థ 2011 సంవత్సరానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.

బ్రిటీష్ ప్రభుత్వం చేసిన రాజ్యాంగ సంస్కరణలు 1919 (మాంటెంగ్ ఛెమ్స్‌ఫర్డ్) సంస్కరణల ఫలితంగా కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌శాసనబద్ధంగా గుర్తించబడి స్వతంత్ర సంస్థగా, ఆడిట్ శాఖ అధిపతిగా సెక్రటరీ ఆఫ్ స్టేట్ చేత నియమించబడినాడు. తరువాత భారత రాజ్యాంగంలో భారతీయ ఆడిట్ & అకౌంట్స్ విభాగంగా పేర్కొన్నారు. తర్వాత 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ఇతని ప్రాధాన్యత పెరిగింది. ఈ చట్టం క్రింద నిర్దేశించిన ఆడిటర్ జనరల్ ఉద్యోగ పరిస్థితులను, విధుల అధికారాలు నేటికి అమలులో ఉన్నాయి. భారత స్వతంత్ర చట్టం 1947 తరువాత కాలంలో ఆడిటర్ పదవికి పూర్తి రక్షణ కల్పించి, అతడు స్వతంత్రంగా వ్యవహరించడానికి వీలు కల్పించి, భారత ఆడిట్ విభాగాధిపతిగా గుర్తించారు. సిఎజి విధులను 1949లో ఆర్థిక మంత్రి జాన్ ముత్తాయ్ కొంత విస్తృత పరిచారు. జనవరి 26వతేదీ, 1950న అమలులోకి వచ్చిన నూతన రాజ్యాంగం ఆడిటర్ జనరల్ పేరును కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌గా మార్చింది.

**స్వతంత్రత**

ఆడిటర్‌గా తన బాధ్యతలను విశ్వసనీయంగా నిర్వహించుటకు అతడు ఎట్టి పరిస్థితుల్లో కూడా కార్యనిర్వాహక వర్గ ప్రభావానికి లోబడకుండా స్వతంత్రంగా కార్యనిర్వహక వర్గ ఆర్థిక కార్యకలాపాలపై నియంత్రణ జరపాలి. అందుకొరకు కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కార్యనిర్వహక వర్గ ప్రభావానికి దూరంగా, పార్లమెంటుకు సహాయకారిగా అధికారాలు కలిగి యున్నాడు. దీని ద్వారా పటిష్టమైన ఆర్థిక నియంత్రణ జరుపడానికి వీలు అవుతుంది. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి అతడు స్వతంత్రంగా అధికారాలను విధులను నిర్వహించటానికి వీలు కలిగింది.

**సర్వీసు నిబంధనలు / ఉద్యోగ పరిస్థితులు :**

భారత రాజ్యాంగంలోని 148 నుండి 151 ప్రకరణల్లో కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఉద్యోగ పరిస్థితులు, విధులు అధికారలు వివరించడం జరిగింది. 1971లో పార్లమెంట్ సమగ్రమైన బిల్లును ఆమోదించింది.

1. రాజ్యాంగంలోని 148 ప్రకరణ ద్వారా కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్‌ను రాష్ట్రపతి తన అధికారి ముద్రతో జారీ ద్వారా నియమిస్తారు. అతనిని తొలగించటానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఏ కారణాల మీద, ఏ పద్ధతి ద్వారా తొలగిస్తారో అదే పద్ధతి అవసరం.
2. రాజ్యాంగంలోని మూడవ షెడ్యూల్‌నందు రాష్ట్రపతి సమక్షంలో లేదా రాష్ట్రపతి నియమించిన ఇతర వ్యక్తి సమక్షంలో భారత రాజ్యాంగం పట్ల భక్తి విశ్వాసాలు కలిగి ఉంటానని, రాగద్వేషాలు లేకుండా పదవీ విధులను నిర్వహిస్తానని కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ప్రమాణం చేయాలి.
3. రాజ్యాంగంలోని రెండవ షెడ్యూలు ప్రకారం కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జీతభత్యాలు సర్వీసు నిబంధనలు పార్లమెంటు నిర్ణయం ప్రకారము అమలు అవుతాయి.
4. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ పదవి విరమణ తరువాత కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలలో ఆదాయాన్ని ఇచ్చే ఏ పదవిని చేపట్టకూడదు.

**నియామకం - వేతనాలు**

కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్‌ను రాష్ట్రపతి నియమిస్తారు. ఈ హోదాలో నియమించబడు వ్యక్తి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అత్యున్నత ఉద్యోగియై ఉండవలెను. ఎందుకంటే అతడు ప్రభుత్వ కార్యకలాపాల విషయంలో అవగాహనతో అనుభవశాలియై ఉండాలి. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వేతనాలు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా ఉంటాయి. అతను ప్రత్యేక పింఛనుకు అర్హుడు. పరిపాలనా ఖర్చులు, జీత భత్యాలు, పింఛను కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కార్యాలయానికి చెందిన ఇతర ఖర్చులన్నీ భారతీయ సంఘటిత నిధి ద్వారా చెల్లిస్తారు.

**నేటి వరకు కం[ప్టోలర్ ఆడిటర్ జనరల్‌గా ఈ క్రింది వారు పనిచేశారు.**

| | | |
|---|---|---|
| 1. | వి. నరహరిరావు | 1948–1954 |
| 2. | ఎ.కె. చందా | 1954–1960 |
| 3. | ఎ.కే. రాయ్ | 1960–1966 |
| 4. | యస్. రంగనాథన్ | 1966–1972 |
| 5. | ఎ. భక్షీ | 1972–1978 |
| 6. | జ్ఞాన ప్రకాశ్ | 1978–1984 |
| 7. | టి.యన్. చతుర్వేది | 1984–1990 |
| 8. | సి.జి. సోమయ్య | 1990–1996 |
| 9. | వి.కె. శుంగ్లూ | 1996–2002 |
| 10. | వి.యన్.కౌల్ | 2002–2008 |
| 10. | వినోద్ రాయ్ | 2008–2013 |
| 11. | శశికాంత్ శర్మ | 2013 (23 మే 2013 నుండి) |

**పదవి కాలం – తొలగింపు**

కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ పదవీకాలము 6 సంవత్సరాలు లేదా 65 సంవత్సరాల వయసు వరకు ఏది ముందుగా వస్తే అది వర్తిస్తుంది. అమెరికాలో ఈ పదవీకాలం 15 సంవత్సరాలు బ్రిటన్‌లో పదవీ కాలపరిమితి లేదు. సత్‌ప్రవర్తన కలిగినంత కాలం పదవిలో ఉంటాడు. తనంత తానుగా లిఖిత పూర్వకంగా రాష్ట్రపతికి తెలియజేయుట ద్వారా అతడు రాజీనామా చేయవచ్చును. వీరిపై అమర్యాద ప్రవర్తన, అసమర్ధత రుజువైతే పార్లమెంటు ఉభయ సభలు 2/3 మెజారిటీతో అభిశంసన తీర్మానాన్ని ఆమోదిస్తే రాష్ట్రపతి సుప్రీం కోర్టు న్యాయ మూర్తిని తొలగించే విధంగానే ఇతనినీ పదవి నుంచి తొలగించవచ్చు.

**కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ విధులు**

1976 సం॥లో అకౌంటింగ్, ఆడిటింగ్ విధులను వేరు చేయడం జరిగింది. ఎందుకంటే అకౌంటింగ్ అనేది కార్యనిర్వహక విధి. అకౌంటింగ్, ఆడిటింగ్ రెండు వేరు ఉండాలని 1923లో ఇంచ్‌కేఫ్ కమిటీ, 1924లో మడ్డిమాన్ కమిటీ, 1929లో సైమన్ కమిషన్, ప్రభుత్వ ఖాతాల సంఘం, అంచనాల సంఘం సూచించాయి. అందులో భాగంగా 1976లో అకౌంటింగ్ విధుల గురించి కాగ్‌ను మినహాయించారు. కాని రాష్ట్రాలలో, అకౌంటింగ్, ఆడిటింగ్‌ను విడదీయడం సమస్యలతో కూడుకుంది కాబట్టి ఇతని ఆధీనంలో ఒక కొత్త కార్యాలయం ఏర్పాటు చేశారు. దానినే కంప్ట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ అంటారు. ఈ విభాగం ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగంగా పనిచేస్తుంది.

**కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్‌కు ఈ క్రింది విధులు ఉంటాయి**

ఎ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం నుంచి జరిగే ఖర్చులను ఆడిట్ చేస్తారు.

బి. పార్లమెంటు అంగీకరించిన పద్ధతులలో ప్రయోజనాలకు ఖర్చు పెట్టింది లేనిది ధ్రువీకరిస్తారు. అది అవసరమైన ఖర్చా? లేదా? దీనిని ఖర్చు చేసిన వారు బాధ్యతాయుతమైన వారా? కాదా? మొదలగు అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రభుత్వ రహస్య నివేదికలయ్యే ఖర్చు మీద మాత్రం ఆడిట్‌జరుగదు. దేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఇచ్చే ధ్రువీకరణ పత్రాన్ని ఆడిట్ ప్రత్యామ్నాయంగా కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ అంగీకరిస్తారు.

సి. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల ఋణాలు, డిపాజిట్లు, అడ్వాన్సులు, మొదలగు వాటికి సంబంధించిన ఖాతాలను, కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆడిట్ చేస్తారు.

డి) ప్రభుత్వ కార్పోరేషన్‌లు, ఇతర వ్యాపార ఉత్పత్తి సంస్థల లాభ నష్టాల ఖాతాలను వాణిజ్య పద్ధతులలో కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆడిట్ చేస్తారు.

ఇ) రాష్ట్రపతి కోరిక మేరకు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వసూళ్ళను, స్టోర్స్ మరియు స్టాక్ ఖాతాలను, స్థానిక సంస్థల ఖాతాలను కూడా ఇతడు ఆడిట్ చేస్తారు.

రాష్ట్ర ప్రభుత్వఖాతాను తనిఖీ చేసి రాష్ట్ర గవర్నర్‌కు నివేదిక సమర్పించగా, కేంద్ర ప్రభుత్వ ఖాతాను తనిఖీ చేసి రాష్ట్ర పతికి తమ నివేదికను సమర్పిస్తారు. (151(1), 151(2) ) రాష్ట్రం ఆ నివేదికను పార్లమెంటు ముందుకు పంపిస్తుంది. పార్లమెంటు ఏ శాఖ అయితే బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా ఖర్చు చేయదో, దుర్వినియోగం చేసిందో ఆ శాఖలపై చర్య తీసుకొంటుంది.

**కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్– ప్రభుత్వ ఖాతాల సంఘంతో సంబంధం**

భారత దేశంలో కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్, ప్రభుత్వ ఖాతాల సంఘానికి దగ్గర సంబంధం ఉంది. కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ రాష్ట్రపతి సమర్పించిన ఆడిట్ నివేదిక ఆధారంగానే ప్రభుత్వ ఖాతాల సంఘం తన పనిని ప్రారంభిస్తుంది. ఆయన ప్రభుత్వ ఖాతాల సంఘ సమావేశాలకు హాజరవుతారు. ప్రభుత్వ ఖాతాల సంఘానికి ఇతడు మార్గదర్శకుడుగా, తత్త్వవేత్తగాను, స్నేహితుడిగాను (Guide, Philosopher and Friend) సహాయపడతాడు. ప్రభుత్వ ఖాతాల సంఘానికి కావలసిన సమాచారాన్ని అందిస్తారు.

*తరువాయి 64వ పేజీలో...*

# పర్యావరణ పరిరక్షణతో ప్రజారోగ్యం

పర్యావరణం మానవ మనుగడకు మూల కారణం. మానవాభివృద్ధిలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. పర్యావరణములో సమత్యుంగా ఉన్న సమాజాలే మానవ ఆరోగ్యంలో అగ్రస్థానంలో ఉంటాయి. నేడు అనేక సమాజాలు అభివృద్ధి పేరుతో పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. దీని కారణంగా మనం అనేక రుగ్మతలను ఎదుర్కొంటున్నాము. దీనితో అన్ని దేశాలు ఆత్మ పరిశోధనలో పడ్డాయి.

**నీరు :** నీరు అత్యంత ముఖ్యమైన సహజవనరు. నీరు లేకుండా మనం బతకలేము. మనమే కాదు జంతువులు, వృక్షాలు సహితం బతకలేవు. మన ప్రాచీన నాగరికతలను చూస్తే అవి అన్ని కూడా నీరు లభ్యమయ్యే నది తీరాల వెంట వెలసినవే. ఉదాహరణకు సింధూ, (హరప్పా) నాగరికత సింధూ నదీతీరంలో, మెసపటోమియ నాగరికత నైలు నది తీర ప్రాంతాల్లో వెల్లివిరిశాయి. నేటి ఆధునిక ప్రపంచంలో అనేక పెద్ద నగరాలు నదుల వెంట వెలసినవే కనిపిస్తాయి. కనుక నీరే జీవనాధారం అని చెప్పవచ్చు.

| **నీరు లభించే ప్రాంతం** | **శాతం** |
|---|---|
| మహాసముద్రాలు | 97శాతం |
| సేసియర్ ధృవ ప్రాంతాల్లో మంచు | 2శాతం |
| నదులు, సరస్సులు, కొలనులు | 1శాతం |

మొత్తం నీరు లభ్యతలో మన అవసరాలకు పనికి వచ్చేది కేవలం ఒక శాతము మాత్రమే. ఈ తక్కువ పరిమాణంలోని నీరునే త్రాగడానికి, వ్యవసాయానికి ఇంకా మిగతా అవసరాలకి వాడుకోవాలి. కనుక దీన్ని జాగ్రత్తగా కాపాడుకొవడం మన అందరి బాధ్యత. పర్యావరణంలో వచ్చిన మార్పులు వల్లనే హరప్పా నాగరికత అంతరించిందనేది చరిత్ర పరిశోధనల్లో తెలిసిన సత్యం. నేడు మన నీటిని అనేక పద్దతుల్లో కలుషిత చేస్తున్నాము. నీరు ఏ విధంగా కలుషితము అవుతుందో చూద్దాం.

**డి. చంద్రమౌళి,** డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,
పరిశోధనా విద్యార్థి, ఉస్మానియా యూనివర్సిటీ

1. మనం రోజు ఇంటి అవసరాల కోసం వాడి వదిలిన నీటిలో ఎక్కువగా జీవ సంబంధ వ్యర్థ పదార్థాలుంటాయి.
2. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ నీటిలో ఆమ్లాలు, క్షారాలు, లవణాలు విష రసాయనాలు, నూనెలు కొన్ని పరిశ్రమల నుండి హానికర బాక్టీరియాలు విడుదలవుతున్నాయి. గనుల నుండి వచ్చే నీళ్లలో ఎక్కువగా ఆమ్లాలుంటాయి.
3. పంట పోలాల్లోంచి వచ్చే నీళ్లలో కుళ్లిన మొక్కల భాగాలు, పురుగు మందులు, ఎరువులు, రసాయనాలు, పంటపోలాల్లోంచి వర్షం. నీళ్లలో కొట్టుకువచ్చే బురద మట్టి, అసేంద్రియా రసాయనాలు ఉంటాయి.
4. చెరువులలో బట్టలు ఉతకడం, ట్రాక్టర్‌లు, పశువులను కడగడం వల్ల నీరు కలుషితమౌతుంది.
5. మనం భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల భూమిలోని నీటి మట్టం తగ్గి విష రసాయనాలు కలిగిన నీరు లభిస్తుంది.

ఈ కలుషిత నీరు త్రాగడం వల్ల వచ్చే వ్యాధులతో ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా నాలుగువేల మందికి పైగా మరణిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సంభవించే మరణాల్లో 98శాతం కలుషిత నీటి వల్లనే జరుగుతున్నాయి.

**కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులు**

1. సూక్ష్మ క్రిములు వల్ల వచ్చే వ్యాధులు : ఇందులో వైరస్‌లవల్ల చిన్న పిల్లల్లో హెపటైటిస్ –ఎ, హెపటైటిస్ –బి, పోలియో, డయేరియా, బాక్టీరియాల వల్ల టైఫాయిడ్, పాధా టైఫాయిడ్, బాసిల్లరీ డిసెంట్రీ, ఇ–కోలి ద్వారా వచ్చే డయేరియా, కలరా, ప్రోటోజోవాల వల్ల అమీబియాసిస్, జియార్డియాసిస్, హెల్మెంథ్ పురుగుల వల్ల రౌండ్ వార్మ్, టెప్‌వార్మ్ మొదలైనవి ఉన్నాయి.

**రసాయనాల వల్ల వచ్చే వ్యాధులు :** మనం తిరిగే నీళ్లలో, చేరే పరిశ్రమల వ్యర్థాలు, పంటపోలాల్లో వాడిన రసాయన ఎరువులు మొదలైన రసాయన విషాలు నీళ్లలోకి చేరుతున్నాయి. వీటివల్ల చర్మవ్యాధులు వస్తాయి. నీటిలో నైట్రేట్ ఎక్కువా చేరితే మొథనోగ్లోబినోమియా అనే వ్యాధి వస్తుంది. ఇదే చిన్న పిల్లల్లో అయితే రక్తాన్ని నాశనం చేస్తాయి.

ఒక లీటర్ నీటిలో 1పిపిఎం మిల్లీ గ్రాములకంటే ఎక్కువ ఫ్లోరైడ్ చేరితే ఫ్లోరోసిస్ వస్తుంది. దీనివల్ల ఎముకలు మెత్తబడి, దంతాలలో పగుళ్ళు వస్తాయి. దంతాలపై ఎనామిల్ పొర దెబ్బతింటుంది.

**నీటి సంరక్షణ**

- నీటిని రక్షించడం కోసం 2005 నుండి ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జలదినోత్సవంగా జరుపుకుంటున్నాము. 2005 నుండి 2015 వరకు అంతర్జాతీయ జల దశాబ్దంగా గుర్తించారు.
- మంచినీటిలో మురుగునీరు కలవకుండా చేసి ఆ మురుగునీరు మొక్కలకు అందించాలి.
- వర్షం నీటిని వృథాగా పోనీయకుండా భూమిలోకి ఇంకేవిధంగా ఏర్పాటు చేయాలి.
- లభించే నీటిని అభిలషణీయంగా ఉపయోగించాలి.
- నీటిని సక్రమంగా ఉపయోగించే పద్ధతులు, దాని సంరక్షణ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలి.
- కలుషితమైన నీటిని శుద్ధి కేంద్రాల ద్వారా శుభ్రపరచాలి.
- సకాలంలో వర్షం కురవడానికి దోహదం చేసే అడవులను పెంచడం ఉన్నవాటిని సంరక్షించడం. ఇందులో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.

**గాలి కాలుష్యం**

- పెట్రోలియం, కెమికల్స్‌ను తయారు చేసే పరిశ్రమల నుంచి సల్ఫర్, నైట్రోజన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువులు, సిమెంట్ పరిశ్రమల నుంచి దుమ్ము, ధూళి కణాలు గాల్లోకి చేరుతాయి. రసాయన పరిశ్రమలు, పేపరు మిల్లులు, చక్కెర పరిశ్రమలు విడుదల చేసే పొగలు ఎక్కువ వాసనని గాలి కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి.
- వాహనాలు ఫ్యాక్టరీల కంటే ఎక్కువ కాలుష్యాన్ని పుట్టిస్తున్నాయి. 60శాతం గాలి కాలుష్యం మన వాహనాల నుంచే పుడుతోంది. పెట్రోల్, డీజిల్ పూర్తిగా మండకపోవడం వల్ల హైడ్రోకార్బన్‌లు, కార్బన్ మోనాక్సైడ్‌లు నైట్రోజన్ ఆక్సైడ్‌లు, లెడ్ ఆక్సైడ్‌లు గాలిలో చేరి ఆస్తమా, కంటి జబ్బులు, నాడీ సంబంధ చర్మవ్యాధుల్ని కలిగిస్తున్నాయి.
- బొగ్గు నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే థర్మల్ పవర్ స్టేషన్‌లోంచి ఘన వ్యర్థాలు, బూడిద, సల్ఫర్, హైడ్రోజన్ ఆక్సైడ్‌లు, కార్బన్ మోనాక్సైడ్‌లు వెలువడుతున్నాయి.
- వాతావరణంలో చేరే విష వాయువులు మన ఆరోగ్యానికి నష్టం తెచ్చి రకరకాల జబ్బుల్ని కలిగించడమే కాకుండా మొక్కల పెరుగుదలని తగ్గిస్తున్నాయి. ఆకుపచ్చని ఆకుల్లో ఉండే పత్రహరితాన్ని తినేస్తున్నాయి. కణాలు పెరిగే శక్తిని తగ్గించి మొక్కల పెరుగుదలని ఆపేస్తున్నాయి. ఆకులపై భాగంలో దుమ్ము, ధూళి చేరి మొక్కల పత్ర రంధ్రాల్ని మూసేస్తున్నాయి.

| గాలి కాలుష్యకారకం | ప్రభావం |
|---|---|
| నైట్రోజన్ ఆక్సైడ్‌లు | శ్వాసకోశ ఇబ్బందులు, ఊపిరితిత్తులు పాడైపోవడం |
| హైడ్రోకార్బన్లు | ఊపిరితిత్తుల క్యాన్సర్ |
| సల్ఫర్ డై యాక్సైడ్ | ఆస్తమా, శ్వాసనాళంలో మ్యూకస్ పొర దెబ్బతినడం, ఎక్కువగా పీలిస్తే మరణించడం |
| లెడ్ (సీసం) | పిల్లల్లో ఆలోచనాశక్తి తగ్గిపోవడం గాలికాలుష్యం వల్ల వచ్చే వాధ్యులు. |

**గాలి కాలుష్యమును తగ్గించే చర్యలు**

1. మన వాహనాలని ఎప్పటికప్పుడు బాగుచేయించుకోవాలి.
2. పరిశ్రమల్లోంచి వచ్చే పొగల్ని పిల్టర్ చేసి ఎక్కువ ఎత్తులో బయటికి వదలాలి.
3. శుభ్రమైన డీజిల్, పెట్రోల్‌నే వాహనాల్లో వాడాలి.
4. రోడ్ల వెంట, ఇళ్లు, కాలి బాటల్లో పెరట్ల మొక్కల్ని పెంచాలి. పట్టణాల్లో ఇంటిపై భాగములో చిన్న జాతి మొక్కలను, కూరగాయాల మొక్కల్ని పెంచేలా అవగాహన కల్పించాలి.
5. నిబంధనలు పాటించని పరిశ్రమలను వెంటనే మూసివేయాలి. కాలం చెల్లిన వాహనాల్ని తిరగకుండా చూడాలి.

**నేల కాలుష్యం :** మనకు ఉన్న నేల చాలా తక్కువ. ఈ భూమి మీద ఉండే అన్ని జీవులు చేసే ప్రతి పనిలోంచి కొంత వ్యర్థాల్ని పుట్టిస్తాయి. రోజూ మనం పుట్టించే మురికినీళ్ళు, చెత్త చెదారం మన నేలని నాశనం చేస్తున్నాయి. నేల మీదకి టన్నులకొద్ది చేరే చెత్త నేలలో ఉండే నీళ్ళని తేమని నాశనం చేయడమేగాక మంచి పంటల్ని పండించగలిగే బాక్టీరియాల్ని, వానపాముల్ని రకరకాల పురుగుల్ని చంపేస్తోంది. ఇలా నేలలోకి చేరిన రకరకాల చెత్తా చెదరాలు నీళ్లల్లో కలిసి మనకి కొత్త కొత్త రోగాల్ని కలిగిస్తున్నాయి.

- పెరుగుతున్న పరిశ్రమలు ఇష్టం వచ్చినట్లు పుట్టిస్తున్న కెమికల్ చెత్తని శుద్ధి చేయడం మానేసి ఎక్కడ ఒకచోట పడేయడంతో ఆ చుట్టుపక్కలున్న నేల, నీళ్ళు పూర్తిగా భారలోహాలమయం అవుతున్నాయి. కాడ్మియం, సీసం, రాగి, ఆర్సానిక్, నికెల్ లాంటి లోహాల్ని నేలలోకి ఆవరణ వ్యవస్థలోని ఆహారపు గొలుసులోకి చేర్చి జంతువులు, మొక్కలకి రోగాల్ని కలిగిస్తున్నాయి.
- మారిన వ్యవసాయ పద్ధతులు వ్యవసాయంలో వాడుతున్న మందులు, పంటలు పండించడంలోంచి కూడా రకరకాల

వ్యర్థ్యాన్ని పుట్టిస్తున్నాయి. పంటల్లో వాడే రకరకాల పురుగుమందుల అవశేషాలు పంటల్లోకి తిండి గింజల్లోకి నేలలోకి నీళ్లల్లోకి చేరి నాశనం చేస్తున్నాయి.

- ఇళ్లలోంచి రోజూ వస్తున్న చెత్త రోడ్లని ఆటస్థలాల్ని, ఖాళీ స్థలాల్ని ముంచేస్తుంది. ఇలా నేల రూపు పాడవడమేగాక, నేల సహజ స్వభావాన్ని మార్చేస్తుంది.

**నేల కాలుష్యంవల్ల కలిగే అనర్థాలు :**

- నేలలోకి చేరే రరకాల చెత్త నేలల్లోకి,నేల నుండి నీళ్లలోకి చేరి విరేచనాలు, వాంతులు, కలరా, టైఫాయిడ్ వంటి జ్వరాల్ని కలిగిస్తాయి.
- మనం పంటపోలాల్లో వాడే పాస్పేట్ ఎరువుల నుంచి పుట్టే కాడ్మియం పంటపోలాల గడ్డి నుండి ఆహారపు గొలుసు ద్వారా ఆవులు, గేదెలు కడుపుల్లోకి చేరుతుంది.
- పంట పోలాల్లో వాడే రసాయన ఎరువులు, పురుగుమందుల చెత్త వల్ల నేలలో ఉండే వానపాములు మనకి ఉపయోగపడే మంచి బాక్టీరియాలు చచ్చిపోయి నేల నిస్సారమైపోతుంది. తద్వారా పంట పండే శక్తి నేలకు తగ్గి తిండి గింజల కొరత ఏర్పడే ప్రమాదం ఉంది.
- గనుల త్రవ్వకం కోసం నేలను ఇష్టం వచ్చినట్లు తవ్వడం వల్ల పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి భూకంపాల లాంటి పెను విపత్తులు సంభవిస్తాయి.
- అధికమౌతున్న జనాభా అవసరాలకోసం నేల మీద పెద్ద పెద్ద భవంతుల నిర్మాణం వల్ల భూమి మీద భారం పెరుగుతున్నది.
- వ్యవసాయ విస్తరణకు, కలపకోసం అడువులను నాశనం చేయడం వల్ల వర్షాలకు నేలకోతలకు గురౌతుంది.

**నేలకాలుష్యాన్ని తగ్గించే పద్దతులు :**

- చెత్తని తక్కువ పుట్టించాలి. పుట్టే చెత్తని పుట్టేచోటే తడిపొడి చెత్తగా వేరేయాలి.
- తడి చెత్తని ఎరువుగా మార్చాలి. పొడి చెత్తని తిరిగి వాడటానికి పంపించాలి.
- చెత్తని ఎక్కడబడితే అక్కడ వేసే అలవాటు మానుకోవాలి. చెత్త బుట్టల్ని వాడడం అలవాటు చేసుకోవాలి.
- గనుల విచ్చలవిడి తవ్వకము అపాలి. వాటిని సక్రమమైన విధానాల ద్వారా మాత్రమే త్రవ్వకాలు జరపాలి.
- అధికమౌతున్న జనాభాని తగ్గించడం ద్వారా భూమిపై వత్తిడిని తగ్గించాలి.
- అడవులను అధికంగా పెంచి పర్యావరణ సమతుల్యత పెరిగేలా చూడాలి. ■

*61వ పేజీ తరువాయి...*

## విత్తన నియంత్రణలో కంప్ట్రోలర్ & ఆడిటర్ జనరల్ పాత్ర - ఒక పరిశీలన

**కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ పాత్ర:**

భారత దేశంలో కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ పాత్రా చాలా కీలకమైనది. ప్రజాధనానికి సంరక్షకుడిగా (Guardian of Public Purse) పనిచేస్తారు. ప్రభుత్వ ఖర్చులపై నియంత్రణ చేయుటకు పార్లమెంట్‌కు అదనపు హస్తంవలె పనిచేస్తారు. ఇతను తయారుచేసే నివేదిక నిష్పక్షపాతంగా ఉంటుంది, ఇతడు ఎవరి ప్రభావానికి గాని, ఒత్తిడులకు గాని లొంగనవసరం లేదు.

కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ రాష్ట్రపతికి ఇచ్చిన నివేదికను శవ పరీక్షతోపోల్చుతారు. శవ పరీక్ష ద్వారా చావుకు కారణాలను తెలుసుకోగలము. కాని, చావును నిరోదించలేము. ఆడిట్ ద్వారా కూడా ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాలలోజరిగిన లోపాలను తెలుసుకోగలమే గాని లోపాలు జరుగకుండా నివారించలేము.

పాల్ హెచ్. ఆపిల్ బీ భారత దేశ పాలన మీద సమర్పించిన రెండవ నివేదికలో భారత ఆడిట్‌శాఖ గురించి తీవ్రమైన విమర్శలు చేశాడు. ఆయన కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ కార్యాలయాన్ని రద్దు చేయవలసిందిగా సూచించాడు. ఆపిల్ బి. దృష్టిలో కంప్ట్రోలర్ మరియు ఆడిటర్‌జనరల్ అధికారాలు బ్రిటీష్ పాలన వారసత్వపు అవశేషాలు. బ్రిటీష్ పాలనను భారత దేశంలో గట్టి పరిచిన అంశాలలో ఆడిట్ ఒకటి అని విమర్శించారు. ఇటీవల యు.పి.ఎ. ప్రభుత్వములో 2జి కుంభకోణం, బొగ్గు గనుల కుంభకోణం, గత యన్.డి.ఎ. ప్రభుత్వంలో శవపేటికల కుంభకోణం, కాగ్ సంస్థ ద్వారా వెలికి తీసినవే.

ఆడిట్ సమర్థవంతంగా శక్తివంతంగా నిర్వహించాలంటే ఆడిట్-పాలన శాఖల మధ్య మంచి వాతావారణం ఉండాలి. ఆడిట్ గురించి పాలనా శాఖల కున్న ప్రస్తుతాభిప్రాయం మారాలి. ఆడిట్ పని తప్పులను వెతకడం మాత్రమే అనే భావం పోవాలి. ప్రభుత్వ నిధులు వృధా కాకుండా, నిర్మాణాత్మకంగా, ప్రజా ప్రతినిధులు నిర్ణయించే లక్ష్యాలను అనుగుణంగా వినియోగపడడానికి తీసుకునే అనేక చర్యలలో ఆడిట్ ఒకటిగా భావించాలి. పాలనా శాఖలలోని లోపాలను వెతకడంలో ఆడిట్ సంతృప్తి పడక ఆ ఖాతాల అభివృద్ధికి తగిన సూచనలీయాలి.

C & AG నియామకం కొలిజియం ద్వారా జరగాలని ఇటీవల మాజీ ఉప ప్రధాని అద్వాని, డియంకె పార్టీ అధ్యక్షులు కరుణానిధి, బీబి టాండన్, యన్. గోపాలస్వామి, ఖురేషీ వంటి పండితులు కూడా సూచించారు. ఈ కొలిజియంలో ప్రధానమంత్రి, ప్రధాన న్యాయమూర్తి, న్యాయశాఖ మంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, వుండాలని సూచించారు. ■

# బడ్జెట్‌కు మూలం - పన్నుల స్వభావం

ప్రజాస్వామ్యయుత, ప్రణాళికాబద్ధమైన భారత్ ఆర్థిక వ్యవస్థకు ప్రజోపయోగమైన అభిలషణీయ వనరుల కేటాయింపులు వేగవంతమైన, సమ్మిళిత వృద్ధికి ఆర్థిక జవసత్వాలను అందిస్తుంది. ప్రతి ఆర్థిక సంవత్సరం కేంద్రం బడ్జెట్ కేటాయింపులు జరిపిన తర్వాత వాటి వసూలు మార్గాలను విశ్లేషించి ప్రాధాన్యత రంగాలకు ద్రవ్యనిధులను అందిస్తుంది. బడ్జెట్ రూపకల్పనలో ప్రథమ ప్రాధాన్య అంశంగా చేర్చిన ప్రభుత్వ రాబడి ప్రభుత్వ వ్యయాన్ని అంచనావేసిన తర్వాత వనరులను అన్వేషించడం జరుగుతోంది.

**స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)లో పన్నుల వాటా**

1990-91 ఆర్థిక సంవత్సర కాలంలో కేంద్ర స్థూల పన్ను రాబడులు జిడిపిలో 10.6శాతం ఉంటే తదనంతర సంవత్సరాలలో దిగుమతి సుంకాలు మరియు ఆదాయ పన్ను రూపంలో తరుగుదల ఏర్పడింది. ఆ తర్వాత కాలంలో అనగా ఒక దశాబ్దానంతరం 2001-02 తర్వాత ఎక్కువమంది వ్యక్తులను, సంస్థలను పన్ను పరిధిలోకి తీసుకొని రావడం వలన పన్ను రాబడి గరిష్ట స్థాయికి చేరి 2007-08 ఆర్థిక సంవత్సరంలో 11.9 శాతంగా నమోదు అయింది. తదనంతర ఆర్థిక సంవత్సర కాలంలో (2009-10) జిడిపిలో 9.5 శాతానికి పన్ను నిష్పత్తి తగ్గడానికి ప్రధానకారణం పన్ను రేటు తగ్గింపే! అయినప్పటికీ పన్ను రాబడి ధోరణులు మళ్లీ పెరిగి కేంద్ర పన్ను - జిడిపి నిష్పత్తి 2010-11లో 10శాతం గా నమోదయింది. ఆ తర్వాత పెరుగుదల 2011-12లో జిడిపిలో 10.36శాతంగా లెక్కించబడింది. ఈ రకమైన అనుకూల పెరుగుదల ధోరణి 12వ పంచవర్ష ప్రణాళికలో కూడా ఆశించడం జరిగింది. ఒకవేళ కేంద్రం భారీ ప్రణాళిక రూపకల్పనకు సిద్ధపడితే జిడిపిలో పన్నురేటును 13.0శాతంగా లక్ష్యనిర్దేశం చేసే అవకాశం ఉంటుందని 12వ ప్రణాళికా ముసాయిదాలో పేర్కొనడం జరిగింది. ఈ భారీ రాబడి లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజోపయోగ పన్ను సంస్కరణలను రాబోయే కాలాల్లో


**డా. జె. సనత్ కుమార్,** ప్రిన్సిపల్,
**ఎం. కోటయ్య,** లెక్చరర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిచ్‌కుంద, నిజామాబాద్


ప్రవేశపెట్టాల్సిన నిర్దేశించిన లక్ష్యాలను సాధించడటానికి మరియు దేశ ఆర్థిక వ్యవస్థ పోటీతత్వం, వేగవంతమైన వృద్ధికి వస్తువుల, సేవల పన్ను (జిఎస్‌టి) ఎంతగానో దోహదం చేస్తుందని ఆశించవచ్చు.

**12వ పంచవర్ష ప్రణాళికలో పన్ను - పన్నేతర రాబడి అంచనా**

**(జిడిపి శాతంలో)**

| రాబడి స్వభావం | 2011-12 | 2012-13 | 2013-14 | 2014-15 | 2015-16 | 2016-17 | 12వ ప్రణాళిక సగటు |
|---|---|---|---|---|---|---|---|
| పన్ను రాబడి | 7.40 | 8.14 | 8.53 | 8.72 | 8.83 | 8.91 | 8.68 |
| పన్నేతరరాబడి | 1.40 | 1.10 | 1.09 | 1.09 | 0.98 | 0.88 | 1.01 |

ఆధారం : 12వ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా

స్థూల జాతీయ ఉత్పత్తిలో 8.5 శాతం పన్ను రాబడి కాగా 1.10శాతంగా ఉండే పన్నేతర రాబడి మార్గాలు క్రిందివిధంగా ఉన్నాయి.

**కేంద్ర ప్రభుత్వ పన్నురాబడి మార్గాలు**

**ఎ. ఆదాయ వ్యయాలపై పన్నులు :**

**1. వ్యక్తిగత ఆదాయపన్ను :** మొట్టమొదట ఈ పన్నును 1798లో ఇంగ్లాండ్‌లో 1864లో అమెరికాలో, 1860లో భారతదేశంలో ప్రవేశపెట్టడం జరిగింది. దీనిని స్థూల ఆదాయంపై కాకుండా నికర ఆదాయం మీద వసూలు చేయడం జరుగుతుంది.

**2. కార్పొరేషన్ పన్ను :** జాయింట్ స్టాక్ కంపెనీలు, కార్పొరేషన్‌లు మొదలైన వ్యాపార సంస్థల ఆదాయం మీద విధించే పన్ను ఇది దీనిని 1965-66 నుండి కంపెనీలు చెల్లించే ఆదాయపన్ను సూపర్ టాక్స్ కలిపి కంపెనీ ఆదాయం పన్ను లేదా కార్పొరేషన్ పన్ను అనే పేరుతో విధించబడుతుంది.

**3. వడ్డీపై పన్ను :** దేశంలో వాణిజ్య బ్యాంక్‌లు మంజూరు చేసే రుణాలపై అవి సంపాదించే స్థూలవడ్డీ మొత్తంమీద పన్ను విధింపు 1974లో మొదలైంది.

**4. వ్యయాలపై పన్ను :** ప్రొఫెసర్ కాల్డార్ సిఫారసుల మేరకు 1957లో ఆర్థికమంత్రి టిటి కృష్ణమాచారి భారతదేశంలో వ్యయంపై పన్నును ప్రవేశపెట్టడం జరిగింది.

**ఆస్తులపై కేంద్ర పన్నులు :** ఆదాయ అసమానతలను నిర్మూలించి, సాంఘిక న్యాయం సాధించాలనే లక్ష్యంతో ఈ పన్నులను ప్రవేశపెట్టారు. నికోలస్ కాల్డార్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వం 1957లో ప్రవేశపెట్టింది. ఈ విధానంలో స్థిర, చర ఆస్తులు భూములు, భవనాల నుండి వచ్చే ఆదాయాలపై పన్ను విధిస్తారు.

**ఎస్టేట్ డ్యూటీ :** దీనిని మరణ సుంకం లేదా వారసత్వ సుంకం అని కూడా పేర్కొంటారు. ఈపన్నును 1953లో ప్రవేశపెట్టారు. మరణించిన వ్యక్తి ఆస్తి వేరొక వ్యక్తికి సంక్రమం చేసేటపుడు మొత్తం ఆస్తిపై దీనిని విధిస్తారు. దీనిని 1985లో రద్దు చేశారు.

**కానుకలపై పన్ను :** సంపదపన్ను, మరణ సుంకం, వ్యయంపై పన్నులు ఎగవేయకుండా వాటికి అనుబంధంగా 1958 ఏప్రియల్ నుండి దీనిని ప్రవేశపెట్టడం జరిగింది. దీనిని 1998-99 నుండి రద్దుచేసి, వ్యక్తి ఆదాయంలో భాగంగా పరిగణించడం జరుగుతోంది.

**వస్తు సేవలపై పన్ను**

**కేంద్ర ఎక్సైజ్ సుంకం :** ఇది దేశీయ ఉత్పత్తిపై విధించేది. అమ్మకంతో దీనికి సంబంధం లేదు. దీనిని రెండు విధాలుగా వసూలు చేస్తారు.

**ఎ. మూల్యానుగతమైన పన్ను :** వస్తు విలువలను బట్టి విలువలో కొంతశాతం సుంకంగా విధించబడే పన్ను ఇది. దీని ప్రకారం ధర మారితే ప్రభుత్వానికి రాబడి మారుతుంది.

**బి. నిర్దిష్టమైన పన్ను :** వస్తువు విలువతో నిమిత్తం లేకుండా బరువు లేదా పరిమాణం ఆధారంగా విధించే పన్ను నిర్దిష్టమైనది. 1978లో ఝా కమిటి సిఫారసులు మేరకు చర్చిన విలువ పన్నును ప్రవేశపెట్టినారు. 1985-86లో దీనిని మార్పుచేసి ఎం.ఓ.డి.వ్యాట్‌గా మార్చి, ఆ తర్వాత 2000-01లో సిఇఎన్ వ్యాట్‌గా మార్చారు.

**2. దిగుమతి సుంకాలు :** ఇవి ఎగుమతి దిగుమతి వస్తు సేవలపై విధించే పన్నులు. కేంద్రప్రభుత్వ రాబడిని పెంచుకోవడానికి, అంతర్జాతీయ వ్యాపారాన్ని క్రమబద్దం చేయడానికి వీటిని విధించడం జరుగుతుంది.

**3. సేవల పన్ను :** 1995-96 వరకు కేంద్ర ప్రభుత్వం వస్తువులమీద మాత్రమే పన్నులు విధించేది. ఆ తర్వాత 2005లో సేవల పన్నును ప్రవేశపెట్టారు.

**కేంద్ర ప్రభుత్వ పన్నేతర రాబడి మార్గాలు**

**1. ఫీజు :** సేవలు పొందినందుకుగాను వినియోగదారులు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెల్లించే ద్రవ్యరూపక చెల్లింపు.

ఉదా: లైసెన్స్ ఫీజు

**2. ఫైన్ (జరిమానా) లేక పెనాల్టీ :** ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించినపుడు విధించే ఒకరకమైన జరిమానా. ఉదా: ఆదాయపు పన్ను సకాలంలో చెల్లించనపుడు విధించే అపరాధ రుసుం.

**సామాజిక అనుసంధాన వేదిక**
**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**
ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు
**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**
ఫేస్‌బుక్ అడ్రస్‌లో వీక్షించవచ్చును.

**3. సెస్సు :** ఒక నిర్దిష్ఠ ప్రయోజనం కొరకు చేసే వ్యయంపై విధించేపన్ను. దీనిని ఆ ప్రత్యేక ప్రయోజనం కొరకు మాత్రమే వినియోగిస్తారు. ఉదా: విద్యాసెస్సు

**4. ఛార్జ్ :** ప్రజలకు సేవలు అందించడానికయ్యే ఖర్చును సేవలు పొందినవారి నుండి రాబట్టే ఒక మార్గం.

**5. జప్తు :** ప్రభుత్వ రుణాలు సకాలంలో చెల్లించనపుడు చెల్లించని వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం.

**6. రాయల్టీ :** గనులు, ఖనిజాలను వినియోగించుకున్నందుకు గాను చెల్లించే మొత్తం.

**7. డివిడెండ్స్ :** ప్రభుత్వం వివిధ ప్రైవేట్ మరియు ప్రభుత్వ కంపెనీల వాటాలపై పొందే ప్రతిఫలం.

**8. గ్రాంట్స్ :** తిరిగి చెల్లించే అవసరం లేని విధంగా ఇతర వ్యక్తులు, సంస్థల నుండి పొందిన ద్రవ్యరూపక సహాయాలు.

**9. విరాళాలు :** స్వచ్ఛంధంగా చేసే ద్రవ్యరూపక సహాయం

పైన పేర్కొనిన పది రకాలైన పన్నేతర రాబడి మార్గాలే కాకుండా ఇతర రాబడి మార్గాలు కొన్నింటిని వివరించవచ్చు. అవి బహుమతులు, భాటకం / అద్దె సహాయాలు ప్రభుత్వ ఆస్తుల అమ్మకం, ప్రభుత్వ సంస్థలకు లభించే లాభాలు - ప్రభుత్వం పొందే రుణాలు, ప్రభుత్వం ఇచ్చిన రుణాలపై వడ్డీ, కరెన్సీ ముద్రణ, ఆస్తుల తాకట్టు, వేలం ద్వారా వచ్చే ఆదాయం మొదలైనవి.

కేంద్ర ప్రభుత్వం పొందుతున్న వివిధ రాబడి మార్గాలు ద్రవ్య వనరుల కొరతను తీర్చకపోవడం వలన, నూతన రాబడి మారాలి. అన్వేషణ జరుగుతుంది. వ్యవహారాల పన్ను వంటి కొత్త రాబడి మార్గాల అన్వేషణకు, వాటి అవకాశాల వినియోగానికి తోచిన వసూలు విధానాలను అనుసరించడం నేటి ప్రభుత్వాలకు అత్యంత ఆవశ్యకం. ప్రస్తుత ఆర్థిక మందగమనాన్ని తొలగించి, రాబడి మార్గాల అన్వేషణకు పన్ను సంస్కరణలు చేపట్టి పన్నుభారం తోపాటు ధరల భారాన్ని తగ్గించి సమ్మిళిత వేగవంతమైన వృద్ధికి ఆచరణాత్మకమైన మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పవచ్చు. ■

# భారతదేశంలో భూసంస్కరణలు - ఒక పరిశీలన

వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో భూసంస్కరణలు కీలకపాత్ర వహిస్తున్నాయి. వ్యవసాయ రంగంలోని స్తబ్దతకు, తక్కువ ఉత్పత్తికి, వ్యవసాయ రంగంలోని వ్యవస్థాపూర్వకమైనలోపాలే కారణాలు. ఇది దేశ ఆర్థికాభివృద్ధిని కృంగదీస్తున్నది. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయ రంగంలో అనేక లోపాలు ఉండటంవల్ల భూసంస్కరణల అవసరం ఏర్పడింది.

ఐక్యరాజ్యసమితి (యు.యస్.ఓ) చిన్న సన్నకారు రైతుల, వ్యవసాయ కూలీల, కౌలుదారులు, మేలును దృష్టిలో ఉంచుకొని భూమిని పునః పంపకం చేయడమే భూసంస్కరణలు అని నిర్వచించింది. వీరి ప్రకారం భూమి పునఃపంపకం కౌలుదారి విధానం వద్ద, కౌలుదారులకు రక్షణ మొదలైన వాటి ద్వారా ఆదాయ అసమానతలను తొలగించి ఆర్థిక సమానత్వ లక్ష్యాన్ని సాధించవచ్చును.

భూసంస్కరణ వల్ల వ్యవసాయ ఉత్పత్తిలో పెరుగుదల వ్యవసాయ ఆదాయాన్ని న్యాయంగా పంపిణీ చేయడం, సాంఘీక, ఆర్థికన్యాయం చేకూర్చడం, రైతులకు ప్రోత్సాహం,సమర్థవంతమైన నిర్వహణ,మూలధన కల్పన మొదలైన లాభాలను సాధించవచ్చు.

**భారతదేశంలో భూసంస్కరణలు**

భారతదేశంలో వ్యవసాయరంగం వెనకబడి ఉండటానికి వ్యవస్థాపూర్వక కారణాలు ప్రధానమైనవి. స్వాతంత్ర్యానికి పూర్వమే భారతదేశంలో భూసంస్కరణలు ప్రధానమైన అంశంగా చర్చించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా అనేక రైతు సమస్యల మీద పోరాడటం జరిగింది. భారతదేశంలోని పేదరికాన్ని తొలగించి వారి జీవన ప్రమాణాలను పెంచాలంటే ప్రస్తుతం ఉన్న ఆర్థిక, సాంఘిక వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావడం జరిగింది.

భూసంస్కరణల అవసరం అనే అంశంపై 1935లో చారిత్రాత్మకమైన తీర్మానాన్ని ఆమోదించారు. ఇందులో గ్రామీణ ప్రజల జీవితాల అభివృద్ధికి, దున్నేవాడికే భూమి ఉండాలని,మధ్యవర్తులతో నిమిత్తం లేకుండా రైతులే ప్రభుత్వానికి ప్రత్యక్షంగా పన్ను చెల్లించే విధానం ఉండాలని తీర్మానించారు.

డా॥ కె. రవీందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్
శివరామ్ సురేష్ గౌడ్

**రైత్వారి పద్ధతి**

మొట్టమొదటిసారిగా ఈ పద్ధతిని మద్రాసు రాష్ట్రంలో 1772 సంవత్సరంలో థామస్ మన్రో అనే బ్రిటిష్ అధికారి ప్రవేశ పెట్టాడు. ఇది క్రమక్రమంగా బొంబాయి, బీహర్ రాష్ట్రాలకు వ్యాపించి ఇది మొత్తం హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా ఉన్నది. ఈ వ్యవస్థలో భూమిని సాగుబడి చేసేవారే ప్రత్యక్షంగా ప్రభుత్వానికి శిస్తు చెల్లించడం జరుగుతుంది. ఈ పద్ధతిలో అతివృష్టి, అనావృష్టి సమయాలలో ప్రజలు ప్రభుత్వానికి నివేదించుకుంటే శిస్తుల్లో తగ్గుదల లేదా మాఫీకి అవకాశాలు ఉండేది. నిజానికి ఈ పద్ధతిలో మధ్యవర్తులకు అవకాశాలు లేవు.

**జమిందారీ పద్ధతి**

బ్రిటీష్ ప్రభుత్వం 1793 వరకు భూమి శిస్తు వసూలు చేసే అధికారాన్ని వేలంపాట ద్వారా అమలు చేసేవారు. కాని దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు రావలసిన భూమి శిస్తు సరిగా రావడం లేదని 1793లో లార్డ్ కారన్ వాలస్ అనే పశ్చిమ బెంగాల్ గవర్నర్ జమీందారి పద్ధతి ప్రవేశపెట్టారు. రైతుల నుంచి శిస్తు వసూలు అధికారాన్ని కొందరు వ్యక్తులకు శాశ్వతంగా వంశపారంపర్యంగా హక్కుగా ఇవ్వడం జరిగింది. ఈ పద్ధతి ఒరిస్సా, బీహర్‌లలో పూర్తిగాను, ఉత్తర్‌ప్రదేశ్, అస్సాం, మద్రాస్ రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలకు వ్యాపించింది. పన్ను వసూలు చేసినందుకు వీరికి 1/4 వంతు కమిషన్ నిర్ణయించారు.

**మహల్వారి పద్ధతి**

సర్ మొకంజీ అనే బ్రిటీష్ అధికారి 1883లో ఆగ్రా, అయోధ్యలో ముస్లీం సంప్రదాయానికి అనుగుణంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశాడు తరువాత ఇది పంజాబ్‌కి వ్యాపించింది. ఇందులో గ్రామంలోని భూమి అంతా గ్రామస్తుల ఆస్తిగా పరిగణించి గ్రామం అంతటికీ శిస్తు నిర్ణయించారు. ఈ శిస్తు చెల్లించే బాధ్యత ఉమ్మడిగానూ, వ్యక్తిగతంగానూ ప్రతి ఒక్కరికీ ఉండేది. పన్ను వసూలు చేసిన వారికి 5 శాతం కమీషన్ ఉంటుంది.

**కౌలుదారీ చట్టాలు**

జమీందారి, రైతువారి ప్రాంతాలలో కౌలుదారీ విధానం చాలా సర్వసాధారణమైనది. జమీందారులు, అనుపస్థితి భూస్వాములు స్వంతంగా వ్యవసాయం చేయలేక తమ భూమిలో కొంతభాగం సన్నకారు రైతులకు, పొలంలేని శ్రామికులకు, సేద్యం చేయడాని కిచ్చే పద్ధతిని కౌలుదారీ దారి పద్ధతి అంటారు.

**జిరాయితీ హక్కులున్న కౌలుదార్లు**

వీరికి అనేక రక్షణలుంటాయి. కౌలు చెల్లిస్తున్నంత కాలం కౌలుదార్లను తొలగించడానికి వీలు లేదు అంటే కౌలు శాశ్వతం అన్నమాట భూమి అభివృద్ధికి అవసరమైన ఖర్చును భూస్వామి భరిస్తాడు. భూస్వామి భూమి అమ్మాలనుకున్న మొదట ఈ కౌలుదారునికే అమ్మాలి.

ఏ హక్కులులేని కౌలుదార్లు

వీరికి కౌలు భద్రత ఉండదు. భూస్వాములు తమ ఆధీనంలోని భూమిని మరికొంత మంది రైతులకు కౌలుకిస్తారు. భారతదేశంలో ఎక్కువ మంది కౌలుదార్లు ఈ వర్గానికి చెందినవారే. ఈ రకం కౌలుదారులకు కౌలుకు సేద్యం చేస్తారే తప్ప ఏ హక్కు ఉండదు.

**ప్రభుత్వ ఖజానా**

ఉత్తర్‌ప్రదేశ్ 1893-94లో జమీందారులు రైతుల నుండి వసులు చేసిన రూపాయలు 12.24కోట్లు ఉండగా ఇది 1944-45 వరకు 17.53కు పెరిగింది. కాని జమీందారులు ప్రభుత్వానికి చెల్లించిన మొత్తం 1893 నుంచి 1894లో కేవలం 5.93 కోట్లు చెల్లించగా 1944-45లో 6.82 కోట్లు మాత్రమే ఉంది. చెల్లించడం జరిగింది. దిని బట్టి ప్రభుత్వ ఖజానాలో లోటును అంచనా వేయవచ్చును.

**మధ్యవర్తుల తొలగింపు చట్టం**

భూమి దున్నేవాడికి, ప్రభుత్వానికి మధ్య ఉన్న మధ్యవర్తులను తొలగించాలనే ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 1948లో మద్రాసు రాష్ట్రంలో ఇది చట్టంగా రూపొందించడమైంది. ఆ తర్వాత 1949-50 సంవత్సరంలో బొంబాయి, హైద్రాబాద్, బీహర్, 1951 సంవత్సరం మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, అస్సాం, 1952లో ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, 1953లో పశ్చిమబెంగాల్, మైసూర్ రాష్ట్రాలలో ఈచట్టం ప్రారంభించడం జరిగింది. భూస్వాముల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వీరు సేద్యం కొనసాగిస్తారు.

**వివిధ రాష్ట్రాలలో కౌలు పరిమాణం**

జనాభా పెరుగుదల వల్ల వ్యవసాయేతర రంగాలు అభివృద్ధి చెందక పోవడం వల్ల భూమిపై ఆధారపడేవాళ్ల సంఖ్య విపరీతంగా పెరిగి భూమికి డిమాండ్ పెరిగి, కౌలు పరిమాణం క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. 1930-40 కాలంలో పంజాబ్‌లో భూస్వాములు బేతాయి పద్ధతి క్రింద 80శాతం పంటను బాటకరూపంలో తీసుకొనేవారని తేలింది. దీనిని దృష్టిలో ఉంచుకొని మొత్తం ఉత్పత్తిలో 1/4 లేదా 1/5 భాగం మాత్రమే కౌలు పరిమాణం ఉండాలని మొదటి పంచవర్ష ప్రణాళిక సూచించింది.

**వివిధ రాష్ట్రాల కౌలు పరిమాణం**

| క్రమసంఖ్య | రాష్ట్రాలు | కౌలు పరిమాణం |
|---|---|---|
| 1. | అస్సామ్, కర్ణాటక, మణిపూర్, త్రిపుర | 1/5నుంచి1/4 భాగం |
| 2. | గుజరాత్, మహరాష్ట్ర, రాజస్థాన్ | 1/6నుంచి1/4 భాగం |
| 3. | ఒరిస్సా, బీహర్, కేరళ | 1/4 భాగం |
| 4. | పంజాబ్, హరియానా, జమ్ముకాశ్మీర్ | 1/3 భాగం |
| 5. | తమిళనాడు | 33 నుండి 40శాతం |
| 6. | ఆంధ్రప్రదేశ్ | 25 నుండి 30 శాతం<br>1/4 నుండి 1/3 |

వ్యవసాయ రంగంమీద జనాభా ఒత్తిడి ఎక్కువగా ఉన్నంతకాలం రైతులు భూస్వాములకు చెల్లించే కౌలు పరిమాణం చట్టప్రకారం నిర్ణయించిన మొత్తంకంటే ఎక్కువగా ఉంటుంది. వాస్తవానికి భూమికోసం రైతులు భూస్వాములు చుట్టూ తిరుగుతున్నంత కాలం కౌలు పరిమాణాన్ని నిర్ణయించే శాసనాలను అమలు జరపడం కష్టం.

**ముగింపు :**

భారతదేశంలో భూసంస్కరణల ఆవశ్యకతను గుర్తించి అనేక చట్టాలను రూపొందించినారు స్వాతంత్ర్యానంతరం ఎంతో ఉత్సాహంతో వీటిని ప్రారంభించడం జరిగింది. అధికోత్పత్తి, అధికసామర్థం ఉండే వ్యవసాయ వ్యవస్థను రూపొందించడం భూ యాజమాన్యానికి సంబంధించిన అసమానతలను తగ్గించట్టం వ్యవసాయం రంగంలోని సాంఘికన్యాయాలను, పీడనలను తొలగించడం వంటి ప్రయోజనాలను సాధించడమే భూసంస్కరణల లక్ష్యం.

భూసంస్కరణల ద్వారా వ్యవసాయోత్పత్తి, పెరగాలని, భూయాజమాన్యాలంలో అసమానతలను తగ్గించాలనే ముఖ్య ప్రయెజనాలను ఆశించడం జరిగింది. అయితే భూసంస్కరణల ఫలితంగా వ్యవసాయోత్పత్తి పెరిగిందని సరైన ఆధారాలతో ధృవీకరించలేము. భారతదేశంలో వ్యవసాయోత్పత్తులు పెరుగుతూనే ఉన్నాయి. కాని ఇవి భూసంస్కరణం ఫలితం కాదని సస్య విప్లవం ఫలితంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు రావడం వల్ల సాధ్యపడిందని అంటారు.

భూసంస్కరణల ప్రయోజనాలను లబ్దిదారులకు అవగాహన అయ్యేటట్లు విద్యావిస్తరణ, రాజకీయ చైతన్యం కలగజేయాలి. అన్ని వర్గాల ప్రజల సహకారం, లబ్ధిదారులలో ఐక్య సంఘటనలతో పాటు, భూస్వాములు, రాజకీయ వేత్తలు, ప్రభుత్వయంత్రాంగాన్ని నడిపేప్రజలు, అన్ని స్థాయిలలోనూ సహకారం అందించినపుడే ఈ సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తాయి. ■

# ఆర్థికాభివృద్ధి దిశగా భారత్-విజయాలు-సవాళ్ళు

అభివృద్ధి అంటే స్థాపించిన పరిశ్రమలు, కట్టించిన కార్యాలయాలు, వనరులు కాదు. అభివృద్ధి అంటే ఆయా పరిశ్రమల ఉత్పత్తుల ఆధారంగా, అయా కార్యాలయాల ఆదాయం ఆధారంగా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడడమే అభివృద్ధి. ఇదే విషయాన్ని మాజీ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడైన రాబర్ట్ మెక్ నమారా చెప్పారు. "పెరిగిన స్థూల జాతీయోత్పత్తి వలన ప్రజలు లాభపడలేనపుడు ప్రజల సంక్షేమానికి ఉపయోగపడనపుడు, ప్రజల కనీసావసరాలు తీరలేనపుడు ఆ ఆర్థికవృద్ధి వృధా!"

ప్రపంచ జనాభాలో 16శాతం మంది మాత్రమే అభివృద్ధి చెందిన దేశాల్లో నివసిస్తున్నారు. మిగిలిన 84శాతం ప్రజలు అభివృద్ధి చెందుతున్న లేదా అభివృద్ధి చెందని దేశాల్లో నివశిస్తున్నారు. పథకాల అమలు, శ్రమ పెట్టుబడి, మూల ధన నిల్వలు మొదలైన వాటిపై ఏ దేశ అభివృద్ధి అయినా ఆధారపడి ఉంటుంది.

అభివృద్ధిని ఎప్పుడూ ఒకేవిధంగా, సమతుల్యతతో నిర్వహించడం అనేది ఒక సవాలు. ఈ సవాలును తట్టుకుని, మారుతున్న దేశ పరిస్థితులకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థను సమతుల్యతతో నడిపే యంత్రాంగం ఉండాలి. తగిన వనరులుండాలి, వనరులు సద్వినియోగం కావాలి. వనరులను క్రమానుగతంగా అభివృద్ధి కొరకు వాడాలంటే, అందుకు తగిన మానవ నైపుణ్యాలు ఉండాలి. ఇలా ఆర్థిక అభివృద్ధి చాలా అంశాల కలయికతో నడిచే ప్రక్రియ.

ప్రపంచ బ్యాంకు వారి అంతర్జాతీయ పేదరికపు రేఖ అంచనా ఒక వ్యక్తి యొక్క ఒక రోజు సంపాదన ఒక డాలరు అయినట్లైతే, అతను పేదరికపు స్థాయికి పైన ఉన్నట్లు. అంటే, ఒక డాలరు ఆదాయం కనీస జీవన స్థాయిగా పేదరికపు రేఖను గుర్తిస్తుంది. భారత్ లో 2004-05 లో 34.3శాతం ప్రజలు పేదరికపు స్థాయికి దిగువన ఉన్నారు. 2007 లో అది 15.1శాతానికి తగ్గింది. అంటే, ప్రజల జీవన స్థాయి మెరుగుపడింది. మన జాతీయ పేదరికపు రేఖ ప్రకారం 2004-05 లో 27.5శాతం ప్రజలు పేదరికపు రేఖకి దిగువన ఉన్నారు. 2007 లో అది 19.3శాతానికి తగ్గింది. అంటే ప్రజల జీవన స్థాయి మెరుగుపడిందని మనకు అర్థం అవుతుంది. కనీసావసరాలు తీరడం, ఆదాయం పెరగడం మాత్రమే కొలమానంకాదు. మానవ వనరుల వినియోగం సక్రమంగా జరుగుతుందా లేదా అన్నది చూడాలి. జీవన స్థితిగతులు మెరుగుపడ్డం అంటే దీర్ఘకాలిక ప్రయోజనాలకు దారి ఏర్పడడం.


**శ్రీమతి కె. విజయభాను**
ఫ్రీలాన్స్ రచయిత్రి


ప్రపంచ అభివృద్ధి నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో పదహారు శాతం జనాభాను కలిగిఉన్న అధిక ఆదాయ దేశాలు, ప్రపంచ స్థూల జాతీయాదాయంలో 77శాతం వాటాను కలిగి ఉన్నాయి.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ చలనశీలి. దీర్ఘకాలిక ప్రయోజనాలకోసం పథకరచన చేయగలిగినపుడు ఈ చలనం వేగాన్ని పుంజుకుంటుంది. చలన ప్రక్రియకు గీటురాయిగా వాస్తవిక తలసరి ఆదాయాన్ని పరిగణిస్తారు. ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన నిబంధన అయిన న్యాయమైన, సమానమైన సంపద పంపిణీ,

**ఆర్థిక అంశాలు :** భారత్ తలసరి స్థూల జాతీయాదాయం మార్పిడి రేటు ఆధారంగా 1,070డాలర్లు. కొనుగోలు శక్తి ఆధారంగా 2,960 డాలర్లు

**భారత్ వృద్ధి రేటు**

| | | | |
|---|---|---|---|
| 1990-2000 | - 6 శాతం | 2000-2005 | - 7 శాతం |
| 2010 లో | - 11.40శాతం | 2013 | - 4.7శాతం |

వ్యాపార ఒడంబడికల విషయంలో ఇంకా పరిశోధన అవసరమనీ, ఇంకా సులభమైన పద్ధతులను అవలంబిస్తే అంతర్జాతీయ వ్యాపారం లో భారత్ అన్ని దేశాలకన్నా ముందుండగలదని ఆర్థిక నిపుణుల అంచనా! వ్యాపార సరళీకరణ ద్వారా చాలా లాభాలు సాధించవచ్చు. ప్రవేటీకరణ సాధ్యాసాధ్యాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ ముందంజలోనే ఉన్నా, కొన్ని వస్తువుల వినియోగంలో విపరీత ధోరణి కనిపిస్తుంది. దీని వల్ల సామాజిక, పర్యావరణ సమతుల్యతకు విఘాతం కలుగుతుంది. ఉదాహరణకు మన దేశం ఇపుడు "ఈ వేస్ట్ డంపింగ్ యార్డ్" గా మారింది.

వ్యాపార సుంకాల సాధారణ ఒడంబడికకు నూతన అంశాలను జోడించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ అంచనాల ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ ఇపుడు ఒడిదుడుకుల్లో ఉంది.

కానీ ఒడిదుడుకుల్లో సైతం అంతర్జాతీయ వ్యాపారాన్ని నిపుణతతో నిర్వహిస్తోంది.

నైపుణ్యాల కొరత ఎక్కువై ఒక వృత్తికి అలవాటు పడ్డ శ్రమజీవులు, ఆ పని లేక, వారి కులవృత్తిని వదిలిన తర్వాత ఇతర పనులు చేయడానికి తగిన నైపుణ్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రకంగా దాదాపు ముప్పైనాలుగు శాతం శ్రామిక శక్తి నిరుపయోగంగా మారుతుంది.

సమాజంలో విద్య, ఆరోగ్యం ప్రజా సంక్షేమా నికి సంబంధించినవి. ప్రభుత్వం ఈ రెంటిపై దృష్టి సారించి, ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. కానీ స్థూల ఆర్థిక నిల్వల విషయంలో వెనుకబడి ఉండడం వలన, ఆచరణ కష్టసాధ్యమౌతోంది.

**మానవ అభివృద్ధి సూచీ (హెచ్.డి.ఐ.)**

జాతీయాదాయం అతి విలువైన సూచీ. దీని ఆధారంగానే అభివృద్ధిని అంచనా వేస్తాం. అమెరికా భారతదేశం మీద 45 రెట్లు ఎక్కువ స్థూల జాతీయాదాయం కలిగి ఉంది.

**స్థూల జాతీయోత్పత్తి- ప్రభుత్వ ప్రైవేటు రంగాలు**

ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలు ఒకదానికొకటి ధీటుగా పనిచెయ్యాలి. రెండింటి పని సామర్థ్యంలో ఎక్కువతక్కువలు లేకుండా ఉండాలి. ఇది అమలు సాధ్యం కావాలంటే ఒక నిర్దిష్టమైన ప్రణాళిక, అమలును సాకారం చేయగల నిపుణులైన యంత్రాంగం ఉండాలి.

**మన దేశ అర్థిక వ్యవస్థలో అభివృద్ధి లక్షణాలు**

వ్యవసాయ రంగంలో ఎనలేని అభివృద్ధిని సాధించిన దేశంగా భారతదేశం గురించి చెప్పవచ్చు. 58శాతం ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారు. జనాభా పెరిగిపోవడం వలన ఆహారోత్పత్తికీ, జనాభాకీ నిష్పత్తి సరిపోవడం లేదు. తలసరి ఉత్పత్తిని తగ్గించే అతి ముఖ్యమైన అంశం జనాభా పెరుగుదల! నేడు ప్రజల్లో వచ్చిన మార్పు వలన జనాభా పెరుగుదల కొంచెం తగ్గింది. ప్రభుత్వ పథకాలు కూడా ఇందుకు దోహదపడ్డాయి. కానీ జనాభాను ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉంది. 2008లో స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)లో వ్యవసాయరంగం వాటా 18 శాతం.

**మార్కెటింగ్:**

మార్కెటింగ్ పెరిగింది. జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ మార్కెట్ కు మన ఉత్పత్తులు పెరిగాయి. అయితే, ఇంకా కొన్ని నిబంధనలను సడలించాల్సిన అవసరం ఉంది. అలాగే కొన్ని నిబంధనలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది.

**బ్యాంకింగ్, బీమా రంగాలు :** బ్యాంకింగ్, బీమా రంగాలు ఒకప్పుడు చాలా వెనుకబడి ఉండేవి. సామాన్య ప్రజలకు అర్థం కావన్నట్లుండే ఈ రంగాలు ఇప్పుడు ప్రజల జీవనంలో ఒక అతి ముఖ్యమైన భాగంగా మారాయి.

సాఫ్ట్ వేర్ అంటే మేథావి వర్గాన్నికి చెందినదన్న భావనలేదిపుడు. పెట్టుబడులు పెరిగాయి. ప్రాజెక్టులు పెరిగాయి. ఈ గవర్నెన్స్ వల్ల ఎన్నో పనులు సత్వరంగా పూర్తవుతున్నాయి. ఈ రంగంలో ఆర్థికాభివృద్ధి కూడా సాధిస్తున్నాం.

సమాచార, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవడం వలన ఎన్నో లాభాలు ఉంటాయి. ఆర్థికాభివృద్ధికి ఇప్పుడు ఇదొక మూల కారకంగా చెప్పడం అతిశయోక్తి కాదు.

**సంక్షేమ పథకాలు, సబ్సిడీలు**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు రాయితీల వలన భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుంది. ఈ పథకాల అమలుకు ఆదాయవనరుగా సహకరించేందుకు ఇతర మార్గాలను కూడా అన్వేషించడం ఇపుడు అత్యవసరం. ఆర్థిక మాంద్యానికి దారితీసే ఏ పథకమైనా ఆ దేశ ప్రగతిపై పెను దెబ్బ తీస్తుంది.

**సగటు మానవుడు- విషయ పరిజ్ఞానం**

ప్రజలు తమ దేశ ఆర్థిక వ్యవస్థను గురించిన పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా, అవగాహన కలిగిన పౌరులను కలిగి ఉండడం ఒక గొప్ప విజయం. ఈ విజయాన్ని సాధించాలంటే, ప్రభుత్వ కార్యకలాపాల గురించి ప్రజలకు చైతన్యం కలిగించాలి. వారి సహకారాన్ని తీసుకోవాలి. వ్యక్తిగత జీవితపు విజయాలు దేశ భవిష్యత్ నిర్మాణానికి ఉపయోగపడాలనే దృక్పథాన్ని వారిలో కలిగించే కార్యక్రమాలను చేపట్టాలి.

**సమస్యలు-పరిష్కారాలు- ఆర్థికాభివృద్ధి**

అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, కెనడా, యూరప్ అనుసరించిన విధానాలనే మనమూ అనుసరించాలనుకోవడం పొరపాటు. మన దేశ భౌగోళికాంశాలనూ, సమకాలీన పరిస్థితులనూ దృష్టిలో పెట్టుకుని తగిన విధానాల రూపకల్పన జరగాలి. మన దేశానికి ఉన్న గొప్ప సంపద మన ఆర్థికవేత్తలు. వీరి సలహాలు, సూచనలు తీసుకోవాలి. సమకాలీన సమాజానికి తగిన ఆర్థికవేత్తలను మానవ వనరును భవిష్యత్ కోసం సిద్ధం చేసుకోవాలి. అసమానతలను రూపుమాపడానికి నైపుణ్యాల వృద్ధిపై అధికంగా దృష్టి సారించాలి. సహజవనరుల వినియోగం సక్రమంగా జరగాలి. సహజవనరుల అధిక వినియోగం లేదా దుర్వినియోగం వలన భవిష్యత్ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులకు గురౌతుంది. విక్రయం కాగల మిగులు మన దేశంలో ఎంతో ఉన్నప్పటికీ, సరైన పథకరచన కొరవడి, ఉత్పాదకత నిల్వలు బలహీనపడుతున్నాయి. కనీసావసరాలు తీరగా మిగిలిన ఉత్పత్తిని విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలి. విదేశీ వ్యాపారం ఒక కళ. అందులో ఆరితేరినదని మన భారతదేశానికి అనాదికాలంగా గొప్ప పేరుంది. ఆర్థిక పరిపుష్టికి ఇదొక మంచి మార్గం.

అభివృద్ధి చెందుతున్న దేశాలకూ, చెందిన దేశాలకూ తలసరి ఆదాయాల్లో తీవ్రమైన తేడాలున్నాయి. ఈ తేడాలు సమసిపోయేందుకు తగిన కృషి చేసినపుడు, ఆ తేడాలు సమసిపోయినపుడు, మన దేశం కూడా ఆర్థిక వృద్ధి గురించి మాట్లాడుతుంది. భారత్ కూడా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతుంది! ■

# తెలుగు జానపద సామెతలు - ఒక పరిశీలన

సామెతలు జానపద సాహిత్య ప్రక్రియలో ఒక భాగం – Quotation is a good King. There is a community of thought in it (ఒక జాతి ఆలోచనంతా సామెతలలో నిక్షిప్తమై ఉంటుంది. – - Johnson (Indian Express - Dt. 15-06-1983)

సామెతలు భాషా సముద్రంలోని ఆణిముత్యాల్య వంటివి. తరతరాలుగా మానవుడు సాధించిన ప్రగతిని సామెతలలో మనం చూడవచ్చును. సామెతలు ఏ ఒక వ్యక్తి అనుభూతిలో చెందిన అభివ్యక్తీకరణ కాక, సామూహికానుభవ సారాంశమని చెప్పవచ్చును. సామెతలు తెలుపలేని విషయాలు సర్వసామాన్యంగా లేవని చెప్పవచ్చును. తెలుగులో "సామెతలు లేని మాట – ఆమెత లేని ఇల్లు" అను సామెతే దాని ప్రాముఖ్యాన్ని తెలుపుతుంది.

సామెత లేని భాష ఉండదు. డా॥ చిలుకూరి నారాయణరావు అభిప్రాయం ప్రకారం సామెత అనునది సామ్యం యొక్క అసాధు రూపం. సామ్యమనగా పోలిక కావున ఒక వస్తువును మరొక వస్తువులో పోల్చి చెప్పునది సామెత అని తెలుస్తుంది.

విశ్వనాథ సత్యనారాయణ "ఒక పండితార్థాన్ని కొద్ది మాటలలో చెబుతుంది సామెత" అని తెలిపారు. నానుడులు, సుద్దులు, జన శ్రుతులు, శాస్త్రములు, న్యాములు మొదలైనవన్నీ సామెతలనే సమానార్థముననే వాడబడుచున్నవి.

"గతానుభవాన్ని దృష్టిలో ఉంచుకొని, వర్తమానాన్ని ఆలోచిస్తూ భవిష్యత్తునకు వర్తించునది సామెత" అని సామెతను గూర్చి ఆరుద్ర అభిప్రాయపడితే, సి. వేదవతి "అనంతమైన జీవితానుభూతులకు అందమైన వ్యాఖ్యానాలు సామెతలు – సరళత, సరసత, సహజత, సంక్షిప్తతతో పాటు సర్రున దూసుకువచ్చే సూటిదనం సామెతకు ముఖ్య లక్షణాలు" అన్నారు.

సామెతల గురించి పరిశోధన చేయుట వల ఆ జాతి సంస్కృతి, సాహిత్య పరిస్థితి, వారి సాంఘిక సంస్కారము, గృహ జీవన సంబంధి మొదలైన పూర్తి సమాచారం అంతా మనం తెలుసుకోగలము.

**సలేంద్ర వినోద్,** ఎం.ఎ. తెలుగు, తెలుగు విభాగం,
కాకతీయ యూనివర్సిటీ, వరంగల్

సాంఘిక శాస్త్రజ్ఞులకు ఆనాటి సమాజంలోని సంప్రదాయము, భాషా శాస్త్రజ్ఞులకు ఆనాటి ప్రజలు ఉపయోగించిన భాష; నృశాస్త్రజ్ఞులకు (Anthropologist) ఆనాటి జీవన సరళి తెలియటానికి వీలవుతుంది.

తెలుగుదేశంలోని సామెతలను ఆంగ్లేయులు బ్రౌన్, కౌల్, మెకంజీ మొదలగువారు సేకరించి గ్రంథస్తం చేసారు. ఈ రంగంలో "ఆంధ్ర లోకోక్తి చంద్రిక" మొదటి సామెతల సంకలన గ్రంథమని టేకుమళ్ల కామేశ్వరరావు అభిప్రాయం – చిలుకూరి నారాయణరావు దేశమంతటా తిరిగి సామెతలలను సేకరించారు. దీనిని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు తెలుగుసామెతలు అను పేరుతో గ్రంథంగా అచ్చువేసారు. నేదునూరి గంగాధరం విశేషమైన కృషి చేసారు.

సామెతను సంస్కృతంలో లోకోక్తి, న్యాయము అనీ హిందీలో "కహావత్" అని ఆంగ్లములో ప్రావర్బ్ అనీ, లాటిన్ భాషలో "ప్రావెర్బిబయమ్" అని అంటారు.

జానపద సాహిత్యానికి సంబంధించిన సామెతలను

1. పండుగలు, వేడుకలకు సంబంధించిన సామెతలు
2. స్త్రీకి సంబంధించిన సామెతలు
3. శ్రామికులకు సంబంధించిన పాటలలోని సామెతలు
4. పిల్లలకు సంబంధించిన సామెతలు
5. హాస్యమునకు సంబంధించిన సామెతలు
6. పారమార్థికమునకు సంబంధించిన సామెతలు
7. ప్రేమకు సంబంధించిన పాటలలోనిసామెతలుగా విభజన చేయవచ్చు. వ్యాస పరిమితి దృష్ట్యా కొన్ని తెలుగు జానపద సామెతలను పరిశీలిద్దాం.

భారతీయ జన జీవనములో పండుగలకు ప్రత్యేక స్థానం ఉంది. భారతీయ జీవన విధానానికి పండుగను ఒక నిదర్శనంగా పేర్కొనవచ్చును. తెలుగు వారి పండుగలు ఎక్కువే. పండుగ అంటే ఎక్కువ ఆనందాన్ని పొందునది జానపదులే అని చెప్పవచ్చును. తమ ప్రతి అనుభవాన్ని జానపదులు సామెతగా మలిచారు.

పండుగొచ్చితేను పిండికే చేటు
అల్లుడొచ్చితేను అత్తకే చేటు

"జామాత దశమ గ్రహః" అనునది సంస్కృత లోకోక్తి. అల్లుడు అత్తవారింటికి వచ్చినప్పుడు ఎన్నో మర్యాదలు చేయవలసి ఉంటుంది.

అత్తగారికి వంట గదిలో పని పెరుగుతుంది. ఎంత సహాయము చేసినా అల్లుడు అత్తగారికి కృతజ్ఞుడుగా ఉండడు. పండుగ వస్తే ఏది ఎట్లున్నా పిండి వంటలు చేయాల్సిందే. కాబట్టి పిండి నష్టమగును. పండుగకు పిండి నష్టమైనట్లే అల్లుడు వస్తే అత్తకు నష్టమవుతుందని భావం. అత్తా అల్లుళ్ళ సంబంధాన్ని తెలిపే సామెత ఇది.

"బోరు బోరు మేళాలు బోగ మాటల్లు
మల్లె పూదండల్లు మంగళారతులూ"

పెళ్ళిళ్ళలో బోగము మేళాలుండుట ప్రాచీన ఆచారం. పెళ్ళి పందిరి వర్ణన కూడ వుంది.

జానపద సాహిత్యంలో స్త్రీలకు సంబంధించిన సామెతలు ఎక్కువగా ఉన్నవి. జానపద గేయాలు స్త్రీలే ఎక్కువగా పాడటం కూడా దానికి ఒక కారణం.

"చూలింత బాలింత సుఖము గోరితే
లేత  మామిడి చెట్టు పూత గోరింది".

బాలింతను లేత మామిడి చెట్టుతో పోల్చుట జానపదుల ప్రత్యేకత. పూతబట్టిన చెట్టు ఏ విధంగా అందంగా కనిపిస్తుందో, అలాగే సంతానవతియైన స్త్రీ జీవితం ధన్యమవుతుందని భావం.

"కలవారి కూతురా గారాబు పట్టి
కందుతా వడబోసి కడుగుతున్నాది"

స్త్రీ పుట్టింటిలో ఎంత సుఖంగా ఉన్నా అత్తవారింటిలో పనిచేయాలనే సత్యాన్ని తెలుపుతున్నది. "గారాబు పట్టి" చక్కని తెలుగు పలుకుబడి.

"రాగల్లయిసిరేటి వో రామచిలుకా
మొగుడెందు బోయెనే మొగము కళ దప్పె"

స్త్రీకి అన్ని సంపదల కన్నా భర్త క్షేమమే ముఖ్యమని తెలుపుచున్నది. భార్యాభర్తల అనుబంధాన్ని తెలియచేస్తున్నది.

"నమ్మి నానవోస్తే
పుచ్చి బుర్రలైనట్లు"

ఒక వ్యక్తిని మనం నమ్మి, అతని నుండి మంచిని ఆశించినపుడు, అతని నుండి మనకు చెడు ఎదురైన సందర్భాల్లో ఇటువంటి సామెతలు వాడుతుంటారు. వ్యవసాయదారులు విత్తనాల కొరకని కొన్ని రకాల ధాన్యాలను బూడిద, వేపాకు కలిపి నిలవ ఉంచుతారు. తరతరాలుగా ఈ విధంగా విత్తనాల నిలువ జరుగుతూ వస్తున్నది. కాని ఏదైనా లోపం జరిగినపుడు ధాన్యం పుచ్చి పోవడం జరుగుతుంది. అనుభవ పూర్వకంగా వచ్చిన ఆ నిజాన్ని జరిగిన మరో సంఘటనతో పోల్చి చెప్పే సందర్భంలో ఈ సామెత సృష్టి జరిగింది.

కవి, పండితుల రచనలలో వచ్చే సామెతలు కృతకంగా ఉంటాయి. జాన పదుల సంభాషణల్లో, గేయాల్లో వచ్చే సామెతలు మణులంత విలువైనవి.

"ఎవరు జేసిన కర్మ వారనుభవింపక ఎవరికైనను తప్పదన్నా"

అనేది పల్లె ప్రజల సంపూర్ణ విశ్వాసం. గృహిణుల విషయంలో ఇది నిత్య సత్యం. ఇంటిలో వండిన చద్ది రుచి ఎలా వున్నా, తినవలసినదే. ఇది ఇల్లాలికి తెలిసిన సత్యం. పల్లె ప్రజలకు తెలిసిన పరమ సత్యం. చేసిన కర్మ ఫలము మంచిదైనా, చెడైనా, అనుభవించక తప్పదనే నీతి దానిలో ఉంది. కర్మ సిద్ధాంతం మీద, భగవంతుని మీద, నీతి నిజాయితీ మీద, సత్ప్రవర్తనపైన పల్లె ప్రజలకెంతటి నమ్మకమో ప్రేమో, విశ్వాసమో తెలుస్తుంది.

"ఉంటే ఉగాది
లేకుంటే ఏ కాశి"

పల్లీయుడు కష్టపడి సంపాదిస్తాడు. ఫలితం లభించినపుడు తాను కడుపునిండా తింటాడు. ఇరుగు పొరుగులకు పంచుతాడు. తాను సుఖ పడి సమాజాన్ని సుఖ పెడతాడు. ఉన్నదంతా హరించుకుపోయింది. బీదతనం. దానికి బాధ పడక ఉపవాసమైనా ఉంటాడు కాని, యాచంచడమో ఇతరుల సొమ్ముకు ఆశ పడడమో కాని చేయడు. ఇది జానపదుని ధర్మ నిరతికి, కష్ట సహిష్ణుతకు, కర్మ యోగిత్వమునకు, సమాజ సంక్షేమ కాంక్షకు, శ్రమైక జీవన వాంఛకు ఉదాహరణము.

సామెతలను మన తెలుగు దేశంలోఅనేకమంది కవులు నన్నయ్య మొదలుకొని ఈనాటి ఆధునిక కవుల వరకు తమ తమ కావ్యములలో, గ్రంధాలతో రాసినప్పటికి జానపదుల వ్యవహారంలో వాళ్ళ నోళ్ళయందు 99 శాతం ఇంకా జీవించి వున్నవి. నాగరికత పెరిగిన కొలది సామెతలు అన్నింటిలాగానే తెరమరుగవుచున్నవి. ఆ విధంగా తెరమరుగు కాకుండా సామెతలను సేకరించవలసిన బాధ్యత ఈనాటి పరిశోధకుల మీద ఎంతైనా ఉంది.

ప్రజా కవులు ప్రజల బాణీలలో కొత్త భావాల్ని పలికిస్తున్నారు. దుష్టమైన శిష్ట సంస్కృతి నుంచీ మరల జానపదీయత వైపు, స్వచ్ఛతవైపు, నిష్కల్మషతవైపు, మానవీయతవైపు మనిషి ప్రయాణిస్తున్నాడు. ఇది పునర్జానపదీకరణం.

జానపదీయం ప్రజల సంస్కృతి. దాన్ని అలాగే చూడాలి కాని దానికి శాస్త్రీయ (Scientific) పునాదులునాయి ఇది ఇటీవలి ధోరణి జానపద సంస్కృతి పీడితుల సంస్కృతి. పల్లెలు మూఢనమ్మకాల ముల్లెలు.  అందువల్ల జానపదుల్ని పరిశీలించి వారిలోని అలసతను పోగొట్టి వారిని చైతన్యవంతులుగా చెయ్యడానికి కవి తన "కలాన్ని" ముదుపుకట్టాలి.

శిష్ట సాహిత్యంలో జానపద బాణీలను కవులు, రచయితలు ప్రవేశపెట్టాలి. ఇతివృత్తంలో కూడ జానపద జీవితంతో మమేకత సాధించాలి. జానపద విజ్ఞానంలో భాగంగా ఒక వాగభివ్యక్తి కళారూపంగా జానపద సాహిత్యాన్ని చూడటం ఆధునిక పద్ధతి. చక్కని తెలుగు పలుకుబడులు,పదాలు, జాతీయాలు అంతరించి పోకుండా కాపాడుకోవాలంటే జానపద సామెతలను విరివిగా ఉపయోగించడం అనేది ఒక తేలికైన మార్గం. ■